సరస్వతీ గ్రంథమాల: ౨౧
రాఘవరావు సంపాదితము.

మణిహారము

బులుసు వెంకటసుబ్బారావు బి. ఏ., బి. యల్.

(Non-detailed Text-Book for S. S. L. C. and Matriculation Examinations 1946. Fort St. George Gazette, Part 1-B, D/ 22-5-45 Page 210 and D/ 26-6-45 Page 246)

శ్రీ వేమన గ్రంథాలయము
తేలప్రోలు. (కృష్ణా జిల్లా)

1½ రూ

సరస్వతీ పవర్ ప్రెస్
రాజమహేంద్రవరము

సర్వస్వామ్యములు
ప్రకాశకునివి

First Edition 1925
Second Edition 1941
Third Edition 1945
Fourth Edition 1945

Saraswathi Power Press: Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu
Paper Issue Card Q.H.No. E.G. 11 and
Q.H.No. E.G. 40 (3702)— 1-10-45

అంకితము

ఆదిమధ్యాంతరహితంబును,

విశ్వమండలి వివిధ పరివర్తనముల కారకంబును,

కారణంబును,

భగవత్స్వరూపంబును

నగు

"కాలమునకు"

దీని నంకితము చేయుచుంటిని.

ఉపోద్ఘాతము

చదువరులకు గ్రంథకర్త విన్నవించుకొనునది యేమన: ఈ కథ ముఖ్యముగ నాంగ్లదేశకవి యగు "టెన్నిసన్" (Tennyson) వ్రాసిన "Lancelot and Elaine" అను కథ నాధారముగఁ జేసికొని కల్పింపఁబడినది. ఇందు యవన [గ్రీకు] పాత్రముల పేరు లిచ్చు నవసరమునఁ బదములకు భారతీయ నామధేయములకుఁ బోలిక యుండులాగున మార్పులు చేసితిమి. ఇందు చారిత్రక యాథార్థ్యము కంటెఁ గథాకల్పనా సౌందర్యమునకే నెక్కువ ప్రాముఖ్యత యీయఁ బడినది. కావున గుణగ్రహణ పారీణులగు పాఠకమహాశయులు దీనిని సాదరముగఁ జదివి గుణములఁ దేనెనువలె గ్రహించి, దోషముల నా కెఱిఁగించినచో, మున్ముం దట్టి దోషములు గలుగకుండులాగునఁ బ్రయత్నించెదను.

దీని యందు స్నేహభావమున నాకు జాల దోడ్పడిన శ్రీయుతు లగు కాండ్రేగుల రామచంద్రరావుగారికి నే నెంతయుఁ గృతజ్ఞుఁడను.

1—11—1923
వల్లూరు.

బులుసు సుబ్బారావు.

మణిహారము

౧

సర్వకారణములకుఁ గారణం బయిన పరమేశ్వరుని దివ్యహస్తముచే విసృష్టమైన విశ్వచక్రము కాలము చాలునుబట్టి యెన్నియో పరిణామము లొనర్చి యుండలేదు. నాఁడు ప్రకృతి బాల్యయౌవన మధ్యస్థయై నవ లావణ్యశోభితయై హృదయములకు నిర్మలానంద మొసంగుచుండెను.

ఒక చక్కనివనము. వేకువజాము. నల్దెసలఁ బండువెన్నెల నిండియుండె. అరుణకాంతులు తూర్పుదిక్కున నించుకించుక దోఁచుచుండెను. తీయమామిడిగున్నపైఁ గూరుచుండి యాఁగియాఁగి యొకొక్కమాఱు కంఠ మెత్తి పాడుచుండిన కోకిలసుస్వనము నరుని హృదయముఁ బ్రేమార్ద్రింబుగ నొనర్చి యానందరసానుభవమునకుఁ దగునటులఁ జేయుచుండెను. రంగురంగులగులాబిపూ లెన్నియో వికసించి కన్నుల పండువుగ నుండెను. ఆకులేకుండఁ బూచి వికసించిన పారిజాతములు, పోకవృక్షముల నంటి ప్రాఁకుచున్న బొండుమల్లియలు, మొగలిడొంకఁ జుట్టివచ్చిన సన్నజాజులు, దవ్వులనుండి జీడిమామిడి పండ్లు, గుమ్మనునువాసన వెదఁజల్లుచున్నవి. వన్యవృక్షము లన్నియుఁ జుట్టును గోడపెట్టినటు లున్నవి. నలుగు రాశ్వికులు ఖడ్గపాణులై చుట్టును నిలువ నడుమ సాక్షాత్త్రిజగన్మోహిని యనఁ బరగు నారీమణి నిండుజవ్వని నిలిచి యున్నది.

మొదటి యాశ్వికుఁడు :— నేను పెండ్లియాడెదను.

రెండవ :— నన్ను వలచినది.

మూఁడవ :— నాసొత్తిమె. మీ రెవ్వరు తాఁకినను మువ్వురి తలల నెగురవేసెదను.

నాలుగవ :— నేను మొదటఁ గోరితిని.

జవ్వని :—బాగుబాగు నే నేటు చెప్పగలను.

సకల రాష్ట్రికులు :—మాలో నెవ్వరిని వరింతువు?

జవ్వని :—గొప్ప చిక్కులు స్వయంవరము కాదా యిది. నే నొక్కర్తెను.

మూడవరాష్ట్రి :—నా మ్రోల కింగిలించుటకుఁ జెలికత్తె వెంట లేదనియా?—నాది పశ్చిమ ఖండము. నేనే దేశపువెంటి నను నిగ్రహణము. నాయందు భోగభూమి ఐహిక సౌఖ్యముల నిధి. అట్టి మూర్ఖ్యం నైననదీక్ష్ణముగా వెలుగబోను.

నాలుగవరాష్ట్రి :—చాలు. చాలు. నాది దేశము నట్టి దరి నుద్ధ. కుంటికి మొసకుఁ గట్టుకొని తిరుగవలెను. నేను నలు వైపను నాయందు సువర్ణఖండము. వింతవింత పక్షులు—చల్లనివనములు—తియ్యనిపండ్లు...

మొదటి రాష్ట్రి :—వట్టిబూటకములు. నాది దేశ మాగ్నేయఖండము. వారిత్యల నాయకులు. స్మృతినాయకులు. మా దేశము వాడ వేదము కగు దేశము. చోటుయాత్రలు సగా నెండి పేకలంపు మల్లంమూపేసి నటులుండును. నేం గొప్పవాండ నని యెంచకుము! సూర్యుండైనను మా తేజము నెదట నిలువ కేసను జే నేను. అట్టి గానసము లోకరీతిగ చేయుటయే భూమి సంతసము ఇంటిగత మాయ దేశమునట్టును బ్రహ్మాండము చేయుచుండుము.

రెండవరాష్ట్రి :—నిజము ఆది యౌవ్వయు మాన్యదగిన దేశము. మాది దక్షిణఖండము నిదానయోగ్య కర్మభూమి. సుజల, సుఫల, మలయజశీతల, సస్యశ్యామల.

జవ్వని :—తన మెడలోని రత్నహారమును దీసి చేతులలోఁ బట్టుకొని "ఈహారమెవ్వరికంఠ మాలంకరించునో జన్మాంతరమున నైనను నా కేవలంబి మాని దేశము వరించుదానను." అని తలవంచి చెప్పుచు

నవీలానమార్గ నా హారము నంతరిక్షమున కెగుర వేసెను. పాలిపోవుచున్న పండువెన్నెలలోఁ దళుకున్న మెఱసి రత్నహారము పైకెగసెను. తోడనే యాయువకులు మాత్సర్యమున నొండొరులపై ఖడ్గములు దూసిరి. పల్లకియువకు శిరములునుగూడ దానివెంట నంటి పైకెగిరి క్రిందఁ బచ్చికపైఁ బడి దొర్లసాఁగెను. చేతులందు రక్తము కారుచున్న కత్తులుండ నాలుగు మొండెములుకూడ నేలపైఁ బడి కొట్టుకొనుచు ముత్యములఁబోలు మంచుబిందువులతో నలంకరింపఁబడిన పచ్చిక నేలను గప్పు చాదరు నెత్తురు రక్తిమను మూఁగులుపెట్టుఁ దనుపుగుండెను. అఱువదినాలుగు మణులతోఁ గూర్పంబడిన రత్నహారము వేలఁకెలసుచు సన్నజాజితీవతో నెన్ముడివేసికొని నేలఁబడక నిలిచియుండెను. ఆ శ్రీజగన్మోహన—దివ్యసుందరవిగ్రహము—నంబుధిపై దేలియాడెను మందహాసములొలికెడి యచ్చటిప్రకృతితో లీనమైపోయెను.

బల్లునఁ దెల్లవాఱెను. నిర్మలనీలాకాశమున నుదయభానుఁడు వెలుఁగుచుఁ దన వేయికరములతో భూమ్యాకాశముల బంగరుపూఁత పూయుచుండెను. కొన్నిగడియలక్రిందట నాస్థలమున నాలుగు నరహత్య లేకత్రుటి నొక నారీమణికై జరిగె నని యెవ్వరును నమ్మజాలరు. అంతయు మేల్కాంచిన వెనుక కలయో కల్లయో నిజమో యను సందేహము కలుగునటు లున్నది. కాని నేలఁబడియున్న నాలుగు మకుటములును, నాలుగుశిరములును, నాలుగు మొండెములును, నరవధ నిజ మని నచ్చఁజెప్పుచున్నవి. దూరమున సన్నజాజిలతలఁ దగుల్కొని వ్రేలాడుచున్న యఱువదినాలుగు రత్నముల సరము తన్ను ధరించిన లతాకుసుమ సుకుమారి యగు సుందరి యుండెనని నిదర్శనముగా నున్నది. కాని యిప్పుడంతయు నిర్మానుష్యము నిశ్శబ్దము భూదేవి తొలికాను పగు వృక్షలతాగుల్మములే నాఁటి యుదయమున నిట్టట్టు లాడుచుఁ బడుచు లేచుచు నల్లారుముద్దుగఁ దోఁచుచుండెను.

౨

నరునికన్నులు భూమికి మిక్కిలి చేరువగనుండుటచే దాని నిజస్వరూప
మును బ్రత్యక్షము చేసికొనఁ జాలకున్నవి. పుడమి చాపవలె బఱచి
నట్లు కనఁబడుచున్నది. కాని చంద్రమండలము దూరమున నుండుటచే
దాని వర్తులాకారము సులభముగఁ బ్రత్యక్షమగుచున్నది. సంసార
మునం బడి వెనుకముందు కీసులాడుచుఁ గష్టసుఖముల మునిగి తేలు
చుండెడివాడు నిర్మలదృష్టితో లోకతత్త్వము సమగ్రముగ గ్రహింపఁ
జాలఁడు. కావుననే పూర్ణతత్త్వజ్ఞానాభిలాషులు లోకసామాన్యము
నుండి దూరము చని యేకీకారణ్యమధ్యమున నుండియో యేయున్నత
పర్వత గుహాగర్భముననుండియో, తత్త్వము తెలియ ధ్యానము చేయు
చుందురు. ఎవరు నీవు? యని యడుగఁగనే నాపేరుఫలానా యని
లోకములో సాధారణముగా నెల్లవారును దెల్పు చుందురు. కాని
యొకనాఁడు శ్రీరాముఁడు వసిష్ఠులవారి యాశ్రమమున కరిగె నఁట.
ఆ పర్ణకుటీరము తలుపు లోన గడియవేసికొని ముని జపముచేసికొను
చుండెను. రాముడు తలుపు తట్టెను. వసిష్ఠుఁడు "ఎవరు వా"
రనెను. అప్పుడు శ్రీరామచంద్రుఁ డేమనెను? "మహాత్మా ఆసంగతి
తెలిసికొనఁగోరియే మీసన్నిధికి వచ్చితి" నని బదులు చెప్పెను.
మన కన్నులకీ చెట్టు లిండ్లు నావులెటుల నిస్సంశయముగఁ గనుపించు
చున్నవో, ఋషుల దృష్టిపథమున నఖిలంబునకు మూలము పునాది
బీజమునగు సత్యము సదా నిశ్చలముగ నిలిచియుండును. ఆ దివ్యసత్య
ప్రకాశమున భూతవర్తమాన భవిష్యత్తుల నన్యోన్యమును బంధించి
యుంచుకారణపాశపరంపరలు స్పష్టముగ నుద్యోతక మగుచుండును.
ఈవిశాలబహుజీవ సంకీర్ణ విశ్వముతో మానవునిస్థానము, వానికిని
నన్యజీవులకును గలసంబంధము మానవుని గమ్యస్థానముఁగూడ, ఋషు
లకు నిస్సందేహముగఁ గనఁబడుచుండును. వినఁబడుచు సర్వదా

శాంతి ప్రబలి యుండును. కావున నేడును ఋషివాటికలకు రాజుండడు. న్యాయస్థానము లుండవు. ప్లీడర్ల యావసరము లేదు. జము లధికారులు పోలీసుఠాణా బనిలేదు. తహశీల్దారువచ్చి పన్నులు వసూలు చేయరు. నిర్బంధకశాసనముల నచ్చట నెవ్వరు నమలులో పెట్టువారు లేరు. అయినప్పటికిని వందలకొలంది వేలకొలంది ఋషులు కుటీరములు నిర్మించుకొని దార పుత్రాదులతో సుఖముగ శాంతముగ వన మధ్యమునఁ గాపురము చేయుచుందురు. ఏదినమున కాదినము పుత్రుఁడో లేక శిష్యుఁడో తలయొకమూఁడు గుప్పెడుల నివరిధాన్యమునో లేక క్రింద రాలినపండ్లనో లేక కందమూలములనో సమిత్కుశాదులతోఁ బాటు సేకరించుకొని వచ్చును. ఋషిపత్ని నాఁటికి వానినే పచనము చేసి దేవతలపాలు దేవతలకు, నతిథులపా లతిథులకును వేఱుపఱచి తక్కినది భోజన సమయమునకు సిద్ధపఱచును. ఈలోపునఁ గూఁతురు పెంచుచున్న లేడిపిల్ల యాధాన్యము తినివేయుచుండుటఁ జూచియు దానినెవ్వరుఁ గొట్టరుకద! హోమద్రవ్యముల కొఱకొక ధేనువుగూడఁ బ్రతిపర్ణకుటీరము పంచను బెంచఁబడును. ఋషిబాలిక లక్కచెల్లెండ్రవలె మక్కువతో ననుదినము దేవతార్చన కొఱ కేర్పఱుపఁబడిన పూలమొక్కలను గడవలతో నీరు తెచ్చి పోసి తడుపుచుందురు. ఎచ్చటఁ జూచినఁ బ్రేమ యానందము నిండి నిబిడీకృతమై ద్వేషాహంకారములకుఁ జొరఁ జోటీయకుండును. వృక్షపాదమున కూర్చుండుటకై విశాలముగ మట్టితో నరుగులు కట్టఁబడిన మారేడు, రావి, మఱ్ఱి, మామిడి మొదలగువృక్షము లచ్చ టచ్చట నెన్నియో కలవు. వానిపచ్చనియాకు లన్నియుఁ గమ్మనిహోమధూమములచే నించుక పొగబాఱి యుండెను. ఆ చెట్లక్రిందఁ దిన్నెలపైఁ గూరుచుండి ఋషులు శిష్యులకు వేదశాస్త్రములు పాఠము చెప్పుచుందురు. అటకు సమీపముననె గంగానది హిమవత్పర్వతములలో నుండి క్రిందకు దిగి సన్నముగా వడిగాఁ బ్రవహించుచున్నది. అరు

ణోదయ కాలమున ఋషివాటిక యంతయు స్నానజపాదు లొనర్చు చుండఁ జూచినయెడల నెంతటిపాపకర్మునకైనను హృదయము నూతి పవిత్ర మగును. ఈ భూలోకమున నెచ్చటనేని యనాథశరణాలయ మున్నచో నది ఋషివాటికయే యని తెలియ నగును. ఈ యనాథ శరణాలయము లక్షలకొలఁది రూప్యములు వెచ్చపెట్టి నిర్మించినది కాదు. అనుపాల్యమగు సాత్త్వికగుణశక్తిచే నది నిర్మితము. ఒక్క సామాన్యునికొఱకే యేర్పడినది కాదు. ఎనుబదినాల్గుకోట్ల జీవరాసుల కిది శరణ్యము గలదు. వేటకాని బాణముల వీడి వ్యాఘ్రసమీపాంతమున దగులనెరగు కపోతముల యాపదసమయముల నెచ్చటను బక్షులఁబట్టదు. పిల్లి చిలుకను జంపదు. కుక్క పిల్లిపై దుముకదు. పులి లేడికి చన్నిచ్చును. ఏనుఁగు సింగములు నిముడును.

అట్టి యీ ఋషివాటికలో నొకనాఁడు శారదరాత్రియందు షోడశ కళాపూర్ణుఁడగు పూర్ణచంద్రుఁడు గగనమార్గమునందే రజతతుల్య చంద్రికామృతము చిలుకఁగఁ గురియుచుండెను. బహువనస్పతులతో నిండిన పృథివి శుభజ్యోత్స్నాస్నానమున నెంతయు సేదదేర వికాస మును బొందుచుండెను. అట్టియెడ నొక పర్ణశాలయు ముంగిట వెన్నెలలోఁ బచ్చికొబ్బరిచాపపైఁ గాషాయవస్త్రము గట్టి యొక తెల్ల గడ్డపు ముసలితాత దానిపై నడుము వాల్చియుండెను. పదియేండ్లలోపు బాలుఁ డొకఁడు చనువుగా వచ్చి యా తాత ప్రక్కను గూర్చుండెను.

తాత :—ఏమిరా నీవు మునుపటివలెఁ గాక నీతోడివారలపై నధికారము చేయుచుంటివంట! అందఱును సమానముగఁ సోదరులవలె నుండవలెను. గాని యిట్టివి తగునా?

బాలు :—లేదు. తాతయ్యా, మామూలుగనే యీ వేళ సంగడీలను కలిసి సమిధలకై పోయితిమి. నేనొక చెట్టెక్కిన నెక్కి తిని. మన "పచ్చతుమ్మల" కవ్వలనుండి యెవ్వరో గుఱ్ఱముమీఁద

బట్టపగలు కాగడాలు పట్టుకొని నిమ్మకన్నులలోఁ బెఱుగు పెఱుగుచు పోవుచుండుట చూచితిని. వారి వేషములు చాల విచిత్రముగ నున్నవి.

తాత :— కనుక,

బాలు :— అంతఱను దిగండి, దిగండి, పదండి, పూరా శ్రీరా దండము నమస్కరించుచున్న దన్నాను. అనుకొన్నారు మీరాని నాకేదియుఁ గనఁబడలేదు. నే నబద్ధము చెప్పితి ననాన్నారు. నే నబద్ధము లాడుదునా? యని పట్టరాని కోపము వచ్చి యుఱుకుచు క్రిందికి దిగిన వెనుక నెల్లవారిని పట్టుకొని కొట్టితిని. నాది తప్పా?

తాత :— (చిఱునగవుతో) లేదు. లేదు. నా వలె వృద్ధుండైనను పౌరుషము చూపితివి.

బాలు :— అందొకటి. అందఱును నన్ను నాయనా యనుచున్నారు. నాకు సరియైన పేరు లేదఁట. ఆమాట విన్నప్పుడు నాకెంతో బాధగ నుండు చుండును. నే నెవరిని? నీవైనను చెప్పగలవు. ఊరక తాతా యని పిలుచుటయే గాని నాకేమియుఁ దెలియుట లేదు. నా తల్లి యెక్కడ? తండ్రి యెక్కడ? అందఱును సరి నాకు మా యమ్మ యిచ్చిన దని యేదో యొకటి నాకు జూపి యూరించు చుందురు.

తాత :— (ఇంచుక గొంతుక సవరించుకొని) నాయనా! ప్రభాకరా! చాల రాత్రి యాయెను. ఇంకను నీకు నిద్ర వచ్చుట లేదా! నలే చెప్పెదను. విచారింపకుము నా తండ్రీ! నీ వెందు నెవ్వరికిని దక్కువ గాదు. నీవు సూర్యవంశసంభూతుఁడవు నీ తండ్రి సర్వలోక బాంధవుఁడగు పరమపావనుఁడు. అగస్త్యుఁడు. ఈ పృథివియందు భారతవర్షము కర్మభూమి. కావున నే పుణ్యభూమి. చాల కాలమునుండి మహాత్ములును మహాయోగులును నీ దేశమును ధర్మప్రవర్తకులై కాపాడుచుండిరి. కాని క్రమక్రమముగ జనబాహుళ్య నాస్తిక మగుచున్నది. శత్రు భయము వృద్ధి యగుచున్నది. ఇట్టిచోఁ గేవలము కైవల్యపదవిం గోరుచున్న సర్వసంగపరిత్యాగులకు సహా లౌకిక వ్యాపారము లంటె

నిమగ్నులై యుండుట భారముగఁ దోఁచుచున్నది. కావున ధర్మపరి పాలనావిధి వేఱొకని భుజములపై నిడి తాము ధర్మోపదేశకులుగ నుండుట సర్వవిధముల శ్రేయస్కరమని యెంచి అట్టిపురుషుని గోరి యీ మునులు గంగాతీరమున మహాయాగము సంకల్పించిరి. ఆ యాగము పూర్తియైనది. వారవభృథస్నాన మొనర్చుచుండగా నిన్నుఁ దన గర్భమునఁ దాల్చి యొక పెద్ద తమ్మిమొగ్గ నాలోనికి నీటివేగమునఁ గొట్టుకొనివచ్చినది. అప్పుడే తూర్పుదిక్కునఁ బ్రభాకరుఁ డుదయించి తన పుత్రుని మే మెటుల గౌరవించెదమో యని చూచుచుండెను. నేనె యాపద్మమును జేతఁబట్టికొని విప్పి చూచునప్పటికిఁ జిన్నిబాలుఁడవు నీవందుఁగనఁబడితివి. అప్పుడే దత్తస్వీకారమునకు సాక్షి యైయున్న ప్రభాకరుని నామముననే నిన్నుఁ బిల్చుచుండుటకు మే మంగీకారము చేసుకొంటిమి. ఇది నీ జన్మవృత్తాంతము. తరువాత నా దివ్యభగవానుని యంశచే నీ వాపద్మమునందే జననం బయితివని నాకుఁ దెలియవచ్చె.

బాలు:—నేఁ డుదయమున నాకంటఁబడిన క్రూరమగు దండెవ్వరిది? ఆ మండుచున్న కాగడాలతో నెవని కొంప ముట్టించెదరో? యీ దేశమును వారే పాలించుచుండిరా? ఇఁక మఱి పాలింతురా?

తాత:—ఈ లోకమున నింకవరకు సుస్థిరసామ్రాజ్య మొక్కటియు నేర్పడి యుండలేదు. ప్రస్తుత మంతటను నేఁ డొకఁడు రేపొకఁ డుగనున్నది. కావుననే లోకము—అందు ముఖ్యముగా భరతవర్షము—ఆర్యావర్తము—సామ్రాట్టుకొఱకు పరితపించుచున్నది. కాని నీకు నేఁడు రాజ్యవిషయమై యింతగఁ గావలసివచ్చుచున్నదే?

బాలు.—ఆ యశ్వపుదళమును నేను శాఱకోలలేనా? కాని తాతా! అందఱికన్ని ప్రశ్నలు చెప్పావందువు. నాకొక ప్రశ్న చెప్పెదవా?

తాత:—[స్వగతము] అదృష్టము బయటపడుచున్నది. మహాయోగము, రాజయోగము పట్టనున్నది. మా తపము ధన్యంబయ్యెను. [ప్రకాశముగ] అడుగుము ఏమడిగెదవో చూచెదను.

బాలు:—మన మిది భరతవర్షము కదా! ఇందు మనస్థిర సామ్రాజ్య మెవరు స్థాపించి పాలింతురు?

తాత:—పట్టణమున ప్రదేశమ్ము లేవు నీకిప్పు డాహియుగము కావలెనా?

బాలు.—పోనిమ్ము అపుగకూడదు నో మఱియొకటి చెప్పుము. ఈపైన మనుకులమునకు మనుచున్న గ్రహములు ఇక్కడి భూమిపై జరుగుచున్న నాయొక్కయు నీయొక్కయు జీవితము సర్వమును నడి పించుచుండు నని చెప్పితివి కదా! అది యెట్లు?

తాత:—నీవడుగరా దనలేను. దాని కేమి! చెప్పెదను. శ్రద్ధగా వినుము. సామ్రాజ్యలక్ష్మి భూలోక సంగ్రహార్థమై మనుగడ ననుసరించెను. ఆలక్ష్మీస్వయంవరమునకు నాలుగు దిక్కులనుండియు రాజు లేతెంచిరి. ఆమె తన కంఠస్థమైయున్న రత్నహారమును బైకెగుర వేసి యది యెవ్వనికంఠ మలంకరించిన వానిని జన్మాంతరము నందైనను తప్పక వరించెద నని బాస చేసెను. తనయెదుటి వానికంఠమున నెక్కడంబడునో యారత్నహార మని ప్రతిమనుష్యుడును దనయెదుటి వానితలల ద్రుంచెను! ఇట్లొకకాలమునందే నలుగురి శిరములు నేలం గూలెను.

బాలు:—చాలం జిత్రముగ నున్నది. మఱి యారత్నహార మేమైనది లక్ష్మి యెవరిని వరించి యున్నది.

తాత:—(నవ్వుచు) నీకొఱకై వేచి యున్నది. ఎవ్వరిని వరింపలేదు. నీ వారత్నహార మెచ్చట నున్నదో గ్రహించి కంఠమున దాల్చుకొనగలవా?

బాలు:—ఆ హార మెచ్చట నున్నది?

తాత:—ఒక వనములో నొకచోట మొగలిపొదలనడుమ నున్న జాజిలతలను దగుల్కొని వ్రేలాడుచున్నది. ఆహారమున నఱువది నాలుగు రత్నములు కలవు. ఒక్కొక్కరత్న మొకవిద్య. అందు

2

నాయకమణిగ నున్న వజ్రము బ్రహ్మజ్ఞానముతోఁ గూడిన కర్మయోగము. త్రేతాయుగమునందలి జనకరాజు దానిని ధరించెను. ఈ మణిహారము నెవ్వరు స్థిరముగ మెడఁదాల్తురో వారి నీ సామ్రాజ్యలక్ష్మి తప్పక వరించి యనుసరించును. ఎల్లవారికి యజ్ఞాధికారము లేనటులే ప్రతిమనుష్యుఁడు నా మణిహారము ధరించుట కర్హుఁడు గాఁజాలఁడు. నిష్కళంకము నీతియుక్తమునగు సత్ప్రవర్తనము మిక్కిలి యవసరము. జాతి కులధర్మముల నెట్టి సాంకర్యము కలుగకుండఁ గాపాడుకొనుచుండవలయును."

పదిసంవత్సరములు పూర్తిగాలేని బాలకుఁ డీయుపదేశ మెంతవఱకు గ్రహించెనో చూడవలయు. తొల్లి గర్భస్థుఁడైన ప్రహ్లాదుఁడు నారదోపదేశంబున హరిభక్తశిఖామణి యయ్యెను. తల్లియుదరమున నుండియే అభిమన్యుఁడు తండ్రి యుపదేశమునఁ బద్మవ్యూహభేదనా కౌశలము గ్రహించె. కావున నందఱును వయసుతోఁ బనిలేదు. అయినను నిజము నిలకడమీఁదఁ దేలఁ గలదు.

బాలు:—తాతా! జాతికులధర్మము లంటిరి. అవి యెట్టివి? అన్ని దేశములలో నట్టిధర్మములు లేవా! ఈశ్వరుఁడే మానవకోటి నంతను సృష్టించె నందువుగద? ఈశ్వరుఁడు నిష్పక్షపాతి యనికూడఁ జెప్పుచుందువుగద.

తాత:—(సానందముగ స్వగతము) ఏమి! యీ బాలకుని వాదము. (ప్రకాశముగ) వర్ణాశ్రమధర్మము జాతి వ్యక్తిత్వమునకు లక్షణము. మానవజాతియంతయు నొక్కటే గోజాతియంతయుఁగూడ నొకటే. కాని గోజాతియందువలె మానవజాతియందును యంతర్భాగములు పెక్కులు గలవు సర్వంబ్రహ్మము త్రిగుణాత్మకము. సత్త్వరజస్తమోగుణములు మూఁడు.

బాలు:—ఉపమానమే సుబోధకమగుచున్నది. తెలిసినది. ......ఎంతనిశ్శబ్దముగనున్నది. (యించుక ప్రక్కకుఁజూచి) వెన్నెల రంగు తాతా! తెలుపా? ఎఱుపా?

తాత:—తెలుసే.

బాలు:—ఆ మఱ్ఱిపై నుండి యెఱ్ఱని వెలుఁగగుపడుచున్నదేమి?

తాత:—(అటుచూడఁగానే) ఏదేని యడవి తగులఁబడుచున్నది కాఁబోలు—పులులు సింహములు నొకవేళ చెదరి పఱుగెత్తుకొని వచ్చునేమో నీవు లోనికిఁబోయి పడుకొనుము. రెండుజాములు తిరిగినది. నక్షత్రమదిగోఁ ప్రక్కకు వ్రాలినది.

బాలు:—అదిగో పొగకూడఁ జేసువగ వచ్చుచున్నది. జనుల సందడియగుచున్నది. అయ్యో! స్త్రీలు! బాలురు! ఏడ్పులు బొబ్బలు వినవచ్చుచున్నవి. చూడు మిదిగో యెవ్వరో గుంపులుగుంపులుగ నిటఁ బఱుగెత్తుకొని వచ్చుచుండిరి.

తాత:—[తటాలున లేచి నిలువఁబడి] ఎవరో రాక్షసులు ఋషివాటికకు నిప్పంటించిరి. అందఱు చెల్లాచెదరై పారిపోవుచున్నారు. ఇక్కడ నిలుచుటకు సమయముకాదు."

ఇంతలో ఋషికుటుంబములు వసించుచున్న కుటీరములు విడిచి తాటియాకు గ్రంథములు నెత్తినఁబెట్టి మోసికొని పఱుగెత్తుకొనివచ్చి ప్రభాకరుని వనము జేరిరి.

ఒకముని:—అన్నా? యేమి మనగతి.

తాత:—మనకేమి? వనాంతరము చూచుకొందము.

ఒకశిష్యుఁడు:—గురూ! యవనుఁడు నానెత్తిమీఁద పుస్తకములకు నిప్పంటించెను. మండిపోవుచున్నవి. నాతలవెండ్రుకలుగూడ కాలిపోవుచున్నవి.

ఇట్లు కేకలిడుచుండగనేగాని శిష్యుఁడు గ్రంథములు క్రిందఁ బెట్టఁడుగద! ఏమి శిక్షణ! సైన్యాధిపతియాజ్ఞ సైనికుఁడింత విధేయతతో నిర్వర్తించునా? కాని యాగురువు వేఱొకచోట యవనునిచే దెబ్బతిని ప్రాణములు విడిచెను.

ప్రభా:—"భయములేదు గర్గా! పాఱిపోకు జాబాలీ! అత్రీ! అగస్త్యా! నా మాట వినిపించుకోరేమి? అహా! శత్రువు నన్నిక బట్టజాలఁడు."

కాని యువనాశ్వికదళము పఱుగెత్తుకొని వచ్చుచున్నది. ఋషులు సకుటుంబముగ వనాంతరమునకుఁ బఱుగెత్తుచుండిరి. ప్రభాకరుని వాక్యము లెవ్వరును వినఁజాలకుండిరి. అందఱు నాస్థలమును వదలి వేయుచుండిరి. చెట్లపూరిండ్లు జవ్వున కాలిపోవుచున్నవి. పెళపెళా రావములు. చిటపటలు. నిద్రనుండి యులికిపడి పక్షులన్నియు లేచి యాకసమున నిరాశ్రయములై వలయములు తిరుగుచు వాపోవుచున్నవి. మృగములన్ని దిక్కులకుఁ బఱుగెత్తుచున్నవి. పైకప్పు గోడలోనికిఁ గూలి నేలపై నాలుగు గోడలమధ్యను మండుచున్నది. అంతయు దట్టముగ పొగ యలముకొన్నది. కంటికేమియుఁ గనపడుట లేదు. నాశన చిహ్నములగు భయంకరధ్వనులు మాత్రము చెవులకు వినవచ్చుచుండెను. ప్రభాకరుఁడు మాత్రము వెనుకడుగు వేయలేదు. అందఱుఁదన్ను విడిచిపోయిరనికూడ నాతనికిఁ దెలియదు. పొగ యంతదట్టముగ నున్నది. చేతనొక దండము ధరించి శత్రుసంహారమునకై యెదురుచూచుచుండెను. కట్టఁబడియున్న హోమధేనువుల మెడత్రాటిని విప్పినవారు లేరైరి. పొగయించుక తగ్గుచున్నది. ప్రభాకరుఁడు తోడనె చావ మిగిలియున్న గోవులను తెగలను విప్పి సంరక్షించుచుండెను. ఇంతలో యవనదళ మరుగుదెంచెను. ఇంక నెవ్వరైన నాప్రాంతమున ప్రాణములతో మిగిలిరో లేక వారిశాస్త్రము లెవ్వియైన దొరకునేమోయని యవనులు ప్రతిస్థలమును వెదకుచుండిరి. తల్లి వెనుకఁ దానుగూడ బఱుగెత్తఁ దొందరతో గింజుకొనుచున్న లేగ మెడ త్రాటిని బలమంతయు వినియోగించి విప్పుచున్న ప్రభాకరుఁడు వారి కంటఁబడెను. వెంటనే వానిని బట్టుకొనుటకు వేగముగ ముందుకువచ్చిరి. తోడనే బాలకుఁడయ్యును జంకక, యొక

కట్టుకొనియున్న సూదంబెఱకి వానిమీఁదికి త్రిప్పెను. రెండవచేతితోఁ గన్న త్రాఁడు పుచ్చుకొని యతనుఁడెక్కిన గుఱ్ఱము మొగముపై గట్టిగఁ గొట్టెను. ఆ దెబ్బతో గుఱ్ఱము తన ముందుకాళ్ళను రెంటిని బైకెత్తి త్రొక్కి వేయవలెనని ముందునకు వచ్చెను. ఇంతలో మఱియిద్దఱు యవనయోధులు గుఱ్ఱములఁ దిగివచ్చి వెనుకనుండి వానిని బట్టుకొని కాలుచేతులు కట్టివేసి తమ నాయకునియొద్దకుఁ గొంపోయిరి. "ఓరీ నీ వెవరు?" అని నాయకుఁడు యవనభాషను ప్రశ్నించెను. బాలుఁ డుత్తరముచెప్పక నిర్లక్ష్యముగఁ జూచుచుండెను. అంతట యవన యోధులు బాలుని ధైర్యసాహసములు తాము చూచినది చూచి నట్లుగ వర్ణించి చెప్పిరి. అంతట నాసంఘములో నున్న యొక యార్యుఁ డీవలకువచ్చి "ఓరీ! బాలక నీ వెవ్వరని యవన ప్రభువు లడుగుచున్నారు." అని సంస్కృతమునఁ జెప్పెను.

ప్రభా:—నే నెవ్వఁడనో చెప్పెదను గాని మీ రార్యులు కారా?

ఆర్య:—ఆర్యుఁడనే గాని కేమిగాని నాయకుఁ డడిగిన ప్రశ్నకు జవాబు చెప్పవేమి? లేనిపోని పెంకితనము చేయక వినయముగ మాటలాడి ప్రాణముఁ దక్కించుకొనుము. కుఱ్ఱవాఁడవు. ఇంకను పెక్కుకాలములపాటు బ్రదుకఁదలఁచినవాఁడవు.

నాయ:—ఆర్యా! వాఁ డుత్తరము చెప్పుట కిచ్చగింపఁడా?

ఆర్య:—బాలకా! నాయకులు కోపము చెందుచుండిరి. వెంటనే సవినయముగ సమాధానము చెప్పుకొనుము.

బాలు:—నన్ను ప్రభాకరుఁ డందురు. నాయూరు దీనారార్య నగరము. నే నార్యుఁడను. నా తాత యారాజమాన్యముక్రిందట నీ వాటికి నేఁటివఱకు సుఖముగ నున్నది. కాని నేను వచ్చి దానిబుగ్గిచేసిన యీ నాయకుఁ డెవ్వరో యేలవచ్చి ధ్వంసము చేయవలసివచ్చెనో నాకుఁ దెలియదు. అనఁగనే నీ వనుగోలుచున్నారు.

ఆర్య:—ప్రభూ! వీఁ డిచ్చటికి నూరక ఋషిపుత్రుఁడు బాలుఁడు అజ్ఞుఁడు తెలిసిచోఁ దా మెవ్వరని భయములేక యిటుగ సాహసించునా?

మీరు మమ్ము క్రింది యుద్యానమునకు బుగ్గిపాలు చేసిన కారణముకూడఁ దెలియ వలెనఁట. నాఁడు కూర్చున్నాను. ఈమెయింతు రని నా ప్రార్థన.

నాయ:— "బాలికా! యుద్యానవృక్ష. వాని బంధములు దీయింపుము" నేను కాఁక చేసెదె, ప్రభాకరుఁడు గంభీరగమనమున నాతో నాయకుని సమీపించెను. నాయకుండు వచ్చియు రాని సన్నత్రైర్యంబున బాలునితో నిట్లు ప్రసంగింపఁ దొడఁగెను.

నాయ:— నిన్నుఁ జూచిన నాకుఁ జాలవిచారముగ నున్నది. నీవయ స్సెంత?

బాలు:— నాకుఁ బదియేండ్లు నిండలే దన్నాఁడు మాతాత. నను నీ కట్టిపెట్టిరి? మా వారికి టేనుల నేల నుంటఁగలిపిరి? మీ వారింత ఏవరు? మనుష్యుల నెవ్వరైపని చేయుదురు? ఇట్లు చేయుట వలన మా వా రంద రెక్కడకో చెల్లాచెదరై పోయిరికద. తల్లి దండ్రులఁ గానక బిడ్డలు చెల్లాచెదరై యున్నవారెల్ల నేడ్చుచుండిరో? వారిని వారివారి తల్లిదండ్రులకడఁ జేర్పువా రెవరు? ఇంతమంది యుంటిరి కదా! వెంటనేపోయి కొందఱిపాటి యుపకారము చేసిపెట్టరాదా! ననే వెళ్ళి సహాయము చేయుదును గాని వీరు నాకాలు చేతులు గట్టిగఁ గట్టుటచే నా రెండు గుత్తులు నా రెండు మణికట్లు వొలిసినవి. వీరు నన్నింత గట్టిగఁ గట్టిరి.

నాయ:— నీవు వారి గుఱ్ఱమును రాతితో గట్టిగఁ గొట్టితి వంట కాదా? దాని కింతవెంట నూరక నీ రేట్లు కారుచున్నదో చూడుము.

బాలు:— అవిరిబట్టి బట్టతో నా త్రిసవెంటనే కట్టెను. (అని తన పై బట్ట తీసి యుత్త్రోవుచుండ)

నాయ:— అక్కఱలేదు. ఆపని వారు చూచుకొందురులే. కాని నీవు దానిని మొదట యెందుకు కొట్టితివి?

బాలు:— నేను మొదట కొట్టలేదు. నాకే మొదట నూరియూ వల్లెకు నిప్పు పెట్టిరి. అప్పుడుకూడ మా వారు మీమీఁద దిగుఁబడ

లేదు. శాంతముగ స్థలమును విడిచి పేశాక వోరిసికిఁ బోవుచుండిరి. వారు గ్రంథములు నెత్తిమీఁదఁ బెట్టి మోసికొని పోవుచుండగా మీలో నొకఁడు నెత్తిమీఁది పుస్తకములకు నిప్పుపెట్టెనఁట. పాపము! వారి తలవెంట్రుకలుగూడఁ గాలిపోయెను. ఈ దుండగము జూచి నేను మిమ్ముల నరికిట్టుట కెంతటి నాఁగు మంది. కాని మా వారు మీతోఁ జేయిచేసికొనుట కిష్టపడలేదు. సరే పొమ్మని నే నావులు దూడలు మంటలో గ్రుడ్డిపోకుండ విప్పుచుండఁగ నను బట్టుటకుఁ బదిమంది గలిసి వచ్చిరి. అదు దానివలె నే సహుసు వాపోదునా! చేత నున్న త్రాటితోఁ గొట్టితిని. అనుయాయులు జోరీగవలె నక్రమముగ వెనుకనుండి వచ్చి నన్నుఁ బట్టుకొనిరి. నాయిది తప్పా! ఇదంతయుఁ జేయుట మీకిష్టమా? మీరే యీ పాపముల నన్నింటిని జేయించితిరా?

ఆర్యు:—పిట్టగొంచెము కూఁత ఘనముగా నున్నదే.

నాయ:—సరే జరిగినదేమో జరిగినది. నీవు చాలఁ దోషిగల వాసినవలెఁ గనఁబడుచుంటివి. ఇఁక ముం దేమిజరుగ నున్నదో గ్రహించితివా?

బాలు:—నాకుఁ దెలియదు. యేమిజరుగును?

నాయ:—మేము యవనులము. మీకు శత్రులము. మీయార్యావర్తముపై దాడివచ్చితిమి. ఇప్పు డార్యావర్తము మా వశమై యవనాక్రాంతమైనది. మీ దేశమునుండి ధనము విద్య వారలు బ్రతి వీరులై నిలిచిన శూరులను మా దేశమునకుఁ దీసికొని పోవుచున్నాము. నీవు మా వీరులతో నెదుర్కొని పోరాడితివి. కనుక నీవు వారిచేఁ గట్టబడితివి. ఇప్పుడు నీవు మాఖైదీ వైతివి. ఇదిగో నీ సూర్యుఁడు మమ్ముల నే శరణుజొచ్చెను. మాకు సాయముఁ జేయుచుండెను. ఇతని యెడ మేము కృతజ్ఞులమై యుందుము. సమయము వచ్చినపుడు ప్రత్యుపకార మొనర్చెదము. నిన్నుఁ జూచిన నాకు జాలియగుచున్నది. విజ్ఞుడవి

యుం మాం నాంతేను చెఱసాలనుండి విడిపింతును నీవు నేను చెప్పినట్లు నడుచుకొందువా? చెప్పుము. నీ యుద్యోగమునకు నీవు తగుదువు, కావున చెప్పినచో నిన్నుఁగూడ బందిగాంచి విముక్తునిఁ జేసెదను. కాపాడి పంపించెదను. సమయము వచ్చినప్పుడు ప్రత్యుపకారము చేసెదను. నీవు బుద్ధిశాలివి. ఒక వేళ నీవే యుద్యోగమునకుఁ బట్టభద్రుండవు కావచ్చును. ఆలోచించుకొనుము.

బాలు:—మీరు దేశభక్తి గల వారైనను నా దేశ స్వాతంత్ర్య దండెత్తినప్పుడు అప్పుడు మీరు స్వాతంత్ర్యము కొఱకు పోరాడకుందురా? అట్లు పోరాడుట మీ ధర్మము కాదా? దేశద్రోహము కాదా? మీరు పోరాడిన కదా యని మిమ్ములను మేము నేరస్థులనుగాఁ బరిగణింతుమా? అట్లు చేయుటకు నా అంతరాత్మ యొప్పుకొనదు. అట్టిచో నాచేసినది మాత్ర మధర్మ మెట్లగును. నేను క్షమార్పణ చెప్పవలసిన యకార్య మేమిచేసితిని. శత్రు శాసనము దాసోహమనుట క్షత్రియున కధర్మమని చెప్పినాను. నీ యిష్టము వచ్చినది చేయఁజాలను చేయును. ఏమున్నను గానిమ్ము.

నాయ:—సరే భటులారా! వీనికిఁ దిరిగి సంకెలలు తగిలింపుడు. వీనివిషయమై మహారాజునకు తెలియఁజేసెదను.

భటులు తిరిగి ప్రభాకరునకు సంకెలలు తగిలించిరి.

ఆర్య:—డింభకా! సంకెలలుగూడ పెట్టితిరి. ఇప్పుడైనను మించినది లేదు. బ్రతుకుఁ దెరువు చూచుకొమ్ము. నీవే మహావీరుండ ననుకొంటివి. మేముండ నీ బీరము లెక్కకు వచ్చునా? చూడుము గాజులో—మా ఖడ్గముల కెదురుగాఁ బోరాడుచుండెను గాని నాచేతుల కేమియు లేవు. ఇటు రమ్ము.

ఒక భటుఁడు:—(హాస్యముగ) పాప మతఁడట్టిగా బిగించ కురా లేతచేతులు.

రెండవ భటుఁడు వదులుచేసెను.

ప్రభా:—(మందహాసముతో) భయము లేదు. మీ కోర్కె స్థిరమైన సత్యమే చేయుఁడు.

నాయ:—నీవిని గూడ "పద్మిని" "చంద్రహాసుఁడు" "ప్రతాపసింహుఁడు" మొదలగు వారితోఁ జేర్చి తీసికొని రండు. (ఆర్యావర్త దిక్కు మొగమై) దురదృష్టవంతుని బాగుచేయువాఁ డుండునా!

అగ్ని:—ఎవరి యదృష్టమునకు వారే కర్తలు. నీవు గూడ నొప్పి చూచితివి. కష్టకాలమునకుఁ బాగుగ వచ్చినా మనకు నగరు హృద్యమైనం బోదు.

నాయ:—ఇంక మనము గంగాతీరమును వదలి వెనుకకు మరలి సింధుతీరమున కరుగవలెను.

ఒక్కసారి జయఘోషలు మిన్నుముట్టె. భేరీమృదంగాది వాద్యములు మ్రోసె. హయహేషలు చెలంగె. పౌజు బారులుదీరి నిలిచెను. త్రుటికాలములో గుఱ్ఱపుడెక్కలు కదముచప్పుడు దూరము నుండి వినఁబడుచుండెను. భూమ్యాకాశముల కొక్క తెర వేసినటులు ధూళి క్రమ్ముకొనెను. యవనదళము సింధునదీతీరమును జేరుచున్నది. వెనుక దేశమెల్ల శ్మశానతుల్యము చేయఁబడుచున్నది. ధనమును గొనిపోవుచున్నది. శాస్త్రములను బట్టికొని పోవుచున్నది. చేఁజిక్కినవీరుల నెల్ల బంధించికొని పోవుచున్నది. అన్నిటికంటె ముఖ్యముగ వరప్రసాదుని ప్రభాకరుని గొనిపోవుచున్నది. తెల్లవారిన తరువాత బెదరుచు కోళ్ళు తిరిగి వచ్చి మొండిగోడలలోఁ దమ నెచ్చెలు లుండిరేమో యని యాశతో వెదకుచున్నవి. అనుదినము క్రొత్తనివచ్చిన చిగుళ్ళు నోటి కందిచ్చెడి ఋషికుమారులఁ గానక మృగశాబకములు బెంగగొని నీరు మేత మాని కృశించుచున్నవి. కొన్ని లేగలు తల్లులఁ గానలేక పాలు లేక చచ్చిపోవుచున్నవి. కాని రెక్కలు కాలిపోనిపక్షులు మాత్రము క్షేమముగ వేఱుస్థలమున వృక్షముల నాశ్రయించినవి. మఱునాఁ డుదయమున గంగాతీరమున స్నానఘట్టములందు నిశ్శబ్దముగ భయంకరముగ నున్నది. వృక్షతలమందలి వేదిక లన్నియు నలికిన వారును ముగ్గుపెట్టిన వారు లేక కలకలలాడుట తప్పి పాడుపడిన ట్లుండెను.

3

యవనభూమి భోగభూమి అది స్వర్గభూమి కాదు. అచ్చట సామ్రాజ్య వర్తిల్లుచుండెను. కాని వర్ణాశ్రమధర్మనిర్ణయము మాత్రము సాంప్రదాయముగ లేదు. జను లందఱును సోదరభావమునఁ గలసి మెలసి తిరుగుచుండిరి. ఐహికసౌఖ్యము వారి పరమావధి. దానికి వలయు ప్రయత్నము లన్నియు దీక్షతో సలిపి యున్నంతలో సౌకర్యములు చేసికొందురు. అచ్చటి స్త్రీలకు ఘోషాపద్ధతి లేదు. పురుషులతో ధారాళముగఁ గలసి మెలగవచ్చును. పాడవచ్చును. నృత్యము చేయవచ్చును. రజస్వలా వివాహము విధవా వివాహమును దూష్యములు కావు. మద్యమాంసము లెవ్వరికిని నిషిద్ధములు కావు. అది మన దేశముకంటె శీతలప్రదేశము కావున జనులు దీర్ఘశరీరులుగను దృఢకాయులుగను శ్వేతవర్ణులుగను మిక్కిలి సుందరముగను నుందురు.

యవనదేశాధీశుఁ డగు సికిందరుఁ డార్యావర్తముపై దాడి వెడలి తన పటాలములతో వచ్చి తన కాపురమైన యార్యాసితో ముచ్చటించు చుండెను.

అలెక్ :— మిత్రమా! కమలా కాంతా! పది సంవత్సరములు కావచ్చినవి. నెన్నినాళ్లైన నుప్పెనకెరటమువలె ముందునకుఁ బోవుటయే గాని వెనుకకు మరలవలసి వచ్చుటయు తలపించు చున్నదే కాని యచ్చట స్థిరముగా రాజ్యము స్థాపించుట సమకూడకున్నది. ఏమికారణమో తెలియకున్నది. చాలఁ జిత్రముగ నున్నది.

కమలా :— సైన్యాధిపతుల లేమి కావచ్చునో.

అలెక్ :— ఏమి చెప్పుట కేమున్నది. సైన్యము నిరాఘాటముగ నెంత దూరమైన బోవుచుండును. కాని యేమి లాభము. యవనుఁడు భూమిపై నిల్చి యున్నంతకాలము నెవ్వరును సన్నము వేయుదు. ఇండ్లలో నున్నట్లుగనే నుండి కాపురముచేయరు. నే నున్న చోటికిఁ

జుట్టును గొరిగి మూర్ఖు ఖాళిచేసి లేచిపోవుదురు. ఎవ్వఁడైన నన్యదేశరాజకుమారుం డేమొ వానిని జయించిన దేశము లొంగుపాటునకు వచ్చుననిన నట్టి యేలికయు జూపట్టఁడు. అట్టి పరిస్థితులలోఁ జేయవలసిన దేమి! ఆర్యుల నెల్లఁ దలవరికి భరతఖండము మేము స్వాధీనము చేసికొన వలయు. లేదా యుక్త్యాయము కాకుండ దోడనే తిరిగి రావలయు కాని యీ యార్యుల నెవరు నడిపించుచుండిరో!

కమలా:—హైందవ సమాజముయొక్క కట్టుపాట్లతిచిత్రములే. దానిని సన్యాసులును, ఋషులును, యోగులును నడిపింతురు. వేదశాస్త్రములు వారికి ప్రమాణములు.

అలక:—అవును నే నటులే వింటిని. వారి కెట్టి మోహాది వాంఛ లుండవట కాదా! ఎట్లయినను వారిని మనము నామమునన్నో దానమునన్నో భేదమునన్నో వశపఱచుకొనవలసిన దని చెప్పి చూచితిని. అందఱు వారు నయమునను భయమునను గూడ లొంగువారివలెఁ గనుపింపలేదు. వారి శాస్త్రములనెల్ల గొల్లగొట్టి తెప్పించితిని. ఇచ్చట పండితులకు వేతనము లిచ్చి వాని సారము తీయించుచుంటిని. ఈసాధనమున వారిని వారి సంఘమును గూడ వశపఱచుకొనవలెనని ప్రయత్నించుచుంటిని.

కమలా:—బాగుగనే యున్నది. పురుష ప్రయత్నము చేయవలసినదే కాని భారతిసామ్రాజ్యము వశపఱచుకొనుటకు...

అలక:—మాయొద్ద నున్న బలము చాలదా!

కమలా:—సామ్రాజ్యము సుస్థిరముగ స్థాపించుట కెంతబలమున్నను జాలదు.

అలక:—మఱి యేమి యుపాయము!

కమలా:—ఉపాయ మొకటి యున్నది—కాని—నేను—

అలక:—చెప్పరానిదా! నాకు నిదివఱకో మన కిరువురకును నెట్టిరహస్యములు లేవనుకొనుచుంటిని. రంజని నిజముగ యదృష్ట

వంతురాలనుకొంటిని. ఆమె భరత సామ్రాజ్ఞి యగుననియే తలంచు చుంటిని. నీ వింకను 'కాని' యందువనుకొనలేదు.

కమలా :— మీరు వేఱుగ దలంపవలదు. నే నాపరమరహస్య మెఱిగింపఁగలను. కాని దానిని నిర్వహింపఁ జాల నని చింతిల్లు చుంటిని. భరత ఖండములో నొక వనములో నొకచోట మొగలి డొంకల నడుమ సన్నజాజిలతలలో దగుల్కొని మణిహార మొకటి వ్రేలాడుచున్నదఁట. దానిని గంఠమున ధరింపఁగలవాఁడు భరత సామ్రాజ్యమును స్థాపింపఁగలవాఁడగును. ఈవిషయ మాప్రభాకరుని తాత వానికి తెలుపుచుండఁగా నొక రాత్రి నేను వినుట తటస్థించెను. ఆ మణిహార మెచ్చటనున్నదో వెదకింపవలయు.

అలక :— నాకీకథ బహువిచిత్రముగఁ దోఁచుచుండును. ఒక రాతిలో నొక లతలో నొక పువ్వులో నేమేమో మహత్త్వమున్నదని చెప్పు కొందురు. ఈవిషయమున నార్యులు పిచ్చివారనియే నా నమ్మకము.

అలకనందయుఁ డిట్లనుచుండగనే వేషభూషాలంకృతయై రాజకుమారి యగు రంజని వారికడ కరుదెంచెను.

అలక :— ప్రియకుమారీ! ఏమమ్మా, నీ యభిప్రాయ మేమి? ఆర్యులొక్కొకయెడఁ గేవలము పిచ్చివారుగఁ దోఁచుచుందురు కాదా!

రంజ :— లోకమునకు వెఱ్ఱివాఁడు మతిభ్రష్టుఁడుగఁ గానిపించు వెఱ్ఱివానికి లోకమంతయు పిచ్చిదిగ కనుపించును.

అలక :— కావున నార్యులాచారములు, నభిప్రాయములన్నియు గౌరవనీయములనియే తలంతువా!

రంజ :— గౌరవయోగ్యములగునో కావో చెప్పలేను గాని మనో హరము లగుట మాత్రము నిశ్చయము. నా కెప్పుడు నవి మరల విన ముచ్చటగుచుండును.

అలక :— కావుననే కాఁబోలు యవనపరిచారికలనెల్లఁ దప్పించి, నీయంతఃపురమును నార్యవారాంగనలతో నింపుచుంటివి. నీవు సదా • మంత్రిన

ప్రియవు. నతోకాని భారతసామ్రాజ్యము స్థాపించు విషయమున నేదో మణిహారమున్నదనియు నేదో వారికొక కథ యున్నదట. అది నీ వెప్పుడైన వింటివా ?

రంజ:—లేదు ! లేదు ! ఏమది ? మణిహారమా !

కమలా :—మనచే ఖైదీగఁ దీసికొని రాఁబడిన ప్రభాకరుఁడను వాఁడా విషయమై విశేషముగ నెఱుఁగును. అతనివలన నీ రహస్యము వెల్లడి కావలెను.

రంజ :— అవును. ప్రభాకరుఁ డను పేరు వింటిని. అతఁడు మిక్కిలి సాహసియఁట. తేజస్వియఁట. మఱి వాఁడే ముందార్యావర్తమున సామ్రాజ్యము స్థాపించుటకై యవతరించె ననికూడ వారు చెప్పుచుందురు. నా కామాటలు వినినప్పు డెంతయో నవ్వువచ్చుచుండును. జాలి కలుగుచుండును.

అలక :—అట్లయిన నా ప్రభాకరు నిటకు రప్పింతుమా ?

రంజ .—నాకును వాఁడెటులుండునో చూడవలెనని యున్నది.

కమలా :—అదియే కార్యము.

అలక :—ఎవ రక్కడ ?

సేవకుఁడు తోడనే ప్రవేశించి నాల్గడుగులదూరమున నిలిచి తలవంచి కుడిచేతితో భూమినిదాఁకి యటనుండి నెమ్మదిగ చేతినెత్తి నెన్నుదురు చేర్చి మిక్కిలి వినయముగ సలాముచేసి నిలువఁబడి యాజ్ఞకై వేచి యుండెను.

అలక :—(సేవకుని కొక చీటి నిచ్చి) దీనిని గొనిపోయి గాజీయవుఁ జెఱసాలాధికారికిం జూపి, ప్రభాకరుఁ డను నార్యుని సగౌరవముగ నిటకుఁ దీసికొని రమ్ము.

సేవకుఁడు చిత్తమని వెడలిపోయెను.

అలక :—అతఁడు వచ్చిన వెంటనే మన మాతనితో నెటుల మాట్లాడవలెను. సరాసరిగ యీ మణిహారవృత్తాంతము నీ వడిగిన

దంతయు చెప్పినను నేనాయుని యడిగి బెదరించిన వాఁడు రహస్యము బయటఁ బెట్టునా ?

కమలా :—బెదరించిన బెదరువాఁడు కాఁడు.

అలక :—అవును. వాఁడు మిక్కిలి ధైర్యసాహసౌదార్యములు కలవాఁడట. అంతియుగాక యుదయుఁడు వానిని గురించి చాలఁ జెప్పినాఁడు. వానిని నయమునఁ సాధింపవలెను గాని వేఱుమార్గము లేదు.

కమలా :—స్నేహధర్మమున వాని కడనుండి మెల్లగా రహస్యము బయటికి—

అలక :—ఆభారమంతయు రంజని వహింపఁగలదు.

కమలా :—"నాకదంతగా రుచించుట లేదని" తనలో ననుకొనును. ప్రభాకరుని సగౌరవముగా రాజసేవకుఁడును జెఱసాలాధికారియుఁ గొనివచ్చి, యలకసుందరుని ముందల దిగవిడిచి రాజాజ్ఞఁ బొంది పోయిరి.

అలక :—ప్రభాకరా ! నీకిదే మా స్వాగతము.

రంజ :—సోదరా ! ఇటు రమ్ము నా చెంత నీ యాసన మలంకరింపుము. (తండ్రివంకఁ దిరిగి) ప్రియజనకా ! ఇట్టి కుసుమగాత్రునిఁ జెరనుంచుటకు మీ మనసెట్లొప్పె.

ప్రభాకరుఁడేమియుఁ బలుకక, యారెక యుందఱ మొగములను జూచుచు నిలువఁబడి యుండెను. రంజని లేచి యాతనిచేయి తన రెండు చేతుల సంధించి మెల్లనఁ దీసికొనివచ్చి తనసరస నొక సోఫాపైఁ గూర్చుండఁ బెట్టెను.

అలక :—ప్రభాకరకుమారా ! ఇంతవఱకుఁ గొంత తెలిసియుఁ గొంత తెలియకయు నీకుఁ గష్టము లొడఁగూర్చితిని. ఆ కీడు నీమనమున నిలిచి యుండనీయకుము. ఇదిగో నా ముద్దుల రంజని నిన్ను సోదరా యని పిలుచుచున్నది. నాకును బుత్రసంతతి లేదు. నీ కొక ప్రసాదమును బ్రత్యేకముగ స్థిరపఱచితిని. నీ వందు సుఖముగ నుండ వచ్చును.

ప్రభా :—ఇది నిజమా? కల్లగా? నేఁగలఁ గాంచుచుంటినా?

కమలా :—సత్యా! లేదు. లేదు. ఇది సత్యము. ఈ రంజనీదేవి పట్టుదలవలన యవనాధీశుడు తనపట్టినపుద్దు చెల్లింపకఁ దీరకఁ నన్నా చెఱ నుండి విముక్తిసేఁ గావించి నీకిట్టి వైభవము కలుగఁజేయుచున్నాఁడు.

ప్రభా :—మన మిరువురకెన్నఁడో కలిసికొన్న ట్లున్నదే! లేదు... కాని యవనరాజకుమారీ! ఈదురదృష్టవంతుఁడగు దీనునిపైఁ నీకింత కటాక్షము కలుగుట కితడేమి పుణ్యము చేసెను.

రంజ :—అన్ని విషయములు సావకాశముగ మాటలాడుకొన వచ్చును. ముందు నీకు మిక్కిలి యాకలిగ నున్నటులున్నది. లోనికిఁ బోవుదము రమ్ము.

అని ప్రభాకరుని లేవదీసి యాతనిచేయి పట్టుకొని సవిలాసముగా లోనికిఁ గొనిపోయెను. తోడనే యలకసుందరుఁడుకూడఁ దనకొఱకై దండనాథులు వేచియుందురని చెప్పి కొలువు కూటమునకు బోయెను.

కమల :—స్వయంకృతాపరాధమున కెవరి నేనుందును? నా రంజని ప్రభాకరునితో సంతసముచ్చిక నుండుట చూచి నేనోర్వఁజాలను. నా హృదయముడికిపోవుచున్నది. నా కన్నులు మండిపోవుచున్నవి. రంజని నాయది. ప్రభాకరునిది కాదు. కానేరదు. కానీయను. భాగతసామ్రాట్టును నేను. సామ్రాజ్ఞి యామె" అని యనుకొనుచుఁ దానుకూడఁ గొలువుకూటమును జేరెను. ద్వారము వెలుపల రాజసేవకుఁడును, చెరసాలలోని పహారా జవాను నిట్లు మాటలాడికొనుచుండిరి.

జవా :—అందఱి మొగాలు దిగాలుపడియుండేవి. గాని వీని ముఖము మాత్రము నవ్వుతూన్నట్లె కనబడేది.

సేవ :—విచారము లేదు కాబోలు.

జవా :—విచారమేమిటి? రాజులా కూర్చునేవాఁడు. ఒక నాఁడొక సాహసముచేసినాడు. తన కెదురుగదిలోఁ బన్నీసి యనునామె పట్టుబడి యుండెను. నాఁటిరాత్రి వల్లత్రాడు బాగుగ రెండుబారలు

పైగనున్నది పిల్లయున్న గదిలోనికి దూరుచున్నది. వెంటనే యూతఁడు దానితోకఁ బట్టుకొని లాగెను. అంతనే యది వెనుదిరిగి బుసకొని గదిలోనికి పడగవిప్పుచు దుముకెను. వెంటనే తనపై యున్న త్రిశూలమును దీసి యాపడగపైఁ బడవేసెను. దాని పెనుగాటు చేయగాఁ గోడ లంతయుఁ జక్కుకొనెను. కండ్లమీఁద గుడ్డగట్టుముగ నున్నది. సగములోనికి సగమువెలుపలకు బాలికముల మధ్యనుండి కొట్టుకొనుచున్నది. అంగలుకేక విని బాలిక లేచి భయముచే నేడువసాగెను. ఆనందుడి విని మేము వచ్చునంతకు బాలుడు "అమ్మా భయముపలేదులే. భయములేదు. యేడువకని" యా బాలిక నూఱడించుచుండెను.

సేవ :—అబ్బ యెంత యుపాయముచేసినాఁడు ?

జవా :—ఆ పిల్లను రక్షించెను. తన్నుఁ గాపాడుకొనెను. అతని చర్యలు గుణములుయొన్ని రాత్రులు చెప్పుకొనినను తరుగవు. అతని తీరదు—ఇటుపై నీవే చూచెదవుకదా న్యాయముగ—దాసివి కలుగ నాలనుండి రాజప్రాసాదమును జేర్చుట మాయదృష్టము. మీయదృష్టము. నేబోయెద. తీసికొనిన దున్నన్ని శేషమేమో యని యిప్పటి నాస్నేహితులు నాకొఱకెదురు చూచుచుందురు.

సేవ :—నేనును రాజప్రాసాదము నూతన ప్రభువుగారికి యలంకరింప వలయును. అయ్యో! యేమంటి? అనరాని మాటంటిని.

జవా :—సరే దాసికేమిలే.

అని పరిహాసము లాడుకొనుచు నాయిరువురుఁ దమ నియమిత కార్యము లొనర్చుటకుఁగా నాప్రదేశము వీడిపోయిరి.

౪

సూర్యోదయ మగుచున్నది. రాజప్రాసాదోపరిభాగ మరుణకాంతుల పూఁతలచే మెఱుఁగెక్కి శోభాయమానముగ నుండెను. పూర్వదిక్కున రంగురంగుల బెడగొండలు మనోహరముగనుండెను. పక్షులన్నియుఁ గిలకిలారావములు చేయుచు శ్రేణులుగట్టి నభోంతరాళమున బఱుఁగు

లికుచుండెను. పొగమంచంతయు నంతరింప ప్రభాతవేళఁ బ్రకృతి యభ్యంగన మొనర్చినటుల నినుమడించిన లావణ్యవికాసముతో మెఱయుచుండెను. నూతనజీవనము నూతనవికాసము ప్రతివృక్షము నందును—మొక్కయందును-లతయందును—పుష్పమందును—పండు నందును—వానిపై నిలిచియున్న హిమబిందువునందును—వానిలోఁ బ్రతిఫలించుచున్న యరుణకిరణములందును—నిండి నిబిడీకృతమై పొంగి పొరలుచున్నవి. నీలాకాశము నిర్మలమై వికసిత నీలోత్పలమువలె మెఱయుచుండెను. ప్రకృతిసతి చేతిముకురమున నొప్పు సరోవర జలములం దీరామణీయక మంతయుఁ బ్రతిఫలించుచుండెను.

అట్టిసమయమున రంజని ప్రభాకరులు ప్రాసాదమును వీడి యుద్యాన వనముఁ జొచ్చి మెల్లగా నడచుచు నీసరోవరతీరమును డాయుచుండిరి.

ప్రభా:—యౌవన రాజ కుమారీ!...

రంజ:—అట్లు పిల్చిన నేఁబలుకను.

ప్రభా:—రంజనీ!

రంజ:—నీవు నన్ను బేరు పెట్టి పిలుతువా!

ప్రభా:—సోదరీ!

రంజ:—(స్వగతముగ) నా కీసంబోధనము గూడ నంత సరసముగఁ దోఁచుట లేదు.

ప్రభా:—చూచితివా! ఈ గడ్డిపూలు నీమృదుపాదస్పర్శ నెంత యాతురతతోఁ గూడి యూగులాడుచున్నవో! నీ పాదాంగుళుల ముద్దుబెట్టుకొనుచున్నట్లున్నవి సుమీ!

రంజ:—(ఒక వృక్షమునుండి వ్రేలాడుచున్న పండువంకఁ జూపుచు) నీవా పండు నందుకొనగలవా?

ప్రభా:—అందుకొందును గాని దాని పేరేమి?

రంజ:—యాపిల్, (Apple) అందురు. సీమపండ్లలో నొకజాతి,

ప్రభా:—(కోసి) ఎంతకోమలముగ నున్నది. మనోహరమగు సువాసనగదా!

రంజ:—నాకందనిది నీ కెంతసులువుగ నందినది.

ప్రభా:—మఱి నీకంటె పొడుగుకాదా!

రంజ:—చాల బాగుగఁ జెప్పితివి. “మూడు మునులో” యని నన్ను నిలిచి కొంచముచూచి “యేదీ పొడుగు?”

ప్రభా:—ఇదిగో మూఁడువేళ్ళ పొడుగు.

రంజ:—(కొంచెము మొగమ్ము వాల్చి చూచుచు) నీకు వయసెంత?

ప్రభా:—నీకు?

రంజ:—నాకు పదునెనిమిది. నేను జెప్పితినా? మఱి నీకు?

ప్రభా:—(ఊరకుండును)

రంజ:—నాచేతఁ జెప్పించి నీ వూరకుందువా?

ప్రభా:—నెచ్చెలీ! నిజముగా నా కెన్ని యేండ్లో నే నెఱుంగను. మఱచిపోయినాను. నన్ను మీ యననుఁడు ఖైదుచేయునాఁటికిఁ బది యేండ్లు నిండుగలేవు. తరువాతఁ జెఱసాలలో నెన్ని సంవత్సరము లుంటినో లెక్కచూచుకొనుట మానివేసితిని. ఆమరణాంతము నన్ను ఖైదునందే యుండుమని చెప్పినారు. కనుక దినములతో మాసములతో, సంవత్సరములతో నాకేమి పని యని యూరకుంటిని. లెక్కచూచుకొనుట మానివేసి—నాకు విడుదల నిచ్చు మరణమునకై యెదురు చూచుచుండెడివాఁడను.

ఈ మాటలు చెప్పుచుండఁగనే వాని నేత్రములనుండి నీరు కారుచుండెను. రంజని కూడ నప్రయత్నముగ నశ్రువులరాల్ప మొదలిడెను.

రంజ:—విచారింపకుము ప్రియసఖా! కన్నీరు తేకుము. నేఁ జూడఁజాల” ఇట్లనుచుండఁగనే రంజనికి దుఃఖము మఱింత పొంగి వచ్చుచుండెను.

ప్రభా :—(రంజనిని దగ్గఱఁ జేరఁ దీసి పజ్జఁ గూర్చుండఁ బెట్టి కొని) సోదరీ ! నీహృదయ మతికోమలము. ఏమువకుము. (తనగోట నాపెబుగ్గలపైఁ గన్నీట మీటుచు) ప్రియసఖి! నన్నుఁ జూడుము. నేను విచారించుట లేదు. ఇదివఱకెన్నఁడు నాకంట వేడి కన్నీరు కార్చి యెఱుఁగను కాని నేఁ డేమొ దుఃఖ మాఁగినది కాదు. అది కేవలము దుఃఖ మనియుఁ జెప్పలేను. అపరిమిత దుఃఖము పోయినది! అపరిమితానందము కలిగినది. కష్టసుఖముల సంధిలోఁ గన్నులనీరు గ్రమ్మెను. నీయెదుట నేనానందాశ్రువులు గాక యన్యంబు లెట్లు రాల్తును?

రంజ :—(ఉదయించుచున్న సూర్యునివంకఁ జూచుచు) ప్రభాకరా ?

ప్రభా :—నీ విశాలబాష్పార్ద్రనయనంబు ప్రభాకరుని తేజ మునకు వింతసొబగు గూర్చుచున్నవి. నేనీవింతరంగులపూలఁ గోసి తెచ్చి నీయొడి నింపుదునా?

రంజ :—వలదు. ఆ గులాబిపొదనిండ ముండ్లుండును.

ప్రభా :—అటు లయినచో యీ సరస్సునందలి యీ సహస్ర దళపద్మము తెచ్చి నీ మృదుహస్తములఁ బెట్టెదను. నీవేమిచేయుదువు?

రంజ :—ప్రభాకరునికి సమర్పింతును.

ప్రభా :—నీచేతులతో మహాతేజస్వియగు ప్రభాకరునిఁ దాఁక కలవా?

రంజ :—ఇతరులకుఁ దేటిపాటిచూడ నైన శక్యముగాని వాఁడు కాని, భక్తుల కందరానివాఁడా? ప్రభాకరుఁడు భక్తవత్సలుఁ డనెదరు. అది యసత్యమా?

ప్రభా :—భక్తియనగా నేమి?

రంజ :—ప్రేమ.

ప్రభా :—నీవు సూర్యోపాసన చేయుదువా?

రంజ:—దానిని గురించి చాల వినియున్నాను. ఆ విధివిధాన మంతయు నా మనసునకు మిక్కిలి సుందరముగా నానందదాయకముగాఁ గనఁబడుచున్నది. ఎట్టి పువ్వులఁట-ఎట్టి యక్షిణులఁట-ఎట్టి చందనమఁట-చక్కచక్కల నందనుగు చక్కని కృష్ణాజినము-మనోహరమగు సుప్రభాతము—

ప్రభా:—నిష్కల్మషమగు మనసు-ఆమాట వదలివేసితివేమి? అదియే ముఖ్యము.

రంజ:—ఆ సంగతి వేఱె చెప్పెడిదేమి? ఆ సమయమునఁ బాహ్యద్రవ్యముల నెదుటఁ బెట్టుకొని సవితృమండలముపై దృష్టి నిలిపి నప్పుడు కల్మషమెచ్చట నుండగలదు?

ప్రభా:—నెచ్చెలీ! నాకు నీ సంగతి చూడ మిగుల వింతగ నున్నది. మీరు యవనులుగద-నీ కీయార్యాచార సాంప్రదాయములపై నింత ప్రీతి కలుగుటకుఁ గారణమేమి?

రంజ:—ప్రియసఖా! తన కాధార భూతమగు జలమునే శోషింపఁజేయు సూర్యునిఁ జూచినఁ గమలమున కంత ప్రీతియేల?

ప్రభా:—లోపలను వెలుపలనుగూడ నెంత నిశ్శబ్దముగ నున్నది? ఈ ప్రకృతియంతయు నిశ్చలమై మనవెనుక నొక జవనికవలె నున్నది. తెరముందు నిలిచి నిన్నటి నాటకమందలి పాత్రలవలె, మన మిరువుర మేమో కథాకలాపము వినిపించుచుంటిమి. కాని మన నాటకమునకు ప్రేక్షకు లెవ్వరును గానవచ్చుటలేదు. ఇది బహిరంగ ప్రదర్శనము కాదు కాఁబోలు!

రంజ:—కాదు. అంతరంగికాభ్యాసము. మన మిరువురము నటీసూత్రధారులము.

ప్రభా:—అట్లయిన నార్యావర్తయవనావర్తములు రెంటిని సంతసింపఁగల నాటకము ప్రయోగింపవలయు.

ఇట్లనుచు నిరువురు నుద్యానవనము వీడి రాజప్రాసాదము చేరిరి.

మన్మథుఁ డామహానాటక రాజమును రచించుటకుఁ బ్రారంభించెను.

౫

కమలాకాంతుఁడు రంజనియందు బద్ధానురాగుఁడై యుండుటయుఁ గొన్ని రాజకీయకారణములచే నలినసుందరుఁడు కమలాకాంతుని కిచ్చి వివాహము చేయ నంగీకరించుటయుఁ బిదప రంజని ప్రభాకరుని యెడల నధిక గౌరవానురాగములఁ జూపుటచేఁ గమలాకాంతునకు సహింపశక్యముగాని యీర్ష్య జనించుటయు నిదివఱకే సూచింపఁబడి యుండెను. నేఁడు యవనదండనాథుఁడగు సంతియోగుఁడు కమలాకాంతుని దర్శింపరాఁగా వారిరువురకు రహస్యాలోచనాగారమున నిక్రిందివిధముగ సంభాషణము జరుగుచుండెను.

కమల :—మూఁడు దినములలో దండు బుట్టింపవలెను. నేను కన్నులారఁ జూచితిని. వాఁడు కృతఘ్నుఁడై యిచ్చటి గుట్టెల్ల బయటకుఁ జేరవేయుచున్నాఁడు.

అంతి :—అట్లయినచో నాతనికి గఠిన నరకము తిరిగి యేల వేయరాదు. ?

కమల :—అందులకే రహస్యము నేఁ జెప్పితిని గాదా-ఈతఁడు కూతునకు వశ్యుఁడు కూతురు పిలకి దాసురాలు. గోడలకుఁ జెవులుండును. ఎవరికిని దెలియరాదు. చక్రవర్తి తల్లిలేని ముద్దుబిడ్డకుఁ గష్టమును చేయఁజాలఁడు. అతనితో నీవిషయములు ముందుచెప్పి యాతని మనస్సునకు క్షోభ కలిగించు టేల ? జరిగినతరువాత జరిగిపోయినది. జరిగిపోయినదానికి విచారించిన ఫలమేమి యని యేదో రీతిగ సమాధాన పెట్టవచ్చును. నే నిన్ని మాటలవాఁడను గాను. నీకీయవన దేశ మాక్రాంత మగుట కిష్టము లేదని మూఁడు దినములలో నీయనిష్టమును దెలియఁజేయుము.

అంతి :—అట్లే చేసెదను.

కమల :—నేనుగూడ త్వరలో దర్శించెద నని చెప్పి

యిరువురును స్వకార్యనిర్వహణార్థమై యేగిరి.

౬

మేడపై విశాలమగు నొకగదిలో దంతపు కుర్చీలును మేజాలును బట్టుతివాసులపై నమర్పఁబడి యుండెను. నారీమణు లారతి పట్టుచున్నటుల నేపుగ లేచి పూచినపూలతలాగున, మానికము తలఁదాల్చి, పడగవిప్పి యాడుచుండిన కృష్ణసర్పము పోలిక, పోతపోయఁబడిన దీపస్తంభములయందు సుగంధతైలదీపములు బాగుగఁ బ్రకాశించుచున్నవి. శృంగారముగఁ బైకప్పునకమర్పఁబడిన గులోబులును, రంగు రంగుల చిత్రవర్ణములతో శోభిల్లుచుండెను. గవాక్షమునుండి యవ్వలి యంధకారమున మినుకు మినుకుమని మెఱయుచున్న నక్షత్రములు గానవచ్చుచుండెను. ఒక సోఫాపై నలకసుందరుఁడును చెంతనే యొక కుర్చీపై రంజనియు నాసీనులై యుండిరి.

అలక :—ఏమి గ్రహించితివి?

రంజ :—(ఊరకుండును)

అలక :—ఇన్ని దినములనుండియు నీ వతనికడ నేమిగ్రహించుచుంటివి?

రంజ :—ఆర్యుని సత్ప్రవర్తనోత్కృష్టతను గ్రహించుచుంటిని.

అలక :—మనకు గావలసిన విషయమేమైన—

రంజ :—పరదేశములపై దండెత్తుట పాపమనికూడ నతనివలన గ్రహించితిని.

అలక :—(మందహాసముతో) ఎందుచేత?

రంజ :—"ప్లేటో" యుపదేశించినను. "సోక్రటీసు" వాదించినను, "యేరిస్టాటిల్"; బోధించినను, సృష్టి పశుబలముపైఁ గాక, ధర్మముపై నాధారపడియున్నదని కదా చెప్పుదురు.

అలక :—కనుక?

రంజ :—ఒకరు మఱియొకరికంటె బలముగ నున్నంత మాత్రమున, బలవంతులు బలహీనులకడనుండి వారి సర్వస్వమును, గ్రహిం

చుట పాడియగునా? దోపిడీగాండ్రు శిక్షాపాత్రులు గదా? వారిని శాసించి దండించు రాజులే దండార్హులంటి మను వాదులుపేరు పెట్టి దోపిడీచేయఁ జూచినఁ జెప్పవలసిన దేమి? కంచియే చేనుమేసిన దిక్కు కలదా?

అలక:—అనాగరకులును మృగప్రాయులు నైన వారియెడల గరుణ వహించి వారికిఁ గొంచెము క్రమశిక్షణ మొసంగఁ బూనుటయుఁ బాపమే కాఁబోలు?

రంజ:—ఎవరైనను వచ్చి "గురువులుగాఁ దయచూడవలె" నని వేఁడి, శిష్యత్వమును గోరి వచ్చినప్పు డుపాధ్యాయత్వమునకుఁ బూనుట సరసముగాని లేనిచో నీబలాత్కారనాగరకతా విద్యాదాన ప్రహసనము నవ్వులాటగ నుండును. అదియును గాక యార్యులు మన యొద్ద నభ్యసింపఁ దగినవిద్య యేదైన నున్నచో, నార్యులకడ మనము గ్రహింపవలసిన సంగతులు పెక్కులుండును. అట్టి సందర్భములో యుద్ధముకన్న వేఱుమార్గమే ప్రయోజనకారి.

అలక:—ఇఁక నీ శిష్యునకు సెలవొసంగెదవా? మణిహార వృత్తాంతము మన కవసరముకాదా? నీ యుపన్యాసమున కంతకును సారాంశ మిదియనియే నాబుద్ధికి దోఁచుచున్నది. కానిమ్ము. నేను నీకొక్కటియే చెప్పదలఁచుకొంటిని. శ్రద్ధగ విని బాగుగ నాలోచించు కొనుము. కాకికి కాకిపిల్లయే ముద్దు గాని కోకిల యెన్నటికిని గాదు. రామచిలుక యూరపిచ్చుక నెన్నటికిని వలవదు. స్వజాతి స్వధర్మము లపై నభిమానము జీవులకు సహజలక్షణము. నేఁబోయి వచ్చెదనని కఠినముగఁ బల్కుచు వెంటనే యామందిరము వీడి చనెను.

రంజ:—"స్వజాతి—స్వధర్మము— బుద్ధిహీనంబులగు మృగపక్ష్యాదుల సాదృశ్యము లప్రస్తుతములు—ప్రేమ దివ్యాంశము.—కౌముదీ ప్రసారమువంటిది. ప్రేమ ప్రసారము.—హృదయపద్మ మాప్రభాకర సందర్శనంబున వికసించినది. అదియు సహజలక్షణ మెట్లగును? సహజము

కానిమ్ము—అవమానము కానిమ్ము—నాతప్పి మెచ్చనిమ్ము—తిట్టనిమ్ము—బంధువులను దోషినానని పల్కనిమ్ము—దూషింపనిమ్ము—పుణ్యమైనను సరే—పాపమైనను సరే, నాహృదయము ప్రభాకరునకు పత్రమైనది. సాహసోనా దుఃఖమే నన్ను [illegible] నే నాతనినే ప్రేమించుచు బ్రహ్మచారిణిగా నైన నుండుటకు మనోనిశ్చయము చేసికొంటిని. ఇంక వేయునపాయములతోఁ గుటుంబముతోఁ బనియేమి! నాహృదయేశ్వరుఁడు నన్ను వరించుఁగాక. నే సావిత్రి నయ్యెదను!" ఇట్లు చింతించుచుండఁగనే ప్రియంవద యను రంజనీదేవి చెలికత్తె ఖిన్నవదనయై మెల్లగ నామెను సమీపించెను.

రంజ:—ఏమమ్మా—ఇట్టి సుందరమగు చల్లని రాత్రివేళ ఖిన్నవదనవై మూఁపట్టుచుంటివి? ఒక్కసారి నవ్వి చేసినచో నిలిచియుండు కష్టములు గాని, దుఃఖములు కాని, యెక్కడైన జూపట్టునా?

ప్రియం:—ఏమని చెప్పఁగలను! నేనిక్కడకు వచ్చుచుండఁగా—ఆ—కావలుఁడు నను బిలిచి "మీ రంజని లోన నున్నదా!" యని యడిగెను.

రంజ:—బాగు.

ప్రియం:—"నే నిదే పోవుచుంటిని. చూడలేదు. ఉండిన నుండవచ్చును. అయిన నిప్పుడామె ప్రభాకరునిఁ జూడఁబోవు సమయము నైనది." అంటిని. అందుకనే యాగ్రహముతోఁ "పాప మీయమ్మకు రాత్రియే కదా!" యని యింకను మాటలాడి తెల్లవారు యుగ నప్పుడప్పుడు కెంతయో తంటాలు పడఁజొచ్చె. ఏమి! అట్లనుచుంటి వేమి యని యూరకొనక తిరిగి యడిగితిని. అంతట వాఁడు ముఖమున నకస్మాత్తుగ వింత తెలివి పొడచూపు "ఔను. వాని కింక నీ రాత్రియు తేవపగలుతో నాయుర్దాయము నిండునట—ఒక కాలజ్ఞుఁడు నాకుఁ జెప్పినాఁడు. సరే దాని కేమి! ఇప్పుడు నేను మీ రంజనిని జూచుట కనిదో బయలుదేరితిని. పద. నే వచ్చుచుంటి నని చెప్పు" మని

ముందుగ వెళ్లుమని త్వరపెట్టెను. ఇంతలో నీకై వనుండి మీ తండ్రి గారు వచ్చుచు నెదురుపడిరి. ఎందరో పెద్దలు మాటలాడుచుండిరి. నేనిట వచ్చితిని."

ప్రియుంవద యిట్లు చెప్పుచుండగనే, రంజని సోఫాపై కొరిగిపోయి మూర్ఛపోయెను. ప్రియుంవదకు సంగతి తెలియక యేమో చెప్పుచుండెను. తరువాత తన ప్రియసఖ యవస్థ తెలిసికొని, శీతలోపచారములు చేయ మొదలుపెట్టెను.

రంజ:—(కొంతసేపటికి తెలివివచ్చి) హా! ప్రభాకరా! మన్మనోహరా! జీవితేశ్వరా! నన్ను విడిచి, యీ లోకమును విడిచిపోవ సంసిద్ధుడవై యుంటివా! ఏమిగతి!

ఈ మాటలు ముగియకపూర్వమే రంజని యంతఃపురమున కమలాకాంతుడు ప్రవేశించెను. ఆమె మాటలు విని,

కమ:—రంజని! నీ కేమిలోటు. ఈ లోకమున పుట్టిన వెన్నిగిట్టుట లేదు. అన్నిటికొరకును మన మీరీతి వాపోవుచుండుట తగునా! ఊరడిల్లుమా రండెల్లుము.

రంజ:—ఎవరు మీరు? నా ప్రభాకరుని ప్రాణములు తొలగించుకొని పోవ వచ్చిన ధర్మమూర్తులా? అయ్యా! మీకు స్వాగతమిచ్చుచున్నాను. కాని నేను మిమ్ములను కొన్ని ప్రశ్నలడుగ దలచియుంటిని. దయయుంచి నాకు యథార్థములగు సమాధానములిత్తురా?

కమలాకాంతుడును ప్రియుంవదయును ఒకచ్చవడి మాచుచుండిరి. కమలాకాంతుడుండి యొకరెవ్వరును గూర్చుండు మునుపే, వ్యాకులముగ నొక కుర్చీని రంజని సోఫాప్రక్కకు లాగుకొని కూర్చుండెను.

రంజ:—ఓహో! నీవా! ప్రియంవదా! నేటికి మన నాటకము ముగించితిమి. ఇంక నీకిచ్చట నేమిపని? నీవు పోయి హాయిగ బండుకొనుము. చాల రాత్రి యయినది.

తోడనే ప్రియంవద యాస్థలము వీడిపోయెను.

రంజ:—నన్నుం బోలినసుఖవంతి మఱియొకతె లేదు. కావుననే యవిచ్ఛిన్నమగు దీర్ఘనిద్ర యవిచ్ఛిన్నమగు దీర్ఘసౌఖ్యము నొసం గూర్పనున్నదిగదా ఏమందువు కమలాకాంతా!

కమల:—నిజమే! నీవుచెప్పిన దానియం దసత్యమేమియు లేదు.

రంజ:—అయినచో నీకట్టి నిరంతరసౌఖ్యమును కలుగనీ! అని మొలనుండి బాకుతీసి మహాకాళివలె విజృంభించెను. నిరాయుధుం డగు కమలాకాంతుండు భయముతో గజగజ వడక మొదలిడెను. ఇంతలో జాటునుండి యంతయు వినుచున్న ప్రియంవద, తలుపులు లోనను ద్రోసివచ్చి, రెండుచేతుల రెండు తెల్లని మెఱుపువంటి మహాయుధములం జూపి యాస్థలమునకుం జేరెను.

రంజని:—(కమలునితో) ఖబర్దారు!

కమలాకాంతుండు మాఱుమాటాడక కుర్చీలో జతికిలంబడెను. ఆయుధపాణియై యెదుట రంజని మహాశక్తిస్వరూపము దాల్చి నిల్చెను. ఆయుధముల నిరుగేలం బూని వెనుక మందహాసముతో నప్రమత్తురాలై నిల్చియుండెను. కమలాకాంతునకు భయమువేసి రంజనికిం గోపము చేసెను, నోట మాట రాకుండెను. ఇట్లు కొన్ని నిముసములున్న పిదప—

రంజ:—కమలాకాంతా! అట్లు వణకుచుంటివేమి! ఒకరికి మంచిదని చెప్పిన సౌఖ్యము నీకనుభవించుటకు భయమగుచున్నదా? కాలజ్ఞుడు నీకింక నాయుర్దాయ మున్నదని చెప్పెనా? మాటాడవేమి! నోట మాట వచ్చుటలేదా యేమి? ప్రియంవదా! మనము మాటలాడింతమా!

ప్రియం:—అదెంతపని!

యని కత్తి ఝళిపించుచున్నది. కమలాకాంతుం డులికి కత్తి కేత వేయ మొదలిడెను,

రంజ:—కిక్కురమనక నోరుమూసికొనుము. లేనిచో నిప్పుడే నీకంఠనాళమున నాకత్తి దించెదను. నీకవకాశ మొసంగితిని. ఈశ్వర ప్రార్థన చేసికొనుము.

లోకమంతయు నిద్రించుచున్నది. అర్ధరాత్రమైనది. గదియందు స్వచ్ఛమగు దీపకాంతి దట్టముగ నిండియుండెను. గవాక్షమున కవ్వల గగనవీధిని వెల్లమబ్బులు వేగముగఁ బరుగులిడుచున్నవి. చంద్రోదయ మైనది. చల్లనిగాలి సోరణగండ్లనుండి లోనికి వీచుచున్నది. క్రోధ భయావేశముచేఁ గలిగిన స్వేదజలమును బూర్తిగ నార్చుచుండెను.

కమలా:—రంజనీ! దైవప్రార్థన చేసికొనుమని నాకొంత యవకాశము కలిగించితివి కదా! నాకు దేవుఁడు లేఁడు. ఉన్నచో నేఁ జేసిన మహాద్రోహములలో నొక్కదానినైనను నేఁ జేయఁ జాలి యుండను. నే చేసిన ద్రోహములన్నియుఁ దలఁచుకొనగ నాకుఁ జాలనగ భయము గలుగుచున్నది. అయ్యో! నేను స్వరాజ్యమునకు నాశనకారణుఁడ నైతిని. స్వధర్మమును వీడి యవనులలోఁ గలిసిపోయితిని. నీవు ప్రభాకరుని యెడ నెక్కుడు ప్రేమ చూపుచుంటి వని మత్సరమున నే నంతి మోహనునితోఁ గలిసి కుట్రచేసి ప్రభాకరుని రేపు రాత్రి తుదముట్టింప నిశ్చయించితిని. అంతే మోహనుని పంపున రేపురాత్రి ప్రభాకరుని శయనాగారమునఁ బాలలో విషము కలుపఁబడును. కృష్ణసర్పము విడువఁబడును. అవసరమైనచోఁ దెల్లవారులోపున నే పంకా లాగువాఁడు పుణ్యముకట్టుకొనుటకు సంసిద్ధుఁడై యుండెను. ఇట్టి ఘోరపాపములు చేసినట్టియుఁ జేయఁదలఁచినట్టియు, నాకు చచ్చుటకు భయమగుచున్నది. కావున నన్నుఁ బ్రాణములతో విడిచిపెట్టుమని దేవునకు మాఱుగా నిన్నే ప్రార్థించుచున్నాను. అని బాలునివలె రోదనము చేయుచు రంజని పాదపద్మములపైఁ బడి రెండు చేతులుఁ బట్టుకొనెను.

రంజ:—ప్రియంవదా! ఈతనికిఁ బ్రాణదానము చేయుమన్నా!

ప్రియం:—ఏదానమునకైనను సత్పాత్రము కావలెను గదా!

కమలా:—ప్రియంవదా! నీవు కూడ నార్యయువతివి. నేనార్యుఁడను. రాజపుత్రుఁడను. ప్రియమునుఁ బలుకుము.

ప్రియం:—మన యీ యార్యత్వము రాజత్వము మంటగలిసినట్లే యున్నది. ఆ మాటెత్తకుము. సిగ్గుచేటు.

రంజ:—నిన్ను మేమిప్పుడు వదలిపెట్టినచో నేమి చేయుదువు?

కమలా:—మీ కిరువురకు నిరువదివేల నమస్కారములు చేసి మాఱుమాటాడక మఱియొకని మొగము చూడక మా దేశము పోయెదను.

రంజ:—వట్టిమాట కేవలమబద్ధము.

ప్రియం:—వెంటనే యీ యుతిమోహనునికడ కరిగి మాయా యోజనలు చేయును.

రంజ:—అగునా? కాదా?

కమలాకాంతుఁడు మాటలాడక యూరకుండెను.

రంజ:—ప్రియంవదా! ఈ రెండవ యంతస్తునందు దీని గోడగదిలో నునిచి బెట్టి తాళము వైచెదము. ఎల్లుండి ప్రొద్దునఁ దీయుదము. చెప్పిన మాటలు ఋజువైనచో నెల్లుండి వాని దేశము పోవచ్చును. లేనిచో యముని దేశమున కరుగవచ్చును. ఈ లోపుగ వీఁడు చెప్పినదాని సత్యాసత్యములు విచారించి నిర్ణయింతము.

ప్రియం:—అగు నది మంచి యాలోచన (గోడతలుపు తీసి) 'రావోయి' నీచుఁడా యింటిలోనికి.

రంజ:—కమలాకాంతా యేమి చేయుదువు? తప్పదు నడువుము.

కమలాకాంతుఁడు మాఱుమాటాడక తలవంచుకొని యరుగఁజొచ్చెను. ప్రియంవద చెప్పినట్లు తలుపుమూసి తాళము వైచెను. పైకది మామూలుగోడవలెఁ గనబడుచున్నది.

రంజ:—ఇఁక నెంత రాత్రి యున్నది.

ప్రియం :—[గవాక్షమునుండి చూచి] అదిగో వేగుచుక్క పొడిచినది.

రంజ :—ఒక కాగితమును కలమును దెమ్ము.

ప్రియంవద వానిని బట్టుకొని వచ్చును.

రంజని వానిని సందుకొని యాలోచించి యొక లేఖను వ్రాసి "ప్రియంవదా! ఇది చూడు"

"ప్రియసోదరా! నేనిరాత్రియంతయు రంజని చేతను ప్రభాకరుని కనుట గడపితిని. నా చెలులనో యనకుల్లు గ్రహించిరి. అందుచే దగిన ప్రతీకారము చేయుచున్నారు. కనుక నేను తెల్లవారగలంతయు వీరింటనె గడిపి, యూడిగములవారు గ్రహింపక, తెల్లవారి వెన్నెలలో వేట వేడుక పుట్టించి ప్రభాకరుని నడవులలోనికి గొనిపోవుదును. తెల్లవారి ప్రభాకరుడు నిద్రలేచి నచ్చుట నాటంకపఱుప కేడ్పులాగున కావలివారలకు నాజ్ఞ యిచ్చితిని. ఎల్లుండి సూర్యోదయమునకో, మధ్యాహ్నమునకో నాకు నిశ్చయముగ నెఱుంగజాలను. కావున నీయుత్తరము వ్రాయుట యైనది. నేజెప్పిన చొప్పున నపుడు వ్రాసి ప్రభాకరుని ననుకూలునిగ— కాదు నా కనుకూలునిగ— ఈ కార్యసహాయునిచేసిన యుంపిన వని నమ్ముచున్నాను.

ఇట్లు

నీ నమ్మిన ప్రియసోదరుడు,

కమలాకాంతుడు."

ఎల్లున్నది!

ప్రియం :— బాగున్నది.

రంజ :—మాట వెట్టిని, సామాన్యబుద్ధి మఱియొక మాట తీయుము.

ప్రియం :—అవును. మఱి వ్రాయుట మానితిమి, అని గోడ తలుపు తెఱచెను.

కమలా:—ఎల్లుండి అయినదా! నేఁడే వచ్చునా?

ప్రియం:—ఆఁగుము. కదలిన మొదల నీతల యెగురఁగొట్టుదు. ముద్రవేయు సంగర మిటు తెమ్ము.

రంజ:—ఇయ్యనిచో చేయి నఱికి యిటు తెమ్ము. మనమే తీసికొందము.

కమలా:—వలదు తీసి యిచ్చెదను. (ఉంగరమిచ్చును.)

ప్రియం:—పరికిపందా! ఇఁక గొందెము లోపలికి జరుగుము. అని తలుపు మూసి బిగించెను.

రంజ:—[ఉంగరముపైఁ గమలాకాంతుని ముద్రవైచి] ప్రియంవదా! ఇదిగోఁ జీటీకొనుము.

ప్రియం:—నేనే పోయి వచ్చెదనని యొకతెను దైకొని యుంటి వేగాని కృపాణమువైపు నడిచెను.

రంజ:—శుభముగుఁగాక. అదిగో యొక్కఁడే యేగుదెంచుచున్నది. ప్రభాకరుని దృష్టి మొన్నాళ్లైనదో! యెవఁడును గాంచ్కత్యములకుఁ దీర్పఁగొనుటకై యొకవనమువరకుఁ జనినాను.

ఎన్ని యెండనాళ్లు గాచితిని. ఒక రాత్రియెగా నిద్దురగను కలిగినది. ప్రేమగలవారి కదియే పెన్నిధియగునుగదా తెలియును గాబోలు!

౨

ప్రభాకరుఁడు యవన దేశమున రాజప్రాసాదమునఁ బంజరములోఁ బెట్టఁబడిన సుకుమార ముద్దుచిలుకవలెఁ బెంపఁబడుచుండెను. ఆతనికి సమస్తసౌకర్యములు కూర్పఁబడెను. ఏమియుఁ గొఱఁత లేకుండెను. ఆటపాటలు, పాటలు, నాటక ప్రదర్శనములు నుద్యానవనవిహారములు, నిరంతరముగ సాగుచుండెను. ఒక యవనవృద్ధుఁడు వచ్చి ప్రభాకరునకు యవనభాష నేర్పుచుండెను. కొలఁదికాలముననే ప్రభాకరుఁడును యవన భాషలోనే సంభాషించుట మొదలిడెను. చిత్రకారులువచ్చి యతని

యువనయువతులు దేవరూపసౌందర్యములు పెంపొందించుకొన్నగల కాంత్రి ప్రభాకరునితోఁ జర్చించి పోవుచుండిరి. అప్పుడు సూర్యుడు పశ్చిమ దిశయందు నాలుకనుండియుఁ దేవో మిత్రపుత్ర ఘనములను ఫలములను. నలువంకల ములను, ప్రభాకరుని కంఠముఁ దాను స్వయముగఁ గట్టి యున్నాట్లోష్టి సలిపి పోవుచుండెను. రాజను వచ్చి యానూతనవధుఁ గానుకలగుచు పగనముగఁ బ్రసంగించి యువరాజ దేశముయొక్క యాదాన్యక్షేత్రము సంచుక గర్వముతో నుగ్గడించుచుండెను. మఱియొక్కటు తెలుపుచుండెను "ప్రియసఖా! ప్రభాకరా! నిజమునకు నాయొరవు స్వప్నమని తెలిసుమా! ఇది యుత్తమస్త్రీ యొసగిన చేతిభాగ్యము? కాని మీలో నట్టిది లేదు కదా!" అని మెల్లగఁ బ్రభాకరుని హస్తమునఁ దన హస్తము కప్పుకొని పలుకుచుండెను.

మేడపైని గదిలోఁ గమలాకాంతుని కంఠమునపైఁ దనబాహువు మున పెట్టి మాటలాడుచున్నపుడు ప్రభాకరుఁడు దుకిలికిపడి నిద్రనుండి మేల్కాంచెను. గదిలో సుగంధతైల దీపములు నిశ్చలముగ వెలుఁగుచుండెను.

ప్రభాకరుఁడు తలుపులను తెరచి గవాక్షముగడ కరిగి యచ్చటి చంద్రకాంతములోనికి దృష్టిఁ బ్రసరింపఁ జేయుచుండెను. దూరమున రంజని మేడజాలకములనుండి వెలుఁగు కనఁబడుచున్నది. ఆకసమున రంగు రంగు పావుల బుడ్డవలె నక్షత్రములు మెఱయుచుండెను. ఈరీతిగా నతఁడు తనలో ననుకొన జొచ్చెను. "ఏమిది! ఎన్ని సంవత్సరములైనది! నాథా! మేలుకో" అని హఠాత్తుగ వచ్చి నన్ను పట్టి లేపినట్లు కల వచ్చినది. కల కాదు. ఇంకను నిజముగా వచ్చి తట్టినట్లే తోఁచుచున్నది. ఈ గవాక్షమునుండి గగనమార్గమున వెడలి పోయెను. జాలకము లడ్డురాలేదు. కాంబోలు! ఇంతే పిచ్చివాఁడ నగుచుంటి నేమి? కలఁగంటిని! కల్లయా! నిజమా? అను సందేహమా! నేను మేలుకొన్నను నిద్రించుచున్నను సర్వము స్వప్న కథవలెనే

యున్నది. ఇవి వటిలో మూడవం మున్నై [illegible] బూవి [illegible] మొదటి
యంకము. రెండవ లోంకము చెజనారి. ఇది మూడవ [illegible]
రాజమండ్రము ముప్ప [illegible] వేసి వేసి [illegible]
లేదా! సఖుని సౌఖ్యము నా సౌఖ్యము [illegible] నా
కము చూచుచు ఆనందము [illegible] ముండడు
కదా! ఎక్కు [illegible] బూవి [illegible]
తీరమున నాకు లాడుకొనిన [illegible] కిరి [illegible]!
పొంగోలువా గంగ, పావన [illegible] గంగ లో [illegible]! ఆ గంగా
నదిలో కిరి నేను [illegible] స్నానము చేయుదునా! [illegible]
యుద్ధరికొంక వెంటనే యుద్ధరికి వత్తునా! అహా! ఎంత [illegible] నా
చితిని. ప్రాప్య మాకు సామగ్రాము [illegible] దృశ్యముల [illegible] చెలిచి యెన్న
వంచకరిమ [illegible]? ఆ [illegible] హృదయస్థానమునా [illegible]
డరి. యాఘ్రాణించుదునా? నా కీరుస్వగుప్తలు. [illegible]. చంది
నములు, ఇట్టి పరుపులు [illegible] గివెలు, [illegible], ఆట పాటలు,
హాస్యములు, వనవిహారములు, ప్రేమ గోష్ఠులు, నగస్తి మొగము
ముత్యములు. ఇనుపుగోడ నేను బంగారులో చేసిన
వంకెల సంకెలయే గానీ మాత్రమే! నేను కరి యూనాధ్యాపత్త
ములో బడిపోవలెను. మెట్లను ఒడిపివేసి [illegible]. గొల్లుకొని ఏట
బడుచుండుటలేదా! ఎవ స్థానమున నెన్న దేశమును చాలించుటయే
భగవంతుని సృష్టిసముచయము తాని కాని నాకు కూడ కదా?
ఆహా! దేవి నా కీరూపతృష్ణ కలిగించినది. [illegible] సముద్రము సంకెలను,
జననమంద్రము కంటెను, ప్రియుప్పు [illegible] సౌందర్యసాగరము నాకద్దు
నూరుచున్నది. స్నేహపాత్రము [illegible] ప్రియవచనోపచారములచే
ముందడుగు పడకుండకలాగున దాసుని బంధించుచున్నది. ఆహా! [illegible],
యాంపాలు, యూవరాలలు, [illegible] స్నేహము, స్నేహితురాలికంటె
సాక్షాత్ [illegible] దరికంటె నెక్కువగా నాయుందు గనుచుంచు నా ప్రేమ

సర్వమును శోధించికొని పోవలయును. నాకడ బనిలేకయే యేమేమో మాటలాడుచు నూరక సంభాషణము చేయుచుండును. ఇంతింతనరాని యానందమునొందు నాకన్య—ఇదిగో వచ్చుచున్నది.”

రంజని దూరమునుండి చిఱునగవుతో వచ్చుచుండెను. ప్రభాకరుఁ డామెను సమీపించెను.

రంజ:—ప్రియసఖా! అట్లు మాచుచుంటి వేమి? నీకన్నులెఱ్ఱఁబాఱినవి. రాత్రినిద్ర సరిగ పట్టలేదా?

ప్రభా:—రాత్రులు నాకు నిద్ర సరిగపట్టుట లేదు. నీకంటికొలుకులఁగూడ నెఱుపున్నదేమి?

రంజ:—నాకును గన్నుమూతపడదు. త్రాగలేక పోర్లు తన్నినపాలవలె వెన్నెల యెంతవ్యర్థముగాఁ గాయుచున్నదో యని శోచుచుందును. అందఱు హాయి నిచ్చుచున్నదను చల్లగాలి నా హృదయములో నేమో రగులుగొల్పుచుండును. స్వచ్ఛమగు ప్రకృతియందలి సౌందర్యమును లేపి దానిసుందర నా రూపము డిందుపఱచి నాకు నస్పృహత కలిగించుచుండును. నా యుద్యానవనమునకుఁ బోయితినా యందలి పూలతలప్పుడే వికసింప నేలయని నాకుఁ గోపము గలుగుచుండును. నీకడకు వత్తునా యన్నియు మఱచి పోవుదును. ఒక్కొకతరి నన్ను నేనే మఱచి పోవుచుందును.

ప్రభా:—నీవిచ్చటికి రానపుడు నేనును మాయార్యావర్తము పోవలెనని యెన్నియోసార్లు కోరుకొనుచుందును. మనోనిశ్చయము చేసికొనుచుందును. కాని నిన్నుఁ జూచినతోడనే నా కోరికలు సంకల్పములు నన్నియు నీడేరినటులనే హృదయమున కెక్కడలేని శాంతియుఁ గలిగి బాలునివలె నీ సల్లాపముల నెంతకాల మైనదియు నెఱుఁగకుండ విందును. మనోరంజకమగు కలయందువలె నెన్ని సంవత్సరముల యనుభవమో యొకత్రుటికాలములోఁ గలుగుచుండును.

ఎన్నియేండ్ల కాలమో యీ యనల్పానందసౌఖ్యమున మునిఁగి తేలియాడుచుండ మా యొక్క కలిమానిష్య యడఁగనే జరిగి పోవుచుండును.

రంజ:—మనసు కలసినవారికిది సహజమే కద.

ప్రభా:—కాని నేఁడు నాకొక్క కల వచ్చినది.

రంజ:—కలవచ్చిన వచ్చుఁగాక! అందుకు నీవు 'కాని' యననేల? చూతము. ఏమనవచ్చినది చెప్పుము.

ప్రభా:—దైవమునకసూయ యుండుఁగదా యని నేను 'కాని' యనవలసి వచ్చినది.

రంజ:—(మోమున చింతకదిగులుపాటు పొడసూప) నీ మాటలు నా కేమియు బోధపడుట లేదు. ఏమైనను మన మనవుర మొకటే కాని రెండు కాదు. నేనట్లు కానీను. నీవు కావలదు పాపిష్ఠి దైవము మనల నేమిచేయగలఁడో చూతము! ఏమందువు?

ప్రభా:—రంజనీ! నిన్న రాత్రి నీవు వచ్చెదవని నేను 'పేపర్' తీర్చు దీసిపెట్టుకొని చదువక నీకొఱకై యెదురు చూచుచు వేచి యుండియుండి యెప్పుడో నిదురఁబోయితిని.

ఆ నిద్రలోను గలవచ్చినది. ఋషివాటిక భస్మమైన తరువాత మఱునాఁడు మా తాత నన్ను వెదకికొనుచుఁ గాలిపోయిన గుడిసెలలో దిరుగుచుండెను. ఈ మేడపైనుండి నేనతనిని జూచితిని. అతఁడు నన్నెలుఁగెత్తి ప్రభాకరా! అని పిలుచుచుండెను. ఆ పిలుపు నాకు వినఁబడుచుండెను. కాని కంఠస్వరము మునుపటివలె లేదు. నేను 'ఓ' యని పలుకఁబోయితిని కాని నా కంఠము మందారమాలతో బిగించఁబడెను. నా కనులనుండి కన్నీరు వరదవలె నార్యావర్తము మీఁదుగాఁ బ్రవహింపఁ జొచ్చినది. ఇంతలోఁ గమలాకాంతుఁడు వచ్చి "ఓరీ! కులభ్రష్ట! నీచా! యని యేమేమొ మానవు నోటితో నుచ్చరించుటమాటటుండ మనసునఁ దలఁపనైనరాని మహాపాతకము మన యిరువురపై మోపి నా కంఠముపైఁ దన బాకు దీసి పొడువఁ

బోయెను. ఇంతలోఁ బెద్ద మెఱుపు మెఱసిన ట్లయ్యెను. నేఁ గనుల మూసికొంటిని. కమలాకాంతుఁ డేమయ్యెనో నే నెఱుఁగ. నా తాత వచ్చి తన చల్లనిచేతులతో నన్నుఁ దట్టుచుఁ "ధర్మము కాపాడుకో—నాయన! ఆపగలుపొందకు వత్సా! మేలుకో" యని నన్ను లేపెను. తోడనే నాకు నిజముగా మెలఁకువ వచ్చి లేచి కూర్చుంటిని. ఆ వృద్ధ ఋషియు వెనుకకుఁ దిరుగకయే—తననెరసిన కనుబొమలు భ్రూమధ్యమునఁ గలియ నా ముఖముపైఁ దన నిశ్చలదృష్టి నిలుపుచు నీగవాక్షమునుండి దూదిపింజవలె దాఁటి తెల్లమబ్బువలె నంతరాళమునఁ దేలియాడుచు జరిగిపోయెను. కనుదూర మేఁగునంతకు నేను నిశ్చేష్టుఁడనై నన్ను మఱయక చూచితిని.

"ఏమందువు? అని నన్నడిగితివి. అంతయుఁ జెప్పితిని. ఏమందువో చెప్పుము."

ప్రభాకరుఁ డిట్లు తన స్వప్నవృత్తాంతమంతయు సన్నని కంఠస్వరముతో సవిచారంబగు మోముతోఁ దనచేతులతో యువరాజకుమారి రెండు చేతులు పట్టుకొని తలవంచుకొని చెప్ప ముగించుచుండ రంజని తన బాహులతలు సాచి యాతనిఁ గౌఁగిలించుకొని మోము పైకెత్తి నయనంబులతోఁ బ్రార్థించుచు, "హృదయేశ్వరా!" అని సంబోధించెను. ఆ కంఠస్వరముకూడ దీనాలాపమునే సూచించుచుండెను. ఇదివఱకెన్నఁడును ప్రభాకరుఁ డట్టిచర్యలనుగాని, సంబోధనను గాని చూచి యుండలేదు. వినియుండలేదు.

ప్రభా:—ఏమిటిది!

రంజ:—ఏమందు నని యడిగితివిగదా! నన్ను ప్రియా! మానుము. ఇదివఱకెన్నఁడును నేను నిన్నుఁ గోరలేదు.

(ప్రభా:— రంజని బాహుపాశములను మృదువుగాఁ దొలఁగించుకొని దూరమున నిలిచి) రాజకుమారీ! ఇది పాడియా!

రంజ:—ప్రభాకరా! నామాట లక్ష్యింక శాంతముగ నాలింపుము. నీకు నేనును నాకు నీవును గాక మఱియెవ్వరు కలరు! ఇంత వఱకు మనలో మనకిట్టి ప్రవృత్తియే రాకపోయినను నా తండ్రి నాపైఁ గ్రోధము వహించెను. కన్నులకట్టి కమలాకాంతుఁడు సంతియోగాఁడు మొదలగువారందఱుఁ గూడ నేదుచున్నారు. నిన్నొకప్రశ్న నడిగెదను. మౌనము విడిచి నీవు నాకు నిజము చెప్పెదవా! చెప్పఁజాలవా!

ప్రభా:—నాకడ మూకతను లెన్నఁడైనఁ జూచితివా! తప్పక చెప్పెదను.

రంజ:—నీవు నన్నుఁ బ్రేమించుటలేదా! ప్రేమింపవా!

ప్రభా:—నెచ్చెలీ! అది నీ కెఱుఁగవా!

రంజ:—"అట్లయిన మన మొండొరులఁ [illegible]" స్త్రీసహజమగు సిగ్గు, ప్రేమ జయించి యామెనోటి కష్టమై మాట వెడలనిచ్చినదికాదు. రంజని సౌందర్యశాలిని తన మోమును బ్రక్కకుఁ ద్రిప్పి రెండుచేతులతోఁ గప్పుకొనెను. ప్రభాకరునకు స్వప్నమందు తాత చెప్పిన వాక్యముల కొక క్రొత్తయర్థము స్ఫురించుచున్నది. "ధర్మము కాపాడుకో—నాయనా! ఆపదలఁ బొందకు—నలత్రు మేలుకో!"

ప్రభా:—మన మొండొరులఁ బెండ్లియాడుట యెట్లు?

రంజ:—ప్రేమ గలవారికా ప్రశ్న యర్థమే కాదు.

ప్రభా:—కేవలము నింద్రియములకు వశ మగుట మానవులకు స్వాతంత్ర్యము కాదు! నే నార్యుఁడను. నీవు యవనయువతివి.

రంజ:—నా తండ్రియు నిట్టిదే కాఁబో లర్థములేని రెండు శబ్దములు ప్రయోగించెను. స్వజాతి యఁట—స్వధర్మమఁట! ప్రభాకరా! నీవే నా కనేక పర్యాయములు చెప్పితివి. అందఱకు భగవంతుఁ డొక్కఁడే. ధర్మము నొక్కటియే యని. మానవుల సంతతి నాదేవుఁడే కాదా సృజించినది?"

[రంజని నేఁడు వేసినప్రశ్న యొకనాఁటిరాత్రి ప్రభాకరుఁడు తన తాత నడిగెను. అంధకారగమున మెఱుపు మెఱసిన విధమున వాని కాఋషి చెప్పినయుక్తి సాదృశ్యపూర్వక సమాధానము జ్ఞప్తికి వచ్చెను.]

ప్రభా:—గోజాతి యంతయు నొకటి కాని యందంతర్భాగము లున్నవి కావా! వర్ణాశ్రమధర్మము నాజాతి యొక్క వ్యక్తిత్వ లక్షణము! నే నిప్పటికే చాలమంది వాఁడన్నట్లు కులభ్రష్టుఁడనైతి.

రంజ:—నా సహవాస మూలముననే!

ప్రభా:—ఎన్నటికిఁ గాదు. నే నాకర్మభూమిలోఁ బుట్టుటచేత నామనసిటువలెనే డోలాయమాన మగుచున్నది. నన్ను రెండుశక్తులు రెండువైపులకు లాగుచున్నవి. నేనేమియుఁ జెప్పజాలను. నా హృదయ మూరక కొట్టుకొనుచున్నది. కాని మనమున యాలోచన లన్నియు స్తంభీకృతములయ్యెను. రంజనీ! నీవే నా హృదయరంజనివి! నిన్ను నేను ప్రేమించుచుంటిని. అది ముమ్మాటికి సత్యము. కాని—

రంజ:—చాలు నేజీవించి యుండెదను. ఇఁక నీ వేమియుఁ జెప్పనలదు. నా జన్మము ధన్యంబైనది. తుచ్ఛభోగములు తాత్కాలికములు. క్షణభంగురములు. ఆమరణాంతి మిటులనే యుండవచ్చును. "ఒక్కసారి నా హృదయరంజనీ" అని పిలిచితివి. ఇఁక నాకుఁ బెండ్లి యనవసరము. ఈయున్నటు లున్నఁజాలును. కాని యీ పాపిష్టిదేహమునకు నీవు చెప్పినట్లనూయ మెందుకదా!

ప్రభా:—ఇదియేమి! నీవుకూడ నామాటయే యనుచుంటివి.

రంజ:—ఇంతవరకు నీకతిగ చిత్తురాలు నీకు రాణియైయున్న మహారాణి సాక్షిగియు నీడఁ జెప్పక జాగుచేసినది క్షమింప వేఁడుచున్నది. ఇదివఱకే లోకమంతయు మనలనుగూర్చి యనేకముగఁ జెప్పుకొనుచున్నది. నా తండ్రివచ్చి నిన్నుఁ బ్రేమింపవలదని యేమేమొ యుపన్యసించి మందలింపఁ జొచ్చెను. పిరికిపందయుఁ మదాంధుఁడును

నగు నా చెప్పరానివాఁడంతిమోహునితోఁ గలసి కుట్రచేసి నన్ను నేఁటిరాత్రి—

ప్రభా:—చిరునగవుతో నిటు మాఁదు ఒక మనుష్యమాత్రుఁడు వేఱొకనిని సాధింపఁగలడన్నమాట కేవలము భ్రమ. "ధర్మఏవహతో హంతి ధర్మోరక్షతి రక్షితః" అను మనయార్యోక్తిని వెఱుఁగవా! ఆ శివునాజ్ఞ లేనిది చీమయినఁ గుట్టనేరదు. ఊరక దిగులు చెందనేల! కాక యా వచ్చెడివారి బలసాహసములఁ గొద్దియో గొప్పయో నేనును జూచెదను గాని వారి నూరక విడువను. ఇప్పుడు మనకు విచారమేల! నాకు సూర్యోపాసన చేయవలెనని కోరిక కలుగుచున్నది. అది మంచి పని కాదా! మఱచితిని వెనుక దానినొకప్పుడు మిక్కిలి మెచ్చి పొగడితివి జ్ఞాపక మున్నదా!

రంజ:—అటులే చేయుదము. (అని యిరువురు నిష్క్రమించిరి)

ఇంతలోఁ బ్రియంవద వచ్చి అమ్మా! అమ్మా! రంజనీ! అని పెక్కుసారులు పిలువగా—

రంజ:—తిరిగివచ్చి "యిదేమి! అప్పుడే వచ్చితివి!"

ప్రియం:—ఔను. కాని మఱి.

రంజ:—నీ పరిహాసముల కేమిగాని కార్యమేమి చేసితివి!

ప్రియం:—ఎంత గడుసుదానవమ్మా! నే నడుగఁ దలఁచినదానిని ముందుగ నీవే యడుగుచుంటివి!

రంజ:—సిగ్గును మందహాసముచేతను, మందహాసము కోపము చేతను కప్పిపుచ్చఁ బ్రయత్నించుచుఁ "జాలు చాలు! నీవు నా కేమి కార్యము నొప్పగించితివి!"

ప్రియం:—నే నొప్పగించితి ననుకొంటినా! నీ యంతట నీవే యొప్పగించుకొనుచుంటివి. నిన్నప్పగింత లప్పగించువా రెవ్వరు!

రంజ:—ఎక్కడను తోఁచిత్రము!

ప్రియం:—అదే నాకు మహావిచిత్రముగా నున్నది.

రంజ:—ఏలాగ యున్న నేమి ప్రయోజనము? నే నెవరికి యొప్పగించు కొనా లుంటిని?

ప్రియం:—పోనీగాని యుపశమించుము. ఓలిలివాపు కా వేమున్న!

రంజ:—అసలేమి జరిగినదో చెప్పుము. ఇంకిక్కడ దాగుసేయుట కవకాశము లేదు. కార్యమేమి చేసితివి!

ప్రియం:—ఇక్కడ దాగుసేయుట కవకాశము లేదా! నిజమే యా మాట. ఎక్కడ దాగు సేయవలయునో!

రంజ:—(దాసిచేయి పట్టుకొని) రా యాస్థలము చూపించెదను.

(అని యిరువురును వెడలిపోయిరి.)

౭

"వాయువశంబు లై యొగిని వారిధరంబులు మింటఁ గూడుచుం బాయుచు నుండు కైవడిఁ బ్రపంచము సర్వము కాలతంత్రమై పాయుచు గూడుచుండు నొకభంగి చరించదు."—భాగవతము.

వేఁటకాని వేషము ధరించిన ప్రభాకరుఁడును నానిసాగసంపుటకై రంజనియు నగరము వెలుపలివఱకు వచ్చిరి. రాత్రి రెండుయామములు జరిగిపోయినవి. నగరము విడిచి చాలదూరము వచ్చిరి. నగర సింహద్వారముకడ పహారా నిచ్చుచు నిల్చినవారి సంకేతవాక్యము దవ్వుల నుండి వినవచ్చుచున్నది. ఇరువురప్రక్క నొక్కొక గుఱ్ఱమున్నది.

ప్రభా:—ప్రియసఖీ! ఇఁక సెలవా పోయివత్తునా? గుఱ్ఱము నెక్కుము.

రంజ:—తిరిగి యెన్నటికో!

ప్రభాకరుఁడు తటాలున గుఱ్ఱము దిగి నీ వామాటఁ దలపెట్టిన నా కడుగు పడుటలేదు. భావి యెల్ల నగమ్యగోచర మగుచున్నది. మన మిక్కడనే హాయిగ నుందము. అట నాకొఱ కెవ రేడ్చువారు!

రంజ:—ప్రభాకరా! మత్ప్రాణాధారా! నాన కట్టిపెట్టు మొక్కుడ! ఛీ! స్త్రీహత్యయు మోహత్యుగ్రములు నైనను. నీప్రాణాపాయము మొలెంగియు నే నెంత స్వార్థపరాయణి నైతిని. నను మన్నింపకుము. పాపమ్మని యనఁజాలకుంటిని. ఇన్నాళ్లకనాఁ గట్టిగా నిందించి మదలించి నిన్నుఁ గాపాడుకొనుమా. ఏమన నీకపాయము కలిగిన నేఁ బ్రతుకఁజాల.

ప్రభా:—పోనిమ్ము. నిజముగ రాఁదలఁచిన, మరణమునుండి తప్పించుకొని మనమెందు పాఱిపోగలము? ఇంతకాఁ బూర్వ మెన్నఁడును భయమన నేమొ యెఱుఁగను. నాకును లోకమునకును మిక్కిలి స్వల్పానుబంధ ముండెడిది. నేఁ డాబంధము దృఢతరముగుటచేత నేమొ కాని ప్రాణరక్షణార్థము పాఱిపోవుట యని దను తోఁచినది. అది యేమ నేమి? భయము నేర్పిన నీచే తిరిగి ధైర్యము నేర్చుచున్నాను. నీకొఱకై నేనిట నే యుండెద నేమగునో చూచెద.

రంజ:—వలదు - ప్రాణేశ్వరా! - వలదు. నేను తప్పిన జేసిన నున్నదే యీ యాపద—జేష్ఠ నాసిచో నిర్బంధితుడైన వాసిగుని విడిచిపెట్టవలెను. వానిఁ దుదముట్టించినచో నొకటికే మోసము వచ్చునుగద. వాఁడు నా మీఁదను వచ్చుట నాతండ్రియే యెఱుఁగును. ఇఁక విడిచినచో వారు కుట్రలు పన్నుచునే యుందురు. ఒకవేళఁ జక్రవర్తితోఁ జెప్పి యేమిచేయుందురు - నా కెంతకైనఁ దగదు. నాతండ్రియు నునకుఁ బ్రతికూలుఁడుగనే యుండెనుగదా. కావున వలదు.

ప్రాణేశ్వరా! - వలదు నీ వాఁగవలదు. బ్రతికియుండిన నేని లోకమున...

ప్రభా:—లేనిచోఁ బైలోకమున...

రంజ:—ఇప్పుడ కలిసికొనఁగలము. తెల్లవారుచున్నది. కాంతి [illegible]

ప్రభాకరుని [illegible] గుజ్జము [illegible]

“నీవు [illegible] మా ప్రభాకరునకు శోకమాలు చూపవా!” అని ప్రభాకరుఁ డనెను.

రంజ:—వదనము జేరి నొక్క ముద్దు పెట్టవా! నాథా!

ప్రభా:—పాపము శాంతించుఁగాక!

[illegible] గుజ్జము ఎగిరిపోయినది.

ఆకర్ణాంతము లాగి విడిచిన బాణమువలె విశ్వము వాయు వేగమును మించి పోవుచుండెను.

రంజని మోహములను ప్రభాకరుఁడొందు లగ్నమై వాని వెన్నంటి పోవుచున్నవి. ఆమె దానంబును నా మాపునందుండె లీనమై మనోహరుని విడిచి రాలేకున్నది. కొయ్యబొమ్మవలె నారీతిఁ గొంతసేపు నిలిచి యుండి యెంతయణఁచికొనినను లోనాఁగక పైకి పొంగి వచ్చుచున్న దుఃఖవేగమునకు లేచి నిలువలేక తనగుజ్జము మీఁదపై వ్రాలి మోము నానుకొని చిన్న బాలికవలె వెక్కి వెక్కి యేడువసాగెను. కన్నీరు కాల్వలు గట్టి యా యశ్వకంఠమును నూరక తడుపుచుండెను.

అర్ధరాత్రమున నచట నా మోమునకు నూరి నోదార్చువారెవ్వరు! దుర్భరమైనాగము కలిగినప్పుడు మనసార శోకమాలు కంఠమెత్తి కన్నీరు కారచేడ్చినచో నా దుఃఖము పొంగి కొంతవరకుఁ జల్లారి యుపశమించును.

కొంత సేపటికి రంజనియే దుఃఖభారము తగ్గుటచే మోముపైకెత్తి చంద్రబింబమునకేఁ జూచుచు డాకేల నా యశ్వగుజ్జము మీఁద కౌఁగిలించుకొని నిలువఁబడి యిట్లు చింతింపసాగెను. “ఇప్పుడు నేను యిట్లు యున్నచో నేనిప్పు డేమిచేయుదును! కష్టము సుఖము చెప్పుకొని యాలోచన నడుగుద మన్నను నా యన్నవారెవ్వరు

గలదు! లోకైకపితుఁడగు యువసామ్రాట్టున కేకపుత్రికను. గారాబు తీఁగయును. తోడు నీడ లేక యర్ధరాత్రమున నూర కిలువల నిల్చి యిట్లు వాపోవుచుంటిని. నా కేమని వగర్పవలెనంతోనా! నేనా ప్రభాకరుని శూన్యమందిర మటులఁ జూతును! ఆయుద్యానవనము లన్నియు నా నేత్రములకిపుడు శ్మశానవాటికవలె భయంకరములై తోఁచుచున్నవి. నా తండ్రిమోము తిరిగి చూచుటకుఁ గూడ నాకు మనస్కరించుట లేదు. ఎందుఁబోవుదు! నా మనోహరుని వెన్నంటిపోవుదునా! పాపము శమించుగాక! అతఁడు మాత్రము నన్నేల యాదరించును? ఆదరించువాఁడేయైన చివర కామాటల యాశ్వాసించిపోవును! ఛీ నన్నిట్లో చెప్పఁదలచుకొంటిని. ఏమియో యిటుగఁ దలఁచుకొంటిని. ఒంగోరుల వ్యాఘ్రగణములు వెనవేసికొని సాగుచున్న స్నేహాలత తటాకునఁ దిగిపోయినట్లయినది. తుదకు నే నేరికి నక్కఱలేనిదాన నైతిని. అయినచో నీచుఁడగు నా మదాంధుని చేఁ బడవుంటినా! నీకుమఱికొంత స్వాధీనమగుటకై నన్నా ఘాతకునికి స్వాధీనము చేయుదువా! నీసామ్రాజ్యమునకు మేలగునెడల నన్ను వేఱువిధముగ బలి యీయరాదా! నే నెంత అసహాయనైనను నా మానసంరక్షణము చేసికొనలేక పోను. ఆత్మావసానమున నే దీనబంధుని పాదముల నాశ్రయించినను నాకుఁ దరుణోపాయము గలుగఁగలదు. ఆ మునులు, యోగులు, శరణాగతత్రాణబిరుదాంకితులు. పాప మా కమలాకాంతుని తెల్లవారిన పిదపఁ బ్రియుండవదమే విడుదలచేయును. నేనును రాజమందిరములను వీడి ఋషివాటికలనుఁ జేరఁబోయెదను."

అని యనుకొనుచు నశ్వము నారోహించి రంజని తూర్పు దిక్కుగాఁ బయనము గావించెను. ఆహా! యెంతచిత్రము! నిజముగాఁ దాను గోరుచున్న దేమో తానే తెలిసికొనలేక పోవుచుండెను. రంజని తాను దన్నెంతచక్కఁగ మోసగించుకొనుచున్నది. తానార్యావర్తము పోవుచుండుట ప్రభాకరుని కొఱకు కాదఁట! ఏమిచిత్రము!

౬

ఎక్కడ విన్నను నొక్కటే మాట! "చక్రవర్తి కూఁతురు రాద్యునితో వెళ్లిపోయిన" దని యీవిషయమే స్థలకాలపాత్రల ననుసరించి వేర్వేరు రూపములఁ దాల్చుచుండెను. అలకసుందరునకుఁ బట్టరాని కోపము దుఃఖము నావేశించెను. తన మేడపై నేమిచేయుటకును దోఁచక యూరక పచారుచేయుచుండెను. అంతియోకుఁడు తేలు కుట్టిన దొంగవలెఁ దనమీఁద నెక్కడ విరిగిపడునో యని లోలోన మిక్కిలి భయపడుచుండెను. రంజని యంతఃపురమునఁ బ్రియంవద గోడ తలుపులు తెరచి కమలాకాంతు నివలకుఁ దీసికొని వచ్చినది. కమలుఁడు మిక్కిలి నలిగి వాడి వాలిపోయియున్నట్లుండెను. ప్రియంవద యూతనితో నేమియు మాటలాడలేదు. ఆతఁడా యువతి నేమియు నడుగలేదు. తలవంచుకొని తనదారిఁ బోయెను. ఎట్టకేలకు నలకసుందరుఁడు తన కాప్తుఁడగు కమలాకాంతునితో మంతన మొనరింపఁ దలఁచి పిలువనంపెను. కాని "వాఁడు మందిరమున లేఁడు—నగరమున లేఁడు—ఎందును వాని జాడయే గానరాదని" సేవకులు వచ్చి రాజునకు భయపడుచు విన్నవించుకొనిరి.

అలక :—పోయినవారినిఁ బోనిండు! అంతియోకునిఁ దక్షణమే తీసికొనిరం" డని సేవకుల కాజ్ఞాపించెను. వారు చనిన వెనుకఁ దనలోఁ దానిట్లాలోచించుకొనుచుండెను.

"ఒకవేళ సిదియెల్ల నా కమలుని కపటమే కాదు గద! మొన్న రాత్రి వాఁడు రంజనిమేడ కరుగుచు నాకుఁ గనఁబడెను. తిరిగి వాని జాడ లేదు. నిన్న రాత్రి యానీచులు పరారి యైరని తెలియుచున్నది. ఈ రెంటికి నేమైన సంబంధ ముండితీరవలయును. మొట్టమొదటఁ బ్రభాకరుని విడుదలచేయించుటకును వాఁడే కారణము. ఒకవేళ నా దేశద్రోహికిఁ బశ్చాత్తాపము కలుగలేదుగద!—అతని కట్టి పాపము పోఁకకుండుట లేకగద భరతఖండమున కతనినే రాజుగఁ జేసిననియు

రంజని నాతనికిచ్చి పెండ్లి చేసెద ననియుఁగూడ నాకు కోరితిని—అయినచో నేను [illegible] ! ఇదుగాదు నా రాకకు కారణము ? ” అట్లు విచారించుచుండ వంగదేశాధిపు రాజ్యము [illegible] “ ప్రభూ ! దేవు రాజ్ఞ ” యనెను.

రాజు :—[యువరాజు నిరాకరించి చూచుచు] [illegible] ప్రకాశమగుచు [illegible] రంజని [illegible] నిశ్చయమైన దేమి. కమలాకాంతుఁడెవ్వఁడు గానఁబడఁడు.

రంజని :—ఏమిది ? ఇంతవఱకు నేమియు తెలియకున్నది !

రాజు :—మన జాగ్రత్త చాలకున్నది. [illegible] నేఁడు, నగరద్వారమున నెవరు ఎవరో యున్నారో ప్రశ్నించి [illegible] వారి నల్లఁ [illegible] చేయుఁ [illegible] తెలుపఁగలదు.

రంజని :—ఏమని చెప్పుదును ! ఇది యేమి [illegible] దైవ [illegible] ఆశ్చర్యము [illegible] పిలువఁదీసి [illegible] కమలాకాంతుని [illegible] మనము [illegible] చూచుచున్నది. [illegible] నిర్ణయించెదను.

రాజు :—[illegible] జరుగుచుండెను. [illegible] వారు [illegible] యుండఁగా వెంటనే యీ పనులు జరుగవలయును.

రంజని :—[illegible] రాజ్యము [illegible] దీనిని [illegible] పోయెను.

రంజని :—నా కేమియుఁ దోఁచుటలేదు. [illegible] కమలాకాంతుఁడు ! [illegible] కనుచున్నది ! ఎంతకష్టము ! [illegible] కలిసిపోయినాఁడా !—[illegible] ! ఎవరు గా యున్నాఁడు !

ఒక సేవకుండు శస్త్రపాణియై ప్రవేశించి "జయము! జయము! మహా రాజా" యనెను.

రాజు :—రాజకార్యముల కరిగి ప్రియంవద యొద్దకు పోవ దయనిని యిక్కడకు తీసికొని రమ్ము నమస్కారముగఁ బోయి రమ్ము. సేవకుండు సెలవు తీసికొని పోయెను. పిదప వలరాజు తిరిగి యాలోచనా సముద్రమున మునింగెను.

రాజు :—"అది యెట్లు చెప్పుదు! కాని దాని స్వాతంత్ర్యమును స్వాతంత్ర్య తప్పక తెలిసి కొనుచున్నాను. ఏమైన నాశక్తి మార్చెదను. అట్టి లోంగ నిన్నో బెదరించి చూచెదను కాని! ఏమని యాలోచింపవలెను! బంగారు పంజరము నందు చిలుక పెరుగుచుండదు. ఆజాతివానికి స్వేచ్ఛయే ప్రాణము. కొనవు జీవనము. కావున యీ బానిసత్వమునుండి విడుదల చేయుట కని చెప్పి యోచించెదను. ఏమగునో!"

అని యాలోచించుచుండ యౌవనవతీరత్నమును మిత్రాలంకార శోభితయు సుందరగాత్రియునగు ప్రియంవద ప్రవేశించి "జయము జయము సార్వభౌమా! ప్రభువు వారి యాజ్ఞానుసారముగ దేవరదాసి ప్రియంవద యిదిగో వచ్చి యున్నది.

రాజు :—ప్రియంవదా! ఇటు రమ్ము. వచ్చి యీ సింహాసనమునం గూర్చుండుము. నీతో మిక్కిలి ముఖ్యమగు విషయమును గురించి మాటాడ దలంచి పిలిపించితిని - రమ్ము - సందేహించెద వేల! వచ్చి యీ కుర్చీపైఁ గూర్చుండుము. నీవు నా ప్రియురాలవగు రంజనికి నెచ్చెలివి కావా! నాకు మీ యిరువురియెడ సంతానానురాగమే కాని యొక్కండును భేదము లేదు. ఆ సంగతి నీకుఁ దెలిసియే యుండ వచ్చును.

ప్రియం :—నన్ను దేవరవారు సంగా గౌరవించుచుండిరి. ఈ కౌత సమయమున నే స్వల్పగా సేవలను గాంగలనో కదా! నా కృతజ్ఞత భగవంతుఁ డనుగ్రహించుఁగాక!" అని నిర్దిష్టాసన మలంకరించెను.

అలక :—ప్రియంవద! నీకది సార్థకనామము. నీకీపిచ్చమాట భాషించుట తగదు. నిన్నింటనుండి తొలఁగించి నీకర్హమగు గౌరవ స్థానమీయవలెను. ఇటుపై నిన్ను నా రంజనివలెఁ జూచుకొందును. నాకన్నకూఁతురు నన్ను విడనాడి పోయెనుగద! నీచెలి యెందేగెనో యెవ్వారికిని దెలియదఁట అయ్యో! యెందేగెనోగదా!

ప్రియం :—నిన్నరాత్రి నన్నుఁగూడ కావలదని వారించి ప్రభాకరుని మేడ కరిగినది.—తెల్లవారునప్పటి కిరువురునుగూడ లేరను గోల పుట్టినది.

అలక :—అంతగవానినిఁ బ్రేమించుచున్నచో నేనుమాత్రమంత క్రూరుఁడనా! పిల్లనన్నచోఁ గూఁతుమెడలు వంచి యన్యునకిచ్చి వివాహముచేయుటవలన లాభమేమున్నది! అది నేనెఱుఁగనా!

ప్రియం :—కమలాకాంతుఁడన్నచో నామె కేవగింపు. మాటి మాటికిని వచ్చి యేదో ప్రేలుచుండెడివాఁడు. ఆమె ప్రాణమంతో సంకటం బడెడిది. పిదప మేమెంతయో యోదార్చినగాని యా దుఃఖ ముపశమిల్లెడిదే కాదు.

అలక :—నేఁడా కమలాకాంతునుగూడ మాయమాయెనదేమి చిత్రమో! మొన్నరాత్రి వాఁడు మీమేడకు వచ్చుచుండఁగ నేఁ జూచితిని. కొంతసేపు మేమిరువురము మాట్లాడుకొంటిమి! మొన్న రాత్రి వాఁడు మీకడకువచ్చి యేమి ప్రసంగించెను?

ప్రియం :—మొన్న రాత్రియా! మొన్న రాత్రి కమలాకాంతుఁడు రంజని మేడమీఁదికి రానేలేదు. మొన్న తెల్లవారువఱకు మేమిరువురము కలసియే యుంటిమి. చాలరాత్రివఱకు "జాసన్" బంగారు ఉన్నికొఱకు బయలుదేరుట "మేడియా సహాయమునఁ గృతకృత్యుఁడగుట" యనుకథ రంజని దగ్గిఱ నాకుఁ జెప్పుచుండఁగ నేమిరువురమెట్లో యెప్పుడో గాఢనిద్రం బోతిమి. తెల్లవారినపిదపఁ గూడ వానిని మేము చూడలేదు.

అలక :—మున్నాఁడు శే రాత్రి పాతిపోయినది. రంజనీప్రభాకరు లెందుఁబోయిరో! కమలాకాంతుఁ డెందరిగనో!

ప్రియం :—ఎంతో పోయినను రంజని ప్రభాకరులు కలిసి యుండుట గనిరేమే చెప్పఁగలను. రంజను తనతోఁగూడ నన్ను రావల దన్నది. తెలిచో వెంటనాడ కొంచెమైనను గంపట్టు గలిగియుండును. పాటికి కమలాకాంతుఁడు సినన్న యొటింగియే వారి వెన్నంటి పోయి యుండును. వెంటనే నలుగురుకుఱ్ఱలకుఁ జారులనంపినఁ దప్పక జాడఁదీయ వచ్చును.

ఇంతలో నొకప్రతీహారి ప్రవేశించి "జయము జయము. మహా రాజా" సంగతి కొంత తెలియవచ్చినది. తెలిసినంతవఱకు విన్నవింప నాజ్ఞాపింపఁబడి దేవరసన్నిధి కరుదెంచితిని.

అలక :—మేలు! ఏమి తెలియవచ్చినది!

ప్రతీ :—కమలాకాంతుఁడు మొన్న రాత్రినుండి నేఁటియుద యమువఱకును రంజనీదేవిగారి మేడయందే యుండెననియు, రంజనీ దేవిగారు నిన్నఁ బగలంతయుఁగూడఁ బ్రభాకరుని ప్రాసాదముననే గడపిరనియు, నిన్న నుదయము వారు నర్ఘ్య మారాధించి, బీదలను సత్కరించిరనియు, రంజనిదేవిగారి పరిచారికయుఁ జెలికత్తెయు నగు ప్రియంవదమ్మగారు నచ్చటనే యుండిరనియు సప్రమాణముగఁ దెలియ వచ్చుచున్నది.

అలక :—కమలాకాంతుఁడు రంజని మేడయందు నేఁటి యుద యమువఱకుండె ననుట కేమైన నిదర్శనములున్నవా!

ఈ సంభాషణ జరుగుచుండఁ బ్రియంవద కాండోళన మిక్కుటమగుచున్నట్లు, యీమె ముఖవైవర్ణ్యవలన స్పష్టమగుచుండెను.

ప్రతీ :—ప్రత్యక్ష ప్రమాణములున్నవి. నేఁటి యుదయముననే కమలాకాంతుఁడు రంజనిదేవి యంతఃపురమునుండి, దిగి వచ్చుచుండఁగా,

నేను నా చెలికత్తెలతోఁ జూచితి నని ప్రమాణము చేయుచున్నాను. ఆయన యేమి కారణముననో [illegible] జబ్బుపడి [illegible] గన్పట్టెను.

అలక :—అగునా ! ప్రతీహారీ, [illegible] ఏమి విడిచి చెప్పుచున్నావు ! నీ వేమి చూచితివి ?

ప్రతీహారి :—మహారాజా ! ఏమియు మీరింకే తెలిసికొనగలరు ! నే నేమని చెప్పుదును. ఒక్కొక్కప్పుడు సాధారణము కూడ న్యాయ భ్రమలకు [illegible] అవస్థలు కల్పించుచున్నవి.

అలక :—ఏమిటా !

ప్రతీ :—ఏలినవారికి నేఁ జెప్పఁ దలఁచినమాట [illegible] సమ్మతమయినచో నేను సీతా [illegible] యనునది [illegible] చెలంగెడి వని జేబునందే యుక్తముగ [illegible] మహారాజుల [illegible]. అలక సుందరుఁడు దాని నందుకొని, [illegible] ప్రతీహారికను నిట్లు చెప్పఁ దొడంగెను.

"స్వామీ ! దేవా ! మీ రిందు నేఁడు జబ్బుగ నున్న స్థితిని [illegible] దని [illegible] [illegible]. అయిన నా ముఖమును [illegible] లించుచు, నాలాగున [illegible] [illegible] జేబులోనుండి యీ లేఖను దీసి "దీనిని [illegible] చెప్పి [illegible] యుంచితిని [illegible]. నీవు నీ లేఖను [illegible] వచ్చి యుండగా, [illegible] ప్రభు [illegible] [illegible] [illegible]. పిదప [illegible] సంగతులు తెలిసికొని [illegible] [illegible] యుంటిని."

ప్రతీహారి యీవృత్తాంతమును బూర్తిగఁ జెప్పి ముగించువరకే యలక సుందరుఁడు నా లేఖను బూర్తిగఁ జదివి ముగించెను.

అలక :—మంచిది, [illegible]. [illegible] [illegible] యొకసారి [illegible].

ప్రతీహారి సెలవు తీసికొని పోయినపిదప నలకసుందరుండు ప్రియంవద దిక్కు మొగంబై "ఏమి! ఇట్లుంటివి" అని నెమ్మదిగఁ బ్రశ్నించెను.

ప్రియం:—ఎట్లుంటిని? రాజసిసు బోసిన నాకేమి కొఱఁత తోఁచుట లేదు. ఎట్లో విచారముగ నున్నది.

అలక:—పోనిమ్ము! నీ కనుజ్ఞ యిచ్చిన నీవుకూడ మాయార్యావృత్తము విన్నెదవా?

ప్రియం:—(కొంచెముసేపు మాటలాడక నేలఁ జూచుచు నూరకుండి) రంజనీప్రభాకరు లార్యావృత్త మనఁగిరను తెలిసినదా? ఈ పుస్తకములో నా విషయమేమైన వ్రాయఁబడినదా? అది నిజముగఁ గుణాకాంతుఁడు వ్రాసినదేనా?

అలక:—ఇదిగో బాగుగఁ జదివి పరీక్షించి చూడుము.

ప్రియంవద కంపితహస్తముతో నాకమ్మ నందుకొనుచుండ,

అలక:—ఏమమ్మ నీ దేహమెల్లు కంపించుచున్నది! దేహములో నేమియునస్వస్థత లేదుగద? ఉన్నచోఁ జెప్పుము. దాచకుము. రాజవైద్యులఁ బిలిపింతును. ఎవరక్కడ?

ప్రియం:—ఏమియు వలదు. నా దేహము సంపూర్ణారోగ్యస్థితియందే యున్నది. (అని వణకుచు) ఈయుత్తరము వానిది కాదని తోఁచుచున్నది. ఇది యంతయు నొక చక్కని కల్పితకథవలె నున్నది. ఒక మహాపురుషుని నిటువంటి కబలలు బంధించి రన్న నమ్మఁదగిన మాట గానా? తన చేతి ముద్రికను బలాత్కారముగ లాగుకొనిరా? కథ కల్పించినను నమ్మదగి యుండవలెను. అబద్ధము చెప్పినను నిజమాడి నట్లుండవలదా? ఈయుత్తరమే నిజమైనచోఁ దాను నిరాయుధుఁడనని వ్రాయుచున్నాఁడు. మొన్నరాత్రి మీరు చూచునప్పటికి వాని మొలను ఖడ్గమున్నదో లేదో మీరు బాగుగ జ్ఞాపకము చేసికొనుఁడు. ఇందలి యథార్థము మీకే బోధపడఁగలదు. అనుదానను,

లాడితిని. ఉంగరమ్ములు, గాజులు, వారి చేతులయందు. ఒక్కవిషయము జ్ఞాపకముండెను. నేనీయుదయముననే గణ్యమైన నగర మంతయును గాలించి గాలించి వదలితిని. అట్టి సౌందర్యమును కాంచనిదే గాని మొదమూగిలు స్మితహాసముతో కమలాకాంతుడు దోగ గంటుసేపు నిలుచుండిన దానిని నివ్వెరగుచు ఆడకలేకపోయెనురా! అప్పటికి ప్రతిహారి కొక్కనికే మాన్పు న్నది కాంతాలు. మిగిలిన వారి కన్నులు పోయెనా!

అలక:—అద్దమునందు పోలిన సుబల్లి చూడగా కమలాకాంతుని ప్రాంతమే యని తోచుచున్నది. కాదా! నాకీయుంగరమును చూడగ నీవు ఆ ఉంగరముండున్న దానివలె తోచుచున్నది. తిరిగి వెంటనే దేవుడు నాకుగా దొరకునదని తోచుచున్నది. నీవును యథార్థము చెప్పినచో నాకీసాక్ష్యమైన మేలు! కాల్చునా! నా తలపై నిదుము వేసి రాజు తలపై పెట్టిన భాగము నని నవలో నా మనసు నుండెను. ప్రియుండవగు నంతకును చెప్పుచునే యుండెను.

"దస్యూరా! పోరా! ఒకలము కాలికను పట్టించెదను. మీరంతయు నీమూర్ఖనుండి పట్టుకొనుటల నొక యుక్తిని మీరు మొదటనే వ్రాసి చూపించెదను."

అలక:—ఇంక లోకములో పతివ్రతయనుచు ననుకొనువారును గలరేమి!

ప్రియం:—వనితలను నేను ప్రమాణముగా నమ్మను! నీ కొరకు మేక యన్న తేలుసు కొన్నయున్న నా కొక్కటే.

ఇట్లు ప్రియుండవు దంభోక్తులాడు నంతలో మహాయుక్తిమూర్ఖవారి లొందరతో మహారాజును దర్శించిరి. "జయం! జయం! మహా రాజా! ఈయుత్తర మంతయు వోయిని బాలు నాడించు దాని కుమారుని శాలలో దొరకినది" అని చెప్పి, దానిని రాజున కందిచ్చెను.

అలకపుంగగూడా యుత్తరమును జూచుచుండెను. అది మొన్న రాత్రి రంజని వ్రాసి ప్రియంవదచే నంతిమోహనుని కంపిన యుత్తరము.

అలక:— మంచిది! నీవు పొమ్ము. నా చేటునుండీనే వరసి నమ్ము. నిలువుకొనిలోని గూఢచారి వెడలిపోయెను.

అలక:— ఇవి సరిగ రంజనియక్షరములె... కాదు. కాదు. కమలాకాంతుని యక్షరములపోలిక యున్నవి. కమలాకాంతుఁడు వ్రాసినది కాదీయుత్తరము. ముద్ర తలక్రిందుగఁ బడియున్నది.

ప్రియం.— (నవ్వుచు) అక్షరములకు రంజని యక్షరముల పోలిక యుండుటకు కేమి హేతువో! ముద్ర తలక్రిందుగఁ బడుటకు నదే హేతువు;

అని చెప్పి, యుత్తరము పుచ్చుకొని, పరిశీలించి చూచి,

మహారాజా! ఇది యంతయుఁ బెద్ద పద్మవ్యూహముగా నున్నది. కమలాకాంతునకే రంజని దస్తూరితో నీయుత్తరమును వ్రాయవలసిన యక్కఱ యుండవచ్చును. ఏది యెట్లైన నది రంజని చేతిచే వ్రాయఁబడినదని నే నమ్మఁజాలను. నిజమేఁ దేవు నెఱుఁగును."

అలక:— ఒక్కటి మాత్రము నిశ్చయము. మొన్న రాత్రి యీయక్షరములు నాకంటఁబడె రంజనియో కమలాకాంతుఁడో వ్రాసి యుండవలయును. నేఁడు వ్రాయఁబడిన యుత్తరమే నిజమైనచో నీయుత్తరమును రంజనియు నీవు కలసి యాలోచించి వ్రాసినదనుట కిసుమంతయు సందియముండఁజాలదు. నేఁటియుదయమున కమలాకాంతుఁ డిచ్చెనన్న యీయుత్తర మబద్ధమైనచో నీవు చెప్పినదే నిజము కావచ్చును. కనుక ప్రధానమైన యీయుత్తర మెవరు వ్రాసినదో తెలియవలయును.

ప్రియం:— ఒకవేళ కమలాకాంతుఁడే వ్రాసె ననుకొందము. వాఁడు వ్రాసినదంతయు సత్యమేయని నమ్ముదురా? నమ్మదగునా?

అలక :—క్రమక్రమముగా విషయము బోధపడుచున్నది. నీవు మిక్కిలి కుశాగ్రబుద్ధివి. సందేహము లేదు. నా స్వాధీనమందగు నలకసుందరుఁడు నేఁడొక మార్వాయువతిచే మోసింపఁబడియె నని యూహించుచున్నాఁడు. కాని యింకను సాక్ష్యములు బుజువగువఱకు నిన్ను స్వేచ్ఛగ విడువఁజాలను. నీ కీ క్షత్రియుం డెట్టి సంబంధమున్నను జెప్పుము. చెప్పి క్షమింపుమని వేఁడుకొనుము. నిన్ను క్షమించి నీ బానిసత్వము కూడఁ దొలఁగించివేసెద. నీవు తిరిగి మీ యార్యావర్తము పోవచ్చును. లేదా యిక్కడనైన గౌరవముగ నుండవచ్చును. అట్లుగాక నీవు సత్యము వచింపనిచో మా రాజు యథార్థము దెలియువఱకు నిక్కడనే చెఱ విధించుచున్నాను. నీవు దోషివని బుజువైన యెడల గఠినశిక్షకు పాల్పడుదువు. తప్పదు. నీయం దనుమానము నుంచియే యిటులఁ బిలిపించితిని. నయమున నడిగి చూచితిని. ఎక్కడి కక్కడికే యుక్తి చెప్పుచుంటివి. (నవ్వుచు) అబద్ధమునే నిజములాగునఁ జెప్పుచుంటివి గాఁబోలు. చాలు. ఇట్టి ప్రసంగము నిఁక జాలును. నీవు నిజము చెప్పి సుఖముఁ బడసెదవా? లేనిచోఁ గష్టముల పాలగుటకు సిద్ధముగ నుంటివా?

ప్రియం :—(చాలసేపు ఊరకుండి చేతివ్రేలి నున్న వజ్రపుటుంగరమును మెల్లఁగఁ ద్రిప్పి నోటనుంచుకొని గంభీరముగా) అలకసుందరా! నేను బానిసను. నిజమే. నా దేహముపైనే మీ యధికారము కాని నా మనస్సుపై మీ కించుకైన నధికారము లేదు. ఎట్టిబాధ లైనను, నాకెట్టి కష్టమైనను మరణమువఱకే నేనార్యయువతిని. స్వామి ద్రోహము చేయఁజాలను. నిజమిది నాప్రాణము. ప్రభాకరుఁడు మా పాలిటి దేవుఁడు. "పరిత్రాణాయ సాధూనాం, వినాశాయచ దుష్కృతాం. ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" యని చెప్పిన వాగ్దాన ప్రకారం మానవరూపమున నవతారమూర్తి యా ప్రభాకరుఁడు...

అంత్యకాలము ప్రభాకరునిచేతనే గడచెను. మీరంజని మొహరో... ......న...... ...డ.........." ఇట్లు పల్కుచుండగనే ప్రాణములు విడిచెను.

అలకసుందరుఁడు నిశ్చేష్టుఁడై తెల్లఁబోయి చూచుచు నిలువఁబడెను. ఒల్లపై రెండు ముత్తరములును టపటప గొట్టుకొని యెగురఁ జొచ్చెను.

౧౦

ప్రభాకరుఁడు నిరాటంకముగా స్వదేశాభిముఖుఁడై చనుచుండెను. వాని ఛాయవలె రంజనియు, వాని వెన్వెంటనే ప్రచ్ఛన్నముగఁ బోవుచుండెను. ప్రభాకరుఁడా మాటుగ వచ్చుచున్నదని యెఱుఁగఁడు. రంజని ప్రభాకరులఁ బట్టి తెండని యలకసుందరుఁడు నియమించిన సైన్యమున కంతలోనే వెనుదిరిగి రావలసినదని యాజ్ఞ యయ్యెను. యవనదేశ మంతఃకలహములలో మునిగిపోవుచుండెను. అలకసుందరుని పక్షమునఁ గొందఱును నంతియోకసు పక్షమునఁ గొందఱును వహించిరి. ఘోరరక్తపాత మగుచుండెను. అంతియోకుఁడు గూడఁ గుట్రలోఁ జేరెనని యలకసుందరుఁడు నిశ్చయించెను. అలకసుందరుఁడు కాంతచేతి కీలుబొమ్మయై సామ్రాజ్యము ధ్వంసము జేయుచున్నాఁడని యంతియోకుఁడు ప్రజలలో రాజద్వేషముఁ బురిగొల్పుచుండెను. అంతియోకునకు వ్రాయఁబడిన యుత్తరమును ప్రభాకరుని మందిరమునఁ బంగారుగాఁగు వానియొక్కయు, మఱికొందఱియొక్కయు సాక్ష్యమును అలకసుందరుఁ డంతియోకునిపై మోపిన నేరమును స్థిరపఱచుచున్నవి. కమలాకాంతునియం దలకసుందరుఁ డుంచిన విశ్వాసము, ప్రభాకరుని చెఱనుండి విడుదలచేయుట మొదలగు విషయములను నంతియోకుఁడు తన వాదమునకు బలపఱచుకొనుట కుపయోగించుచుండెను. దినదిన మరాజకత ప్రబలుచున్నది! చెఱసాల లన్నియుఁ

దేవి వేయుచుండెను. బృహస్పతి యంగము నిర్జనమై పోయినట్లు యుండెను.

వృద్ధుండగు ప్రతీహారుఁడు తన దూరమును, కొంచెము తెలియ నెఱ్ఱకొని యుదయాభిముఖుండై యుద్యానవనము చొచ్చి పోవుచుండెను. అట్లు కొంతదూరము పోయినపిమ్మట నొక కొండ ముద్దను వచ్చెను. దాని కిరువైపుల రెండు దారులున్నవి. ఏదారిని పోవలయునో ప్రతీహారునకు తెలియదు. చక్రపాణునకు దారి తెలియదు. ఎన్నటి దారితో నమోఘముగ నా! యిద్దరు వంకలు దాటియున్నాడు గూఢమైన నొక చెట్టుక్రింద నాల్గవది కూర్చుండి కృష్ణాజినము కూర్చుండియుండగా వారు వచ్చిరి. తపశ్చర్యమునందే వారి దృష్టి సేయుచుండెను. తెలిసి కిరువుర్వదుగు ప్రతీహారుని సమీపించి "అయ్యా! ఆర్యావర్తమునకు దారి యేది!" అని యడిగెను.

రా:—మీరెందుండి వచ్చుచుంటిరి!

ప్రతీ:—యవనదేశమునుండి.

రా:—మీరెవరు చెప్పెదరా!

చంద్ర:—ఆర్యావర్తమునకు చాలదూరము పోవలసి యున్నది. దయ యుంచి మీరు తెలిసిన దారిని చూపి పుణ్యము గట్టుకొనుఁడు. తెలిసివో బాలుఁడు చాల నాకు బాధగ నున్నది. అనవసర ప్రశ్నలు మమ్ము వేయకుఁడు. కొండమీఁద మెట్టునకు నడువ పోయెదము.

ప్రతీ:—అయ్యా! కుక్షింభరుఁడను మిక్కిలి వృద్ధుఁడను నన్న వాఁడు. వారితో బాటు పాటించుచుండెను. మీ సౌమ్యాకారమైన నేమి? మా నాథు డాపదలో మా రాజు బాలునకు సౌఖ్యము లేదు. మీ కుప్పురు కనుగొనుము.

రా:—ముమ్మొదట చూచిన నాకు సంశయము కలుగుచున్నది. ఈమార్గము చీనాదేశమునకు పోవును. ఇది యార్యావర్తమునకు పోవును. నేను నార్యావర్తమే పోవుచుంటిని. మన మార్గము కలిసియే పోవచ్చును. మనము గాంధారము సమీపించితిమి.

ప్రతా:—మీరు స్త్రీనుకూడనే వద్దనుకొంటిరేమో.

రా:—లేదు. దాని శీలము మిడుకపడి తెలిసికొంటిని. అది నరక వదనాఁ బాలుపడ్డది. ఏమి చేయుదును! దాని సద్గుణములనే కోరుచు నేనొక తెలి సన్యాసినై తిరిగినట్టు నొరక యుసు నేను బాగుమంటిని. దైవవశమున యీరు కనఁబడిరి. కాని యీ స్థలము బయలు చేయుదురా! మీపిల్లలు చాల నాకొసినట్లున్నారు. మీ కాలిక సుందరవదన మోములు వాఁడియున్నదో చూడుఁడు! ఈనమీపమునందే యొక్కకో మంచినీటి కొలనొకటి యిక్కడనున్నది. అటకుఁ బోయి శుద్ధముగ స్నానము చేసికొని రండు! చాలవఱకు శ్రమ నివారణ యగును. పిదప నిదిగో నాయొద్ద నున్న ఫలముల భక్షింపుఁడు” అని యెంతో ప్రియముగాఁ బలుకుచు వారి కాకొలనునకు దారిఁ జూపెను.

చంద్ర:—అయ్యా! క్షమింపుఁడు. నేఁ దెలియక నన్న మాటలను మనస్సు చేయకుఁడు. మీరు చాలఁ బుణ్యాత్ములు. అందుకే మహాత్మునివంటి మీవంటివాఁడే యుండరుకద! అని పలుకుచుఁ దన తండ్రిని సోదరుని వెంబడించి చనియెను.

రా:— అమాయకుఁడగు నీబాలుని నోటినుండి వచ్చిన వాక్యములు నాహృదయమున నెంతో గాఢముగ నాటుకొని బాధించుచున్నవి! ఇంకను బాకీబాస చాలదు. ఏమనఁ బ్రభాకరునఁ దెగటార్చి, రాజువిని చేపట్టవలెనను నాకోపతాపము నన్నింకను వదలకున్నది. అయిన నేమిచేయుదును! నాగుణ్ణముకే స్వాలికిఁ బనికిరాకపోయె. నేనంతలో నకరుచిపడి వచ్చుట యీవ రాజ్య మనంతో కలహములలో మునిగనే! కాని నాకోర్కె యీడేరకపోయెను. రాజును దాఁటిపోయె. చేతులారఁ దీసికొనిపోయి వాని కౌగిటఁ జేర్చి యిప్పుమీరిక నాహో యిన ఫలమేమి? పాపము నామూలమున యువనసామ్రాజ్యము కూలి పోవుచున్నది కాంబోలు. నామూలమున నే పెరిఁగినది కాదా!

నాకాలమునందే నాశనమగుచున్నది. సహజమే. అదిగో తండ్రిగారు నన్నయు దారియొక్కవైపు నేల నమున మొక్కలు నాటుచున్నారు నవ్వు చున్నది. బాలికామణీ—పై మొక్కలగులాబి పుష్పములలో రాణి యని పిలువఁబడుటయే కాని మనోహరమగు మార్దవము, సౌరభము, సాత్త్విక సౌందర్యము దాని కబ్బునా!” యని రంజనిపద్మినుల సౌందర్యముల తారతమ్యము లరయుచుండెను.

ప్రతాపుఁడు, చంద్రహాసుఁడు, పద్మిని, స్నానపూజాదివిధి ఫలహారములు చేయుచుండిరి. ఆశ్రితుఁడును వారివలెనే సమీపముననే కూర్చుండి ప్రసంగించుచుండెను.

పద్మిని:—నాన్నగారూ! ఈయన యెవరో మనకు దుర్గమార్గమున దైవమువలె మహోపకారము చేయుచున్నాఁడు.

ప్రతా:—నిజముగనయ్యా! మిమ్ముఁబోలు పుణ్యపురుషు లక్కడక్కడఁ గొందఱుండనిచో లోక మిట్లేల నిలిచియుండును! మీనామధేయాదులు మేము వినఁగవచ్చునా?

రా:—ఈలోకమున బుణ్యజనుల కేమికొదువ? నా పేరులో నేమున్నది? పేరును బట్టియు, నూరును బట్టియు మనుజుని స్వభావము తెలియునుకద!

చంద్ర:—నిజమే! వంశమునుబట్టి కాని జాతినిబట్టి కాని నిర్ధారణ చేయఁజాలము.

పద్మిని:—కమలాకాంతుఁడును నార్యవంశ సంభూతుఁడేగదా!

ప్రతా:—వానిమాట నిప్పుడు తలపెట్టకుఁడు. అయిన నట్టి ద్రోహికి గూడ నయ్యో! మేము కృతజ్ఞత జూపవలసి యున్నది. ఏమందురా? వానిమూలముననే యవన దేశ మరాజకమైనది. తన్మూలమున మాకు జెఱనుండి విముక్తి కలిగినది.

రా:—సత్యమే! ఈసృష్టియందు కేవలము దుఃఖమును జెడుగును నష్టమును గలిగించునది ద్దియును లేదు. ప్రతిదానియందును

సుఖదుఃఖములు, లాభనష్టములు, మంచిచెడ్డలు జూడక వచ్చును. తీవ్ర మగు వ్యాధియు కాయులచే దేహమునకు మిక్కిలి యారోగ్య మౌట! అయినను జ్వరము, చెడ్డదని దానిని నరుడు కోరడు. కాని మీ రాద్యావర్తము చేయుదురా! .

ప్రతా:—స్వదేశము కోటిమా చాలును. నే మిక్కిలి వృద్ధుడ నైతిని. నేనిచ్చట నివసించుటకును సుఖముగ మరణించుటకును గూడ ప్రతిప్రాణము స్వదేశమును గోరుచుండును గదా! ఇది మదర్గాలు. వాడు బాలుడు. వానితల్లి చిన్ననాడే గతించినది. గతించిన మొదటి దినమున నోకే యవనులు మమ్ము బంధించి యవనదేశమునకు గొంపోయిరి. అప్పుడు మాతోబాటు పది పండ్రెండేండ్లవాడగు ప్రభాకరుడు గూడ బంధింపబడెను! అయ్యో! మీరు ప్రభాకరు నెఱుగుదురా! వానిదేమి చక్కదనము! ఎంతనమ్రత, నమ్రతలో గాంభీర్యమెంత! మహారాజున కుండవలసిన లక్షణములన్నియు వానియందు మొగ్గ తొడుగుచున్నట్లుండెడివి! వానిని మీ రెఱుగుదురా? ఇప్పుడెక్కడ నుండునో! నేటికి నాకిక బరువుమయ్యెనేమో!

రా:—(పరధ్యానముగ ప్రక్కకు జూచుచు) నేను వాని నెన్నడును జూడలేను. కాని వాడు జారుడు, చోరుడు కానిచో మీ ముద్దుల తనయకు దగినవరుడు కాగలిగి యుండెడివాడు. మీరు వచ్చుటకు బూర్వమె యొక తండావచ్చి యిట విడిసిపోయెను. వారు వానిని గురించి యిట్లు ప్రస్తావించుకొనుచుండగ వింటిని. ఆ ప్రభాకరుడు, మీరన్నవాడు నొకడై యుండవచ్చును.

చంద:—వానిని జక్రవర్తి విడిపించి గౌరవించెనట!

రా:—అవును వాడే.

పద్మిని:—(స్వగతము) నేనీతని మాటలు నమ్మజాలను.

రా:—దుర్మార్గులచరిత్ర స్మరించరానిది—

అని యనుచుండగ నాతని మొగము తెల్లబోయినది. "నీవు దుర్మార్గుడవు కావా! మూర్ఖా!" యని వాని యంతరాత్మ తూల

నాయకుండవు. అట్లైనను మరలి పోవుటకుఁ బ్రయత్నించుచుండు, “తమ్ముఁడా! సికిందరా! ఈ వనదేశ మెంతయొ రమ్యముగ నున్నదో చూచి తివా! పెళ్లిపాగుదుర్యాన వనములో నిండు పూచియున్నట్లు లేదా!” యని చంద్రహాసునితో సల్లాపములాడుచుఁ, బండ్లనొసఁగు వృక్షముల నెంచుకొనుచుఁ గంధర్వభూములకును, ప్రకృతిసౌందర్యమునకును మనమూన ముల వెదకుచు, వనముయొక్క సౌందర్యమును జూచి యానందించుచు, నెంతయుం బ్రొద్దు వృక్షముక్రిందఁ గూర్చుండి ఫలము లారగించిరి. పిదప బయలుదేరి ఫిరదౌసిమాఖుర్గీ కొండప్రక్కనుండి దారి తీసిరి. కాని కమలాకాంతుఁడు—ఆ రాతు కమలాకాంతుఁడని వారికి తీపాటికి గ్రహించియే యుండును—తనగుట్టు బైటపెట్టలేదు. పైకైనఁ జెప్పలేదు. లోలోపల మాత్రము తన్ను మిక్కిలి పిరికిగ గ్రహించి నిజముగఁ బశ్చాత్తాపపడఁ దొడఁగెను. రంజనికన్న వజ్రని యంద యెక్కుడు మనోహరముగ నున్నదని వితర్కింపఁజొచ్చెను. నిష్కపటు లగు నా ముఖ్యోపచరితమును బూర్తిగఁ దెలిసికొనుచుండెను. ఇట్లు ప్రయాణము సాగించుచుఁ, గతిపయదినములలో వారు పాంచాలము ప్రవేశించిరి. అక్కడనుండి కమలాకాంతుఁడు దేశసేవాతత్పరుఁడై, తనమార్గమునఁ బోయెను. వృద్ధుఁడగు ప్రతాపుఁడు కూఁతురును గొడుకును వెంటఁబెట్టుకొని, తన జమీఁ బ్రవేశించి, యందుఁ బాడువడి యున్న దుర్గము నించుక బాగుచేయించుకొని, యందుఁ గిరుక దీపము పెట్టికొని కాపురముండెను. పూర్వము తన్నుఁ గొలిచి వస్త్రాని తన్ను చిన్ననాఁడు నాకమీఁద యెమునపైఁ ద్రిప్పి యాడించిన వృద్ధసేవకునిఁ జూచి చిన్నపిల్లవలెఁ బట్టరాని యానందమున “తాతా! నన్ను మఱచి పోతివా!” అని యా గుంపునందుగ సేవకునిఁ బలుకరించెను. కాని క్రూరులగు యవనులు వాని నాలుక కోసివేయుటచేఁ బ్రత్యుత్త రము చెప్పఁజాలక సాగిలపడి బాలిక చిన్నపాదములకు, మ్రొక్కి వ్రేళ్లను ముద్దుపెట్టుకొనెను.

౧౧

సంధ్యాసమయమైనది. నిరంతర పరిశ్రమచే డస్సి, దినము విశ్రాంతిఁ గోరుచున్నది. ప్రకృతి శాంతభావముద్రితయై యున్నది. పూర్వ పశ్చిమార్ధగోళములకుఁ జేరువగనుండ సూర్యబింబము నిలిచి యున్నది. భూమ్యాకాశంబు లరుణకాంతుల పూతలతో మెఱుఁగెక్కె. తమస్సల్లి రంగుల నీలిమ్నములను గొంతవఱకుఁ గోల్పోవుచున్నవి. అంబరవీధిని నంబుదంబులు చిత్రవర్ణశృంగారపుంజంబులై యున జరగిపోవుచుండెను. జగన్నాటక సూత్రధారి నిశాప్రవేశానుగుణ్యముగఁ దెరల మార్చుచుండెను. రంగురంగుల పక్షులా మబ్బుల క్రిందనుండి కిచకిచలాడుచుఁ శ్రేణులుగట్టి యెగురుచుండెను. క్రమక్రమముగఁ జను విహారములఁ జేయుచుండెను. క్రింద దట్టముగ వన మొకింతకు శిరమూఁపుచుఁ నర్తించెడి సూర్యభగవానుని కడనుండి సెలవు గైకొనుచుండెను. భూమిపై రక్తిను, వనాగ్రభాగములకుఁ జేయుకొనుచుండెను. అక్కడ కూడ నది క్రమక్రమముగ సాగిపోవుచుండెను. రోదసీగహ్వరంబు విజాతీయంబగు సంధ్యాకాంతితో నిండెను. అందుండి పూర్వదిక్కునఁ పూర్ణచంద్రుఁ డుదయించె. తొల్లి బృందావనంబు శ్రీకృష్ణమోహన గానముచే నూతనరసార్ద్రంబై విలసిల్లినటుల నేఁటి చంద్రోదయ సమయంబున నీకాంతారమందెల్ల నూతన రాగరసోత్పత్తి యగుచున్నది. అమృతతుల్యంబగు స్వచ్ఛంద చంద్రికా కాసారమున జలకమాడుచు వనలక్ష్మి నూతన యౌవనోజ్జ్వలాంగియై వినూతనలావణ్యవిలాసినియై, యపూర్వశృంగారశోభితయై యొప్పె.

శరవేగమునఁ బ్రభాకరుఁడా వనమధ్యమునుండి తెల్లగుఱ్ఱముపై దిక్పునదాటి పోవుచుండెను. గుఱ్ఱపు మోఁతసిపోయినట్లున్నది. వనో దివ్యతేజ్యో మహాన్యక్తి వడివేగముగ సాగుకొనుచుండవలయును.

కలిగిన ప్రేమ మార్గముఁ జేసినటుల నవయువతీయుఁ దిరిగి నిశ్శబ్దము నిశ్చలము. కొంత సేపటికి సిలాశ్వారూఢుయై రంజని యూపవమున్న నుఁ

బోయెను. ఆహా విశాలసుందర నేత్రము లన్వేషణ సగర్వముగ సూచించుచున్నవి. వంఖికాలలను మిగుల డస్సి వాడియు, సహజ సౌందర్యముఁ బాయలేదు. అవ్వము మేనంతయుం గూడ చెమటలు గారుచుండెను. నోట నురుగ గార వగర్చుచుండెను. రంజని ముందునకు వంగి నేలఁ బరికించి చూచెను, “నెల్లు బోయియుండును? ఇంతే వలెనే నన్ను దోర్బలజాడ యేల నిటుపైఁ గానరాదు! ఏమిపోయెను! ఎటుపోయియుండును! ఇంతకు నే వాగ్వ్యవగ్రము రాఁగా నే పురుష వేషము తీసి వేసితి నేల! అంగరాగమూలములనె దూరదూర మందవలసి వచ్చినది. తుద కింత యైనది. నెందుబోదును?—ఎందుబోదు నననేల! ఎందుఁబోయినను, నెలువగాచినను, నాకీ వృక్షసాలు, శాఖలు, పుష్పములు, ఫలములు, సెలయేళ్లు, నదులు, కొండలు, నీలాకాశము, నీచల్లని వాయువు మనోహరముగ వెన్నెల సర్వము నా మనోహరుని శుభలక్షణములనే గలిగి యున్నవి. ఈ ప్రకృతియంతయు నాకొఱకై నేఁడు ప్రభాకరుని దివ్యరూపమును దాల్చినదా?—ఏమిది! నా యెడమ భుజ మదురుచున్నది! అగ్య లిది శుభశకునంబు లందురు. నాకును శుభ మేనా! ఇంకను నదురుచున్నది.” గుఱ్ఱము కదలి తనంతటం దానే దాటిపోవుటం గాంచి “యోయశ్వమా. నీ కిచ్చవచ్చినటుల నారి తీయుము. నీవు కల్యాణివి. పాపము శాంతించుఁగాక! ఆ మనోహర మూర్తి నన్నుఁ బరిగ్రహించునా! పరిగ్రహించనిచోఁ బ్రాణత్యాగమె శరణ్యము.

చాలాసేపటికి గగనమార్గమున పక్షివలె యెగిరి వచ్చిన తెల్లగుఱ్ఱము శ్రీవాణీసంగమము సమీపించినకొలఁది ప్రాణములు విడిచి నేలఁ బడిపోయెను. ప్రభాకరుఁడు మెలకువగాఁ గ్రిందకు దిగ్గన దూకెను గాని యొకగడియ వఱకు దనకేమయ్యెనో దానెచటనుండెనో చూడఁ దెలియలేక కన్నులు మూసికొని నేలపైఁ బడిపోయెను. తిరిగి కన్నులు తెఱచి నపుడు తానొక విశాలమగు రాతిపలకపైఁ గూర్చుండిన బాగడపూ

సెజ్జపైఁ బఱుండి యుండినట్లు గ్రహించెను. పైనఁ బచ్చని చాందిని వలెఁ బొగడ, యడవిమల్లె, మొదలగు చెట్లయొక్క జొంపములు పూలతో వ్రేలాడుచు నందముగఁ గన్పట్టుచుండె. పశ్చిమమునఁ గ్రిందుగఁ జేయిచాచిన నంగులాగునఁ బూర్ణచంద్రబింబమాహ్లాదకరమై యుండెను. దూరమునుండి గంగా యమునా పావనసంగమగానము శ్రావ్యముగ వినవచ్చుచుండెను. మలయానిలుఁ డాపండు వెన్నెలలో వికసించుచున్న యాయడవియందలి పూలయొక్క సౌరభమునెల్లఁ గొల్లగొట్టుకొని వచ్చుచుండెను. ప్రభాకరుఁడు లేచి కూర్చుండి నలువంకలఁ గలయఁజూచెను. చుట్టును మొగలి డొంకలు పూలతో నిండి యుండెను. కొంచెమువ్వలగ జువ్విమామిడిచెట్లును గలవు. తానెక్కి వచ్చిన గుఱ్ఱము చచ్చి యెముకలు మొగలిడొంకలలో బడియుండెను.

"నీవు దివ్యాకాశసంజనిత వసుకోటివి, నన్నెంతదూరము—ఎక్కడ నుండి యెక్కడికి కొంతనిమిషములో దీసికొని వచ్చితివి? నన్ను నీవు తీసికొనివచ్చితివో, నిన్ను నేను దీసికొనివచ్చితినో నే నెఱుఁగ—కాని మనల నదృశ్యప్రాంతమున కేదో మహత్తరమగు శక్తియే యిట్టుల నాకర్షించి యుండునని తోఁచుచున్నది. అందులకు ఫలముగ నీకు మరణము కలిగినది. నాకేమి కలుగనున్నదో కద! ఈప్రాంతముల నరుఁడెన్నఁడైన నడుగుపెట్టి యుండునా? నే నెంతయొంటరిగ నుంటిని. ఇతరులతో గూడనున్నవెల్ల నాత్మారాములై యానందించుచున్నవి. కాని నన్ను నరకముచేయుట లేదు. ఆహా! మొగ్గడొంకలలో నీనన్నజాజి పూపొదల నిర్మలవికాసముతోఁ గన్పట్టుచున్నది. ఆచెంపసాలయందలి పద్మిని నగుమోము సుకుమారకాంత స్వాంతలఁ ఫునకు వచ్చుచున్నది. ఇప్పు డా బాలిక యెట్లున్నదో! అక్కటా యెంతకష్టము! నే నాయువన దేశవృత్తాంతములు నెల్ల మఱచిపోవలెను. ఆసుఖదుఃఖానుభవముల నే నెన్నఁడును స్మరింపరాదు. ఆనయవినయములు, ప్రేమానురాగములు,

సహస్యముఖులగోష్ఠులు, తెలుపు తెలుపు పూవులుఁ సాహ్యాదియము గాఢ ముగ నాటుకొన్నవి. నా నిర్మలజీవితము నాకు నూతనజీవనమును గొల్పును. ఇంకఁ బ్రభాతాము కిరణసుందర వికాస మందింపఁగలదా! ఈచంద్రుని వెన్నెలఁబోలియున్న సద సహజమా! అసహజమా! చంద్రునకుఁ జంద్రిక సహజమైన, హృదయమునకుఁ గోమలానురాగ మసహజ మెట్లగును! సహజమైనను నసహజమైనను నేనీక రంజని దివ్యమోహనమూర్తి మఱచిపోవలెను! లేనిచో నిసౌందర్యమునందు మత్తుమందున్నది. నన్నున్మత్తునఁ జేయును. ధర్మచ్యుతుండ నగుదును. ఏమి చిత్రము! ఎంతు పలకసుకొన్నకొలఁది నామనసున కింత కొంటెతనము ఎలావచ్చుచున్నది? అదిగో! పక్వముగఁ బండుకొన్న తెల్లగుమ్మము మసమున సీట్లనంకెలనమరము జరుగుచుంటుట లేదు గదా! సహజముగ గుణము సౌఖ్యదాయకము కాదా! ఈనిరంతరధర్మ సందిగ్ధసంక్షిప్తసమస్య లెల్లను మారణమందు సూర్యకాంతిముందర మంచువలె విడి మాయమగునుగదా! లేక యంధకారమందు వస్తు సామభేదములవలెఁ దాత్కాలికముగ మఱుగువడునా? తిరిగి యిది గుణకసమస్య—సర్వజ్ఞుఁడగు బ్రహ్మజ్ఞానితప్పఁ దదితరమానవుఁ డెవ్వఁడు నొంటరిగ సర్వాపహారియై కూర్చుండఁదగదు. కూర్చున్నచో వాని మనసే వాని శత్రువులందఱికన్న నెక్కుడుగ వేధించుచుండును. కావున నేనిసన్నజాజులనెల్ల గోయుచుందును! దేవా గుణకపని యుండవలయు కది! లేనిచో రంజని తిరిగి వచ్చును" అని యనుకొనుచుఁ బ్రభాకరుఁడు తోటపలకి దగి పూలు గోయుచుండెను తూర్పుదిక్కున నరుణకాంతులు ప్రసరించుచున్నవి. కాని వెన్నెలయుఁ బూర్తిగ మాయలేదు. పక్షులన్నియు నిద్రనుండి మేల్కొని కలకలకూతలు గుణకప్రమాణాయుమన్ననకు స్తోత్రపాఠములు చదువుచుండెను. ఆ సందడి బ్రభాకరునకు మిక్కిలి ప్రియముగ్రా కోమలసుఖకాంతి తిరిగి కనుచుండెను. [illegible] [illegible] ప్రభాతగాన "మాహనీ" మేళవించుచును రంజని గానము కూడ మనసువచ్చుచున్నది—

"మన్మథుఁడా గ్రుడ్డివాఁడు - మనుజులదా గ్రుడ్డితనము
ప్రియునిదానికి సమగు మోడి - ప్రియునిదాని గాన స్మృతి
మన్మథుఁడా గ్రుడ్డివాఁడు - మనుజులదా గ్రుడ్డితనము
ఘనవనాలను దాటివచ్చిన - కాననములనడుమఁ జొచ్చిన
వెతకి వెతకి నన్ను యిటుల - వేధించుచున్నవాఁడు
మన్మథుఁడా గ్రుడ్డివాఁడు - మనుజులదా! గ్రుడ్డితనము"

యని రంజని యాలాపించు గానము నాలించుచుండఁగా ప్రభాకరుఁడు లేఁడు. అతని మనస్సంతయు బహ్వాసచయముం దే లగ్నమైయుండెను. పారిజాతములను నేరెను. బంగడలఁ ద్రొక్కుచు పెట్టెను. కొండమల్లెలు గుట్టవేసెను. మన్నెబాజాల నింకను నేరించుచుండెను. అంతలో నొక జాజులత యొత్తైనపూవులఁ బూచినటులఁ గాన్పించెను. తోడనే పరిశీలించి చూచెను. "ఇదిగో! రత్నహార" మని యొక కేకవైచెను. "నీకొఱకే నిర్దేశింపఁబడినది" యని యశరీరవాణి మాఱుపలికెను. ప్రభాకరుఁడు దానిని క్రిందఁ బడకుండునటుల జాగరూకతతో నీవలకుఁ దీసి చేతఁబట్టుకొని యనిర్వాచ్యమగు నానందాతిరేకమున నిశ్చేష్టుఁడై నిలిచి చూచుచుండెను! కట్టెదుట రంజని వచ్చి నిలిచి యుండెను. నిలువెల్ల వింతవింతరంగుల పూలతొడుగులతో రంజని నిజముగ వనలక్ష్మి యవతరించెనా యనుశృంగారవు టొయ్యారము లుప్పతిల్ల నిలిచియుండెను. ఆమె మల్లెపూవుల సరము చేతఁ బట్టుకొని యున్నది. ఒండొరులు చూచికొనిరి. నుడిమాటలు లేవు. "రంజనీ! హృదయరంజనీ" యని సంబోధించుచుఁ ప్రభాకరుఁడు తనచేతనున్న మణిహారమును నాయువతి కంఠమున వేసెను. "ప్రభాకర! ప్రాణేశ్వర!" యని పలుకుచు రంజనియుఁ దన మల్లెపూలహారము నాయువకుని మెడలో వైచెను. "అయంముహూర్తస్సుముహూర్తోఽస్తు" అని దీవించుచుఁ దెల్లగడ్డపు ముసలివాఁడు వెనుక నిల్చి యుండెను. అతఁడే ప్రభాకరుని పెంపుడుతండ్రి. రంజని కంఠలో నెక్కడనుండివచ్చెనో,

యీమనస్సు దొంతరలు తెలియరాదు. కలకంఠికోకిల స్వరకూర్పుల నామము పలికియుండి ముఖమునఁ జిత్రించుచుండెను. ప్రభాకరుడు గొప్ప దోషము చేసినవానివలెఁ దెల్లబోయి చూచుచు నిలువబడెను ముని రాంకెల వధూవరుల నిట్లు ప్రేమ జెలియుక చేత ప్రక్కకొని, దగ్గఱకుఁ దీసి రెండుచేతుల హస్తములను కలుపఁజేసి "వత్సా! ప్రభా కరా! వత్సా! రంజని! మీరిరువురు పూర్వజన్మ సంస్కారబలమున మొనర్చి యిద్దరులకై యొకరికొకరు దాసిన దేవుఁడు కాని ప్రభాకరా! యీమాయాహారము నీవు గుర్తెఱిఁగి యుండలేదు గదా! ఏది యెట్లు జరుగునో యని నేనింత కాలమునుండియుఁ జూచుచుంటిని. దైవసంకల్పము ఫలిత మును మీరు నేటుపైఁ జూచుచున్నారు! ఇఁక మీరిద్దఱును యథావిధి వివాహము చేసుకొనవలయును. నేఁడే శుభముహూర్తము. ఈవార్త ము కోటకేగి తెలియఁజేయుచుందును. ఆ కోనయందు గంగాయమునా సరస్వతులు మూఁడు కలయుచున్నవి. ఆ త్రివేణీసంగమ సమీపమున పట్టిచెట్టు కానవచ్చుట లేదా? ఆచెట్టుక్రిందనే తూర్పుగా నొక పర్ణశాల కలదు. మీరటు చనుఁడు. నేనును రెండుగడియలలో వచ్చె దను. నేఁడు మీరు దీక్షలో నుండవలెను. ఏమియును భుజింపరాదు."

అని చెప్పి వెడలిపోయెను. కొనవాలిఁ గొంతసేపటివఱకు రంజని ప్రభా కరులు ముగ్ధులై యొకరితో నొకరు ప్రసంగించుటకు నెట్లు మొద లిడవలయునో తెలియక తలలు వంచికొని ఆత్మావలోకనము చేసి కొనుచు నారాతిపలకపైఁ గూర్చుండిరి. తుదకుఁ ప్రభాకరుఁడు నిశ్శ బ్దము ఛేదింప సాహసించెను.

"నీవు నావెంట వచ్చుచుంటి వని నేననుకొనలేదు. నేఁటికి దైవబలమే మనల నిరువురి నొక్కెడకుఁ దీసికొని వచ్చె. తుదకా మణి హారము మొదట నీ మెడలోనే పడినది.

రంజ:—ఆర్యపుత్ర! భిక్షుకురాలిని సామ్రాజ్ఞిని జేసితివి!

ప్రభా:—నీవు జన్మముచేత సామ్రాజ్యమిచ్చిన కేకపుత్రికవు!

రంజ :—అయ్యో! నాగుర్రము నాకము పాలించునా!

ప్రభా :—నే నెవ్వరికి దీనికి గృహము నను. కాని మనము పక్షి శాలఁ బ్రవేశింతుమా?

రంజ :—అదిగో నాగుర్రము మటులనే పోవుచున్నది. మనయును బోవుదము, కాని (శ్రవణమున ప్రేలాడుచున్న మాణిక్యహారమును బట్టుకొని) ఈహారము దాల్చుటకు నే దగుదునా? నీవే ధరింపుము. పాపము! దీనికొఱకై యెంత ప్రయత్నములు చేసితి. ఎందఱు ప్రాణములు గోల్పోయిరి! అహా! యేమి దీని మహిమ!

ప్రభా :—ఇంత నిలుపై మన యిరువురలో నెవరు ధరించిన నేమి? నీ వుండ నాకు వేఱు సామ్రాజ్య మేల? కాని మనము నేడు దీక్షతో, నిష్ఠతో సువర్ణపత్రికను వల్లించు నూర్ధ్వపాసన మొదలగు కర్మల నాచరింపవలసియుండును. కావున వేగమె పక్షి శాల చేరుదమా!"

రంజ :—"నిన్ననుసరించియే వచ్చుచుందును!"

ఇరువురును [illegible] మఱ్ఱిచెట్టు క్రిందఁ దూర్పుగ నిర్మింపఁబడిన పక్షిశాలాభిముఖులై చనిరి. బాలభానుఁ డప్పటికి బూర్వ [illegible] యుదయాద్రి నధిష్ఠించి నూతన మాణిక్య [illegible] దిగంతములవఱకు వ్యాపించిన తన సామ్రాజ్య మొకసారి కలయఁ జూచుచుండెను.

౧౭

[illegible] రంజనీ ప్రభాకరుల వివాహము [illegible] మహారణ్యములో [illegible]

[illegible] యుండుటచే [illegible] పోయిరి. [illegible]

రోమానుడేలమున కామునిలిపెను, నాయకుల సర్వాధిపత్యముకొని స్వాతంత్ర్యముగ వ్యవహరింపఁ జొచ్చెను. బలశౌర్యసాహసములు గల్గి యుద్ధ నైపుణ్య మెవరు ప్రదర్శింపఁ గలిగిన వారే నాయకులగుచుండిరి. చెరువమండలములవారొకరితో నొకరు పోరాడి చంపుకొనుచుండిరి. స్వేచ్ఛ కలిగినది కాని యరాజకత ప్రబలినది. యువనసామ్రాజ్యము నశించినది. కాని హూణ్యవర్గము స్థిరపడలేదు. ఎవరిష్టము వారే సామ్రాజ్యపదవి కోరి కృషి సలుపుచుండిరి.

ఇంతలోఁ బ్రభాకరుఁడు తిరిగి యార్యావర్తము ప్రవేశించెననియు, దేవదత్తమగు మణిహారము ప్రభాకరుని చేతఁ బడెననియుఁ బ్రభాకరుఁడు భరద్వాజాశ్రమ ప్రాంతమున గంగా యమునా సంగమమగు చోట విడిసి యుండెననియు ఆతఁడొక యువతిని వరించి యుండెననియు, ఋషులెల్ల వారికి సుప్రీతి యథావిధి వివాహము గావించుచుండిరనియు, వార్త ఆసేతుహిమాచలము వ్యాపించెను. భరత ఖండమందుఁ బేరుగల రాజులకు నాయకులకునెల్ల నావివాహమున కాహ్వానములు పంపఁబడెను.

“సీతాకల్యాణము పిదప శ్రీరామపట్టాభిషేకము జరుపఁబడునని ప్రజ లందఱు చెప్పుకొనుచుండిరి. సకలస్థలములవారికి యోగ్యమైనదని నలుదిక్కులనుండియుఁ బ్రజలు తండోపతండములుగ వచ్చుచుండిరి.

మహర్షు లెల్లఁగూడి రంజిలి ప్రభాకరుల కగ్నిసాక్షిగఁ బాణిగ్రహణ మహోత్సవము గావించుచుండిరి. ఆ విశాలమగు పర్ణశాల యందు ఋషిపత్నులు వరుసలు తీరి యొకప్రక్క నిలిచి చూచుచుండిరి. వివిధదేశాగతులగు రాజులును ప్రజలును నొకప్రక్క నర్హస్థానములందుండి కన్నుల పండువుగఁ జూచి యానందించుచుండిరి. పిదప యౌవనబాలికను ధర్మపత్నిగ గ్రహించి ప్రభాకరుఁ డగ్నియందు హోమములు గావించెను. హోమధేనువుల పాలతో వండిన పాయసము

లలోఁ దపోవనంబునఁ గల వృక్షాలు లిచ్చిన ఫలములతో నతిథి సంతర్పణాలు జరిగెను. అప్పుడప్పటి వారికెల్ల వెనుక నాస్థలముననె భరద్వాజమహర్షి చేసిన గొప్పవిందు తలఁపునకు వచ్చెను.

వివాహము పూర్తియైనది. వధూవరులు దీక్షావస్త్ర కంకణంబులు విసర్జించిరి. వచ్చిన జనసమూహంబు లత్యంతానందముతో వధూవరులు సీతారాములవలె నుండి రనియు, రతీమన్మథులమించి యుండిరనియు మెచ్చుకొనుచు మునులిచ్చిన యాతిథ్య విశేషంబుల కక్కజపడుచు నిజనివాసభూముల కరుగుచుండిరి. నానాదేశాగతంబగు రాజబృందము మాత్రము వసిష్ఠులవారిచే గోరఁబడి యింకను నాఁగి యుండెను.

మఱునాఁడు ప్రాతఃకాలమున నిత్యదేవోపాసనాది విధులెల్లఁ బూర్తియైన పిదప సభ కూడ నిశ్చయింపఁబడెను. ఆ ప్రకారమే నాఁడు జాము ప్రొద్దెక్కువఱకు ఋషివాటికకుఁ బశ్చిమ భాగమున గంగానదీతీరమున విశాలమగు మైదానము శుభ్రపఱుపఁబడెను. పచ్చని యాకులలోఁ బందిరి నిర్మింపఁబడెను. పచ్చాకు పందిట రంగు రంగుల పూలతోరణములు కన్నులపండువగు నుండెను. కృష్ణాజినములు, కొబ్బరిచాపలు క్రింద నాస్తరణములకై పఱుపఁబడెను. సభ్యులందఱును వచ్చి నిండి కూర్చుండిరి. ఆవనమధ్యంబున నిట్టిసభ యెన్నఁడు జరిగి యుండలేదు. కావున వృక్షాదులెల్ల నిలిచి యాలింపఁ జూచుచున్నటులఁ దోఁచుచున్నది. వయస్సుచేతను జ్ఞానముచేతను గూడ వృద్ధగు వసిష్ఠుఁడు ముందుగ లేచి నారాయణ స్వరూపమగు మహాసభకు నమస్కారము గావించి యిట్లు చెప్పఁదొడంగెను. "ఆర్యవర్యులారా! మిమ్ములనెల్ల నిటకు సమావేశము చేసిన కారణము తెలియఁజేసెదను. చెవియొగ్గి శ్రద్ధతో వినుదురుగాక యని ప్రార్థించుచున్నాను. పరమేశ్వరుని కరుణాకటాక్షమువలన నేఁడు తిరిగి మనజన్మభూమి పరదాస్యవిముక్తిఁ గాంచెను. యవనదేశ మిప్పుడంతఃకలహములతో నిండియున్నది.

[illegible]
[illegible] ! [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] లోటు [illegible]
[illegible]
[illegible] పోషించితిరా! మనలో
మన [illegible] పోవుటలేదు! [illegible]
[illegible] రాజకీయ [illegible]
[illegible] మంటిమి. [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] పరిపాలించుటకు [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] మన [illegible]
[illegible]
[illegible]

యవనుఁడు దేశము విడిచి పోయినాఁడు. తిరిగి దేశమునకు మంచి దినములు వచ్చినవి. కావున నిటుపై నాబోటి వృద్ధుల కొకింత విశ్రాంతి నిచ్చి మీరలె యీ లౌకిక వ్యాపారములు చక్కబెట్టుకొనుట యన్నివిధములఁ గోరఁదగినది.” అని చెప్పి విరమించెను.

పిదపఁ జాలఁ జర్చలు జరిగెను. ఎల్లవారును లేచి తమయం దెట్టి ద్రోహమును లేదని కొంతవరకు వాదించిరి. ఎట్టెన నేమి తుద కందఱకు నైకమత్యావశ్యకత హృదయమున నాటినది. పరస్పరవైషమ్యములు మానసవీథి విడిచి పోయినవి. ధర్మపరాయణుఁడగు ప్రభాకరుని నందఱు శీఘ్రముగఁ దమకు నాయకత్వము వహింపవలసినదని కోరిరి. ఋషులందఱును గూడ నాయెన్నికకు సంతసించి ప్రభాకరుని విజయము గావలెనని యాశీర్వదించిరి. హస్తినాపురమున ప్రభాకరునకు భరతసామ్రాజ్య పట్టాభిషేకమహోత్సవము సల్పుటకు నిశ్చయింపఁబడినది. అంతట జయజయ ధ్వానములతో సభ ముగిసినది.

౧౩

“వత్సా! ప్రభాకరా! నీవు పీఠమెక్కినమాత్రాన మనసు సంశయము వదలఁ జాలదు. శత్రుసైన్యక దళ్యావములుఁ గాక వన్నె చెన్నునది మఱొకటి సాధనము గానరాదు. నీకు సద్విద్యోపదేశముల కాలము నాలసినది” యని వశిష్ఠుఁడు ప్రభాకరునిఁ జెప్పెను.

ప్రభా:—గురువుల యాజ్ఞ శిరసావహింపఁ దగినదిగదా!

వశి:—నీయందుఁ బ్రజ్ఞ కొఱంతపడినచో సామంతులు మనసులో నైనఁ జులకనఁ జూతురు. అది యెప్పటికైన ననర్థదాయకము. అన్నివిధముల వారిని మించి యుండి నీవు వారిని ప్రేమించుచు మిక్కిలి గౌరవించుచు నిష్పక్షపాతముగ మచ్చిక నిచ్చుచు మెలంగవలయునుసుమా! అట్టియెడ నెవ్వరైన దుర్మార్గు లున్నను లేక వైరి

సంఘమున వచ్చిన గాంధారు లున్నను సప్తవ్యసనములలో నెద్దానియు నైన, నీమనసు లగ్నమగునట్లు చేయఁజూతువు. మెలఁకువ గలిగి ప్రవర్తింపవలయును స్వామీ! ధర్మార్థకామమోక్షములు నాలుగు పురుషార్థములు, అందర్థకామములు ధర్మమోక్షములకు లోబడి ప్రవర్తించుటయం దేమాత్రము నేమఱుపా టెవ్వరికిని దగదు—ఇంత సామ్రాజ్యభారమును దన భుజములపై వహించిన సార్వభౌముని విషయమై వేఱుగఁ జెప్పవలసిన దేమున్నది. అధికారోన్మత్తముగాని, వనితాసౌందర్యముగాని నిన్ను ప్రజాసేవనుండి మరలింపకుండుఁగాక!

ప్రభా:—మీ హితము ననుసరించియే నడుచుకొందును! దేవుఁడు నాకుఁ దోడగుఁగాక!

వశి:—అట్లే యగు! అగ్న్యుపాసన (సాయంవిధుల) కు సమయ మగుచున్నది. నే పోయి వచ్చెదను.

ముని చనిన వెనుక దనుపదేశ వాక్యములఁ దిరిగి తిరిగి ప్రభాకరుఁడు జ్ఞప్తికిఁ దెచ్చికొని మననము చేయుచుండెను. "ఆహా! ధర్మదండ మెంతభారము. కిరీటధారి కెంతకష్టము! ఉన్నయఁదలి భోగభాగ్యము లెన్నికలవో యన్నియుఁ దనచుట్టును వెలయుచుండ దేనిని గంటనైన ముట్టక ముముక్షువతోఁ బ్రవర్తిల్లవలయును! వేలు లక్షలు కోట్లు ప్రజల ధనమానప్రాణముల కొఱకుఁడు పూటకాపై నిలువవలయు! ఈశ్వరా! నన్ని కఠోరాసిధారావ్రతమౌ ధర్మపరిపాలన దీక్షాకంకణబద్ధుఁడను గమ్మనియే నీయాజ్ఞయైనదా! సరియే! భవదీయ సేవకుఁడు సర్వదా విధేయుఁడే."

ఇంతలోఁ బుష్పహారాలంకృత శోభనాంగి యగు రంజని చిన్న సుందర విగ్రహము మందహాస విలసిత నేత్రాధరయై సాక్షాత్కరించెను. ప్రభాకరుఁ డింకను నాలోచనా నిమగ్నుఁడై పరధ్యానంబులోఁ జూచుచుండెను. రంజని వాని సమీపమునకుఁ బోయి ప్రియుని హస్తమును దన ముద్దుఁ జేతులఁ బట్టి పొదవుగ నెత్తి ముద్దిడుకొని "ప్రియపుత్రా!" యని సంబోధించెను.

ప్రభా:—(ఉలికిపడి) ప్రాణేశ్వరీ! ఇచ్చటి కెప్పుడు వచ్చితివి?

రంజ:—ఒంటరిగ నన్యదేశమున నుండఁ జాలక పుడు నీకొఱకే వచ్చితిని గదా! క్రొత్తగ నడిగెద వేమి!

ప్రభా:— పరిహాసమునకు వేళ లేదా!

రంజ:—వేళకాదా యిది! చూడుము. మబ్బు చాటుచేసికొనుచుఁ జందమామ వనలక్ష్మిపై వెన్నెలఁ జిలుకుచుండఁ వనలక్ష్మియుఁ జంద్రునిఁ గూడి జ్యోత్స్నా వీచికల నూఁగియూఁగి కేళిసల్పుచుఁ గేరింత లాడుచుండఁ బ్రకృతి యెల్ల యనురాగపూరితం బగు సుగంధ నిశ్వాస పవనంబుల విసుచుచుండ, బొండుమల్లెలు వాలికలకుఁ జొట్టు వికసించుచుండ, గోవత్సంబులు తల్లులయొద్ద నానందపారవశ్యముచేఁ గలముల్లెత్తి చిందులు త్రొక్కుచుండ నిశ్చయముగ నిదియె పురుషుల దీర్ఘాలోచనలకుఁ దగిన తరుణము! కాని పరిహాసములకు వేళయా!

ప్రభా:—ఏమందువు.

రంజ:—ఈ రెండు కోరువంకలు చూడ ముద్దుగాఁ గొమ్మపై నెట్లు కూర్చున్నవో!

ప్రభా:—నిద్రపోవుట లేదు! కాని యెంత నిశ్శబ్దముగ నిశ్చలముగఁ జూచుకొనుచున్నవి. ఆనంద మనిర్వాచ్యముగద!

రంజ:—కాని—

ప్రభా:—కాని మానవున కట్టి నిష్కళంకానంద మెన్నఁడైన గలుగునా! ప్రియా! నరుఁ డేల సృజింపఁబడెనో! కష్టములపాలగుటకా.

రంజ:—కాదు. సుఖమునకై; జీవితేచ్ఛలసిద్ధ మానంద రసానుభవమునందే కలదు. లేనిచో నీచంద్రబింబ మింత యాహ్లాదకరమై పొడచూప నేల?- పుష్పమున కంత సౌరభ మెందులకు - గోక్షీరముల మాధుర్య మెందుకొఱకు - ఆకసము వర్షించుట - పుడమి సస్యముల ఫలించుట - అగ్ని ప్రజ్వలించుట - నదులు ప్రవహించుట - వాయువులు

చిరకాలు - మానవుని [illegible] ? [illegible] కను భగవంతుఁడు సృష్టించెఁగద!

ప్రభా:—అగును - కాని లోకమునకు సృష్టి యున్నట్లే నాశనమును గూర్చి మానవునకు లోకసంగ్రహార్థము [illegible] గాఁ గోరకనే యున్నదిగద!

రంజ:—నాకీ తత్త్వవిచారము వలదు. నన్ను [illegible] —ఓనాన్నా! నిన్నెప్పుడు [illegible] నమస్కరించెదను...—(అంతలో విజయసింహుఁడు వచ్చి, రంజనీప్రభావతులఁ జూచి నమస్కరించును. మఱలిపోవ సిద్ధుఁడయ్యెను.)

ప్రభా:—సుగుణా! రమ్ము విజయసింహా! నీకొరకే మేము వేచియుంటిమి. ప్రియా! నిన్నుఁ జూచి మూఁడుదినము లాయెను. [illegible] వెనుకకు మరలి [illegible].

రంజ:—[illegible] విజయచంద్రా! వచ్చి స్వస్థతఁ బొందవచ్చును.

ప్రభా:—నిజముగ [illegible]. యుద్ధరంగమున [illegible] నీవు సింహుఁడవు. సోదరా! నీవు వచ్చిన కార్యమేమి?

విజ:—[illegible] మా రాష్ట్రము [illegible] నానా రాష్ట్రములనుండి నానాదిక్కులనుండియు వచ్చిరి. భరత సామ్రాజ్య [illegible] నా యెదుటకు ధర్మ [illegible] నా వెంటఁ దరలి వచ్చిరి.

ప్రభా:—సోదరా! విజయా! నీవు చెప్పుచున్నావు. అట్టి [illegible] స్వేచ్ఛకై దిగుచున్న యక్కజమును [illegible] వచ్చి [illegible] పోరాడను, [illegible] నలంకరించి రథమును [illegible] [illegible] మానిన. [illegible], [illegible], మానవ [illegible], [illegible], సామ్రాజ్యమునకీ రథమున [illegible]. అంతియె స్వాతంత్ర్యము స్వేచ్ఛ [illegible]

చున్నది. మిత్రమా, మఱచితివా! తొల్లి మన మిచ్చటనే యీయిసుక తిన్నెలపై, నీ చెట్లకొమ్మలపైఁ, గష్టమెఱుఁగక, సుఖమెఱుఁగక, యెటుల కాలము గడిపితిమో! ఆదినము జ్ఞాపకము లేదా! దండు దండని నే కేక వేయుగా, అంతటను నే నబద్ధమాడితినని వాదించితివి. నీ వొక్కఁడవు మాత్రమే నే నసత్యము పలుకనని చెప్పి నమ్మితివి. ఆ బాల్యమందలి తగవులాటలయందుకూడ నొక వినయము గానంద మున్నదిగదా!

విజయ:—ఆ వెంటనే మన కెడఁబాటు కలిగినది. ఒకనది చీలి రెండు పాయలై వేర్వేఱు దేశములఁ బ్రవహించి, యిటతిరిగి నేఁడు కలిసినది.

ప్రభా:—అనుమను నాయూపరిస్థితులఁ బట్టి పోలికలే మాఱి పోయెను. ఈశ్వర విలాసములు. నీకు వివాహ మైనదా!

రంజని విజయునిమోము రహస్యముగఁ బరీక్షించుచున్నది. విజయుఁడును నించుక తలవంచి "లేదు - కాలేదు" యని సమాధానము చెప్పెను. కన్యలకు వలెనే బ్రహ్మచారులకును వివాహ ప్రసంగము వచ్చినమొదల సిగ్గగును గాఁబోలు!

ప్రభా:—గురువుల సందర్శించి వచ్చితివా!

విజ:— జపము చాలించువేళ కావచ్చినది. లేచి రేమో నేఁ బోయి చూచి వత్తునా!

అని తటాలునఁ బర్ణశాలలోని కరిగెను విజయుఁడును లేచి లోని కరుగుదునాయని తలపోయుచుండ

రంజ:—విజయచంద్రా! నీ నివాస మెచ్చట!

విజ:—హిమవత్పర్వతములలోని నేపాళసీమ. నా తలిదండ్రు లచ్చట రాజ్యము చేసిరి. కాని నేఁడు భరతఖండము - అదేల భూగోళ మంతయు నా నివాసభూమియే. దేవీ! యేమందువా, యవనరాజ్య

ములోఁ బూర్వపు పొద్దులన్నియు బోయినవి. నేను తిరిగి మీారెం దుండదమని నియమించిన వంటె యుండఁగలవాఁడను.

రంగ :—సీవిజయగౌరవంబుల నన్నింటి నిప్పుడే యునయోగించివేయుచుంటివేమి! మందు మాతోడఁ గలసి మెలసి మచ్చికతో నుందునని భావమా! నీసోదరుఁ డిదె వచ్చుచున్నాఁడు.

ఇంతలో ప్రభాకరుఁడు తిరిగి వచ్చి, "రమ్మి విజయా! లోనికి రమ్మి గురువులయాజ్ఞ యైనది."

విజయ :—దేవి! పోయివత్తునా!

రంజ :—మంచిది!

విజయ ప్రభాకరులు లోనికరిగిరి. రంజనితల నించుక వంచుకొని శాంతముగ జంటగా బ్రవహించుచున్న గంగాయమునల రెప్పవాల్పక చూచుచు ముందునకు నడచుచుండెను. బాలచంద్రు డామృదు తరంగములయందు తూగుటుయ్యాల లూఁగుచుండెను. వన మంతయు నిశ్చలముగ నుండెను. దిక్కులనుండి శబ్దమునకు మాఱుశబ్దము వినవచ్చుచుండెను. బాహ్యప్రకృతి యంతయు నిర్మలప్రశాంతిభావ ముద్రితమై యుండ, నానదుము, నదీతీరమున నిసుకతిన్నెపై, మోఁచేతి నానుకొని పరుండియున్న పరమమోహినియు, సింధుజవ్వనియు నగు యువసుందరి హృదయమునందు మాటలకందని యాందోళనము పుట్టుచున్నది. వర్ణింప నలవి కాని సంకులసమరము జరుగుచున్నది. భావాతీతమగు నావేదన కలుగుచున్నది. రంజని కెంపెదవులనుండి యప్పుడప్పుడీమాటలు వెలువడుచున్నవి.

"ప్రియుండవదా......తుదకు. దూరపుకొండలు నునుపను నట్లాయె గదా!...చిత్తరువునందలి యందము, నాటకమునందలి సౌఖ్యము,... జీవితమునందు కలుగునా! చూడదగునా!......విజయు డెట్లుండు మని కోరిన నట్లుండువాడా!—ప్రభాకరుఁడు రథమున కంటగట్టబడి స్వేచ్ఛను గోల్పోవుచుండెను. సామ్రాజ్యరథము పెద్దదిగనుక జోడు

గుఱ్ఱముల గట్టజూతురు—కాని యున్నతపదవికి సౌఖ్యము ననుభ వించుటకు గాదంట! నాకీతత్త్వములు తలకెక్కకున్నవి.....కోరినటుల చేతువా! నిజమేనా విజయా! చంద్రా!"

విజయసింహుడును ప్రభాకరుండును దమ ప్రాణస్నేహము బయల్పడ నొకరి భుజములపై నొకరు చేతుల వేసికొనుచు వచ్చుచుండిరి. తటాలున రంజనియు లేచి నిలువబడి తల యించుక వంచుకొని యావచ్చు మిత్రద్వంద్వమును వాల్చూపులు బఱపి వీక్షించుచుండెను.

ప్రభా:—ప్రాణేశ్వరీ! ఇంత దవ్వేతెంచితివేల? ఎచ్చట దాచితివి, మొదలు మాడనిచ్చిన కాని కనుపడవా యని విజయసింహుని నడుగవలె ననుకొనుచుంటిని.

విజయ:—మఱచిపోయితిని. వివాహవేళ నాముచ్చట తీరలేదు. కావున నట్లుచేసిన బాగుగ నుండెడిది. కాని మఱచిపోయితిని.

రంజ:—ఏమియును దోచక వెన్నెల కాదా యని యిటువచ్చి కూర్చుంటిని.

ప్రభా:—మనము హస్తినాపురమున కరిగిన వెంటనే రాజ్యభారము వహింపుమని గురువులయాజ్ఞ యైనది. కావున బయలు దేఱుదమా?

విజ:—కాలవిలంబన మొప్పదు. నావెంటనే రావలయును.

రంజ:—అట్టులనే వచ్చెదను. ఇప్పుడే బయలుదేఱుదము.

విజ:—వెన్నెలకూడ చాల హాయి నిచ్చుచున్నది. పూలరథము కూడ సిద్ధము చేసి యుంటిమి.

ప్రభా:—అర్ధాంగీ, రమ్ము.

అని ప్రభాకరుడు రంజని మృదుహస్తము తనచేత మెల్లగ బట్టుకొని నడువ బ్రారంభించెను. మువ్వురును విజయసింహుడు ముందు దారి చూపుచు రథాభిముఖులై పోయిరి.

౧౪

యూనానదేశమునం దరిగి శాంతి స్థాపిత మైనది. అలకసుందరుఁ డంతిగోమాకుని క్షమించెను. అంతిగోమాకుఁడును నలకసుందరుని దొల్లిటి వలె గౌరవింపఁ జొచ్చెను. తమలోఁ దాము పోరాడుకొనుచుండుట వలననే భరతఖండము శత్రు చేతికి జారిపోవఁగల్గె నని తెలిసికొనిరి. జరిగిన పొరపాట్లకు నిప్పటికిని పశ్చాత్తాపము కలిగినది. ముందు జాగ రూకత వహించి కలిగిన నష్టములు కూడదీయుటకై మంత్రాంగము చేసిరి. దీర్ఘాలోచన చేసి యొక చతురుఁడగు రాయబారిని ప్రభాకరుని యాస్థానమునకంపి వాని రాకకై యెదురు చూచుచుండిరి.

మంత్రాలోచనా మందిరమున నొకనాఁడు మహారాజగు నలకసుంద రుఁడును, నంతిగోమాకుఁడును గలసి సంభాషించుచుండిరి.

అల:—చిత్రము! మణిహారము చివఱకు వానికే దొరకెనా! నేనామణిహారమున నేమో గొప్పమహిమ యున్నదని కాదా చెప్పి నది. మనమన్ని సంవత్సరములు వెదకించినను గంటబడని వాని కంత సునాయాసముగ దొరకుటమాత్రము చాల విచిత్రముగనున్నది! దానికేమిగాని మనము రాయబారిచే యుద్ధమునకు సిద్ధము కండ న్నటులనే సందేశ మంపితిమి. వారు తొందరపాట్లు యుద్ధమునకు సిద్ధ పడరు. ఏదో రాజీకి వత్తురు. ఒకవేళ యుద్ధమే నిశ్చయ మన్నచో మన బలములు సిద్ధముగ నున్నవా!

అంతి:—నిన్నటివఱకు మన ప్రతాప మద్వితీయము, నిరా ఘాటమునని లోకప్రసిద్ధికదా! ఇఁక నార్యులన్ననో నేటియుదయము నకే తమదియు నొక రాజ్యమె యని పేరుపెట్టుకొని మధ్యాహ్నమే మనతో యుద్ధమునకు దలపడరు. పైకి దామొక జాతివారమని చెప్పి కొనుచున్నను భేదములెన్నికొనుటకుఁ గత్తిదూయుటకు వెనుదీయ రని చెప్పికొనెదను వారీరాత్రికాని వచ్చి మనపైఁ బడజాలరు. యుద్ధ సన్నద్ధులై మన కెదురు నిల్చుటకు వారికిని జాలకాలము పట్టును.

ఆలోపుననే మనము ఫౌజుల సిద్ధము చేసికొని మిత్రమండలిని గూర్చు కొనగలము.

ఇంతలో రాయబారి వచ్చెనను వార్త వచ్చెను. తత్క్షణము ప్రవేశ పెట్టుటకు రాజాజ్ఞ యీయబడెను. రాయబారి యమూల్యములగు ననేకపు కానికలతో ప్రవేశించి యలకసుందరునకు మ్రొక్కి వ్రాసిన యాతని ముందర బెట్టించెను.

అల:—ఓహో! ఏమి! యీ కానుకలు వారు భీతిలిరా?

రాయ:—ఈశాలువలు, సెల్లాలు, హారములు అన్నియు గౌరవార్థమును పూర్వ స్నేహమును దలంచియు నూతన బాంధవ్యము నెంచియు యవన సార్వభౌమునికి వారి యల్లుడు పంపెనని విన్నవింపు మనిరి.

అల:—ఏమి యీ కాపరము! తరువాత

రాయ:—తరువాత మీ పుత్రిక యీ లేఖ మీకిమ్మని కోరెను. అలకసుందరు డాలేఖ నందుకొని చదువకయే యేదో యాలోచించుచు తల వణకించుచుండెను.

రాయ:—మీ సందేశము నా ముఖమున వారు సావధానముగ దుదివఱకు నాలకించిరి.

అల:—రంజని కూడ నాటి సభయం దున్నదా! పర్యవసానమును ముం దెఱింగింపుము. విశేషములు నెమ్మదిమీఁద వివరింప వచ్చును.

రాయ:—ఆవలించిన బ్రేగులు లెక్కపెట్టు నెరసిన గడ్డములు కాషాయకౌపీనములు చుట్టబెట్టుకొని వరుసలుదీరి యాసభ నలంకరించి యుండ పర్యవసానమున కేమున్నది? ఆత్మగౌరవ భంగకరముగ నార్యు లెన్నటికి వర్తింపజాల రనియు ననవసర మగుచో యుద్ధమునకే సంసిద్ధు లనియు రణరంగమున నోటమియే కలిగినను మృత్యువు వారి యశోరక్షకమై యున్నదనియు స్పష్టముగ ప్రభాకరుడే లేచి వచించెను.

రంజనియు సరసను నిలిచి యందుల కామోదించెను. సభ యంతయుఁ దదంగీకార సూచకముగ నానందమున బెద్ద కోలాహలము గావించెను.

అంతి :—అయినచో వారు మనపై దండెత్తి రాకుండిరా? ఎప్పుడు?

రాయ :—అన్యరాజ్యాక్రమణము వారి యున్నత ధర్మాశయ మునకు విరుద్ధ మఁట! విజయసింహుడు—సేనాని కావలయు—ఎక్కడలేని దర్పమును నటించుచు నుడివెను.

అంతి :—(పక్కున నవ్వి) మహారాజా! విశదమైనదా!

అల :—(మందహాసముతో) ఇంకను విశేషము లేమి? మనము వారి స్వాతంత్ర్య మంగీకరించెద మనియు మన సామ్రాజ్యములో చేరి యుండెద మన్నచో వారికి నితర రాజుల దాడివలన భయ మావంతయు నక్కఱలేదని విపులముగ నుపన్యసించితివా? కప్పము గట్టుట యనగా సాలుసాలునకు లెక్కచూచి బంగారము మనకిక్కడకు పంప నక్కఱ లేదనియు వారి ప్రజలకును మన ప్రజలకును గూడ మిక్కిలి యుపయోగకరమగు వర్తక వ్యాపారములలో యవనుల సరకులపై సుంకము తక్కిన దేశస్థుల సరకులపై వేయు సుంకముకంటె నించుక తగ్గించి వేసిన నా లాభమునే మనము కప్పముక్రింద జమకట్టుకొందు మనియు నెల్లరకు దెలియునట్లు విశదపఱచితివా?

రాయ :—కప్ప మన్న శబ్దమే వారి కేవగింపు కలిగించునఁట. కావలసినచో స్నేహబాంధవ్యముల ననుసరించి యప్పు డప్పుడు కానుకల నీయవచ్చు నఁట—కాని కప్ప మన్నమాట యుచ్చరింప వలనుపడదఁట.

అల :—వివాహితురాలగు రాజకన్యను దొంగతనముగ లేవ దీసికొనిపోవుట వారి యున్నతధర్మాశయములకు సంబంధించి యుండుట చేతనే క్షమాపణ కోర నక్కఱలేదనెనా? యవనస్త్రీని పరిణయమై

యార్యులు యువజాతి కంతకును లాఘవము కళంకము దెచ్చినందుల కేమనెను?

రాయ:—మహారాజా! యీప్రశ్న వచ్చినప్పుడు ప్రభాకరుఁ డేమియు మాటలాడలేదు. రంజనీదేవి యీ యుత్తరమును వ్రాయుచుండెను. అప్పు డొక మూలనుండి రాజద్రోహి కమలాకాంతుఁడు తటాలున లేచి "రాయబారీ! యువనుని గౌరవలాఘవముల నామూలాగ్ర మెఱింగిన కమలాకాంతు డీనథయుం దున్నాడనుమా! యని యీప్రభువగు సలకసుందరునకు నావాక్యముగా నెఱిగింపుము" అని సిరసనభావముతో జెప్పెను.

అంతి:—కమలాకాంతుఁడు చావలేదా? జీవించి యుండెనా!

అల:—ఎటులయిన వానికి దగిన పరాభవము చేసి తీరవలెను.

అంతి:—ఇఁక నచ్చటివారి యుత్సాహము ప్రయత్నములు నెట్లున్నవి? తాతు మెత్తనైన గుజ్జము మూఁడుకాళ్లపై బరుగెత్తునఁట.

రాయ:—దేశమునం దెల్ల శౌర్యధైర్యోత్సాహములు పురిగొల్పుచు నాయుధవిద్యయం దెల్లరకు నభిరుచి కల్గించుచు రణవిద్యాశిక్షణ మాసేతు హిమాచలము నెలకొల్పుచుండిరి. దానికి తగిన ప్రోత్సాహ మొసంగుచుండి దేశమున నెల్లెడల శస్త్రవిద్యా ప్రదర్శన పరీక్షలు పెట్టి గొప్ప గొప్ప బహుమానముల నిచ్చుచుండిరి. నేఁ డార్యావర్తమందు నెన్నఁడు లేని యైకమత్యము, దేశభక్తి, కార్యదీక్ష, సాహసము, నుత్సాహము వెల్లివిరియుచున్నది. ప్రభాకరుఁడు కేవల మవతారమూర్తి యని వారి దృఢవిశ్వాసము. మఱచితిని. నేను శారశీకము దాటి వచ్చుచుండ నొకవార్త వింటిని. దేవదత్తము, మహాత్తరము నని చెప్పఁబడు మణిహారమును రంజనీదేవి న్యాయముగఁ దన కొడనుండి దీసి తేపు కురుక్షేత్రమందు జరుగఁబోవు శస్త్రవిద్యా ప్రదర్శనమునం దుత్తమునికిచ్చుటకుఁ బందెము పెట్టుచు, నైకమత్యావశ్యకతను, బోధించుచు, క్షాత్రతేజమును రగుల్కొల్పుచు, గంభీరోప

వ్యాసము గావించెనఁట. ఆ హారమును విజయసింహునకు పొందగలనాఁ డని కూడఁ బ్రతీతి వ్యాపించి యున్నది.

అల :—"చాలు-చాలు. ఇఁక వినఁజాల. తెలియవలసిన సంగతు లన్నియుఁ దెలిసిన" వని చేతిలో నలుగుచున్న లేఖను విప్పి చదువ మొదలుపెట్టి "ప్రియ జనకా! నీ తనయుఁడు." "ఛీ పాపాత్మురాలా! కుల ద్రోహిణీ! కుంట! శనిగ్రహమా! నీవు నా తనయవా! నేను నీ ప్రియ జనకుఁడనా? ఈ నీచురాలు వ్రాసినయుత్తరమును సాదరముగ యవన సార్వభౌముఁడు పఠించుటా?" యని యుత్తరమును జించి పారవేసెను.

"ఈ కానుకలనుగూడ నే నంగీకరింపను. తాఁకె" నని యున్నియు నేలపైఁ జెదరిపడునటుల బల్లపై నుండి క్రిందకు ద్రోసివేసి, "తగులఁ బెట్టుఁడు, అంతిమోకుఁడా! లేలెమ్ము. మనమింక నార్యావర్తమునే మంటఁ గలుపవలయు. గంగానదిలో నీరుబదులు రక్తము ప్రవహించ వలెను." అని గర్జించుచు సార్వభౌముఁడు దిగ్గున లేచెను. అంతిమోకుఁడును రాయబారికూడ వెనువెంటనే లేచి నిలువఁబడిరి.

అలక :— అంతిమోకుఁడా! అదిగో! "అచ్చటనే నాఁడు ప్రియంవద యాత్మహత్య గావించుకొనినది. ఇదిగో! పిచ్చివానిఁ జూచినటుల నన్నుఁ జూచి.........నాయెదుట నిలిచి......ఇదిగో నవ్వుచున్నది."

కొంతవఱకు నిశ్చేష్టుఁడై నిలిచి కన్నులు మూసికొని, "వారు పట్టుదల గలవారు, అవసరమగుచో నార్యజాతిని రూపుమాపుదుము. మనము పట్టుదల వదలరాదు! తెలిసినదా! పొండు. మీమీ యుద్యోగంబులయం దుండుఁడు."

అంతి :— "మహారాజా! దేవర యాజ్ఞ నెఱవేతునది? ఇదే సేవకుఁడు పోయివచ్చెద నని వందనముచేసి పోయెను రాయబారికూడ సెలవు గైకొని యాతని వెంబడించెను.

కొంత నిముసముల తరువాత సేవకుఁ డొకఁడు ప్రవేశించి, "దేవా పారశీకసుందరు లిరువురు గొప్ప గాయకశిఖామణులు తమ దర్శనంబు నకై వేచియుండిరి."

అలక :—ఏమి! చంపినను జమ్ము వారు కారా! ప్రియుండవదా! ఈడు మూగదయుండే యుండును! ఎవరురా! అక్కడ!

సేవ :—ప్రభుల యాజ్ఞ!

అలక :—ఏమి! యిటు వచ్చితివి!

సేవ :—మహారాజా! పారశీకసుందరు లిరువురు గాయక శిఖామణులంట, దేవరదర్శనము వేచున్నారు.

అలక :—(కొంచెము సేపాఁగి) "వినోదమందిరమునఁ బ్రవేశ పెట్టుము." సేవకుఁడు వంగివంగి సలాము చేయుచు దారిచూప, చక్రవర్తి వాని వెనువెంబడి వినోదమందిరాభిముఖుండై చనెను.

౧౫

జాముర్రాత్రి యయ్యెను. నిర్మలనీలాకాశము నక్షత్రకాంతులతో నిండి మనోహరముగఁ బ్రకాశించుచున్నది. చంద్రోదయముకాఁబోవుచున్నది నిశాకాంత మందహాసమువలె, తూర్పున రజతరేఖ దోఁచుచుండెను. అంతఃపుర సౌధోపరిభాగమున రంజని, సోఫాపై మేనుజేర్చి, గగన వితానముఁ దిలకించుచుఁ దనలోఁ దానిట్లు తలపోయుచుండెను.

"అదిగో చంద్రోదయ మగుచున్నది. ఎంత శోభాపూరితము - మనోహరము - ఆనందాబ్ధి యుప్పొంగి వెల్లివిరియుచున్నది. ఎండి, మోడగు చిత్తమునఁగూడఁ గోరిక లీరిక లెత్తుచున్నవి. రసహీనమై, బీడువారిన హృదయసీమ యీ చంద్రకలశామృతసేచనంబునఁ జిగిరి సారవంతమై నవనవా-ఛ-ంబులకు తావగుచున్నది. ఓ చంద్రా! నా విజయచంద్రుఁడు చెప్పుచుండెడి కథల నన్నిటఁ గథానాయకుఁడవు నీవేనా! ఈహారమును నాచేతులతో విజయునికంఠమున నలంకరించి యా నగుమోము తిలకింతునా! ప్రేమపాశ మిందువలన బలపడదా!"

ఇంతలోఁ బ్రభాకరుఁడు రంజని యంతఃపురమునఁ కొచ్చి యామెను సమీపించుచుండెను.

రంజని:—తనలో "నక్కటా! ప్రభాకరా! మన యిరువురకును నడుమ నేదియో నిలిచి, వేఱు చేయుచున్నది. అది నా కన్నులకుఁ గానరాకున్నది. మాటలఁ జెప్పుటకుఁ జిక్కకున్నది. నిన్నేదియో యడుగవలెనని యుందును. కాని యేమిచేతును." యని యనుకొను చుండఁ బ్రభాకరుఁ డామెను జేరి "దేవీ! ఏమి యాలోచించు చుంటివి?"

రంజ:—ఆ చందమామను జూచిన నాకు మన విజయుఁడు చెప్పిన కథ యొకటి జ్ఞాపకము వచ్చుచున్నది. నాథా! అది సత్యమా, అసత్యమా యని యాలోచించుచుంటిని.

ప్రభా:—అది యేమికథ? నీవు గాన మన్నను, కథ లన్నను మిక్కిలి ప్రేమింతువు.

రంజ:—ఈ వెలుంగు జాబిల్లికిఁ దారామనోహరుఁ డని పేరఁట కదా! అట్లేల కలిగెను?

ప్రభా:—నక్షత్రములన్నియుఁ జుట్టును మెఱయుచుండ, నడుమఁ బూర్ణచంద్రుఁడు మిక్కిలి యాహ్లాదకరముగఁ బ్రకాశించు చుండును. గాన, కవులు తమ భావనాతిశయమున నట్లుత్ప్రేక్షించిరి.

రంజ:—అంతియేనా?—బృహస్పతియను గొప్పవిద్యాంసుఁడును తత్త్వవేత్తయు, కర్మిష్ఠియు నొకఁడు కలఁడట. మిక్కిలి రూపవతి యగు తార యను జవ్వని యాతనికి భార్యయై సేవించుచుండెనఁట—

ప్రభా:—అయిన

రంజ:—షోడశకళావిరాజితుండు భువనైక మోహనోద్దీపక వరసౌందర్య విలాసవంతుండును నగు చంద్రుఁ డాబృహస్పతియొద్ద శిష్యుఁడై విద్యల నేర్చుచుండెను.

ప్రభా:—పిమ్మట.

రంజ:—మహాత్ముండగు బృహస్పతి దేవగురుండై దేవకార్య నిర్వాహణదీక్షాపరాయణుండై ఏకైక కార్యధ్యాననిరతుండై, యజ్ఞంబు మఱుచి ప్రవర్తించుచు నాకనాథుఁడు త్రిలోకాధినాథుండగు దేవేంద్రునిచే సంకల్పింపఁబడిన మహాక్రతువున హోతయై చనెనఁట.

ప్రభా:—ఆహా! కర్మయోగియొక్క కార్యదీక్ష యెట్టిదో చూచితివా? సఖీ! తరువాత నేమిజరిగినది? నీ కథాకౌశలము విన్న కొలఁదియు విన ముచ్చటగుచున్నది.

రంజ:—ఇంచుక సిగ్గుతోఁ దల వంచుకొని ప్రభాకరుని ముఖముపై వాల్చూపులు బఱపుచుండెను. "పైనేమి జరిగినదో నీకింకను నిజముగాఁ దెలియదే లేదా!" యని యా చూపులు స్పష్టముగ నడుగుచున్నట్లుండెను.

ప్రభా:—క్రతువున కేమైన విఘ్నము కలిగెనా! చెప్పుటకు సంకోచించెద వేల? నాయొద్ద నీకు సందేహమేల? రహస్యమున్నదా!

రంజ:—(స్వగతముగ) ప్రభాకరా! నన్ను జూచిన నాకు జాలి యగుచున్నది. (ప్రకాశముగ) తారాశశాంకుల నడుమ మోహ ముద్భవించి యిరువుర బద్ధులజేసి వీకించి యన్యోన్య భావానుమధ్య మాత్రశరణ్యులఁ గావించెను. అటుల నిజముగ జరిగియుండునని నీవు నమ్ముదువా? జరిగినకార్యము పాపకార్యమైనచో ముగ్గురిలో దోషి యెవ్వరని నీయభిప్రాయము?

ప్రభా:—ప్రేయసీ! నాబుద్ధి కీకథ కల్పిత మనియు నట్టి ప్రవర్తన దేవమానవజాతులయందుం దనహజ మనియుఁ దోఁచుచున్నది. మన మట్టి కథలనుగూర్చి విశేషముగఁ దలఁచుటకూడఁ దగదు... అప్పుడే యర్ధరాత్రము కావచ్చినది. ఎల్లుండి మనదేశమందలి మహావీరుల యస్త్రవిద్యా ప్రదర్శన దినము. మనము తెల్లవారుజామున నే బయలుదేరి కురుక్షేత్రమున కరుగుదుమా? విజయసింహాలుని బలపరాక్రమములు చూచుటకు నీవు ముచ్చట పడుచుంటివు!

ప్రభాకరుని మాట ముగియకపూర్వమే విజయసింహుఁడు రంజనీదేవి యంతఃపురము ప్రవేశించెను.

రంజ:—నాథా! నాకదేమో చాల నాందోళనముగ నున్నది; కాని నీతో నక్షత్రతరుణమున రాఁజాలకుంటిని కదా యని విచారించుచున్నాను. అయినను ప్రభాకరా! నీ వాఁగఁజనము. పోయి రమ్మా! తరువాత మనము విజయ నిచ్చుటనే గౌరవింతము.

ప్రభా:—విజయ మొందినవాని శారక్తస్వేద జలబిందువు లొలుక ముఖమే రంగస్థలమునందే బహూకరించుట మిక్కిలి సరసముగా నుండును. మన హృదయముల దివ్యానుబంధమునకు భౌతిక చిహ్నమగు దివ్యమణిహారమును మన ప్రజల క్షేమముకొఱకు వారి యందలి మహావీరాగ్రణి కొసంగుట కిదివఱకే నిశ్చయించుకొంటిమి గద! ఇపుడు చెప్పుట......

రంజ:—(మాఱుమాటాడక తలవంచుకొని మణిహారమునుదీసి ప్రభాకరునిచేతి కందిచ్చుచు) నాకింతగఁ జెప్పవలయునే! నాథా! సదా మీకోర్కుల ననుసరించియె మెలంగుచుంటిని.

ప్రభా:—[హారము చేత వ్రేలాడుచుండ] విశ్వజిద్యాగమునకై వామపార్శ్వమున నిలిచి నన్నుఁ బ్రోత్సహించు ధర్మపత్నివి!—మంచిది. అటులైన విజయసింహా? నీమాట యేమి? ఎప్పుడు బయలుదేరుదువు? ఇంక నిటులనే యుంటివి కదా?

విజయ:—మహారాజా! మొన్నటి బాణమువలనఁ గలిగిన గాయము మిరకను నీపార్శ్వమునఁ బూర్తిగ మానలేదు. పచ్చిగనే యున్నది. ఏమి చేతును? ఇట్టి ముఖ్యావసరంబున నిట్టి యాటంకము దైవము కల్పించెఁ గదా యని విచారించుచుంటిని.

ప్రభా:—మంచిది. నేఁబోయి వచ్చెదను. నీకా కిరువురకును దేవుఁడు త్వరలోఁ బూర్ణారోగ్య మొసంగుఁగాక!

అని యాశీర్వదించుచు, నిరుపమ మోహముల నావెన్నెల వెలుఁగుఁ జిందుచు కొంచెము చూచి వెడలిపోయెను. అనంతరం దనుమానము పొడ గట్టిగా యని యిరువురు నొక్క క్షణకాలము మౌనమూని సందేహ మొదవెను.

రంజ:—"దేవజాతియం దట్టి యసూయానుము సహజమే" అని యనుకొని మనస్సమాధానము చేసికొనుచుండెను.

విజయ:—ప్రియా! ఏమి? నీ కెటులున్నది!

రంజ:—నీవు చాలఁ దప్పు చేసితివి— గొప్పతప్పు చేసితివి. నీవు కుసుమక్షేత్రమున కేల పోవఁగవైతివి? అందఱు వెడలుచుండ మన మిరువుర మిటు నిలచిన లోకము సహించునా? మన సౌఖ్యమును జూచి యీర్ష్యలేమిచే బలువిధముల రొదచేయక మానునా? ప్రాణసఖా! పాపిష్టిలోకముతో మన కేమి— దాసిరొద దోమరొద. మనల నేమిచేయ నెనకొన్నచో మన మత్యంతైక్యభావంబున నేకమనస్కులమై స్వర్గసౌఖ్యంబుల మునిఁగి తేలుచు మైమఱచి యున్నయెడ నాదోమయె యొక కాటు వైచి మన సుఖస్వప్నంబునకు విఘ్నంబు గూర్చునేమో యని భయము.

విజయ:—ఏమేమీ! ప్రియసఖి—నీవలన నేఁడు వింతలు వినఁబడుచున్నవి! పాపిష్టిలోకమా? అది యీనాఁడె క్రొత్తగ వచ్చినది కాబోలు! ఏమి మాటనేర్పు! అలనాటి సంజవేళ జ్ఞప్తి యున్నచో మేడమీఁద యమునవైపుగదిలో గవాక్షముకడ మన కేలోకమేమైన కనఁబడినదా? ఇట్టిమాట లేల! రంజనీ! నీవు రాణివి! ప్రభాకర మహారాజునకు ద్రోహముచేయు నేల యని నీకు నిజముగ శంకయే గలుగుచున్నచో నీవటులే యుండుము. నేనును బరమప్రీతితోఁ దదనుగుణ్యముగనే ప్రవర్తించెదను.

రంజ:—మాత్రమేకవిధానము వగునీ వెక్కిరించుచు నిటుల నిష్ఠురము లాడుట క్రూరము కాదా! నిర్దయుడగు మన్మథుని

ఘూనులుశులచేతనే గాయపడి వేదన నొందుచున్న నాహృదయమును జూచుచు-దానిపై నీ వాగ్బాణములుకూడ నెటుల నాటికొన్నవో! ఇది నీకుఁదగునా? నాయానందమును కొల్లనిన్ను నమ్మసబోనను. అది నీ వెఱుంగవా? ప్రభాకరుఁడు సార్వభౌముఁడు నా కానంద మీయఁజాలఁడు. అతఁడు పరిపూర్ణుఁడు. తేజశ్శాలి. మధ్యాహ్నమార్తాండుఁడు. నాకు దుర్నిరీక్ష్యుఁడు నన్నుఁ బ్రేమించువానికి - నను బ్రేమింపగల వానికి నీలోకమున నాటియుండవలెను. విజయచంద్రా! నాహృదయకమలము చంద్రదర్శనమున విచిత్రముగ వికసించినది. నీవు నాప్రేమైకవిధానమ్మున ఆనందకందము - ప్రాణసఖ! ప్రభాకరుఁడు కేవల పాణిగ్రహణ మాత్రంబుననె పతియాయెను. మణిహారమును నా మెడను వేసి నన్ను గాంధర్వవివాహమున భార్యగఁ బడసెను. నేటి తరుణమున నీహారముతో నేను స్వయముగ నీకంఠ మలంకరింపవలెనని యెంతియో యుచ్చట పడుచుండ నీ వాయవకాశము జారవిడువ నెంచితివి. నాయుచ్చట తీర్పజాలకపోతివి. మనోహరా! ఇప్పుడైన మించిన దేమి. నీవు బయలు దేర చని, విజయసింహా! నీనామము సార్థకముచేసికొనవా?

విజయ :— నా వంకఁ జూచుచు నాందోళనముగా నున్నదని చెప్పి నపుడు నన్నాగుహాంతికేమో యని తలఁచితిని. మఱి యిప్పుడేమి చేతును? ఏదయో సాకు చెప్పి రాననిన తరువాతఁ దిగి రంగస్థలమున కేసికి నా మోమెటులఁ గన్పరుతును. సత్యహరిశ్చంద్రుని మించిన సత్యవ్రతుని యెదుట నా మోమెటులఁ గన్పరుపఁగలనో తోఁచకున్నది. ప్రేయసీ! ఏమిచేయుమనెదవు?

రంజ :— నిర్మలమనస్కుఁడు. నిష్కళంక హృదయుఁడు - ఋషి బాలుఁడు! - లోకపు మాయమర్మముల నెఱిఁగి పాలించు చతురుఁడు గాఁడు. మఱి యేలాగైనఁ దన పజ్జనున్న నన్ను - నాప్రవర్తనో లేక విడిచి పోయెడివానికి నేను మాత్రమేనో యించుక యనుమానము

కలిగినట్లు పొడగట్టినది. కాని మందలించుటయే యోగ్యముగాదు. అది యొక్కటియే అదృశ్యపురుషునకది దోషముగాఁ గనుపించుచున్నది. అట్టివానికి సమాధానము చెప్పుట కష్టమా! నీవు విన్నను. మాయా వేషమున కెక్కువ - పిదప "కాఁబోలునటే పే యేలవచ్చినవని" యని నన్నదో "నాకిదివఱలో నేర్పడియున్న ప్రతిష్ఠ మూలముననే యింకను జింక నాకు జయము విడుచుచున్నారను నొక్క యపవాదము బయలు దేరుచున్నది. కావున నీవన్నాగ మనవిగ్రమైన" దని చెప్పవచ్చును. లెమ్ము! విజయము నందుము (అని ముద్దుపెట్టుకొని) ఇందుమూలమున నీకు నిజముగ విజయము సమకూరుఁగాక! హో యరమ్ము విజయా! రణరంగమున నీవు విజయసింహుండ వటకదా! వేఱుయోచనలు తేయక పోయి గౌరవపదవి నందిరమ్ము.

విజయ:—(అర్ధచంద్రుని శోభతో నొప్పుచున్న రంజని ఫాలమున నుదారాతిశయమున ముద్దుపెట్టుకొని.)

రంజనీ! నా హృదయ రంజనీ! చక్కఁగఁ గనిపెట్టితివి. శత్రునాశన విషయమును దప్పఁ దక్కిన విషయములఁ జక్రవర్తి తానంతగఁ పాటింపకున్నను తన యనుచరులు కీర్తికాములగుట చూచి మిక్కిలి యానందించుచుండును. నీకుటిలాలకముల మాటున నెంత లెంకలు యోజన లున్నవి? ఇంక జాగు సేయు నేల - నీయాజ్ఞ నీవిజయుఁడు శిరసావహించుచున్నాఁడు. అచిరకాలముననె నీని కీప్రేమరాజ్యలక్ష్మి మోహానసౌందర్య పునర్దర్శన గౌరవభాగ్యమబ్బుఁగాక!

రంజ:—విజయసింహునిచేయి ముద్దు పెట్టుకొనుచు

"నీకు విజయము నిశ్చయ" మనియెను. విజయుఁడు రంజనికోరిక చొప్పునఁ గురుక్షేత్రమునకు రహస్యముగఁ బయన మయ్యెను. అతని గుఱ్ఱము చక్కఁగ నలిగిన రాజబాటను విడిచి ప్రక్కమార్గములఁ జనుచుండెను. విజయుఁడు తన ముందుదారి చూచుకొనుట లేదు. తనకును ప్రభాకరునకును గల వ్యత్యాసమును గూర్చి తలపోయుచుండెను.

కొండల నెక్కుచుండెను. - లోయలలోనికి దిగుచుండెను. గుల్మముల దాటుచుండెను. తాను చేయుచున్న మోసము - ద్రోహము - పాపము నాతని మనసు నిందించి కలవరపెట్టుచుండెను. భూలోకమున పిశాచమగు రాజ్యము దహనముల తిరిగి యాత్రికుల తల నెల్ల పవాటించి నూతన గాఢము ప్రజేసి పోవుచుండెను - అతడు మిక్కిలి యున్నాడు. తో జెక్కతైలము గూడి యుద్ధపరాక్రముల విహారించుచు విరోధముల గాలము గడుపుచున్నది.

౧౬

ప్రతాపసింహుడు నేడు మిక్కిలి ముసలివాడు. జన్మభూమి పరాక్రాంతము ద్రోహపరమున్న సమయమున బిగుసి దైన్యావాహనములలో శత్రువుల కెదురునిల్చి రణరంగమున పరాక్రమమును జూపి తనవిధ్యుక్త ధర్మము నిర్వర్తించి దైవయోగమున బరాజితుడై రాజపుత్ర స్త్రీలు సహితంబుగ యవన చెఱసాలల బంధింపబడుటయు! తిరిగి చెఱనుండి విముక్తుడై భరతఖండమును చేరిన విధంబును ప్రతాపసింహునకు సర్వము దైవాయత్తమను విశ్వాసమును దృఢతరము గావించి యాతని ప్రవర్తనము నందొక విధమగు మార్పును గలుగజేసెను. నేడు యవను లార్యావర్తమునుండి లేదిపోయినను ప్రభాకరుడు నూతన సామ్రాజ్యమును స్థాపించినను ప్రతాపసింహున కానందము మాత్రమె కలిగినది. కాని యీ నూతన పరిస్థితులలో దానుగూడ పాల్గొని పనిచేయవలెనను కార్యోత్సాహము గలుగలేదు. అతడు నిష్కల్మష మనస్కుడై శాంతిపూర్ణహృదయముతో దైవభక్తి గలిగి యథావిధి పూజలు జేసికొనుచు, కొమరుని గూతును జూచుకొనుచు మిక్కిలి పురాతనమగు తన చిన్నదుర్గమునందు గాలము గడుపుచుండెను. చంద్రహాసుడా ప్రాంతమునందే యొక కొండగుహయం దాశ్రమ మేర్పఱచుకొని యున్న యొక వానప్రస్థునొద్ద విలువిద్యయు,

సంగీతమును, గణిత జ్యోతిష శాస్త్రముల నభ్యసించుచుండెను. పద్మిని చంద్రహాసు లన్నదమ్ములవలె నాటపాటలయందుఁ గాలము గడపుచుండిరి. ప్రతాపసింహుఁడును గల్లలేని పిల్లలగు పద్మిని గారాబముగ వలెనే చూచుకొనుచుండెను. ఒక్కొక్కప్పుడు పద్మిని స్వదేశ భాషలయందుఁ బాలురతోఁగూడ గాని యున్నప్పుడుఁ గని గుంపు గని బాలికి యోగివరుడు ఘనసముదః సహజ గానకళాకౌశలమును జూచి యాశ్చర్యపడు గలిగించుచుండును. ఆ రాజయోగి బాలిక హస్తరేఖా విలాసముల సాముద్రికము పరిశీలించి చంద్రహాసునితో రహస్యముగ “ఈమె గుణగణి మహారాజ్ఞిని మించి తన పావనకీర్తి చంద్రికను దిగంత విశాలముగను గాలాంత సుస్థిరముగను జేయును” అని చెప్పుచుండును. ఒక్కొక సంజవేళ పద్మిని చంద్రహాసు "లొక చిన్నవానపై నెక్కి యమునా తరంగములతోఁ గూడఁ గ్రిందుమీఁదుల కూగి యానంద జాలదూరము వెన్నెల వచ్చునంతకు పోవుచుందురు. ఒకనాటి రేత వెన్నెలలో యమునయందు నావపైఁ బద్మిని సోదరుని యంకభాగమున దన శిరమిడి పండుకొని గగనతలమును రెప్పవాల్పక చూచుచు “నే నీవిశ్వము నెంత క్రొత్తగ వింతగఁ జూచుచుంటినో, యీ విశ్వమును నన్నంతె వింతగ క్రొత్తగఁ జూచుచున్నటు” లున్నది. లేచిచో నేను యీనిశ్శబ్దము! నీలకాంతి మోహనసుందరము ఆహ్లాదకరము! అన్నా! నీకీ నక్షత్రములఁగూర్చి యోగి యేమి చెప్పెను. అవి శాంతిపుంజములు స్వర్గమందలి గవాక్షములా? ఈలోకము నెల్ల దయామయుడై సదా కనిపెట్టి చూచుచుండు పరమేశ్వరుని నేత్రములా? లేక మహాత్ములగు ఋషులును, పుణ్యపురుషులును నక్షత్రములం దుందురందురు. మన మీనావయందుండి విహారము సలుపుచున్నటులనే వారును యీ నక్షత్రములం దుండి యీనీలసముద్రమున విహారము సలుపుచుందురా? యని యడిగెను. చంద్రహాసుఁడు తనచెల్లె లట్లడుగుచుండగా నామె మోము నూరక తనివితీరక తిలకించుచు నమందానందకందళిత

వ్యాఘ్రయోగపిండుఁడై సోదరవాత్సల్యాతిశయము ప్రకటముగాఁ బద్మిని శిరము ముద్దుపెట్టుకొని "నాథ గురువు చెప్పినదానికంటె నీవు చెప్పినవే సత్యములు పరమప్రమాణములు" అని వ్యాఘ్రయోగమును ననుభవపూర్వకముగఁ దట్టుచున్నది. ఆ యోగి చెప్పినదికూడ వినుము. చాలవిచిత్రముగ నుండును. అమెరికాయందు మనము చూచుచున్న నక్షత్రము మన భూమికంటె యెన్నివందలవేల రెట్లో పెద్దదట - దాని కాంతికిరణము భూమిపైఁ బడుటకే ననేక సంవత్సరములు పట్టునట - అందు కొన్నిటి కాంతి యింకను నేఁటికి గూడ మన భూమిని చేరలేదట. అందు కొన్ని సూర్యునికంటెఁ బెద్దవియుఁ దేజోవంతములు నై యుండునట. సూర్యుని చుట్టు భూమియు గ్రహములు తిరుగుచున్నటులనే యా సూర్యులను నీ భూమియొక్కయు గ్రహములయొక్కయు జుట్టును తిరుగుచుండునట.

పద్మ:—అయినచో నీయాకాశ మెంత విశాలమైనదో! - మొన్నటిగారడీవాఁడు బంతుల నెగురవేసినటులనే యీ మనభూమిని దక్కిన గోళములు నన్నిటి నొక్కుమ్మడిగ నాకాశమున నెగుర వేసి త్రిప్పి త్రిప్పి యాడించుచుండవా - ఆ దేవుఁడు అయినచో నీ యాటఁజూచి యానందించువారెవరో! వారెచ్చటఁ గూర్చుండిరో! చూడుము - నా వేలునకుఁ జిన్నగనున్న నక్షత్రము తత్సమానముగ నున్నదో!

చంద్ర:—నీవు మహాపతివ్రతాశిరోమణియు కల్యాణప్రదాయినియు నగు నరుంధతీదేవిని జూపుచున్నావు. ఆమెకుఁ గేలుమోడ్చి నమస్కరింపుము.

పద్మిని తిన్నెనుండి లేచి వానయందు నిలిచి యరుంధతీదేవికి నమస్కరించెను. శరీరమునకు జవ్వనమువలెనే యామె సౌందర్యమున కాబాలచంద్రిక యినుమడించిన శోభావిలాసములను గలిగించెను.

పద్మి:—అన్నా! పెండ్లి యనఁగా నేమిచేతురు?

చంద్ర:—ఒండొరులఁ బ్రేమించుకొనుచున్న స్త్రీపురుషుల జీవితప్రవాహములఁ గలిపి యేకముచేయుదురు. నాఁటినుండి యిరువురు నొక్కహృదయము, నొక్కమనస్సు, నొక్కప్రాణము, రెండు దేహములను గలిగి యీలోకమునఁ గూడ సుఖించెదరు. ఆగ్రహము లెవరెవరికొఱకై నిర్ణయించునో వారువారిని బ్రేమింతురఁట.

పద్మ:—ప్రేమించుటనఁగా నేమి? నీ వెవరిని బ్రేమించుచుంటివి?

చంద్ర:—నాకు బాగుగఁ దెలియదు.

పద్మ:—నాన్న నడుగుదుమా?

చంద్ర:—తప్పు! తప్పు! నీవడుగకూడదు. చాల రాత్రి యయినది. మనమింటికిఁ బోదము. నాన్న మనకొఱకు వెదకించుచుండును. ముసలిసేవకుఁడు—

పద్మ:—పాప మాముసలితాత నేనొకక్షణము కనఁబడనిచోఁ గన్నుల నీరుపెట్టుకొనును. నోట నాలుక లేదు. మాటరాదు. ఏమియుఁ జెప్పలేఁడు. కాని నన్నా జాలికరమగు కన్నులతో నెన్నియో నడుగుచుండును. ఏమియో చెప్పుచుండును—

చంద్ర:—యువకరాక్షసు లెంత చేసిరి.

పద్మ:—మనము చెఱలో నున్నప్పుడు మనయెదుటి కొట్టులోనే యొకసుకుమారుఁడగు బాలుఁడుండెడివాఁడు. నీకు జ్ఞప్తి లేదా! వాఁడె నాఁడా నల్లత్రాచును జంపి నన్నుఁ గాపాడినవాఁడు ప్రభాకరుఁడని కాదా వానిపేరు.

చంద్ర:—వెఱ్ఱితల్లి! వాఁడే కాఁడటమ్మ నేఁడు మనకుఁ జక్రవర్తియై మనల నింకను గాపాడ గంకణము కట్టుకొనెను. ఆప్రభాకరుఁడె యీప్రభాకరుఁడు!

అని సోదరీసోదరులు కష్టసుఖములఁ జెప్పుకొనుచు ముచ్చటలాడుకొనుచు నింటికి నించుక ప్రొద్దుపోయి చేరిరి.

ఈశాన్యమున నాకోటలోనివారు పైదేశముతో విశేషసంబంధము లేకుండగనే సుఖముగఁ గాలక్షేపము చేయుచుండిరి. కాని బొమ్మాచారుడు తోడను, సింహములాగునడచిన ఱట్లతోడను, లతలతోడను గిప్పంబడిన బురుజులతో నాదుర్గ మెచ్చటనో మారుమూల యమునవంటి పనిమక్ష్యమం నున్నను నిప్పునిప్పుడేరో యొకరు ఉచ్చటకు వచ్చి దేశ పరిస్థితుల సౌందర్యములోనివారి చూపని వేయుచునే యుందురు. ప్రభాకర సార్వభౌముఁడు తనసామ్రాజ్యమందలి మహాపురుషులనెల్ల నొక్కచోఁ జేర్చి సంఘముగ నేర్పఱచి దానికి భరతఖండాంత కమూల్యాలంకార ముగు "మణిహార" మని పేరుపెట్టెననియు, ఆహారమందలి మణుల యొక్క చారిత్రము లిఖించెననియు, శత్రువులగు యవనుల నెదుర్కొను టకు హిందువులయందలి బలపరాక్రమముల నభివృద్ధిపరచు సదుద్దేశ ముతోఁ గుప్తస్థానమున శస్త్రవిద్యాప్రదర్శనమును నిర్మించి యందు మెప్పుబడినవానికి మహారాణి మెడ నలంకరించుచున్న మణి హారమును బహుమానముగ నిచ్చుటకుఁ బ్రకటించెననియు మొదలగు విషయములు లాహోరునివాసివలన క్షపయోన్నముగ తెలియవచ్చు చుండెను. అచిన్నకాలములో నన్నిప్రాంతములకంటెను మణిహార బహుమానసమ్మానాతి ముఖ్యవచ్చులకుఁ గారణమయ్యె. తుదకు ప్రభాకరుఁడు సేనిసహాయము—దేశాభ్యుదయముకొఱకు భార్యమెడ నుండి ద్రవ్యముగ మణిహారమును దీసి యిచ్చుట—ప్రభాకరునివంటి మహాపురుషునకే తగియున్నదనిరి. బిడ్డలకుఁ దల్లినగలను బెట్టుటయం దాసక్తిగల యేమాయు నుండఁజాలదని నిశ్చయించిరి.

నేఁడుదయముననే లేచి, పద్మిని యుంచుకొ ఖిన్నవదనయై కను సహాయములు లాడుచునుండు సుఖపద్మమూనాయు ఏకాంతముగా ...లుచుఁ జూచుచుండ తన చిన్నతమ్ముఁడు సోదరుఁడును బర్తసింగ్ జేరి "అమ్మా! నేఁడు నీవేలాగున నుంటివేమి! చెల్లెల్లీ! నీకేమైన కష్టమువచ్చి బాధగనున్నదా? చెప్పుము. అమ్మా! ఏల నేత్రములనుండి

విచారముం దొంగి చూచుచున్నావు?" అని యడుగ పత్నియు నొక్కింత సిగ్గున దలవంచుకొని యిట్లు చెప్పందొడంగెను.

"తండ్రీ! సౌఖ్యమునీకు. నా శరీర మారోగ్యవంతముగనే యున్నది—నాకు నిన్న రాత్రి యొక కల వచ్చినది. అది మిక్కిలి విచిత్రముగ నున్నది. ఆ కల నేలనోగాని నా మనసున నది మంచికల కాదేమో యని తోచుచున్నది; సంకోచము కలిగించుచున్నది."

చంద్ర:—ఏమి నాముద్దుచెల్లెలు కలగనుటయు—అది కీడగుటయు సంభవమేనా!

ప్రతా:—ఏమికల?

పత్ని:—సుమనస్సై నే నొంటరిగ బంతులాడుచుంటిని—నాకెదురుగా పూర్ణచంద్రబింబము వెలుగుచుండెను. కాని యొక్కసారిగ జీకటి దట్టముగ నలుముకొనెను. నా సోదరుండు కూడ రంగయును గెల్చి సుప్రకాశవంతుడు—దట్టమగు నా చీకటిలో నా కోలాహలము బాగుగ వినిపించుచుండెను. ఇంతలో నెవ్వరో వచ్చి శమంతకమణి వంటి మణిని దెచ్చి నాచేత బెట్టిరి. నా చిన్నచేతి నది యిముడక యమునలో బడిపోయెను. పైనుండి చూచుచున్న చంద్రబింబము—అది చంద్రబింబము కాదు.—చంద్రవదన నన్నుజూచి నిక్క మంచిపని జరిగినది. నిపు నిజముగ నంతకంటె నెక్కువ పెట్టుబడితివా! అంతట మెరిగి మనసారా నవ్వి హేళన చేసెను. ఆమె నవ్వగనే చీకటి తొలగి వానాయు మాయమై బాగుగ జ్యోత్స్న వెలుంగు వచ్చినది. వెంటనే నాకు మెలకువ కలిగినది."

ప్రతాపసింహుడు దాన్యావృత్తాంత మంతయు శ్రద్ధగా నామూలాగ్రముగా విని హాస్యభావం బొందయు శిరము మూర్కొని నిముడుచు మందహాసముతో నిట్లనెను.

"కల్యాణప్రద మగు కలగంటివి! నదీదర్శనము—మణిదర్శనము—పూర్ణచంద్రదర్శనము శుభప్రదములు. విచారమనవసరము."

చంద్రహాసునకు తండ్రిహాస్యము మసిగినకపూర్వమే.

“కవచధారి గారూ ఏమైన జ్ఞాపకమున్నదా! రేపు వివాహో త్సవ పోట్లాడుకొనుటకలదా!” అని పరిహాసమాడఁ బద్మిని సిగ్గుచే నచ్చోటునుండి పోవుటకై నామెచేయి పట్టుకొని కొండయు నిట్లనియె.

“నీవు రేపు క్షత్రియునకుఁ బోయి గెల్చితి వని యా చిన్న చేత మాలికము వేసి జూచెదవా!”

ప్రతా:——ఎన్న పరితాలు!

పద్మిని నను ము కూర్చుండఁ బెట్టుకొని సోదరుఁడును కంద్రీయుఁగూడ నికరి మృదుపుగఁ బరిహాసములాడుచు మందహాసము చేయుచుండిరి. కన్నతండ్రియుఁ దోడఁబుట్టిన సోదరుఁడును గూడ నొక్కొక్క సమయమునందు శిష్టను సోదరిఁ బరిహాసముచేసి యానందించుచుండగా! పద్మిని సిగ్గుమాలినవలె దలవంచుకొని కూర్చుండెను.

ఇంతలో మహారాజ సేవకుఁడు దూరముగాను కవచధారియగు విజయ సింహుఁడు ప్రవేశించెను. మహారాజు వెడలిపోయెను. నూతన పురుషుఁ జూచినంతనే ప్రతాపుఁడును చంద్రహాసుఁడును తమ మందహాసముల నిఁదు మలచి వచ్చినయతిథి కెదురేగి, స్వాగత మొసంగి యుచితాసనముఁ జూపిరి. విజయసింహుఁడును తనకవచమును విప్పి కొని సింహాసన మలంకరించి సేదఁదీర్చుకొనుచుండెను. ప్రతాపుఁడతిథికి నర్ఘ్యపాద్యముల నొసంగినపిదప యందఱును తిరిగి కూర్చుండిరి. యథోచితంబుగ స్వాగమనాము కుశలప్రశ్నలఁ గావించుచుండెఁ విజయ సింహుఁడు తనరాక వారల కెఱింగించెను.

“నా పేరు విజయసింహుఁడు. ప్రభాకరసార్వభౌముని వీరహార ముఁదుఁ బేర్కొందురు. రేపు కురుక్షేత్రమున జరుగు శస్త్రవిద్యాప్రద ర్శనమునకుఁ గాండివ గుణధారులందఱు చేరుచున్నారు. కొన్ని కారణములచే ప్రచ్ఛన్నుఁడనై పోవలసివచ్చుచున్నది. కావున నా నామమును నేఁటి రెండుజాముల వఱకు మన్నింప వేడుచున్నాను.”

ప్రతా:—నేనును మనసార్వభౌముని కొలువునకు వచ్చి ప్రత్యేకముగా నద్దెగ్రతనము చూడఁజాలక పోయినను సభలోని విశేషము తెల్పఁ దలఁచితి. నుకుమారపు పూవులవలె నవ్వులవలె నెఱుకగానున్న యువతులు భరతవర్ష వీరశానుఁ దగిన నాయకునిఁ జేసి నేఁడు సాయంకాల మలంకరింపఁ బడిన పద్మాల హారము—కలకాలమునకుఁ గూడ సార్వభౌముఁడు కోర్కొనిన దట. అహా! యేమి యా సౌభాగ్యము!

విజయ:—స్త్రీద్రోహి పాతకి యైనను నాయకుఁగ నుత్ప్రేక్ష హృదయుఁ డగుచో బలిశుద్ధుఁడై యుండు సార్వభౌముని సిద్ధాంతము. ప్రభాకరుఁ డెంత తేజశ్శాలియో యంత నిగుణానమున్నాఁడు.

చంద్ర:—వీరాగ్రణీ! విజయసింహుఁ డీనాఁటు వచ్చుట లేదఁట నిజమేనా? ఏమి కారణము?

విజయ:—"బాణవేధితుఁడై యింట నుండఁదలఁచెను.

పద్మి:—విజయమూర్తి! దేశాభ్యుదయమునకై నేను వీరరస ముప్పొంగింపఁ దలంచి తనమెడనున్న మణిహారమును దీసి దేశమందలి మహావీరుని సంభావింప సమకట్టినతల్లి—సాధ్వీమణి—మహారాణి—రంజనీదేవి, పాపము! నేఁడు జబ్బుగనున్నదని వింటిమి. కురురంగమునకు వచ్చుటలేదా?

బంగరుగంటవలెఁ బలుకుచున్న యీ వాక్యములు వినిసప్రోడన, తంత్రి చాటుననుండి సోదరుని వరవకవచ్చి నిలచిన పద్మినిని బంగరు బొమ్మను, ముగ్ధులకుమ్మను విజయసింహుఁ డొక్కమాఱు కన్నెత్తి చూచెను. దేవాలయమున సన్నపూర్ణాపార్వతిని గాని దర్శించునప్పుడెంతటి పాటియగు వారునకైనను హృదయమునకు నెట్టి ప్రశాంతనిర్మలానందము కలుగునో యట్టి యానందమె విజయసింహుఁ డాపద్మిని పావన సౌందర్యమును జూచినప్పుడు వాని హృదయమునఁ గలిగి మనసునకుఁ గొంత యుపశమనమును గలిగించెను. ఒక్కుక్షణకాలము కలిచి వానికన్నులానువర్ణదివ్యసుందర విగ్రహమును సమగ్రముగ

చక్కనైన [illegible] సొంపు [illegible] ప్రక్కకు [illegible] దాఁగి [illegible] సమాధానము [illegible] సింహుని [illegible] ముఖమును జూచుచు [illegible] [illegible] నైన [illegible] తలఁచెను [illegible] "[illegible] జాలను వానిముఖమున నున్నచిన్నె లెట్టివో [illegible]. [illegible] జానకీ—సుగుణవతి కట్టి సాగునను [illegible] ప్రేమతో నొసఁగిన శ్రీ యుండి చేసెడి భోజనము!" అని తలపోయసాగెను. విజయసింహుఁ డీనూతనభావానుభవంబున నిమగ్నుఁడై తన్ను నడిగిన ప్రశ్నకు సమాధానముఁ జెప్పుటయే మఱచిపోయెను. ప్రతాపసింహుఁ డీభావపరివర్తనముల నెంతవఱకుఁ గనిపెట్టెనో తెలియదు. ఊరక చూచుచుండెను.

చంద్ర:— "మహారాష్ట్రయువతి రంగనీదేవి యాస్థలమున యున్నదా!" యని తలపైకెత్తి ప్రశ్నకు సంక్షిప్తముగాఁ [illegible] యడిగెను.

విజయ:— ఔనుచూచి జబ్బుగ నున్నది; దాని స్వస్థతకు నెమ్మది కలుగఁ గలదు.

అని విజయసింహుఁడు తలవంచుకొని సమాధానము చెప్పెను. వాని హృదయమునకుఁ జాలకష్టము తాపము కలుగుచుండెను. కావునఁ బ్రసంగమును మఱియొక మార్గమునకుఁ ద్రిప్పింపనెంచెను.

విజయ:— ప్రియసోదరా! నీ విపుడు సార్వభౌముని దర్శనము చేయలేదేమి! నీవుకూడ నాతోఁ గురుక్షేత్రమునకు వచ్చెదవని తలఁచెదను.

ప్రభా:— [illegible] వచ్చును!

చంద్ర:— నా చెల్లెలు కలుగనెను. దానిని నిజముచేతును! ఏమో! ఎవరు చెప్పఁగలరు. మీ రాదన్ననరేమి!

ప్రతా:—నీవందు నెగ్గుట యెట్లున్నదో, మన పద్మిని యీ మణిహారము నంతకుముందే యుండును. దేవతలచే నీయఁబడినదియు, మహారాణిచే ధరింపఁబడుచున్నదియు నగు మణిహార మీపె పద్మిని ధరించుట కెంతయుచితమో యట్టి మహావీరాధివీరులు నిల్చిన రంగమున నీవు జయము గొంది మెప్పువడసి మణిహారము తెచ్చుటయు నంత సంభవమె—సందేహము లేదు.

విజయ:—కాదు. కాదు. ప్రతాపసింహప్రభు వట్లన జల్లునా- ప్రతాపసింహకిశోరంబునకుఁ గొన్ని కార్యంబు లసాధ్యంబులు గలవా? "సుందరాభరణంబు సుందరాంగులకే తగు" నన్నసూక్తి యిసుమంతయు విరుద్ధము లేకుండ నీలోకమున దగునగలలో కెల్ల నందమగు నగను బెట్టుకొనవచ్చు ననియే నాయభిప్రాయము. దివ్యసుందర రత్నహారము దివ్యసుందరవిగ్రహము ధరించుటచే ధరించినవారి సౌందర్యము కంటె ధరింపఁబడినదాని సౌందర్యమె మిక్కిలి యతిశయింపఁగలదు.

విజయసింహుఁ డీరీతి బల్కుచుండఁగఁ బద్మినిమోము పద్మకషాయిత మగుచుండెను. సిగ్గుపెంపునఁ దాను దనలోనికి ముణుచుకొని పోవుచుండెను. నడుమనడుమ యొక్కమాఱు యెట్టులో చక్కని నల్లని కనురెప్పలవారలనుండి సన్నసన్నముగా విజయసింహుని యౌన్నత్య గాంభీర్యప్రకటనంబగు విశాలఫాలమును, పౌరుషస్థాన మగు నాసికయును ప్రేమ కిరవగు కన్నుగవను పరాక్రమచిహ్నంబులగు దీర్ఘబాహుద్వయంబును, సరససౌందర్యశోభితం బగు మందహాసాంచిత సుందరప్రవర్తనంబును సాహసించి చూచుచుండెను.

ప్రతా:—వాత్సల్యాతిశయంబున నట్లనవచ్చును.

చంద్ర:—అయ్యా నేనును మీతోఁ గుఱ్ఱమున కరుదెంచెద —

విజయ:—మనము మిక్కిలి సంతోషముతోఁ గలసి మెలసి మాటలాడుకొనుచుఁ బోయిన దూరము కనఁబడదు. నేనొంటరిగ

బయలుదేరి వచ్చునప్పుడు మనసుకలసిన సోదరుండు పక్క నడచుట యందలి యానంద మెంతయుండునో యనుభావమందు బాగుగ ననుభవ మైనది ; కాని నా దొకచిన్నకోరిక కలదు.

పద్మిని తల పైకెత్తి చూచెను.

చం :—నూరశక్తికి మించినది కానిచో నీకోరిక తీర్చుటకంటె మా కానంద మెద్ది?

విజయ :—నేను నేఁడజ్ఞాతుండనై యుండవలయు; కావున నీ డాలును మీయొద్ద గుప్తముగ నుంచి మీయొద్దనున్న వేఱుడాలు నెద్దానినైన నిచ్చిన నాకోరిక నెఱవేఱఁగలదు.

ప్ర :—నీవును వెళ్ళెద ననుచుంటివి?—సఖీ—నీతమ్ముని డాలున్నది. ఎక్కడ నుండునో?

చటాలునఁ పద్మిని లోనికి పరుగెత్తెను.

విజయ :—నాడాలుపైఁ జిత్రింపఁబడి యున్న యీసింహము నన్ను బయటపఱచును. ఈపోటులు గంట్లును రణరంగమున నానిసను నిలిచి పోరు సల్పు ప్రతియోధుఁడు నానవాలు పట్టగలఁడు.

డాలు కేలఁ బూని పద్మిని తిరిగి ప్రవేశించెను.

విజయ :—నా జీవితచరిత్రమందలి యర్ధభాగము పూర్ణముగా నీ డాలుపై రచియింపఁబడెను.

పద్మి :—వీరవర్యా! ఇదిగో దీనిని పుచ్చుకొనుము ఇది నా చిన్న యన్నది. పాపము వాఁడు దీనిని చేపట్టనే లేదు యవన రాక్షసులు ప్రాణము గట్టుకొనిరి. నేను దీనిని నా గదియందుఁ బెట్టుకొని సోదరునికి మాఱుగఁ జూచుకొనుచుంటిని.

విజయ :—నీసోదరుని నావెంటఁ దీసికొనిపోవుచుంటిని. అందుకు బదులుగ నిదిగో నాప్రాణమును నీచేతి కిచ్చుచుంటిని. అవసరముతోఁ గాపాడుభారము నీయది.

పద్మిని చేతిలోనిడాలు నందుకొని తన డాలాతని కందిచ్చెను.

పద్మి:—నా ప్రాణములకంటె నెక్కుడుగఁ జూచుకొందును. తరువాతఁ బ్రతాపసింహుఁ డతిథికి విందులు గుడిపెను. కుమారుఁ డగు చంద్రహాసుఁడు గూడఁ గురుఁగమునకుఁ జయనము కాఁబోవు చుండెను. కావున నెన్నియో పిండివంటలతో పాకములతో ఫలములతో విందు లారగించిరి. విజయసింహునకును జంద్రహాసునకుఁ జాలచనవు స్నేహము కుదిర బలమగుచుండెను. ఒకరినొకరించుక మృదువుగఁ బరిహాసము చేసికొనుచుండిరి. ప్రతాపసింహుఁ డతిథి కేమికావల యునో గనిపెట్టి యడుగుచుండెను. అప్పుడప్పుడు కొన్ని పానకములను ఫలములను బద్మినియే విజయునకు స్వయముగ వడ్డించుచుండెను. భోజనము లైనవి కాని పద్మిని కామధ్యాహ్న మేదియు నోటికి రుచిగఁ దోఁచలేదు. హృదయ మూరక కొట్టుకొనసాగెను. ప్రతాపుఁడు చంద్రహాసుని పయనమునకై యుత్తమాశ్వము నొకదానిని సిద్ధము చేయించెను. విజయసింహుని గుఱ్ఱముకూడ సేదదీరి తిరిగి ప్రయాణము నకు సిద్ధముగ నుండెను. విజయచంద్రహాసులు ప్రతాపునికడ సెలవు గైకొనుచుండిరి. పద్మిని తనగదిలోని కరిగి తలుపు జేరవైచుకొని విజయుపదాలునకు మ్రొక్కుచుండెను. ప్రతాపసింహుఁడు తనకు నమస్కరించిన వారికి "విజయోऽస్తు, శుభమస్తు" అని దీవించెను. తోడనే చంద్రహాసుఁడు పద్మినిని బిలుచుచు నామెగదిలోనికి వెళ్ళెను. విజయుఁడు వాని వెనుక జని పద్మిని శయనాగారమున కివ్వల నిలిచెను. చంద్రహాసుఁడు వెనుకకుఁ దిరిగి రమ్ము మిత్రమా! రమ్ము. వందియ మేల యని పిలిచెను. విజయుఁడు లోని కరుగునప్పటికి చంద్రహాసుఁడు చెల్లెలికడ సెలవు దీసికొనుట యైనది. పద్మిని తనచేత నొక వజ్రపత కము పెట్టుకొని నిలిచి యుండెను.

పద్మి:—నాకు నొక చిన్నకోరిక గలదు. అనుగు మనెనవా!

పద్మిని హస్తమించుక కంపించుటచే నామె చేతనున్న వజ్రహారము ముందు వెనుకల కూగుచుండెను.

విజయ :—అడుగుము.

పద్మ :—వీరాగ్రణీ ! ఈవీ హారమును ధరింపుము.

విజయ :—నేటివఱకు కన్నెయను వనితాదత్తమగు హారమెద్దియును నేను ధరింపలేదు.

పద్మ :—అటులైనచో నిప్పుడు ధరింపుమని నేను మిక్కిలి కోరుచున్నాను. నాయభీష్టము నెఱవేఱును నిశ్చయమును గుర్తింపజాలరు.

పద్మిని హృదయ మెంతయావేగముతోఁ గొట్టుకొనుచుండెనో విజయసింహుని మనసునందలి యోజన లంతవేగము జరిగిపోవుచుండెను.—“ఈ బాలికాహారము నంగీకరించిన ప్రమాద ముండదు.” అని యనుకొని విజయసింహుఁడు మాఱు మాటాడక తల వంచుకొని చేయిఁ జాపెను. పద్మిని మనము లెత్తి కాలిబొటనవ్రేళ్ళపై లేచి బాహులతల సాఁచి ప్రేమతోఁ బట్టుకొన్న కంఠహార మామహావీరుని కంఠమున వైచెను. విజయసింహుఁడు నిశ్చేష్టుఁడై పోయెను. అతని కిది యొక యపశకునమువలె హృదయమునఁ జురుక్కున నాటెను. కాని మోమున నట్టిభావ మేమియుఁ గానఁబడనీయక మందహాసము దెచ్చుకొని,

విజయ :—సెలవా !

పద్మ :—విజయుఁడవై తిరిగి రమ్ము.

పద్మిని హృదయమున కొక్కమారెక్కడలేని శాంతియుఁ జేకూరినది. ఆమె మేడమెట్లు సగము దిగువఱకప్పుడే విజయచంద్రహాసు లశ్వములపై నెక్కిరి. కళ్ళెములు వదలుచుండిరి. కావున వేగముగ మేడపై కెక్కి గవాక్షము తెఱచి చూచునవఱకు విజయచంద్రహాసులు కనుపించక పోవుచు నిలువఁబడెను. వాయుప్రసారమునఁ గేశము లామె ముఖచంద్రముపైఁ బడి నల్లమబ్బులవృష్టి కడ్డువచ్చుచున్నవి. ఆమె యను నా ముంగురులను సవరించుకొనుట లేదు. అటులనే ‘బంగారు బొమ్మవలె నిలిచియుండెను.

౧౩

విజయసింహుండును చంద్రహాసుని వెంటఁబెట్టుకొని విజయరంగమునకే గయాలు చేసెను. బయలుదేఱినది మొదలు చంద్రహాసుని ప్రభాకరుని గూర్చియు, విహారమును గూర్చియు, చక్రవర్తి శౌర్యపరాక్రమాతిశయంబులఁ బ్రకటించిన యుద్ధరంగములఁ గూర్చియుఁ బ్రశ్నలతో విజయసింహుని ముంచివేయుచుండెను. విజయసింహుండును వినుచుండక చంద్రహాసుని శౌర్యాచరితములనెల్ల నమూలాగ్రముగఁ బూసగ్రుచ్చి నట్లుగఁ జెప్పుచుండెను. విజయుని కన్నులు పొలకించుచుఁ జంద్రహాసుఁ డంతంత నాస యానందమును నొందుచుండెను. వాని హృదయమందలి సహజమైన సహోదరభావములు రేకెత్తుచుండెను.

చంద్ర:—సోదరా! నిశ్చయముగ నా విజయచంద్రప్రభాకరుల దర్శనభాగ్య మబ్బునుగల్గునో! ఇంకను నెంతదూర మున్నది? కన్నులున్నందుకు ఫల మాముద్దుచంద్రుల నిరువురఁ గాంచుటయేగదా! అయ్యో! మఱచితిని. విజయుఁడు నగరముననే నిలిచియుండును— ఐరావతారుని, తేజశ్శాలిని, విజయమూర్తిని, వీరహారమునందలి నాయకమణిని, సకలసద్గుణరాశిని నేను గన్నులార నేఁడు గాంచఁజాలనుగదా!

విజయ:—(స్వగతము)—విజయచంద్రప్రభాకరులా!—నా యనుంగురండనయు నన్నట్లులనే పిలచినది. (చిఱునగవుతో) యిరువురు పొరబడిరా!

(ప్రకాశముగా)- చంద్రహాస- వాని నందఱను విజయసింహుఁ డనుమను. ఒక్క మహారాజమాత్రమే విజయచంద్ర! యని సంబోధించును.

చంద్ర:—వీరాగ్రణీ! అట్లయినచో వారియందు నవయౌవన మూర్తిభవించి యుండవలయు— శత్రుజీవితకంటకమగు వారలు కనుము లేక శాంతిసమయముల మిక్కిలి యుచితమైన యొప్పు సౌఖ్యతీ

నరపతి, చతురత, మొదలగు గుణంబులెల్లను గలవా? విజయా! నీవు శివరంగమున ధైర్యసాహస పరాక్రమంబులం జూపి సింహమును మించితివి. చల్లని శాంతసముద్రమునందున నాహ్లాదకరుండవై స్వాతంత్ర్యరూపుండవై చంద్రునికూడ మించుచుంటివా! సోదరా! నీ నీతిని చారిత్రము చెప్పుచుండఁగ నేను వినఁగోరిన యాత్మయందు నాకు గాఢమగు స్నేహమును గౌరవభావమునుగూడఁ గలుగుచున్నది! అహా! ఆ విజయసింహుని దర్శనము నాకిప్పుడు కలుగదా?

విజయు:—సోదరా! నిత్యాదరము మతి సత్కార్యలగు నీ వర్తనము నిష్కళంకము. ఆవిజయసింహుఁడు నీవంటివానిచేఁగూడ నంత పొగడఁబడఁదగినవాఁడు కాఁడు. అతఁడును మానవమాత్రుఁడే. భూలోకమున నటించుచున్న దివ్యమూర్తి ప్రభాకరుఁడు పవిత్రత - పరిపూర్ణత యాతనియందే జూడనగు. ఆలోకమునందుఁ జూపఁడగిన మహాదర్శంబులలో మహాదర్శంబు నిస్స్వార్థత్యాగము చేయుటయే పొందునే యుండెను. అట్టి తేజఃపుంజమునకుఁ బ్రాకృతవర్తియగుటచే దట్టిగుణ లేశమొకటి తనయందునఁబడ నించుక వెలుగుచున్న విజయునిగూర్చి యంతగఁ దలపోయనేల!

చంద్రి:—మహాపురుషులు తాము శ్లాఘించుకొనుటకు గాని శ్లాఘింపఁబడుటకు గాని యెంతమాత్రము సహింపరు.

అని చెప్పుచుఁ దనమిత్రుని మొగము రెప్పవేయక పరికించుచుండెను. విజయసింహునిగుట్టు చాలవఱకు బయటఁ బడఁజొచ్చెను. కావునఁ తోడనే,

విజయు:—మిత్రమా! అదిగో నొకయోగిపుంగవుని యాశ్రమము కానవచ్చుచున్నది. మన మీపూట కాప్రాంతమున విశ్రమింతము. నీవును జాల దప్పినటులఁ గనఁబడుచుంటివి. సూర్యుఁడు నడినెత్తికి వచ్చెను. కిరణతల మయూఖములవలెఁ జిమటలెండమావి తేల్చుచున్నవి. మనము చాలదూరము వచ్చితిమి.

అశ్వములం గూడ విశ్రాంతి గొనుచున్నవి. లేచినో తెర రంగభూమిని నగర సూచకముగ నుండవలెను.

చంద్ర:—అగు నట్లుకే యూగుచున్నది (అని నలువంకల బరికించి చూచి) ఏమి?—ఇది ప్రశాంతము! నాగరికభావ విశిష్టకృతము! పవిత్ర తేజోపుంజ రాజితమునై మిన్నగుచు నాశ్రమమువలెం బొడకట్టుచున్నది. వారు తమ యాశ్రమము నచ్చట నుంచిరా! వటవృక్షరాజపరివృతమై సమీపముననే వచ్చినంగాని యచ్చట యాశ్రమమున్నట్లు కానరాదయ్యె—మిత్రమా! ఎంతచల్లగనున్నదో యిక్కడ!

విజయు:—నిజము—సంసారతాపసంతప్తులకు నగరమే యాశ్రమప్రాంతమునం దాపసివారణమునకై యుజ్జీవలచ్ఛాయలు నొసంగి సేదం దీర్చుచున్నవి వటరాజములు సమాధియందుండి తన తపోమహిమంబున నా వృక్షంబులను యతిథిసత్కారనిరతులను నొనరించె గాబోలు నా మునిపుంగవుండు!

చంద్ర:—కాదు—వారు సమాధియందు లేరు—నాగున్నర్తి ధాన్యమును బచనముచేసి యా యన్నకబళము చేఁబట్టుకొని భూతబలి బెట్ట నీవలకు వచ్చుచుండిరి. విజయచంద్రవర్మలిరువురును తురగములనుండి దిగి తమ తమ వంశనామగోత్రముల నెఱిగించుకొనుచు మునిశ్రేష్ఠునకు సాష్టాంగప్రణామంబు లొనర్చి మునిపుంగవుండిరువురను "మనోరథసిద్ధిం బడయుం" డని యాశీర్వదించి వారలను దనపర్ణకుటీరములోనికి రండని యాహ్వానించి స్నానము చేయుటకుం గొలను జూపించి తనకొఱకై వండుకొన్న యన్నమును కందమూలాదులను నతిథులకుం బెట్టి నావసంబున కరిగి కొన్ని ఫలములను దెచ్చి వానిపైం బూతోదకంబులం బ్రోక్షించి యీశ్వరనివేదనం గావించి యందుం సగమతిథులముందు బెట్టి మిగిలిన భాగము తాను భుజించెను. తనతోంగూడ వచ్చుచున్నవాండె విజయసింహుండని వినినతోడనే

చంద్రహాసుని [illegible] గూర్చి [illegible] ప్రశ్నించె. [illegible]
యందు [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible], [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] విజయసింహుని [illegible]
చుండెను. [illegible] [illegible] [illegible] [illegible].
[illegible] [illegible] [illegible] "విజయసింహా!" అని
పిలిచెను. విజయసింహుడు [illegible] తిరిగి చూచునప్పటికే [illegible]
[illegible] [illegible] [illegible] జేసెను. "అనాదను చోరత్వ
బుద్ధిహీనత్వము కఠినమైన [illegible] [illegible] నా మాట మెలిగి
[illegible] [illegible]" యని [illegible] విజయసింహుని సాదర
ముగ [illegible] [illegible] [illegible] నవ్వెను. "లోక
ములో విశేషసంబంధములేని [illegible] [illegible] పెలుగు
టకే [illegible] [illegible] యున్నాడని" [illegible]
చుండెను.

"ఇతరులకు స్నేహితుడైనను సోదరుడైనను వ్యక్తియే నై
యుండుటచేత [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] గానవచ్చుచుండె" నని యూహించుచుండెను.
ఆ ప్రకారము విజయచంద్రహాసు [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] విశేషముగ దెలిపి
కొనుచుండిరి.

భోజనమైనది. [illegible] [illegible] పట్టుగ వ్యాపించిన
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible]. బాగుగ బూచిన తియ్యమామిడి
[illegible] [illegible] [illegible] నవమల్లిక
పారిజాతములు నాటబడి యుండెను. ఇంటికి దూరమున నున్న తోల
[illegible] [illegible] బాగుగ [illegible] చూచుట మనోహరముగ

చుండెను. ఆవైపునుండి చల్లనిగాలి వచ్చుచున్నదా? ద్వారమునొద్ద నిలుచునే పాగి యూపనంకించి సజీవముగా నుండెను. సూర్యకిరణములతోపాటు విని గగనఖండములు భగవానుని స్తోత్రములు పలికింపుచుండెను.

ముని:—విజయసింహా! దేశము సుభిక్షముగా నున్నదా! మీ మాతృసార్వభౌముడు ప్రజానురంజకుడై పాలించుచుండెనా! మహారాణియు నారోగ్యముగ బ్రతుకుచున్నదా! యువరాజు చందనగుప్త భగవానుని మేలునను విఘ్నము లేదుగదా!

విజయ:—మహాత్మా! మీయాశీర్వచనము మిమ్ములను సదా కాపాడుచుండును. ప్రభుసార్వభౌముం డహోరాత్రములు ప్రజాభివృద్ధినిగూర్చిన చింతయే గాని యన్యచింతన లేక కాలము గడిపి తండ్రివలె పాలించుచుండెను. సజ్జనులందరును జన్మము పరమార్థమే కారణమగుచుండెను. యవనులు కాము, యమునకు వచ్చి నను భ్రాంతియసార్వభౌముని యాజ్ఞ వానిని సామ్రాజ్యమునకు వెలుప లనే నిల్పి యుంచును. జాతియందంతరంగి యున్నట్టి ప్రతాపమును బ్రేరేపించుటకే కురుక్షేత్రమున వీరుల నందఱ రాపించి శస్త్రవిద్యా ప్రదర్శన మేర్పాటు గావించిరి. మహారాణియు నందు మెప్పువడసిన వానిని దనకంఠ మలంకరించుచున్న మణిహారముతో సంభావింప నిశ్చయించెను.

ముని:—(కనులమూసికొని ధ్యానించుచుం దనలో) విధి బలవత్తరమైనది ఆహా! నిశ్చయముగ బలవత్తరమైనది. కానివో నాండళ్లు జరగును?

చంద్ర:—గురువర్యా! నేడు నమస్కరించుట కవస్మగాను గానరారు.

ముని:—కుమారా! పరలోకమున కరిగెను. ఇప్పుడు నా దుర్భాగమే యీ భూతలమున నున్నది. పూర్వాశ్రమమువదలి యూకొంద గుహను విడిచి యీకుటీరముం జేరితిని.

తల్లినిఁగోల్పోయిన పిల్ల సింహంబువలెఁ జంద్రహాసుఁడు దాహార్తునివలెఁ గంటతడి వెట్టుకొనుచుండెను. ఉష్ణపుగాడ్పు సుడిగుండముపటచే నాతని నేత్రపుట కవరోధము కలుగుచుండెను. కాని రెండుఁగనులు మూసినను నాసిక నయనములవెంట వంతతీర్థముగా బాష్పజలము ప్రవహించుచున్నది. అట్లు నిశ్శబ్దముగ విచారించుచున్న శిష్యునిఁ జూచి ముని వాత్సల్యాతిశయంబున:

ముని:—నాయనా! ఏల విచారించెదవు? ఊరడిల్లుము. వత్సా! వివాహ మొకజన్మలో జరుగునది కాదు. ఒక జన్మములో సంతరించునది కాదు. అన్యోన్య సంబంధము నిత్యము. విధ్యుక్తము. అవిలంఘనీయము—కుమారా! పరలోకమును గడచిన వారికొఱకు విచారించుట వెఱ్ఱితనము—మృత్యువనెడి రేవు నావ యొకరి నిద్దఱిని జేర్చి రెండవవారిని జేర్చుకొనునే!

విజయసింహుఁడు చంద్రహాసుని కన్నీరు తుడిచి దుఃఖ ముపశమింపఁ జేయుచుండెను. చల్లనిగాలి వీచి యూచెట్లరాకుల నొకమాఱు గలగలలాడించెను. ప్రాఁత తీయమామిడిపైనుండి కోకిల యొక్కమాఱు కంఠమెత్తి "కో" యని పలుకరించెను. విజయసింహుని మనమున "ఆబంధము నిత్యమా? విధ్యుక్తమా? అవిలంఘనీయమా?" అని పలుమాఱు సందియము తట్టుచుండెను. "మునినే యడుగుదునా? అడుగుట సాహసముకాదా?" అని యొక్కమాఱు విశంకించుకొనుచుండెను. ఎట్టకేలకు సాహసించి.

విజయ:—మహాత్మా! ఈయజ్ఞాని కొకచిన్న సంశయ మున్నది. అడుగ సాహసించినందులకు మన్నింప వేడుచున్నాఁడు.

ఋషి:—వత్సా! జ్ఞానము సూర్యకాంతివంటిది. ఒకని సొత్తు కాదు. తప్పక యడుగవచ్చును. సందేహ మేల!

విజయ:—సంసారము సాగరమనియు, దుఃఖభాజనమనియు, మోక్షదూరమనియు, బ్రహ్మచర్యాశ్రమము పరమోత్కృష్టమనియు,

స్వాతంత్ర్యప్రద మనియు, బంధరహిత మనియుఁ, పరమయోగ్యమనియుఁ, దనివారఁగఁ జెప్పుచుందురు. తాళిఁగట్టుకొనుట యనగా మెడకు గుదికఱ్ఱ కట్టుకొనుట యని లోకములో వాడుక !

ఋషి :—(గంభీరసుందరహాస వికసితవదనుఁడై)- నీ మనసులోని యాశయము తెలిసినది. ఆరేగుచెట్టుకొమ్మఁ జూడు ఎన్ని పండ్లున్నవో! అందొక పండులోనున్న పురుగునకా పండే ప్రపంచము. కాని నీదృష్టి కదియొకపండు- అట్టి యనేకములైన పండ్లు నిండుకొని వ్రేలాడుచున్నవి. హ్రస్వదృష్టికి నీ సంసారమే విస్తారసాగరముగ నుండును. సుఖదుఃఖములనెడు అలలు పైనుండి దొర్లిపోవుచుండును. వాటి కొకవరుస క్రమము లేనట్లు తోచుచుండును. కల్లోలసాగర పరివృతుడైనట్లు భావించుకొనుచుందువు. అది సత్యమా! సముద్ర దృష్టితోఁ జూచిన సాగర మనుకొనునది యొక జలకణమే యని తెలియును. అట్టి జలకణము లనంతములు కావచ్చును. అట్టి దృష్టితోఁ జూచుపురుషుఁడు సంసారములోనుండియు సంసారపుస్వరూపము తెలియక భ్రాంతి చెందఁడు. భయపడఁడు. తనకుఁగలిగిన దివ్యదృష్టి నితరులకు ప్రసాదించి వారలచేఁ గూడ నీసత్యదర్శనము చేయింపఁ జూచును. అంతియే గాని సంసారమును జూచి భయపడి పారిపోవ నుంకించినవారికి తననీడ చూచి బెదరి పరుగిడుచున్న లేడివలె ఎక్కడకుఁబోయినను మనస్సున కా బెదరు పోజాలదు. సన్న్యసించి యడవికిఁ బోయిన కొడుకుమీఁది మమకారమే లేడిపిల్లమీఁదికో మారును. స్థానము మారును గాని స్వభావము మారునా! కావున ముందు కావలసినది చిత్తపరిపాకము. చిత్తపరిపాకమునకు రసానుభవము మూలము. ఈసృష్టియనెడు చిత్రపటముయొక్క సౌందర్యము చూచుటకు ఈప్రపంచమనెడు నాట్యరంగమందలి పాత్రల చర్యల నవగాహన చేసికొనుటకు సూర్యకాంతి చాలదు—సమ్యక్తర్కము చాలదు—హృదయమునుండి దశదిశలకుఁ బ్రేమకాంతి ప్రసరింపవలె,

స్థానభూమి కలిగియుండెను. వంటావనిమీఁద సూర్య చంద్రకాంతులు ప్రసరించుచునే యుండెను. కాని యొకనాఁడు శ్రీరామచంద్రుని హృదయమునుండి ప్రేమ ప్రసరించుటచే నీవదీర్ఘ శతసహస్రగుణితమై ప్రకాశించినది. భరతుఁడు శ్రీరాముని పాదుకలను పట్టముగట్టి తాను జడధారియై పదునాలుగేండ్లు గారవమున శుష్కకృత్యపితృకృత్యములచే నన్నింటికైనం డెలిగెను గాదా! కావున సుమనా, ప్రేమించుము. తొలుత సూనవత్సమును సంపాదించుకొనుము పిదప దేవత్వమును ప్రసాదించుటకును ప్రేమయే యాధారము కావున సుమనా! ప్రేమించుము. శైశవము వృద్ధాప్యం కాదు ముగింపు, బ్రహ్మచర్యము కాదు—గార్హస్థ్యము ఫలము—సన్యాసము గింజ గుణకాంక్షను—స్వార్థత్యాగశీలమునకు సన్యాసముగాను ఖండించి తనరూపము చాటించి ధన్యతం గాంచును. అది సహజ పరిణామము. అట్లయుకాని, పచ్చికాయ తాపముచే నుడికి యొండ కొట్టిన రాలిపోవునట్లు సహజము, అధర్మము, కాయను దీయుచున్నది ప్రేయసిగా నుండవలెను. ఫలము పురుషుఁడు—వనము స్త్రీ, చంద్రుఁడు పురుషుఁడు, చంద్రిక స్త్రీ, గానము పురుషుఁడు, శ్రుతి స్త్రీ, నావ పురుషుఁడు సముద్రము స్త్రీ, పరమాత్మ పురుషుఁడు ప్రకృతి స్త్రీ. కావున సూడపతి ప్రకృతిదాసివి గాక దాని ప్రేమికుఁడవై తన్నిగ్రహింపు గాక పురుషార్థముల నెఱింగి యనుకూలవతియగు ధర్మపత్నిని పరిగ్రహింపుము.

విజయుఁడు:— అనుగ్రహింపఁబడితిని. అంబరమున నంబుదంబు ఘసిసి లయుచుంటిని కాని యెందరగుచుంటినో యెంచుటకైనను దెలియరాదు.

ఋషి:—శ్రీరామచంద్రసూత్రబద్ధులై నడచుచుందురు.

విజయుఁడు:—సత్యము—కావుననే నేనట్లుంటిని. సన్యాసము దైవాయత్తము.

ఋషి:—కాదు. పురుషునకిది గౌరవమని భార్యకు నిర్ణయాధికారమున్నది. లేనిచోఁ దనస్త్రీయను నిజ పురుషుఁ డుత్తరవాదియే కాఁజాలఁడు.

విజయు:—అయినచో మీరాగ్లోకము నందువు మనుష్యులచే నెవ స్త్రీని ప్రేమించును—ఆ స్త్రీని ప్రేమించుటకు. అపకారముచేసినదా నవుఁడు ప్రాణరక్షబుద్ధిగఁ బ్రవర్తించఁగూడా!

హోరుమన గాలి వీచుచున్నది. చెట్లు రెమ్మలన్నియు గలగలమని రొద చేయుచున్నవి. ఆకసము మేఘావృతమై యున్నది.

ఋషి:—విజయసింహా! బాగుగ నాలోచించుకొనుము. అగ్నికుండమునుపైఁ బుష్పశయ్య సుఖదాయకము కాదు. నవగ్రహం దెంతి మకరందము వర్షించినను లాభకారి కాదు. పాలు స్వచ్ఛమైనవే. అమృతతుల్యంబులే, కాని యందుకు నాగ సోకినంత విషతుల్యములై పోవును. లోకధర్మములు నీకును దెలియును. చంద్రహాసా! గాలి రేఁగినది. పర్ణశాలలోని కరుగుదము రండు—

ఋషిపుంగవుఁడు ముందుముందు వెనుక చంద్రహాసుఁడును నా వెనుక విజయసింహుఁడును పర్ణశాలలోనికరిగిరి. ఆ హోరుగాలితో సహమున నహమున కోకిల పంచమస్వరము మించుకొంచుక వినఁబడుచుండెను. విజయసింహుని హృదయమందు బయలువెడలు భావసంకుల సమరమందును రంజని ప్రేమమను కంఠస్వరము మించుకొంచుక వినఁబడు చుండెను.

౧౭

హాస్తినాపురమున సంతఃపుర మేడపైని గదిలో సువర్ణపుష్పాభరణాలంకారిణియై రంజని నిలువుటద్దమునకు కమలగ నిలిచి నిరుపమాన లోకనమోహనాకర నిజసౌందర్య వైభవము జూచుకొనుచుండెను. గవాక్షమునుండి పూర్ణచంద్రబింబము నిలువుటద్దమునఁ బ్రతిఫలించుచు

నాయమె బుగ్గను ముద్దుపెట్టుకొనుచున్నట్లుండెను. "విజయచంద్రా! నాకు కనుపడకు. ఏదనేమి! నీ నాయకుండెక్కడనున్నది! విజయచంద్రా! కాపున నిక్కడిచి నీవు రావాలె" అని యేమో యనుకొనుచుండగ బరిచారిక ప్రవేశించి "అమ్మా! నీకొపెషాకు పిలక రంజనముననడే చిప్పి మకొని నాపోవుచున్నది." అని చెప్పెను. రంజని పరిహాసముగ బరిచారిక బుగ్గ పట్టుకొని "ఏమే! కల్లలాడెదవు! పిచ్చిదానిగ నంటివి? యేలుకొను ద్రైగానైన వచ్చి నాపైతిట్లిప్పి ప్రాణనాథ దివ్యా డెవ్వలుబటు జోపునే! పద — నా ప్రభువు — విజయుడా" అని పరిచారిక ముందుగా నడువ వెంబడి కొనిపోయెను. నామ విలుక దానిముద్దుపేరు పెట్టుకొనెను కాబోలు!

ఆ నూతనోదయము వచ్చుచుండగ నా బాలారుణకిరణములు వెంటనే వచ్చి విజయసింహుని డాలుపైబడి ప్రతిఫలించి వద్దనున్నట్టి వంతయును నూతనకాంతితో నింపుచుండెను. ఇష్టదైవమును పూజించు కాలమున ధ్యానముచేయుచున్న భక్తురాలివలెనే బుద్ధిని నిక్కల ప్రేమపూరిత హృదయముతో తెరకలగ్నమగు మనస్సుతో నిర్మల భావగర్భితము లగు మాటలతో విజయసింహుని డాలునెగ్గి గూర్చుండెను. ఆడాలున నొక మనోహరమగు పట్టుతొడుగు నిర్మించుచుండెను.

పావన ప్రేమప్రేరితయై తన చిత్రకళాకౌశలము శక్తి నిరూపింప వాడాలుపై నున్న చిత్రముల నెల్ల పట్టుతొడుగుపై యథాతథావర్ణము లమర్చెడిగ జతనించుచుండెను. అంతతో దనివితీరక యాచిత్రముల చుట్టును తన సహజభావ విశేషములు బయల్పడ గోముల మాగుపూలత నొక దానిని నిర్మించెను. అందు ప్రేమపాశముల నొప్పార పరిపెట్టెను గూర్చుండె పెట్టుకొండె— చిత్రకళాకౌశలము — భావతీక్ష్ణయము — ప్రేమవాహిని— భక్తి యనంతమై కానవచ్చుచున్నది.

యవనదేశమున వాణిజ్యమునకు నేగిన కీనాట కరాతుమన్నయని — వెంట వాడును సైన్యవిన్యాసము చేయుచుండెను. భరతఖండముపై

చైత్రయాత్రకు వారును నాల్గోవారము లెల్ల వస్త్రముగ బాత్రికుడు చుండెను. నవలా భాగ్యలక్ష్మి [illegible] పరమశాంతమ రానందము, [illegible] శిష్యులును సమస్త తీర్థ్యములును [illegible] పాణిగ్రహణ [illegible] వసి [illegible] యుక్తోజ్ఞాపకముండెను.

ప్రభాకరుని శిబిరమునకు నియమిత యోధులు లందఱును వచ్చి ప్రేక్షకులుగా స్త్రీ పురుషుల రెల్ల వేర్వేఱుగ సర్వచంద్రాకారముగ మంటపముల నిర్మించితి మరియు వరుస రంగస్థల మెంతయు కంటకాది రహితంబు గావించి నమస్కారము చేయించి నడిపించితి మరియు సార్వభౌముని యానములను మణిహారను సూచుచుటకు దగిన వెండి రేకుల కలవపుష్ప మంచితరీతి నమర్చితి మరియు, వేయేల పలువురు నేర్పాటుల నెల్ల గావించితిమని విన్నవించిపోయిరి. రాత్రి మొదటిజాము గడచినది. రెండవ జాము నగమునకు గతించినది. సార్వభౌముని శిబిరమున స్వర్గంధ తైలదీపములును సువర్ణ[illegible] మాణిక్యదీపములును గలిసి వెలుగుచు చుండెను. ప్రభాకరుడు పట్టుదిండు నాని పరుండి యుండెను. కాని యింకను నిద్ర పట్టలేదు. సగ్గరకు సమయమైనది. సార్వభౌముడు దైవప్రార్థనము గావించుచుండెను. "పరాత్పరా! మహాకాలస్వరూపా! ధర్మమూర్తీ! జగద్భరణధురంధరా! నాధనము, విద్య, బలము, శౌర్యము, వీర్యము, ప్రాణము, మానము సర్వస్వము నీకర్పణ చేయు చుంటిని—భారతధర్మ మింక నీశ్వరుం దారేంచు కాల మున్నదగు వనియే నిశ్చలాత్మ ముగుచేని భారతజాతికి స్వధర్మపాలనా శక్తికై స్వరాజ్యము నిలువపెట్టవే! భారతవీరులు ధర్మపథులగు నటులను— భారతరమణుల సతీత్వ మాచంద్రతారకమను నిష్కళంకమై నిలుచు నటుల ననుగ్రహింపవే— నమస్సుని ఘోషింపఁ జేసిన వనుమతి ననుగ్రహించి నవ్యశౌర్యములశోభితుం గావించినటుల— ఈధర్మ

యుద్ధమునకు బాగ్దాహునికి సంసిద్ధుండనై యున్న నన్ను అనుగ్రహించి ఓ యజ్ఞపురుషా, నాదేశమును సంరక్షించి సమర్థించవే!"

ప్రభాకరుడు నిద్రమునకు కన్నులు మూయుచుండగా సర్వలోక పాలకుండగు మహావిష్ణు వెదుట సాక్షాత్కరించెను. హిమవన్నగము వలె ధవళవర్ణయుతమై ప్రకాశించుచున్న కిరీటము ధరించి, గంగా, గోదావరీ, కృష్ణవేణీ, కావేరి మొదలగు నదులవలె మనోహర హీర హారములందాల్చి, సస్యశ్యామలవర్ణముగు చీనాంబరము ధరించి, వెలుగు ధాతురాలతో నొప్పి విచిత్రత్వమును కలిగించు కనకభూ షితమగు నొడ్డాణమును ధరించిన సుందరి యొకతె దీనవదనయై చేతులు జోడించి వారి పార్శ్వమున నిలుచుక నిస్సహాయగ నిలిచియుండెను. మహావిష్ణువు కరుణాపాంగ వీక్షణంబుల సారించుచు చేయెత్తి మేఘ గంభీరస్వరంబున నేమొ చెప్పదొడంగెను.

ఇంతలో నాదివ్యస్వప్నము మాయమాయెను—చిమ్మచీకటి పట్టడవి, కారుచీకటి కాఱడవిగ మారిపోయెను. ఆఘోరమగు కారణ్యమం దొక కొండగుహ—ఆగుహయం దొక ముని తపముచేసికొను సమాధినుండి లేచి కన్నులవిచ్చి ప్రభాకరుని జూచినట్లయ్యెను. అంధకారమందా కారమేమియు గానవచ్చుటలేదు కాని నేత్రములు రెండును మిణుగురు పురుగులవలె మెఱయుచుండెను. "వత్సా! చూచితివా! నీసామ్రాజ్య లక్ష్మి దీనవదనము—వేదశాస్త్రములు కనరాలేవి—విశ్వసంజనిత మగు విధి నిర్ణయము—జాతికులసాంకర్యము దోషము. దోపిడులా మారణహోమముల ఱ్ఱట! దూరసివాసామీషితుండవై ధర్మపరిపాలనాదీక్షను వదలితివా? విచారింపుము—ఏమిచేతువు— మనమందఱము దూరదృష్ట వంతులమే!" అనంతరమ్మును ప్రభాకరుని బాల్యమున పెంచిన ముసలి ముసిడి- ప్రభాకరునికి వ్యాకులమున నెక్కడలేని భయమును యిక్కట పడయ్యెను. అభయముతోడనే కదలక మెదలక యెక్కట్టో నిద్రపోయెను. వేకువజాముగుచుండెను. దీపకాంతు లెప్పటివలెనే ప్రకాశించుచుండెను.

అంతయూ నిశ్శబ్దముగ నున్నది. మెల్లగ నొక గూఢచారి ప్రవేశించెను.

గూఢ :—స్వామీ!

ప్రభా :—[ఉలికిపడి తటాలున లేచి]—దండనాథా! అప్పుడే వచ్చితివా!

గూఢ :—[నిట్టూర్పుతో] దేవా! నేను జయసింగుని దేవర ప్రణిధిని. దాసుడను.

ప్రభా :—నీవా! ఏమి?

గూఢ :—సావధాన చిత్తులై వినవలయు—యవనులు గూఢమార్గమున మన గాంధారము ప్రవేశించుచుండిరి. చీలి విడివిడిగా వచ్చుచుండిరి.

ప్రభా :—మంచిది నీవు పొమ్ము. విజయసింహునికీ వార్త నీవే స్వయముగా నెఱిగింపుము పొమ్ము. విజయసింహుఁ డిప్పటికి రాలేదు. రాజధాని కరిగి వానిని గలిసికొనుము.

గూఢచారి వెడలిపోయెను. ప్రభాకరుఁ డూరక తనలోఁ దానిట్లు చింతించుచుండెను. "ద్రోహియా! అయిన ప్రాయశ్చిత్తము కలదు. రంజనిని విసర్జించుటయా! పాపము శమించుగాక! పాపము—అమాంగళ్యము, స్వామిద్రోహము—క్రూరవర్తనము. అమానుష్యము—అచింతనీయము. అట్లెన్నటికిని జరుగఁబాలదు. ఏలన వీఁడు ప్రభాకరుఁడు—కర్కోటకుఁడు గాఁడు. రౌరవాది నరక కూపంబుల ద్రోయఁబడిన సంతుష్టముగ కలిసియే పనుపము—మఱి దేశహితము! ధర్మము! ఇనుము అయస్కాంతముచే నాకర్షింపఁబడుట ధర్మముకాదా! చంద్రదర్శనమునఁ గలువ వికసించుట ధర్మము కాదా! వృక్షమూర్ధ్వగామియై వృద్ధిగాంచుట ధర్మము కానిచో నధోముఖమై రసాతలములోనికి పెఱుఁగనేర్చునే! అన్యదేశములగు పుష్పములు కన్నులకింపగుట లేదా! ఫలముల మధురరసము విదేశీయమైన కారణమున వెగటగు

చున్నదా? గుణము ప్రధానమా? మూర్తి ప్రధానమా? వజ్రమెక్కడి దైనను వజ్రమే? గాజుపూస యెందరిగినను గాజుపూసయే. గుణ మేదున్నను గ్రాహ్యమే! దోషమెందున్నను త్యాజ్యమే. ధర్మము తద్వ్యతిరిక్త మగుచిని "అధర్మము నిజమగు ధర్మము" పరపర్యాయ పద మగుచున్నది. పరమేశ్వరుని "ఓ అధర్మమూర్తీ!" అని సంబోధించెదను. పరిత్యజించుటయె ధర్మమైనఁ బరిత్యజించెదను. రంజనిని నాప్రాణములను గూడ పరిత్యజించెదను. నాకు బూజ్యమగు నంతరాత్మయె సాక్షి."

సీ. పౌలోమి తనబాలుపాన్పుపైఁ గట్టంగఁ,
బన్నిన పవడంపుఁ బటిక యనఁగ
నాయుర్ధనములవ్యయంబొత్తిలిచాటు,
కాలజాంఘికు చిఱిఘంట యనఁగ
ఘనజంతుజీవితకాలరాసులకొలఁది
కొలువ నెత్తిన హేమకుంభ మనఁగఁ,
పశ్చిమదిక్కాంత పరఁగ గైసేయుచో
ముందర నిడుకొన్న ముకుర మనఁగఁ,
గోకతాపోపశమదివ్యఘుటిక యనఁగ,
బద్మినీకాంతనోముల ఫల మనంగ,
మూఁడుమూర్తులసారంపు ముద్ద యనఁగ,
మిహిరమండల ముదయాద్రిమీఁద నొప్పె"
(భాగవతము, దశమస్కంధము.)

౧౯

సూర్యోదయ మయ్యెను. ఐంద్రజాలికుడు తెరఁదీసినంతనే భూగర్భము నుండి ఫలసహితంబగు రసాల ముద్భవించినటులఁ గురుక్షేత్రమున స్వర్ణపరిష్కృతంబును స్వర్గపురితుల్యంబునగు నగరాజం బొందు

నిర్మితమై కన్నులపండువు చేయుచుండెను. పీఠికదనరంగము తక్క మిగిలినచుట్టుపట్టు నేల యంతయుఁ బచ్చనిపట్టుచేఁ గప్పఁబడి యుండెను. చప్పన్న దేశములనుండియు వచ్చుసామంతరాజులకు వారి వారిగౌరవముల కెంతమాత్రము కొఱతవడని చీనాంశుకమందిర రాజములు విడుదులుగ నమర్పఁబడి యున్నవి. రంగస్థలమునకుఁ బడమర భాగమంతయు వేడుకఁజూడవచ్చిన పౌరజనులకొఱకై మంచెలు నిర్మింపఁబడినవి. దక్షిణపార్శ్వమంతయు నంతఃపురజనంబైనను వచ్చి వీరులవిద్యాప్రదర్శనంబుఁ జూచి యానందింప వీలగునటుల జవనికల నమర్చి యా వెనుక ముఖములు మెత్తలుంచిన సుఖాసనముల నేర్పఱచిరి. తూర్పువైపున యువరాజబంధుమిత్ర సామంతపరివార సమేతుఁడై సామ్రాట్టు పేరోలగంబునుండి తన సామ్రాజ్యశౌర్య ధైర్యప్రతాపముల సందర్శింప వీలగునటుల సర్వము రచియింప బడెను. మధ్యభాగమున మణిఖచితసువర్ణసింహాసనము సమున్నతంబై విరాజిల్లుచుండెను. అందు హంసతూలికాస్తరణ మిక్కిలి శోభాయమానమై యొప్పుచుండెను. ఆ సింహపీఠమున కిరువంకల నెఱపట్టు మెత్తలదంతపుకుర్చీలు వేయఁబడెను. వెండిరేకులతోఁ గలువపూవు రేకులపోలికగఁ జేయఁబడిన పాత్రయందు నేఁడు మెప్పువడసినవాఁడు పొందు మణిహార ముంచఁబడెను.

సమయమైనది. సముద్రమున చేరు వాహినీప్రవాహమువలె వచ్చుపురజనులు తమ కేర్పఱచినస్థానముల సుఖాసీనులై నిశ్శబ్దముగ నచ్చటి యేర్పాటుల నొప్పిదములను వైభవములను జూచి యానందించుచు శాంతిమహాసముద్రముతోడి సామ్యమున కర్హులై యుండిరి. చంద్రముఖుఁడును వచ్చినటులఁ గరకంకణముల సువర్ణసౌమ్యనాదములును, హంసయానము గతిఁ దెల్పుచున్న నూపురధ్వనులును సనుమానప్రమాణ మొసంగుటచే నాకస వెల్లవుబ్బుననున్న చంద్రునివలె నాఁజవనికముఖమునఁ జంద్రముఖుఁడును నిజతనుకాంతిచంద్రికల నించుచు

కిరణముల నీవలకుఁ బ్రసరింపఁజేయుచుఁ గొంచెము ప్రత్యక్షప్రమాణమును గూడఁ జేయుచుండెను. కలువలకుఁ జెంగలువలకును శోభయునుముడింపఁ గలువలతోఁడు నక్షత్రకోటిఁ మట్టును బలిసియుండ గొలువదీర్చిన నిధంబునఁ కట్టుచుటఁ బ్రజలముఖములు తనసందర్శనమాత్రమున నానందముఁగ్రోల వసిష్ఠరాజబంధుమిత్ర సామంతపరివృతుండై ప్రభాకరచక్రవర్తి విచ్చేసి ప్రాగ్దిశనలంకరించి శోభాయమానము గావించెను. ఆవిశేషుని తలమానికముల నొల్చికూర్చిన సరమోహనమున ధగధగాయమానముగాఁ బ్రకాశించుచున్న మణిహారముచేత రేఖలు కలుగ పూర్వాంబుధుమ కుండలాకృతిఁదాల్చి మనోజ్ఞమయ్యె హృదయమున నానందోత్సవము కలుగఁజేయుచుండెను.

తూర్యధ్వానలోకముల మ్రోగిరిమిన్నుముట్టె. అంతలో నశ్వబృందమ్మెను. పీనుగు, మహావీరులు. వీరాధివీరు లందఱును నిర్దిష్టమార్గమునఁ ప్రవేశించి రెండుభాగములుగానిల్చి సార్వభౌమునకు వంగి నమస్కరించి సంధింపఁబడిన బాణములవలె నాగి నిలిచియుండిరి. సార్వభౌముఁడు లేచి నిలువఁబడి.

“నాసామ్రాజ్యముయొక్క పరాక్రమప్రతాప మంతయు నేఁడి రంగమునఁ బ్రదర్శించి నాహృదయమున కానంద మొనగూర్చుచున్నది. ఇంద్రప్రస్థానము వహించి మెఱయు పరాక్రమ మామణి హారముచే నలంకరింపఁబడుఁగాక! అచిరకాలముననే మీరెల్లరు మీబాహుదర్పముల విజృంభింపఁజేయు కాలముగూడ బరమేశ్వరుఁ డనుగ్రహింపనున్నాఁడు. ధర్మమేవ జయతి!” అని సంక్షిప్తముగ నుపన్యసించి సింహాసన మలంకరించెను.

సంధింపఁబడియున్న బాణములు విడువఁబడినవి. ఒరలనుండి కత్తులు లేచి ప్రాంచులవలె నిలిచి చూచుచున్నవి. సూర్యకిరణములవలె బల్లెములు తళతళలఁ దళతళ మెఱయుచున్నవి. ఇరుపక్షములవారు ఒండొరుల వెనుకకు నెట్టివేయుచుండిరి. దివారాత్రములవలెఁ బోరుచుండిరి.

చెమురుదగ్గిన దీపమువలె నొకపత్రము క్రమక్రమముగఁ దేజోహీనమగుచుండెను. విజయసింహుఁ డొకవనమునుండి ప్రాలిసటుల సింహాసనములో వచ్చి చేరెను. "ఇంతవఱకు నొకని చూచుచుండి యోడిపోవుచున్నవారితోఁ గలిసి నేఁడు గెల్వరైయుందును" అను సందియము మందజీవనయుల కొక్కసారి తొలఁగెను. గుసగుసలు ప్రారంభమయ్యెను. ఊహాలు వ్యాపించుచున్నవి. వాద ప్రతివాదములు బలియుచున్నవి. చక్రవర్తి మొదలు సామాన్యులవఱకు — విజయసింహుఁడే జ్ఞప్తికి వచ్చుచుండెను. కాని యీనూతనవీరుఁ డొక సుందరి యిచ్చిన పచ్చలపేరుఁ దాల్చి యుండెనే! పురుషవేషముఁ దాల్చిన వనితవలెఁ గన్పట్టు నాయనుచరుఁడు కూడఁ బ్రేక్షకులమనములకు పెక్కుసందేహములు కల్పించి యుండెను. కానిచో రెండవవానికి జలముదొరకిన నాసరెక్కడిది! ఎట్లువచ్చినది యున్నగు ప్రశ్నలు వాని మనస్సునకుఁ దట్టనే తట్టవు. అటులనే పరాజయము నొందుచున్న వారికి దేవునివలెఁ గోడైనవాఁ డెవ్వఁడు! ఎందుండి వచ్చెనను తలంపే లేదు. విజయసింహుఁడు సవ్యసాచివలె నిర్వక్రవిక్రముం బతికొల్ల నెవరికి దుర్నిరీక్షుఁడై విజయము నందుచుండెను.

అది గాంచి యోర్వలేక విజయసింహుని బంధుకోటి యెల్ల "ఎవఁడు వీఁడు! నేఁడు మన విజయునకుఁ జెందదగిన మణిహారము మెడ వేసికొని పోవఁజూచు! ఏమి వీని కావరము. ఇట్టిది వానిబంధుగుల మగు మన కెల్లరకు సిగ్గుచేటు—"తలవంపు, లెండు, రండు వీని యుక్కడఁగింపవలయు" నని కృతనిశ్చయులై తాము నిజముగ నెవరితోఁ బోరునకు దలపడుచున్నదియుఁ దెలియక విజయసింహునిపైఁ గలిసిరి. హఠాఘాతముగఁ జూడసొంపుగ ముందుకు వచ్చుచున్న నొకపై నొక పెద్దకోటము వచ్చి ముంచివేసినట్లయినది. దశదశలు హాహాకారములతో నిండె.

"అధర్మ మాధర్మము" లేచి చక్రవర్తి విజయుని బంధుగుల వారింపఁబోయెను గాని యింతలో "యీనూతనవీరుఁడు మాత్రను

మన్ననే కదనరంగము జొచ్చిన" అని జ్ఞప్తికి దెచ్చుకొని తిరిగి కూర్చుండెను.

విజయసింహుని గుఱ్ఱము ముందరికాలు తెగిపోవుటచే నది ముందున కొరిగి పడిపోయినది. ఇంతలో నొక బల్లెమువచ్చి కవచము ఛేదించుకొనిపోయి విజయుని ప్రక్కలో నాటుకొనినది. విజయుడు వెనుకకు జరిగి చూచునప్పటికి తన సోదరుడె మందహాసముతో "గర్వ మడగినదా!" అని ప్రశ్నించెను. విజయునకు బాధ మిక్కుటమై దుర్భరముగాగ కన్నులు మూసికొని తన హృదయానందకందమగు రాజకుమారి దివ్యసుందరమోహనమూర్తిని గాంచి ధ్యానించుచుండెను. "దేవీ! ఏమైనను నీయిచ్చవోవనే మెలగు ప్రేమ దాసు" అని నివేదించుచుండెను.

ఇంతలో చంద్రహాసుడు వేరొక గుఱ్ఱమును దీసికొని వచ్చి ప్రక్కను నిల్పెను. విజయుడును కనులవిప్పి చంద్రహాసుని ముఖముపై దృష్టి నిల్పి "ఏమనెదవు" అని యడిగెను. అప్పుడు "కీర్తిని పద్మిని నీ రూపమునందును, చేతులయందును నెంతపోలిక యున్నది!" అని మనమున నొక్కమారా లోకభావము స్ఫురించినది. అంతలో వాని కన్నులు పద్మిని తన కిచ్చిన వాలుపై వ్రాలి నిల్చియున్నవి. చంద్రహాసుడు తలవంచుకొని "మహావీరునకు నే చెప్పవలసిన దేమున్నది?" అని ప్రత్యుత్తర మిచ్చెను. వెంటనే విజయుడు కష్టముమీద నెట్లో గుఱ్ఱముపై కెక్కి ప్రత్యాయుధము కేలంబూని గుండు దెబ్బతినిన బెబ్బులివలె విజృంభించి సందడులును జటాపంచలై పోయెను.

తిరిగి పూర్వస్థానములు చెలరేగినవి. విజయభేరి మ్రోగించి విజయము ప్రకటించిరి. విజయుని సమాశ్వాసింప నెల్ల సద్యుక్తులను చూడ విజయసింహుడు "సోదరా! ప్రాణములు పోవుచున్నవి. మనము పోవలయును.

చంద్ర :—మందిది

వర్తకువారు:—మీకు వజ్రహార మిచ్చెదను. నీవు గ్రహింపుము.

విజ:—నన్నుఁ బూడ్చి పెట్టకుఁడు. గాలి నింపుఁడు. అయ్యో! నాకుఁ గొంచెము గాలి నింపుఁడు.”

అనంతరము కొండలును బ్రక్కకుఁ దొలఁగిపోయెను.

విజ:—నాతో మీరెవ్వరును రావలదు.

వర్తకువారు:—బహుమానము!

విజ:—మరణమే నాకు బహుమానము! పోవదా! రమ్ము.

విజయసింహుఁడు ఏటుల రంగస్థలమును బ్రవేశించెనో యటులనే యందుండి నిష్క్రమించెను. ప్రవేశము నిష్క్రమణముకూడ నింత విచిత్రమగు నీపాత్రమెట్టిదో యని యందఱు నాశ్చర్యపడిరి.

ప్రభాకరున కాక్రొత్తవ్యక్తి విజయసింహుఁడే యని పలుమారు స్ఫురించెను. కాని నిశ్చయముగాఁ జెప్పుట కావచ్చునని యిచ్చిన వచ్చుల పతక మధ్యే చెప్పుచుండెను. ఎవరైన నేమి! ఈమణిహార మావీరునిదై-పోయినది. “కమలాకాంతా! నీవు పోయి యానూతనపురుషుని జాడఁదీసి వానికీబహుమానము సగౌరవముగా సమర్పించి వానిని గూర్చి పూర్తిగా నరసి రమ్ము” అని యాజ్ఞాపించుచుఁ దక్కుంగల రాజలోకము నవలోకించుచు “మీరును చూచుచుంటిరిగదా! ఆవిక్రమము, పరాక్రమము, లాఘవము, నేర్పు, యందము, లీల, వేసాల నపరవిజయునివలెఁ దోచుచున్న వీరుఁడీమణిహారమును మనవద్దనుండి పొందుటకుఁ దగునుగా! యని ప్రశ్నింప నందఱును నైకకంఠముతో “నిజము తగును” అని ప్రత్యుత్తర మిచ్చిరి. ఇఁక నిటపై జరుగువిందులతో వినోదములతో పాల్గొనుటకు వీలులేక పోవుచున్నదికదా యని యిందునమ్మతి లేకపోయినను తే యానతి శిరసావహింపక తీరనిదగుటచే నిష్టములేని మంతనమును తెచ్చుకొని చక్రవర్తికడ సెలవు పుచ్చుకొని యానూతనపురుషుని వెనుక కమలాకాంతుఁడు బయలుదేఱెను.

మొట్టమొదట యేర్పాటు ప్రకారము మొకగొప్ప విందు జరుగ వలసి యున్నది. తరువాత గానమున్నది. పిమ్మట ఇంద్రజాలప్రదర్శన మున్నది. రాత్రి "ఉత్తరగోగ్రహణము" అను నాటకము ప్రదర్శింపఁ బడవలసియున్నది. జగన్మోహనాకారమగు దాల్చినవిష్ణువుచే కీచకుఁడు భంగపుచ్చఁబడు కథ రాణీయగు రంజనికి మిగుల ప్రీతి కనుకనే నాటకప్రయోగము సిద్ధము చేయఁబడినది. అయినను గాలమీ లోపునఁ గొన్ని మార్పులఁ గలుగఁజేసినది. రంజని కూరురంగమునకు రాలేదు. విజయుఁ డచ్చటకు రాఁజాలకపోయినను చక్రవర్తికి మనస్సునఁ గొంత యలజడి కలుగుచున్నది. ఏలనో రంజని నొకసారి చూడ నుత్సుక మతిశయించుచుండెను. అర్ధాంగితోఁ గలసి మాట్లాడినగాని పవిత్రకృత్యముగాని ధర్మనమున్య లతిక్లిష్టతరము లగుచున్నట్లు పొడగట్టుచుండెను. మఱియు యవనులు దాడికుద్యుక్తమైన వర్తమానములు గూడ వచ్చుచున్నవి.

అట్టియెడ సార్వభౌముఁ డేమిచేయవలయును? ఏమి చేయుటకును దోచక నాటికిమాత్రము పగ్గములవదలి సామ్రాజ్యరథమును కాలాశ్వము లెటులాగిన నటుపోనిచ్చెను. అన్నివింతలు వినోదములును జరుగుచున్నవి. చక్రవర్తి తా నొకదిగ్భ్రాంతునకైవడి సంచరించుచుండెను.

రథము నశ్వములు రాజమార్గమునుండి ప్రక్కకు లాగెను. ఇటుపై సారధి యెంత ప్రయత్నించి తలక్రిందుగఁ బడిపోవుచున్న రథమును గుదురుపఱచి రాచబాలుఁ డేగలఁడు?

౨౦

పున్నమనాఁడు పూర్ణచంద్రుఁడు ప్రాగ్దిశ నలంకరించుచుండెను. వన మధ్యమున వాహిమూల యమునాతీరమున ప్రాతకోటలో మేడ మీఁది గదయందు గవాక్షముకడ సోఫాలపైఁ గూర్చుండి జాలకముల

నుండి, పిండుచంద్రికయందమునుం బలకించుచు ప్రతాపసింహుండును పద్మినియు, నిటుల మాటలాడుకొనుచుండిరి.

పద్మి:—ఒడలు వంచి పాటుపడుమని సూర్యుం డాజ్ఞాపించును. పిదప యీలోకమున నీకారి సౌఖ్యమనుభవింపుడని యీ చంద్రుం డుద్బోధించును. చంద్రసూర్యు లీలోకమునకుం దలిదండ్రులు.

ప్రతా:—చిట్టితల్లీ! తండ్రి యెన్నఁడును నాకు పనులను చెప్పఁ డటమ్మా!

పద్మి:—ఎల్లప్పుడును పనులనే చెప్పుచుండును.

ప్రతా:—తల్లి పని చెప్పదా?

పద్మిని మాఱుపలుకక తలవంచుకొని యూరకుండెను. ప్రతాపుండు ఏమియు, జెప్పనేరక నేలం జూచుచున్న తల్లిలేనిపిల్లను జూచి, "తండ్రి నిర్దయుఁడుగఁ గ్రూరుఁడె! లేనిచో నే నిట్టిప్రశ్న నడుగఁగలనా! పైనుండి యాకసమూరక వర్షించునపుడే నిజముగఁ దల్లియగు భూమియే యీ జలముల నెల్లఁ దనలోనికి గ్రహించి, వలయునపుడు తనకూతు లతాదుల కొసఁగి, పెంచి వృద్ధిపొందఁజేయుచుండఁ, దండ్రిపైనుండి కాంచి సంధ్యవేళ మాత్రమే యొకింత మందహాసము చేయుచుండును. మాతృప్రేమ కామధేనువలనే కష్టమును సుఖముగ మార్చివేయఁగల మహిమ గలది. కటకటా! నా కట్టి యీ మాతృహస్తమృదుస్పర్శాసుఖమే యెఱుఁగదుగద! మేమిరువురము హతభాగ్యులము!" అని చింతించుచుండ నాతని ముసలి కనుగొలకుల నప్రయత్నముగ బాష్పజలముం జేరఁజొచ్చెను. కావున మనస్సు మరలించుకొని, కూతురువంకఁ దిరిగి, "యీనడుమ గదివిడిచి నీవలకు వచ్చుటయే లేదు. అన్నకొఱకు బెంగగా నున్నదా!"

పద్మి:—అటనుండి యందఱు నెవరియొద్దకు వారు చేరిరి. కాని మనవారింకను రాలేదు. ఏమియునుం దోఁచక చిత్రములను వ్రాయుచుంటిని. ఇది చూడుము! ఎట్లున్నది!" అని తండ్రిచేతికిఁ బట

మందిచ్చెను. అందు శివకళలుట్టిపడ విజయసింహునిరూప మచ్చుపడి యున్నది. ప్రతాపుఁడు చిత్తరువును వెన్నెలవెలుంగునఁ బరిశీలించుచు, “అయ్యయ్యో! యీ బాలిక యందనివందున వాసించుచున్నదే!” అని విచారించుచుఁ బ్రకాశముగ “బాగుగనే యున్నది. కాని చెప్ప మఱచితిని. మనవారును, పఠానులును, నీ గురువుగారి నూతనాశ్రమము నందున్నారఁట. అతనికే విజయము కలిగినదఁట! కాని, బలముగు గాయము తగిలినది. యోగి చికిత్స చేయుచున్నాఁడు. సురక్షితముగనే యుంటిమని మధ్యాహ్నము మనవాఁడు వార్తనంపెను.

పద్మి:—బలముగుగాయమే! యెక్కడో!

ప్రతా:—కుడిప్రక్కలో.

పద్మిని హృదయముపైఁ జేయి వైచుకొని తలవంకించుచు “కావుననే కాఁబోలును యెత్తరగు నాకుంచెనుండి ప్రశల్లి యీకుడి ప్రక్కను బడినది. అప్పుడే యేలనో నాహృదయమునఁ జివుక్కు మనెను. వాఁపును. ఇక నామనస్సు యెంతప్రయత్నించినను మాయ లేదు. ఒక్కసారి పోయి నే చూచి రావలయును.

ప్రతా:—నేఁడుండుము. రేపుపోవుదము. అట్టివానితో మనము విశేషసంబంధము నుంచుకొనఁగూడదు. కాక నీసోదరుఁడు కనిపెట్టి చూచుచునే యున్నాఁడు. నీవచ్చుటకిప్పుడు పోనక్కఱలేదు.

పద్మి:—మంచివాని కాపద కలిగినపుడు ప్రతివాఁడు సాయపడ వలసిన విధిలేదా! అట్టివో మహావీరాగ్రేసరునకు సేవచర్య చేయఁ జనదా! అతనికిని మనకును నిదివరకే సంబంధమేర్పడినది. “అవీరాగ్రణి నా ప్రియసోదరుని ప్రాణము—”

ఇంతలో సేవకుఁడు ప్రవేశించి యెవ్వరో కురుగంగముపైనెక్కి వచ్చి వేచియుండిరని యెఱింగించెను. తోడనే తండ్రియుఁ గూతురును గూడ మేడదిగి యావచ్చిన కుసులాకాంతుని కనుఁగొనిరి. ప్రతాపుఁ డాగంతుకు నతిథిసత్కారముల నెల్ల నుచితరీతి గావించి, యాగమన

కారణం బరయు, కమలాకాంతుఁడు తానచ్చినపని సవిస్తరంబుగ నెఱింగించెను. తరువాత

ప్రతా:—వీరవరా! నీవింకఁ బెక్కుచోటుల వరయు నక్కఱ లేదు. ఆయుహాపి రాత్రిని మాయింటికి వచ్చి గిన డాలు మాయింట దాచుకొని, మాయింటిలోని డాలు నొకదాని నడిగి తీసికొని వెళ్లెను. పచ్చలపతకము మెడను దాల్చినది నే నెఱుంగ—

పద్మి:—ప్రచ్ఛన్నత బయల్పడకుండుటకని యాపతకము నేనె యిచ్చితిని.

అని యామె తంత్రిమాటునుండి పలుకుచుండ, వీణపై బలికించుచున్నటులుండెను.

ప్రతా:—మాయింట నుంచినడాలును జూచిన నీ వాతఁ బోల్చి నిజమగు పేరును గూడ గ్రహింపఁగలవా!

కమలా:—తెలిసికొనవచ్చును.

ప్రతా:— అమ్మాయీ! నీవీతని కర్ధాంగివి గాఁగలవు. నా కనుష్ఠానమునకుఁ గాలమైనది.” యని లోపలికి వెడలిపోయెను.

కమలాకాంతునకుఁ బద్మినీ సందర్శనమైన క్షణమునుండియు, మనసు మనసులో లేదు. హృదయము పొంగిపోవుచుండెను. అంతయు నానందమె. తా నెక్కడ నుండెనో, యేమి మాటలాడుచుండెనో, యాతఁ డెఱుఁగఁడు. తాను స్వర్గపురమందు మందాకినీతీరమున బొండుమల్లియల పాన్పుపై — పారిజాతముల ప్రోవు నానుకొని కూరుచుండి, సువర్ణపాత్రతో నమృతంబును గ్రోలుచుఁ జంద్రికస్వచ్ఛమా! చెంగల్వ స్వచ్ఛమా! అమృతము మధురమా! ప్రేయసియధరము మధురమా!” యని యచ్చరలేములు పాడుచుండ నానందపరవశుఁడై నటుల భావించుకొనుచుండెను. పద్మినియు మనోహరుని పరాక్రమవర్ణన మాలకించుచుఁ దన్మయత్వము చెంది, తానే విజయము పొందినవాఁడై నటుల నిష్కళంకమగు గర్వముతోఁ జూచుచుండెను. పద్మిని ముందు నడువ, కమలాకాంతుఁడు

వెన్నెట నడకలలో నడుగులు వేయుచు, వచ్చుచుండెను. పద్మిని తోఁగచెలువు తెఱచి లోనఁ బ్రవేశించెను. శ్రోతుల జతపఱుపఁ బడియున్న వీణ ఘలయమారుతము తాఁకున "జయ—విజయ—తే—జయ—తే—వి—జ—య" అని పాడుచుండెను. కమలుఁడుగూడ లోనఁ బ్రవేశించెను. కాని యాతఁడట నిలుచుట కచేతనంబులగు కుడ్యాబులు సహితము సమ్మతి పడకుండెను. తీయమామిడిపండులోనికిఁ జొచ్చిపిక్క చేసినట్లున్నది. పద్మిని డాలుపైఁ దాఁగూర్చుని పట్టుతోడుగు నూడదీసి లోపడాలును గమలునికిఁ జూపి, తలవంచుకొని నిలచి యుండెను గడియారంతియుఁ బాలవెన్నెలతో నిండియుండెను. వెలుపల తోటలో నీచెట్టుపైనుండియో, కోకిల, కో, యని కూయుచుండెను. ఆహాలు చూచినంతనె విజయసింహుఁడు యట వీరాసనము వైచుకొని కూర్చున్నట్టులఁ గమలుని మనమునకుఁ దట్టెను.

కమల:—సుందరీ! త్రిలోకసుందరీ! మోహినీ! భువనైక మోహిని! నిన్నాపాపి నేల వలచెదవు? నీ హృదయపాత్రమందలి ప్రేమామృతము నాపాషాణముపై నేల యభిషేక మొనర్చెదవు?

పద్మిని వంచినశిర మెత్తకుండగనే ద్వారముకడ కరుదెంచి వెనుదిరిగి చూచుచు, "ఈహారమెవరిది? వాని పేరేమి?"

కమల:—విజయుఁడు—విజయసింహుఁడని నేను పిలుచున—విజయచంద్రుఁడని రాణి రంజని పిలుచుకొనుచుండును—రమ్ము! ఇదిగో మణిహారము! రమ్ము. ఇది నీకిచ్చెదను.

పద్మి:—నాకేల?

కమల:—ప్రియుని కిచ్చుటకు—(అని తన్నుఁజూచుకొనుచు)

పద్మి:—సార్వభౌమునిచే నియోగింపఁబడినవారే. తత్కార్యము నేయుట యుచితము.

కమల:—ఇదిగో నేను నీకిచ్చుచుంటిని. తిరిగి దీనిని నీవు నీప్రియున కిచ్చి, నీచేతి నలంకృతుఁడై యెంతయో యానందించును.

అని వెళ్ళిపోవుచో, యించుక వంగి తలవంచి నిలుచును.

పద్మి:—సరే! నీవు పోవచ్చును.

సహాయులివలె, కమలుండు స్వర్గమునుండి క్రిందకుం దోసివేయం బడినట్లయ్యెను.

కమల:—సెలవా?

పద్మి:—వంచిది.

కమలుండు ముందునకు రెండడుగులిడి వెనుకకుం దిరిగివచ్చి, "పోంజాలకుంటిని"

పద్మి:—ఏల?

కమల:—ఏమి! నెఱజాణవైనను! సూత్రము చేంబట్టుకొని యెగిరిపోవుచున్న నీపావురమెటులం బోంగలదు! గాలిపటమువలె నిటు నటు తిరుగాడవలసినది గదా? అదృశ్యరూపకంధమున బంధించి పోవిడిచితి. పొమ్మన్న నిర్భయముగ మీపద్మములను విడిచి యెందునకుం గలను?

పద్మి:—మీ మాటలవేమియు నాకర్థమగుటలేదు. నీవు వెడల వచ్చును. ఈమణిహారమును బ్రతాపసింహుని తనయ పద్మినియను కన్య విజయసింహుని కీయంగలదు, పోయి సార్వభౌముని కెఱింగింప వచ్చును. చాలరాత్రి యైనది. తండ్రిగారు నాకొఱకై యెదురు చూచుచుందురు. ఆయన పాదసేవ నించుకయొనర్చి నేనిద్రపోవలయును, నిద్రవచ్చుచున్నది.

కమలా:—అయినచో, నాహృదయచకోరము నీప్రేమచంద్రికం గానక విరహాగ్నింబడి మ్రగ్గవలసినదేనా?

పద్మిని:—వీరవరా! ఇది నీకుం దగునా?

కమలా:—నీవు కన్యవు. నేను క్షత్రియుండను. గాంధర్వము శాస్త్రసమ్మతము. షోడశకళాపూర్ణుండై వెలుగుచున్న చంద్రుని మ్రోల—ఇక్షుదండముతో నీలోత్పలాదులతో, మనయిరువురమును

నరసింహుండై బ్రహ్మచర్యమును ప్రతిష్ఠింప వేచియున్న మన్మథుని సహాయు నకు బ్రాహ్మవివాహమునకైన లోటులేదు.

పద్మి:—ఈమాటలు నాకు సహ్యములు కావు—నే వాని వరించితిని. ఈలోకమున— లేనిచో— పైలోకమున, ఈజన్మమున లేనిచో—పై జన్మమున నేను వాని యర్ధాంగి నయ్యెదను. అది నే నెఱుఁగుదును. నీవు పొమ్ము.

కమలా:—హా! దీపకళికే చల్లి యుండును - లేనిచో - నిన్నుఁ దృణీకరించి రంజని కౌఁగిలి గోరి పరుగిడును.

పద్మి:—అయ్యో నాకేమి! నే నిరువురకును గూడ దాసినై యుందును." అని యుచ్చరించుచునే మూర్ఛపోయెను. ఇంతలోఁ బ్రతాపసింహుఁడు మేడపైకి వచ్చెను.

ప్రతా:—భోజనమునకు రా లేదేమి!

కమలా:—ఆ విజయసింహునిగూర్చి యమునగారు నిటులనే మాట్లాడుచుండెను. అయ్యో! ఈబాలికకు వానియం దింతవలపో కాని గాయముతగిలినట్లున్నది చెప్పుచుండఁగనే . ...యిప్పుడే - పాపము! మూర్ఛపోయినది! ఏమి చేతునా యని చూచుచుండ మీరే తెంచితిరి.

ప్రతాపుఁడు వెంటనే పద్మినికి శీతలోపచారములు గావింపఁ దొడఁగెను. అందు కమలాకాంతుఁడు మిక్కిలి సాయపడెను. పూల విసనతో విసరఁదొడఁగెను. ప్రతాపుఁడు పన్నీటితో ముఖము తడిపెను. వృద్ధసేవకుఁడు తెచ్చిన గంధమునకుఁ బరిమళించెను. ఎట్టకేలకుఁ దిరిగి పద్మిని కనులువిచ్చి చూచెను. చీఁకటిలో మునిఁగి యున్నవారికి సూర్యోదయము నైనట్లయ్యెను. ప్రతాపసింహుఁడు మాత్ర పలుకరింపక జాగ్రత్తగ నూఁతనిచ్చి గొనిపోయి, వేఱొక గదియందు పరుండఁబెట్టి "తల్లీ! కన్నులు మూసికొని యేమియు నాలోచనలు పెట్టుకొనక నిద్రపొమ్ము" అని చెప్పి కమలాకాంతునికడకు వచ్చెను.

కమలా:—అయ్యో! సుఖముగ నిద్రపట్టుచున్నదా!

ప్రతా :—వట్టిదను. కాని యీ విజయసింహునిగూర్చి మీ యభిప్రాయమేమి ?

కమలా :—అతఁడన్నివిధముల మీకాలికిఁ దగిన వరుఁడు. కాని యాతఁడు వివాహము చేసికొన నొల్లఁడని చెప్పుదురు !

ప్రతా :—అదేమి !

కమలా :—అదేమో యెవరు చెప్పఁగలరు ! కంటితోఁ జూచిన దెవరును లేదు. కాని యాతఁడు మహారాజ్ఞిని వలచియున్నటులను, మహారాజ్ఞి వీనియెడ మిక్కిలి యనురాగము చూపుచున్నటుల వందలు చెప్పుకొనుచుందురు. ఇంతకును సత్యము దేవుఁడెఱుఁగును.

ప్రతా :—చాల రాత్రియైనది—భోజనము చేసి......

కమలా :—వలదు. నే నిప్పుడే పోవలయు—యవనుల విషయమై కూడఁ గొన్ని రహస్యముల నరయవలయు; కావున నే హారమును గూడ మీయమ్మగారిచేతికే యిచ్చి వాని కిమ్మని వేసితిని. జాగు సేయఁజనదు. అని సాకుచెప్పి కమలాకాంతుఁ డటనుండి యెట్టులో బయటపడి ప్రతుకుజీవుఁడా యని గుఱ్ఱమెక్కి రాజధానీ వీధిముఖుఁడై వెన్నెలలోఁ బాడుకొనుచుఁ బోవుచుండెను. ఆపాట తన పరాభవము యొక్క బాధను గొంతవఱకు శమనయించు ననునాశయేగాని, శృంగార రసపూరిత మగుటచే నాపాటవలన, మంటపై నేయి పోసినట్లాయెను. పద్మినిపై మోహము—విజయునిపైఁ గ్రోధముగాఁ బరిణమించెను. ఎట్లైనను వానిని రజనిని పరాభవింపవలెనని నిశ్చయము చేసికొని, పన్నుగడలు వెదకుచుఁ బోవుచుండెను.

ఇక్కడ పద్మినికి కన్నుమూతపడదాయె— "నా ప్రియుఁ డెట్లుండెనో !" అని యొక్కటే భావము. పద్మిని తలాలునఁ బ్రక్కపై లేచి కూర్చుండెను తాళమును చేతఁబూనిన యోగివలె, మనోహరము తేఁజూచి లేచి నిలువంబడి ధ్యానించుచు వలంగుననే నడవఁ జొచ్చెను. పాదము లామెను దంత్రడికడకుఁ గొంపోయెను. ప్రతాపుఁడు

పరుండసిద్ధముగనుండి, కూతునకు నిద్రపట్టినది లేనిది స్వయముగాఁ జూడవలెనని దయాళుకేతి తనగదినుండి యీవలకు వచ్చుచుండెను. ఇంతలోఁ బద్మినియే తన కెదురుగఁ గల్చెను. కూతురి మోము చూచి నంతనే తండ్రికిఁ గోపము, సనహ్యాయము, జాలియుఁ, గూడ నొక్కసారే కలిగెను.

ప్రతా:—నిద్రహొమ్మంటిని కాదా! అని తనచేతితో సర్ధచంద్రునివలె మెఱయుచున్న యామె ఫాలఫలకము స్పృశించెను. నుదురు కాగుచున్నది.

పద్మి:—నిద్దుర పట్టలేదు. కంటికిఁ గూర్కు రాదు.

ప్రతా:—నీ వీపూటేమియుఁ దినలేదు. కొంచెము—

పద్మి:—నోటికి మెతుకు పోదు.

ప్రతా:—మఱి నీవేమి చేయుచుంటివి.

పద్మి:—ఏమియును లేదు. ఒక చిన్న గుబ్బపై నెక్కి యాపూర్ణ చంద్రమండలము చేఁ జూచితిని. నా గురు వందముగాఁ బాడుచుండెను. నాయన్న తాళము వేయుచుండెను. విజయసింహుఁడు నడుమ పరుండి యానందించుచుండెను.

ప్రతా:—(నవ్వుచు) అయినచో వానికి గాయము మానినదా? బాధ పోయినదా?

పద్మి:—లేదు. కనుకనే నేనా యీబాధనే మాన్పిపుచ్చు కొనెదను. వారిప్పుడు పూర్ణానందమునంది సుఖించెదరు.

ప్రతా:—అమ్మా! నీవొక చిన్నపసిబాలికవలె వాళ్లను చుట్టివి చంద్రునిఁ జూచి దవ్వులనుండి యానందింపవలసినదేగాని, యందుకొనఁగోరి చేయిచాపుట వెఱ్ఱితనము—బేలతనము.

పద్మి:—వెఱ్ఱినో? బేలనో? ఈ మణిహారముకొఱకు వచ్చినది వానికిచ్చి వేయవలెను. వాఁడు నాచేతికిచ్చి పోయెను.

ప్రతా:—గాయము కుదిరినవెంటనే వారే యిక్కడకు వత్తురు. అప్పుడీ మువచ్చును. నీవిప్పుడు వానికెదురుగుట నాకిష్టము గాదు.

పద్మి:—వెడలకుండుట నాకు శక్యము గాదు. అన్నయ్య నిన్నెఱుగునా? ఎన్నిమాఱొ చెప్పి పంపియుందును.

ప్రతా:— నీకుండశక్యము లేనిచోఁ జనుము పొమ్ము— అంత పోఁదలఁచినప్పుడు పొమ్ము-పరధ్యానముగ నుండి పంజరము మూఁత తెఱచినంతనే పారిపోవు చిలుకవలె పద్మిని తటాలున లేచి నడచుచుండెను. ప్రతాపుఁడది చూచి మాఱుమాట చెప్పఁజాలకపోయెను. నమ్మకమగు వృద్ధసేవకులఁ దోడిచ్చి, కూఁతును యత్తవారింటికివలె, సాగనంపి వచ్చెను.

౨౧

హస్తినాపురమునందంతఃపురములో సార్వభౌముఁడును మహారాజ్ఞియుఁ గలసి మాటలాడుకొనుచుండిరి.

ప్రభా:—నీకింకను జబ్బుగనే యున్నదా?

రంజ:—లేదు.

ప్రభా:—విజయసింహుని కెట్లున్నదో? ఎక్కడ నుండెనో?

రంజ:—మీ వెనుకనే కురురంగమునకు రాలేదా?

ప్రభా:—లేదు. కాని యన్నివిధముల వానిఁబోలు వీరుఁడు మఱియొకఁడు వచ్చియుండెను.

రంజ:—ఇఁక నేమి? వాఁడే వీఁడు.

ప్రభాకరుఁడాశ్చర్యనిమగ్న మానసుఁడాయెను.

రంజ:—వాఁడు మీరాటుల నంటినతోడనే వాఁడు నాతో నాకొకవాను వచ్చుచున్నదనియు, నానింద బాపుకొనుటకుఁ దాను ప్రచ్ఛన్నముగఁ గురురంగమునకుఁ బోవలసియున్నదనియు, చెప్ప

కే. నాకిష్టముపడి “అజీ” యని యడిగితిని. “నాపేరు వినినంత మాత్రముననె నాప్రతిపక్షులెల్ల నూరక భయపడి రౌకాటలమునంగీకరించుచుండిరిగాని నాయందు వినయభక్తి లేశము లేదు. నశించినదని కొందరమాట వినఁబడుచున్నది. కావున నీవును నాపేరు కప్పిపుచ్చ పోయి నాకీర్తి నిలుపఁబెట్టుకొనవలెను. చక్రవర్తియుఁ గీర్తికాములగు శివవీరుల నెపముల మన్నింపకపోఁడు.” అనిచెప్పి తోడనే లేచి బయలుదేరెను.

ప్రభా:—[ఇంచుక నష్టము బయల్పడ నొక్కింత వికటత్వముతోఁ గూడిన చిఱునవ్వు యధరమ్ములపై బొడసూప] ఏమి! నన్ను నమ్మిన విజయసింహుఁడు బాల్యస్నేహితుడను, చక్రవర్తినగు నన్ను నమ్మజాలక యెంత చులకనగ సత్యవాక్యమునుభంగము గావించుకొనెను!—అటుగాక నన్నుఁగూడ నమ్మకచో నెంత యందముగ, సరసముగ, నొప్పియుండెడిది. నేను వాని క్షీరాన్నము బయట పెట్టుదునే! దాని కేమిగాని పాపము! వాని ప్రక్కలో బలముగు గాయము తగిలినది!

రంజనిముఖము వెలవెల బోయెను.

ప్రభా:—గాయమున కేమి, తగినచికిత్స చేసిన సులభముగ మానును. ముఖ్యమైనది మనకు సంతోషకరమగు నొక్క శుభవర్తమానము! - విజయసింహుఁ డిటుపై నొక యింటివాఁడు కాఁబోవు నాశయు కలుగుచున్నది. ఈసారి వాఁడొక ముద్దుల గుమ్మచే ననుగ్రహింపఁబడిన పచ్చలపతకము దాల్చి వచ్చెను.

తనవానను గూర్చుండి భర్త ముచ్చటలు చెప్పుచుండ నాకడపటి వాక్యము వినినంతనె రంజని యొడలు పరవశమై పోయినది. ఆనందమువ చేతఁ గాదు—అసూయ, దుఃఖము, కోపము, ముప్పిరిగొనుటచేత!—ఏమియనుటకు నోట మాట వెలువడినది కాదు. నాథునిమోము కన్నెత్తి చూచుటకు రెప్పలు లేచుటలేదు. ఇంకను మగఁడు

చెప్పఁబోవుచున్న మాటలు చెవులకు వినఁబడుటలేదు. అచ్చట కూర్చుండుటయే సహ్యముగ లేదు. దిగ్గునలేచి "మీతోఁ గలిగిన యీ కలహమే నాకిని కలుగుచున్నది." అని చెప్పుచు నాగక, తిన్నగఁ బడకటింటిలోని కేగి తలుపు వైచికొని, చక్రవర్తి పాన్పుపైఁ బడి పాము వలె వెన్నంట మనసునంటి తరుముకొని వచ్చుచున్న దుస్వప్న భావము వలనఁ గలిగిన తాపముచే నిటునటు పొరలుచు, నొక్కమారు ప్రక్కకుఁ దిరిగి మోచేతిపై నిలచుక లేచి, ద్వారమున్న గోడవైపు నిశ్చలముగ, జూచుచు, "ద్రోహీ!" యని గట్టిగఁ గసిదీర నంబోధించెను; కాని మాటోపకు నోరు లేకపోవుటచే నేమియుఁ బ్రత్యుత్తర మీయక మొప్పెలవలెనే తెల్లగ, తెలతెల మెఱయుచు నిల్చియుండెను. కాని యెప్పుడు చేయున దేమియునులేక గర్వపూరితమగు కాంతిని పైకిఁ జిమ్ముకొని మహోగ్రాఘమై ప్రవర్తించుచుండెను.

కురుక్షేత్రమునందలి తన స్వప్నవృత్తాంతమును గూర్చియు, యవనుల దాడిఁగూర్చియుఁ; దన హృదయమును గలఁచివేయుచుండిన భావములను గూర్చియు నింక నేకేమియో చెప్పవలెనని యనుచుండఁగా, నర్ధాంగి యంతలో లేచిపోవుట చూచి ప్రభాకరుఁడు కారణ మూహింపఁజాలక యిటు నటు జూచుచుండ, సేవకుఁ డరుదెంచి కమలాకాంతుని రాక నెఱిఁగింప, చక్రవర్తి వానికి దర్శన మిచ్చి, నూతన విశేషంబులు గ్రహింపవచ్చునని నిశ్చయించి, యంతిపురిని వీడి కొలువుకూటమునకు వచ్చెను. తోడనే కమలాకాంతుఁడు లేచి సవినయంబుగ నమస్కరించి, మొదటినుండియు, దా నేయే స్థలములకుఁ బోయి వెదకెనో, యెంతెంత కష్టములఁ బడెనో, తుదకుఁ బ్రతాపసింహుని వనదుర్గమం దెట్టుల విజయసింహుని జాడ దొరకెనో, సవిస్తరంబుగ వర్ణించి తెల్పి, "ఆ ప్రతాపసింహుని గారాబు కూతురగు పద్మిని యను కన్యారత్నము విజయసింహునికిఁ బహుమానమిచ్చి, గాఢమగు ప్రేమం దవిలి యున్నాఁడుటచే, నా మొకోరిక నొప్పిన నేను మణిహార

మాటను కప్పిపుచ్చితిని. ఆమెయుఁ దన ప్రియునికంఠ హారముతో, నిప్పటి కలంకరించియే యుండును." అని చెప్పి తనకథ ముగించెను.

ప్రభా:— నీవా యోగియాశ్రమ మెక్కడనో తెలిసికొంటివా?

కమల:— లేదు. వాడుగ మఱచితిని. మోహాంధుడైన వానికి కంటిజ్ఞాన మెటులుండును!

ప్రభా:— నీ వా హారమును గొనిపోయి స్వయముగ నీ జయుని కందజేయక దాసి చేతికి నేల యిచ్చితివి!

కమల:— ఉత్తమకులసంజాతయగు కన్య నకారణముగ నిన్ను గోరినప్పుడు, తిరస్కరించుట యధర్మము గదా!" కమలాకాంతుఁడు, రంజనవలనే గొప్ప కావు పెట్టితినని లోలోన సంతసించుచుండెను-

ప్రభా:— నీ యెడల యాసతి త్రోసివుచ్చు టధర్మముగాదా!— సరియే. ఇటుపైన నీ వెన్నఁడు మా పనులపై నక్కఱలేదు.— అని చెప్పి చక్రవర్తి లోని కేగెను.

కమలాకాంతుఁడు తన తప్పును దెలిసికొనెను. కాని యాతని స్వభావమునుబట్టి యందువలనఁ బశ్చాత్తాపమునకు మాఱుగఁ గోపము కలిగెను. క్రోధఘూర్ణితలోచనుఁడై రేడు పోయినదారి వెంబడి ఱెప్పవేయక చూచుచు నొక్కక్షణము నిలువఁబడి "ఘటనాఘటన సమర్థుఁడనగు నన్నీతఁడు లెక్కసేయఁడేల!" యనునటు లొక్కఘోరాట్టహాసము గావించి, మందహాసముచేసి, "ఒక్కదెబ్బకు రెండుపండ్లను రాలఁగొట్టుటయే ప్రజ్ఞ యగును, విజయప్రభాకరుల నేకకాలమందు వంచించుచుంటి" నని తలంచి పద్మిని విజయసింహుల ప్రణయకథను బట్టణము వాడవాడల వ్యాపింపఁజేసెను. రాణిని వంచించిన రాజును వంచించుటయే యతని భావము! కాని యంతకు మూలము పద్మిని తన్నుఁ బ్రేమింపక తిరస్కరించుటయే కదా! ఆహా! భగవానునిచే రచింపఁబడిన యీ మహానాటకమందలి పాత్రల చర్యలకును మాటలకును మూలకారణము లెంత నిగూఢములై యుండును!

ఒక్కొక్కప్పుడు మనుజుఁ డితరుల నెంతవఱకుఁ గూడ యుండుఁ దనకుఁ దాన తెలియక కొన్నిసారులను, తెలిసి కొన్నిసారులను మోస పుచ్చుకొనుచుండును.

కొంతకాలమునుండి వీరి లోనిగది రహస్యకార్యాలోచనా మందిరముఁ జొచ్చి ప్రభాకరుఁ డాసేతుహిమాచలమునఁగల తన సామంత రాజుల కెల్లప్పుడును గుప్తముగాఁ గూఢచారులతోఁ బోరునకు సంసిద్ధము లుండని హెచ్చరించుచు లేఖలు వ్రాయుచుండెను. అందు రాజనీతియు, సామభావమును, దేశభక్తియుఁ బ్రతిపాదింపఁబడుచుండును సుస్పష్టముగు చుండెను. రహస్యకార్యములు దాఁచు రాణించు యాత్రికుల వేషధారుల కత్తిరింపఁగ నాకఁడ్డేవు వినియోగించుచుండెను. తరువాత మిక్కిలి యోగ్యుఁ డగు బాల్యమునందే తన మంత్రిపుత్రుఁడగు సుమంత్రుఁడను వానిని పాలించి విజయసింహుని కొక లేఖ వ్రాయుచుండెను. పూర్వము రాచ కార్యనిమిత్తములందు సందుముఖ్యముగ యున్నవులలో సంబంధముగల విషయములఁ గూర్చి ప్రభాకరుఁ డాలోచించునప్పుడు రాణియగు రంజని కూడఁ బ్రక్కనుండెడిది కాని నేఁడు ప్రభాకరుఁ డొంటరిగనే కూర్చుండి రాచకార్యములఁ జక్కఁబెట్టుకొనుచుండెను. రంజని యెంచుక యస్వస్థతయై యున్నదికద! కాని యామె పరసను లేనిలోటుమాత్రము మిక్కిలి కానవచ్చుచున్నది.

ప్రభాకరుఁ డుత్తరము పూర్తిగ వ్రాసినపిదప తిరిగి యిట్లుల జదువుకొనెను.

"విజయా! నీకుఁ గలిగిన పిచ్చిభయము నాకు మిక్కిలి నవ్వును గలిగించుచున్నది. ఎట్లయినను గీర్తికాముఁడవైన నీ నెపము మన్నింపఁ బడినది.——కాని యీసారి నిజముగ నీకు బలముగు గాయము తగులుట నీ వస్తుత మాడినఫలము కాని నేను కాదని నా యభిప్రాయము. అయి నను దయామయుఁడగు పరమాత్ముఁడు నీ కచిరకాలములోనే యారోగ్య మనుగ్రహించుఁగాక!

మాతవృద్ధి మానసరోగంబున మున్నిఁ జేయుచుఁ బ్రొద్దులు పుచ్చుచున్న నిన్నుఁ గార్యావసరంబున నగరమునకుఁ బిలువవలసి వచ్చినదని నా

యని విచారించుచున్నాను. యౌవనము గాంధారము రహస్యముగ నను పిలుచుచున్నదని నాకు గురుదేవులకే వార్త నంపితిని. కాని యత్నములు నిరుపయోగములైనవని నాకు దెలియుచున్నది. సామంతులును జాబుల నంపితిరి. వారలనే నీవడిగి సాహాయ్యము గ్రహింపవలయును —

ఇక నను వ్రాయుమంటివి జేమి?— ప్రభాకరుడు."

అయుక్తసమయమున నరుడు యాత్రికి నైపిలాసము వ్రాసి నుడువుతున చెప్పి "వాయువేగ మనోవేగంబుల మించు ప్రతాపసివాలుదు దుర్గమున కరిగి విజయసింహునకు గూర్చుమనీని తెలిసికొని వారికీయుత్తరము స్వయముగ నందజేయుము." అని యాజ్ఞాపించెను. "మహాప్రసాద" మని కరపాత్రము నందుకొని కన్నులకద్దుకొని సునుంతయు వెడలిపోయెను.

ప్రభాకరుడు లేచి నిలువబడి "ఆశ్చర్యముతో వేగముగ పోవలు చున్నది. పరమాత్ముని కద్దాని వేగము నిలుపుట సాధ్యమా? నాకలవడ కలుగుచున్నది. ఈ సామ్రాజ్యభారమును శిరమున ధరించువాని కాక్షేమమేమగునో? నాకు శక్తి యొసంగవలయును ఓ పరమేశ్వరా! చతుర్దశ భువనసంరక్షణదక్షాఖండబద్ధహస్తా! నాకిచ్చుచుక నీదివ్యశక్తి ప్రసాదించవే! ఈ యుము శీఘ్రగామి నా యుల్లిపై నేల పెట్టిరోకదా!" అని తల వంచుచుండ "త్యాగశక్తిలేని ధర్మశక్తి నిష్ఫలము. నీయర్ధాంగము పాపపంకిలమై దోషభరమై నిన్ను దగిలియున్నది. కాని నీవు శక్తిహీనుడవు కావు. నిన్ను నీవు తెలిసికొనుము" అను వాక్యములు వినబడినట్లయ్యెను. ఆవాక్యముల నెవ్వరుచ్చరించిరి? ఎవ్వరును గంటికిం గనబడరు. కాని చిన్నవాడు పెంచిన మాయలివంటి కంఠస్వరము మాత్రము చెవులయందు ప్రతిధ్వనించుచున్నట్లుండెను. ప్రభాకరున కేమియు బోధపడలేదు. "అర్ధాంగము పాపపంకిలమైనదా? నాకుం ద్యాగశక్తి నశించినదా? ఏమిమాటలివి?" అని యాశ్చర్యముతో విచారించుచు కూలబడిపోయెను.

రోగిసాంగత్యమున యౌవ్వనమును విజయసింహుడును కోరికలు బొందుచుండెను. చంద్రహాసుడు సోదరునివలె నెక్కుడు శ్రద్ధతో నుపచారములు చేయుచుండెను.

ఒకనాటి యపరాహ్ణవేళ దుర్గనాయకుడు వైటరా పద్మిని గుఱ్ఱమునెక్కి యా తపోవనము చొచ్చెను. వెంటనే కూడనున్న సాయుధులగు రక్షకభటులను చంద్రికడకు బంపివేసి యొంటరిగ పద్మిని యొక్క యోగినివలె నా గుహాముఖము నవలోకించుచుండెను. పై నల్లలనాడుచున్న కొట్టుమానువలె నాకన్యహృదయము మూరక కొట్టుకొనుచుండెను. “నన్ను నావిజయుండు మఱచిపోవునా!” అని యామె తనలో దాను తలపోసికొనుచు నిట్టూర్పులో నిరాశ చెందుచు చింతలో బట్టరాని యానందము పొంగుచు మునుమునకు నడుగు లిడుచుండెను. అంతలో నామె చూపు లాగుహాముఖమందలి యొకరాతిపై బ్రక్కబడియున్న తన ప్రియుని శిరస్త్రాణముపై బ్రసరించెను. తన వచ్చల పతక మాశిరోవేష్టనమునకే గూర్చబడియే యుండెను. ఆహా ఆక్షణము దామె నేత్రములు, నుదురు, కంబెనవులు, బాహువులు వేయేల యామె శాతిక దేహమంతయుగూడ నొక్కసారిగ సంచరణం బగు నానందరూపము దాల్చెనుగదా! ఏమి యాప్రేమాతిశయము! అటుపై పద్మినిపాదములు భూమిపై నిలుచుటలేదు. ఆమె పక్షివలె నెగిరి యొక్కసారిగ విజయసింహుని పజ్జను వ్రాలెను.

ఒక కృష్ణాజినము నేలపై బరువబడి యున్నది. దానిపై మహావీరుని బలిష్ఠములగు నవయవములతో గూడిన దేహ మెక్కిడించిన కోదండమువలె నొప్పుచుండెను. అతడు కన్ను మూసికొని పరుండియుండెను. ఒక దర్భాసనముపై పద్మాసనస్థుడై చంద్రహాసుడు నిద్రపోవుచున్న వానిశ్వాసల లెక్కించుచుండెనో

యున స్మృతిశూన్యుఁడై తనపుత్రి చూచుచుఁ దుఃఖించుచు దూరంబుగఁ గూర్చుండియుండెను. పద్మిని యావిధముగ నొక్కపుత్రికాంతయు గలదానిఁ జూచి "కటకటా! ఎక్కడ నా చెల్లెలుండెను!" యని తలపోసి దుఃఖము నట్టిపోనీక యొకయింత బాధపడిన బాలికవలె నాపాదించెను. అప్పాడన తండ్రిని వెదకిపోయి ప్రక్కను విడిచిన విజయుడు మేలుకొని యున్నట్లు లుండిన చంద్రహాసుఁడు కూడ నీకు కాంచనా దేవి పద్మిని ముఖమున పైఁ బాష్పకలుబడి నిశ్చేష్టుఁడై తా తెప్పరిల్లి యిట్లు పలికెను:

చంద్ర:—ఏమి! అమ్మా! ఇట్లేల వచ్చితివి!

పద్మి:—వెదకిగొని వచ్చితిని.

అని చెప్పుచు నాగుహకు నూతనకాంతిశోభ నొసంగుచుఁ దళతళ మెఱయుచుఁ గన్నుల మిరుమిట్లు గొలుపుచు మెఱుపుతీఁగవలెఁ బ్రకాశించుచున్న యా యిరువదినాలుగుమణుల రత్నహారము చేతులతోఁ బట్టుకొని నేలపై వంగి వంగుకొనియున్న విజయుని కంఠమున వేయుచు "ఈ బహుమానము నంగీకరింపఁ జనదా? సార్థక భాగ్యముఁ గలిగియుండెను." అని చెప్పుచుండఁ బద్మిని స్నిగ్ధసుపక్వ ఫలము విజయుని పెదవుల మీఁదికి సమీపించెను. ఒకవేళఁ జంద్ర బింబము సరసకెంపెదవుల కందునంతటి సామీప్యమునకు వచ్చె యొకల నద్దాని ముద్దుపెట్టుకొనని మనుజుఁ డేలోకమునం దుండెడి నంత సంభవమునుగని యున్నాఁడు విజయుఁడు పద్మిని ఫలము నప్రయత్న ముగ ముద్దుపెట్టుకొనట దోషమని చెప్పవలసి యుండును. చెప్పిన చొప్పునఁ జేసి చేసవచ్చిన పుత్రికను దండ్రిగాని, ప్రియసోదరిని సోదరుఁడుగాని యెట్టి రక్తల నిర్వికారభావముతో ముద్దుపెట్టుకొననో యట్టి నిష్కళంకనిర్వికారభావముతోడనే విజయుఁడు పద్మినిని ముద్దుపెట్టు కొనెను. కాని ప్రేమ యనెడి సుగంధతైలమందు నానుచున్న పద్మిని యానవర్తి చుంబనరూపమైన విజయుని మదనజ్యోతి ముట్టించిన వెంటనే జ్యోతి నామమాత్రముగ వ్యాపించి వెలుఁగదొడగె;

శత్రుక్షతచే బద్ధుని కారము తెలిసిపోయినప్పటికి విజయుని వస్త్రముపై స్రవించిపోయెను. ఇంతలో శశిరేఖ [illegible] ద్రవ్యము తెచ్చుకొని లేచి కూర్చుండి విజయునివంకఁజూచి చెప్పసాగెను [illegible] నప్పుడప్పుడే నోరు తెరచుచుండెను. ఆమె నోటినుండి మాటలు పెగలక వెలువడకుండెను. హృదయమునందలి భావము [illegible] యపూర్వ సుఖానుభవము యొక్క వర్ణనలు [illegible] ప్రతిఫలించుచుండెను. చంద్రముఖ బాలాముఖము భాసించుచుండెను. కాని విజయుని కాయమున కాగ [illegible] శ్రమము తాఁకెను!

విజ:—ఏ విషయమును జాలిఁ బడుట [illegible] కాంచెను. ఒక్కింత విశ్రాంతిఁ దీసికొనుచుండుము.

పద్మి:—విశ్రాంతియా! నీవొకనుండుటచే నాబడలిక లక్ష్యము బాయుచుండును. నీ క్షేమమైనచో నాయలసట యడఁగ మగును.

అప్పుడు పద్మిని యేమిమాటలాడుచున్నదో యెఱుఁగదు. ఆనందాతిశయంబున సన్యంబెఱుఁగక యేమేమో మాటలాడుచుండెను. కాని విజయుని కావాక్యములు కూడ స్పష్టముగఁ దోఁపలేదు. కావున నీతఁడవ్వలికి త్రిప్పి మొగంబుగాఁ దిరిగి కనుల మూసికొని నిద్రవచ్చి నటులను నిద్ర నటింపఁజొచ్చెను.

పద్మినిచంద్రహాసు లాపదలో నుల కుశలంబుల గూర్చి తెలిసికొనుచుండిరి. ఇంతలో యోగి యరుదెంచి విజయునిఁ జేపట్టి కంగారింపక క్రొత్తగ వచ్చిన దాస్యపాత్రవిష్ణురాలి కుశలంబడిగి యోగముండ్రాలగాంచి తెలిసిన యోగశక్తి యుండుటకు యోగ్యమైన యోక దివ్య పాత్రియులఁ జూపించెను. దాసిముఖ మంకియు మల్లికామాలతీలతలతో నలంకరింపఁబడి పూటుల గప్పబడి సమలఁ బండువోసరుచుండెను.

యోగి:—చిట్టితల్లీ! నీవీదుంపలను బాగుగా నీటియందు దుడిచి కింపఁగలవా? విజయునికీ హారమువలన మాంసము పట్టును. గాయము పూడును.

పద్మి:—తప్పక వండెదను. ఎప్పటికిఁ గావలెను?

యోగి:—రెండుస్నానములలో. (అని చెప్పి యావలకు వచ్చుచుండెను.)

పద్మిని:—అయ్యో! అటుగ పొఱబడితిని. (అని యనుకొని వెంటనే పరుగుపరుగున వచ్చి) స్వామీ! ఎన్నినీళ్ళు పోయవలెను!

అప్పు డొకవింతసంగతి మాయొక్క తోలకాడ నాయోగి వెనుకకుఁ దిరిగివచ్చి యాదు పక్కకు బొట్టు తీయుపద్ధతియుఁ దరుగు క్రమమును, చితుకులతో వంటచేయు విధానము, పోయవలసిన నీటి పరిమితి, నడుపియవలసిన కాలనిర్ణయము చెప్పి వెడలిపోయెను. ముందు పద్మిని సంగీతశాస్త్ర మభ్యసించువేళ నుపదేశమాత్రంబుననే యాకళ యంతయు పూర్తిగ గ్రహించెను. నేఁడును బాకశాస్త్రమందు గురువు మొదటిపాఠము చెప్పిపోయెను. తన్మాత్రంబుననే యాకళ్య యీనూతనశాస్త్రమును గూడ నామూలాగ్రంబుగ నూహించు కొనుచుండెను. తన హృదయమందు నూతనముగ వికసించిన ప్రేమ కూడ నాయూహ కొనలు సాగఁదొడఁగుచుండెను. కాని మొదట పోయి వంటచేయునప్పుడును—పొయిమీది పాత్ర క్రిందకు దింపునప్పుడును లేఁజిగురుటాకులవంటి పద్మిని చేతవ్రేళ్ళించుక కాలి యించుక నెరుపు లెక్కెనది.

పద్మిని వంటచేసి గొనిపోయి విజయునకు పథ్యము పెట్టుచుండెను తదనంతరము నిద్రరాకుండునటుల రోగి వజ్రకూర్చాంకి యామిని మాటలఁ జెప్పుచు పాటల సమగుచు సత్పాదిప్పుచు కల్యాణంబులతో నొక్కొక పాట పాడుచు దినములు గడపుచుండెను. దినములు జరుగుచున్నటు లావిజయునికిఁ దోఁపనీయకుండెను. చెల్లెలు వచ్చిన తరువాత చంద్రహాసునకుఁ గూడఁ గ్రమక్రమముగఁ బనిలేకపోవుచుండెను. అన్ని యుపచారములు పద్మినియే చేయఁబూనెను. అడ్డువచ్చినచో సోదరునిపై కినియుచుండెను. విజయుఁడు వ్రణబాధితుఁడై యున్నవేళల నైనను పద్మిని వచ్చుచున్న యాలుకు...డై సంతసనే వాసివ్యాధియు శరాఘాతవ్యా

మనమున కానందము గలుగునటుల సంతోషముతోఁ బాఁడసాగెడు చుండును. కాని యాబాలిక పథ్యపానముల పచనము చేయుటకై లేచినంతనే వానికన్నులామెవదనముపై దీనముగ వాలుచుండును. “ఇంక నెన్నఁడును నీ సన్నిహితుఁడ గాజాలను. ఇప్పటికి నేనపరాధుఁడనై యుంటిని—ఈమె నన్ను పూతునిఁ గావించినది.” అని యనుకొను చుండును. మిక్కిలి బాధగా నున్నప్పుడు విజయుఁ డాకన్య దివ్యగానలహరియందు మునిఁగి తేలుచుఁ దన బాధను మఱచిపోవుచుండును— మిక్కిలి విసుగుగా నున్నప్పు డాపద్మిని సుందరవిగ్రహమును రెప్ప వేయక చూచుచు “విశ్వమండలి సౌందర్యమునకు కల్పిత కేంద్ర స్థానమా!” యని తర్కించుకొనుచుండును. శరీరములో నించుక సుఖముగా నున్నప్పు డామెతో నించుక ముచ్చటించుచుండును. ఒకమారు పద్మినీవిజయుల కిటుల సంభాషణ జరుగుచుండెను.

విజయు:—మీయింట నీ వెన్నఁడైన వండుదువా!

పద్మి:—అవసరము వచ్చినప్పు డాఁడది వంటచేసి పెట్టవలదా!

విజయు:—రాత్రులు నీకు పాపము నిద్రకూడ లేకయున్నది మిక్కిలి చిక్కిపోవుచుంటివి నాకొఱకు కాని నేను—

ఇంతలో యోగిపుంగవుఁడు వచ్చెను. పద్మిని లేచి నిలువఁబడి వినయముతో నమస్కరించెను. విజయుఁడును లేవఁబోవుచుండెను.

యోగి:—ఆహా! అప్పుడే యింతవఱకుఁ గుదిరినదా!

పద్మి:—మహాత్మా! ఇది తమ భిక్ష.

విజయు:—మిమ్మును కొనియాడుటకు నే నసమర్థుఁడను! అల్పుఁడను, కించిజ్ఞుఁడను. మిణుఁగురుపురుగు సూర్యభగవాను నేమని స్తుతింపఁగలదు!—ప్రాణదాతా!—నమస్కారము—ఈపాపిని దీనుని యనుగ్రహించి యాశీర్వదింపుఁడు!

యోగి:—వత్సా! విజయా! నిన్ను బ్రతికించినది నా చికిత్స కాదు—నిజము చెప్పుచుంటిని. ఆకర్ణింపుము—ఈకన్యయొనర్చిన సపర్య!

నీ నీజన్మమునఁ జేసికొన్న పుణ్యము కాదు. నీపూర్వజన్మ పరంపరాగత పుణ్యఫల విశేషమువలన లభించినది! ఈనాఁడది నిన్ను సావిత్రివలె మృత్యువు వాతనుండి యీనాఁటికిఁ దెచ్చి రక్షించినది. ఈమె ఋణ మీజన్మమునఁ దీర్చుకొనఁజాలవు!

విజయుఁడు:—ఆమె కోరినకోరిక తీర్చి నాఋణము తీర్చుకొనఁ బ్రయత్నింతును.

పత్ని:—నాకే ఋణపడియున్న యెడల, నా సాటివారికే ఋణ విముక్తులై పొందిరి. కల్పవృక్షము నీడ నాశ్రయించినఁ గోరికలే యుండవుగదా?

యోగి:—వత్సా! వినిపించుచుంటివా! మహాపతివ్రతలగు నుత్తమసతుల లక్షణము బోధపడుచున్నదా!

[పత్ని తన్ను పొగడు వాక్యములు వినినంతనె మిక్కిలి సిగ్గుపడి చటుక్కున లేచి యటనుండి వెడలిపోయెను.]

యోగి:— పుత్రవాత్సల్యమున నేను నీకొక హితంబు చెప్పెద. గ్రహింపుము.

ఒకఁ డత్యంతతేజోధనుఁడు బంగరుసింహాసనము నలంకరించుచుండెను. ఇద్దఱు వానికిరుదెసల సుధాకలశలతో ముంచఁబడినది. ఒకచేత సుర యున్నది. ఒకచేత సుధ యున్నది. వాఁడు దేనిని గ్రహించి సేవించిన శ్రేయోదాయకమగునో, అవిచ్ఛిన్నానందము కలుగునో యాలోచింపుము!— విచారించిన వస్తువి యొక్కడ! నేఁడు నీకు ఒకవిషయము మాఱ్పవలయును. శ్రోత్రవంతుల నాలుకను బోధింపవలెను. సేవాయి వచ్చెడి—

అని చెప్పి యోగి వెడలిపోయెను. విజయుఁ డాలోచనా మగ్న మానసుఁడై కనులు మూసికొనెను. వాని హృదయమునఁ జొప్ప భక్తి మిక్కుటమై యానందోత్సవ గలిగించుచుండెను. ఊయలనూఁగుచున్న వాని భావములు నిలిపి నేకాగ్రచిత్తముతో నొక్క మనోనిశ్చయము

చేసికొనుటకు వానికి శక్తిఁ జాలకున్నది. దేహబలమును మనోబలము నొండొంటిపై నాధారపడియే యుండును గాఁబోలు! స్వర్గశిఖర నరకకూపములమధ్య నఱ్ఱాతలూగి యలసినవాని మనసు స్తబ్ధమయ్యెను. హృదయవేదనయు నుండగతి నందెను. శరీరము నిశ్చైతన్యము దాల్చెను. విజయుఁడు సొమ్మసిల్లి నిద్రపోవుచుండెను.

ఆహా! పద్మినియే తొలుత విజయునిదృక్పథము నలంకరించుట తటస్థించనేని పాప మావీరుని కీలోకమును పైలోకమును మఱియొక లోకముగా మార్చివేయఁగలిగి యుండునుగదా!

ఇట్టి భావమే యానందించు రోగి హృదయమందును గలుగుచున్నది కాఁబోలును—విధి! విధి! విధి!—అని విజయుఁడు పలవరింపఁ జొచ్చెను.

పద్మిని పథ్యపానములఁ గొనివచ్చి ప్రక్కను నిలిచి యుండెను. కాని యామె కావలసినంత యేమియు బోధపడుటలేదు. ఇంచుక భయముకూడఁ గలుగఁజొచ్చెను. వారిని పిలుచుకొని వత్తునా!—యోగసమాధి నున్నవారిని లేపుట యెట్లు! అనుకొని తన కోమలపాణి పద్మ మావిజయుని విశాలఫాలభాగమున నుంచెను. ఉలికిపడి కనుల విచ్చి నిర్మలప్రేమకాంతిపూరంబగు పద్మినిమోమును చూచి తిరిగి కనుల మూసికొనెను. "ఏమిది! అని పద్మిని దిక్కులేని విషాదముతోఁ గూడిన నాశ్చర్యము నొందఁజొచ్చెను.

పద్మి:—మహావీరాగ్రణీ! పథ్యము తీసికొని వచ్చితిని.

విజయ:—నా కిప్పుడాకలి లేదు.

పద్మి:—ఒకసారి యిటు చూడుము. నేఁడు వేఱొకరీతిగ నున్నటులున్నది. కారణము తెలియదు. మహాత్ముని పిలిచికొని వత్తునా!

విజయ:—వలదు.

పద్మి:—కొంచెమైనను నాఁకలి లేదా!

విజయు:—హృదయరంజనీ! నిన్ను శ్రమపెట్టజాలను. నే ద్రోహించినాను. లేచి పొమ్ము.

విజయుఁడు నిద్రించుచుండెనా? కలవరించియుండెనా? పలవరించుచుండెనా? మాటలాడుచుండెనా? పద్మిని కేమియు బోధపడదాయె!

పద్మి:—పరాకు మాటలు వచ్చుచున్నవి. సమాధినుండి లేచి వెళ్ళ కాదాయెను. సోదరుఁడు మూలికలకొఱకై కడు దవ్వరికేఁగియుండెను. ఏమి చేతును దైవమా!

అని విజయుని రెండుచేతులఁ దన చేతులఁ బట్టుకొని "రెండు ఒకమాఱు రెండు" అనెను.

విజయు:—పొమ్ము!—పిశాచమా! రంజనీ!—రమ్ము! పద్మినీ!

అని చేతుల విడఁగొట్టెను. విజయుని దక్షిణహస్తము పద్మిని వక్షముపై గాఢముగఁ దగిలెను. పాపమా యబల రెండమూఁడడుగులు వెనుకకుఁ ద్రెళ్ళిపడెను. కాని విజయుఁడు శాంతభావముతోఁ లేచి కూర్చుండి "నాపై నికంత కోపమేల! రమ్ము. పద్మినీ! రమ్ము! దగ్గఱకు రమ్ము! రోగికి నూతనపాకముల నేర్పింపట కాదా. ఏవీ ఏమి తెచ్చితివి" అని ప్రియముగఁ బలికెను. పద్మిని కామాటలచేతనే తనవక్షమునందలి బాధ యుపశమింపబడెను. తలవంచుకొని సిగ్గుపడుచు దగ్గఱకువచ్చి భక్ష్యముల నొక్కటొక్కటిగ రోగిచేతి బెట్టుచు దాని వంటు విధానమందలి యానందమును వర్ణించి చెప్పుచు వనవాసుల సౌఖ్యమే సౌఖ్యమని సిద్ధాంతము చేయుచుండెను. దాని వండునప్పుడు తాఁబడినశ్రమ యించుకైనను దలపెట్టదుగద! విజయుసాన్నిధ్యమహిమంబున మఱచిపోయెను గాఁబోలు!

విజయు:—నీకు వనవాసమే సౌఖ్యముగఁ దోఁచుచున్నదా? ఒకనాఁడు సీతకు నిటులనే తోఁచెను.

పద్మి:—నిజము! సీతమ్మకు సరిగనె తోఁచినది-పిదప శ్రీరామచంద్రుఁడే యెక్కువగఁ బశ్చాత్తాపపడి పరితపించెను. లోకమాత సీత

హృదయేశ్వరుని పాదకమలముల మనసార పూజించుచు నవపుష్పములందును నించుకొనుటలోననే దినములు గడుపుచున్నది. విజయా! నీకే తెలియునే కదా! స్త్రీ జాతి కతిశయము—అనుభూషణంబు—నిసర్గ వచనంబు. కోరికలతో దగాడ కమ్ముచున్నప్పుడే యావజ్జీవిత సేవ చేయును.

విజ:—పురుషుడు ప్రేమింపకపోయినను స్త్రీ ప్రేమించుచుండఁ గలదా?

పద్మ:—తలవంచుకొని యూరకుండెను.

విజ:—నీ స్నేహితునికడ దాపరిక మేల? తెలియఁజాలని వాఁడవగుట నడుగుచుంటివి.

పద్మ:—క—ల—దు. దివ్యప్రేమ నాస్తికుని బలిపెట్టుచున్నదా! జలము వాని దప్పిఁ దీర్చుచున్నది. ఫలము వాని యాఁకలి దీర్చుచున్నది. అదియే ప్రేమయొక్క యతిశయము!

విజ:—“ఈముగ్ధ పుస్తకమందు చదివిన పాఠము నప్పగించుచున్నది.” అని యనుకొనుచుండెను.

పద్మ:—నేఁడు నిద్రలో నేమని కలవచ్చినది! “విధి—విధి—విధి” యని పలవరించితివేమి?

విజ:—నేను కలలో—లోకము సుగంధమధుర పుష్పాసవము గ్రోలుచున్నప్పుడు—వానికి బాగుగా కైపెక్కినది. వానిచే నమృతకలశ ముచేజారినది. వాఁడొడలెఱుంగక యాని ధారలను వంచివేయుచుండెను. సుధాధార, ప్రేయసి బాష్పబిందువులవలె, వాని పాదములం దంటుచుండెను. వాని చుట్టును మానససరోవరము వలె నిండి పైకిఁ బొంగుచుండెను. కాని వాని దేహములోని కొక్క బిందువైనను ప్రవేశింపలేదాయె. వాఁడా యమృతసరోవరము నడుమ స్తంభమువలె నిలిచి యింకను తుచ్ఛమద్యముచే పానము చేయుచుండెను. పానము చేసినకొలఁదియుఁ బిపాస యధికమగుచునే యుండెను. అధికమగుచున్న

కొలఁదిగ భోజనము చేయుచుండెను—కాని తనకు శత్రుపాతోడనే జరిగిపోయెను. నాఁడే కోశాగారము ధనకనకాది వస్తుసంపదముతో దగ్ధమైపోయెను. అనురాగపూర్ణమగు స్నేహితులు నాఁడే యస్పష్టులై పరమునకుఁ జేరియుండెను. నేఁడు కన్నబిడ్డలవంటి కనకాంగి యతో స్నేహితుఁడైనతనము నష్టమయిపోయెను. ఒంటరితనము సామ్రాజ్యఁగ మై వరోపాంగములకు వ్యాపించుచుండెను. విధి! విధి! విధి!—మఱే మందుము!

పద్మిని యనిమిషనేత్రయై యోగీశ్వరునిప్రశాంతముఖ మవలోకించు చుండెను. ఇంతలోఁ జంద్రహాసుఁడు వనమూలికలఁ బట్టుకొని వచ్చెను. అతనిఁ జూడఁగనే విజయునకింత హాయి ప్రాణము తగ్గినట్లుఁ దోఁచి యొక్క నిట్టూర్పు విడిచెను. పద్మిని కప్పటికి పోవఁగానున్న మానము దక్కినది యనట్లాయె యనిపైన పోఁడఁగట్ట నొక్క నిట్టూర్పు విడిచెను.

చంద్ర:—ఇదిగో మూలికలు.

పద్మి:—యోగీశ్వరుని—

విజయ:—ఇఁకను పిలవనక్కఱలేదు. సోదరా! నీకెంత శ్రమ పట్టినది. ఎందుకిఁక లేచితివి! చాలదా వారించితివి!

చంద్ర:—అదిగో గురువుగారు లిటులనే విచ్చేయుచుండిరి.

తెల్లని ప్రేలుజడలతో, విభూతిరేఖల నొప్పు నెత్తురు విశాల ఫాలముతో, నడచి ముడివేసిన తెల్లగడ్డముతో, జిక్కు లించుక ముడితలు పడుచున్న బలముగు దేహముతో—దీర్ఘనాసికాగ్రమున నిలిపిన దృష్టితో మునిశ్రేష్ఠుఁ డరుదెంచెను. అందఱును లేచి నమస్కరించిరి.

యోగి:—శుభమగు గాక! వత్సా! చంద్రా! యోషధులఁ గొనివచ్చితివా!

చంద్ర:—చిత్తము! దేవా—

యోగి:—అమ్మా! పద్మినీ—నీ వావేదన నమలనిచ్చి పిదప నావలను దాహమిమ్ము. విజయుఁడు విజయునిమించి వజ్ర

శరీరుఁడు కాఁగలఁడు — విజయసింహా! చాల దినము లైనవి. నీవుఁ గ్రమముగఁ బ్రోత్రరక్షణము పట్టుము. పూర్ణారోగ్య మచిరకాలముననే కలుగఁగలదు — ఇఁక నా చికిత్స లవసరము లేదు. మీరు మీ మీ నగరముల కరుగవచ్చును.

పద్మ:— తండ్రీ! మీ యవ్యాజకరుణావిశేషంబున మేము బ్రతికి బయటఁ బడితిమి.

చంద్ర:— లోకమునే తరింపఁజేయఁగలవారల కిది యొక లెక్క కాదు.

విజయ:— నాతండ్రి నాచిన్ననాటనె యవనులతోఁ బోరుచు మరణించెనఁట — నాతల్లియుఁ దోడనే సతీధర్మమును సహగమనము గావించి నాథుని వెన్నంటి చని స్వర్గస్థురాలాయెను. అలనాఁడియు నే నొకఁడనై తిరుగుచుంటిని. కాని నేఁడు నే నిప్పట తిరిగి యింటి పట్టున నున్నట్టులను దల్లిదండ్రులఁ గన్నట్టులను సుఖించుచుంటిని. నాకుఁ దల్లియుఁ, దండ్రియు, నాప్తులు, బంధువులు, సర్వస్వము మహాత్మా! మీ కరుణాకటాక్షమే ప్రసాదించినటు లున్నది. ఈ గుహ విడి తిరిగి రాజధానిఁ జేరుట చక్కని గృహసౌఖ్యము విడి కాఁడుకిఁ జొచ్చుటవలె నున్నదికదా! దేవా! తమదయానుగ్రహ మే నేమని వర్ణింపఁగలను!

యోగి:— కుమారా! సుఖదుఃఖములు మానవానుభవములు — నీజీవితయానపాత్రి యొక్క తెడ్డుతోడనే యీఁదింపఁ బడుచున్నది. కావుననే యది వక్రగతి నందుచున్నది — కేవలవైరాగ్యమే నిజమగు బ్రహ్మజ్ఞానమని తలఁచుట కన్నులమూసికొని లోకము లేదనుకొనుట వంటిది. కావున నీవు గృహస్థాశ్రమము స్వీకరింపుము.

విజయ:— మహాత్మా! ఈలోకమున నింకను నే ననుభవింప వలసిన సుఖము లేమున్నవి?

యోగి:— లోకములో ననుభవింపవలసిన సుఖముకొఱకు మాత్రమె గృహస్థాశ్రమము స్వీకరింతు రనుకొంటివా? ప్రతివ్యక్తియు

లోకమువలన నంఘమువలననే జీవించి వికసించుచున్నది. కావుననే ప్రతివ్యక్తియు దననంఘమును లోకమును వికసింపఁజేయుచుఁ గల కాలము జీవింపఁ జేయువలయును. మఱియు సహిష్ణుత, సానుభూతి, త్యాగము, చిత్తమున కేకాగ్రత, హృదయమునకు స్థైర్యము, అంతఃకరణమునకుఁ బ్రేమ సరియగురీతుల నలవడుటకు గృహస్థాశ్రమ స్వీకారము ముఖ్యావసరము. తీరమునఁ గూర్చుండి యీదు విధానము, జలముస్వభావము చదువుకొనినను గురుముఖమున నేర్చుకొనినను నీటఁ బడినఁగాని యీఁత రాఁజాలదు. కావున కుమారా! నహితమనుననింపుము. దేశము నుద్ధరింపుము. శాశ్వతకీర్తి గడింపుము.

ఒక్కొక్కరుగ నందఱు నాయోగివుంగవుని పాదములకు మ్రొక్కి దీవనలఁ బడసి యచ్చోటువాసి ప్రతాపసింహాంగణమునకు బయలుదేరిరి.

వారు వెడలిన వెనుక యీగృహమందు నిండియున్న నిశ్శబ్దము యోగిపుంగవుని హృదయమునఁ గూడఁ దట్టక మానదాయె.

౨౩

హస్తినాపురమునందు నేటి మధ్యాహ్నము సూర్యుఁ డతితీక్ష్ణముగా వెలుఁగుచుండెను. పురవీధులఁ గన్నెత్తిచూడ శక్యముకాని యెండ కాయుచున్నది. కాని రాజసిదేవి యంతఃపురము, నగరమధ్యమునుండి ప్రవహించుచు మలుపుతిరిగిన యమునవంపులో స్ఫటికశిలానిర్మితమై ప్రకాశించుచుండెను. మేడపై యమునవైపు గదిలో రాజని గూర్చుని యుండెను. గవాక్షములకును ద్వారములకును సుగంధముల వెదఁజల్లుచుండిన వట్టివేరుతడకలఁ గట్టి పన్నీటితోఁ దడుపుచుండిరి. అగరు అత్తరువులతోఁ దీసిన మలయచందనము బంగరుగిన్నెలోఁ దెచ్చి పరిచారికలు వచ్చి రాజునకు మైపూఁతలు వెట్టుచుండిరి. రత్నముల నెక్కిన దంతపుపిడులుగల నెమలిపింఛ విసనలఁ బూని యిరుప్రక్కల నిలిచి

మృదువుగ వినబడుచుండెను. ఆలేఁగరువలి తాఁకున నామె మోముపై నందమగు ముంగురులు నిట్టట్టు నడియాడుచు నించుక స్పష్టమైనట్టులున్న యాయువతి సౌందర్యము తిరిగి ప్రజ్వలింపఁ జొచ్చెను. దూరమందు కూర్చుని సారంగము చేబూని నెచ్చెలి రాఁకర్తు మోహనరాగ మాలాపించుచు. రాధాకృష్ణసంవాదము గానము చేయుచుండెను. ఆగాన మాలించుచునే రంజని మనసు విజయునితో సంవాదము చేయుచుండెను. ఇంతలో కమలాకాంతునిభార్య ప్రవేశించి వరసను గూరుచుండెను.

రంజ :— వసుమతీ! ఏమివిశేషములు? చాల యెండలో వచ్చితివి? అటులఁ జూచుచుంటి వేమి?

వసు :— ఏమున్నది. అసలాజాతి యట్టిది. మగవారి నెన్నటికిని నమ్మరాదు.

రంజ :— అయ్యో! అట్లనెద వేమి? పురుషుని నమ్మక స్త్రీ యేమి చేయగలదు.

వసు :— నమ్మి చెరుపుకొంటె నమ్మకచెడుట మేలు కాదమ్మా! తల్లీ యెటులైన సంతిపచార ముండదుగద దేవి! ఏమనందగును పురుషు లెప్పటికిని మోసగాండ్రె.

రంజ :— వసుమతీ! నేఁడేమొ నీవలన నిజముగ వింతలు వినఁబడుచున్నవి.

వసు :— నీనొక్కతెవె నేరా! అందఱిదే మాట? లోకమంతయు నొక్కటిగాఁ గోడై కూయుచున్నది. మాయ మూఁకుడు లేకున్నది. నిజముగా నట్టి దుర్దశదురదృష్టము తల్లీ! ఎంత నిరుపేదయైన నట్టి పరాభవము వహింపఁగలదా! కటకటా! దుర్మార్గుడు!

రంజ :— ఎవరు?

వసు :— మఱెవరు?— మహాపరాధి— అగ్రగణ్యశిరోమణి. విజయచంద్రుఁడు— కాదు కాదు. విజయసింహుఁడు.

రంజ:—(పాలు పంపించుచు) ఏమిచేసెదు?

వసు:—బిడ్డల ప్రేమించెదను. వివాహముమాని కాలక్షేపము చేసెదను. నాకంటె బుద్ధిమంతుని నేను కనుగొనకుంటిని! జీవలోకమునుండి విడిపోయి యుండెదను. ఒకవేళ ఎవరైన నన్ను గౌరవించుచున్నను. పరుషమున వివాహము జరుగువరకు దోచుకొనుచుందు నంటి! ఎవరు చెప్పి యుందురో—మతి మారు మారి వచ్చినట్లు కనుపించుచున్నది.

రంజ:— కమలాకాంతుడు డిసెంబరు కొలువునకు వచ్చుట లేదేమి?

వసు:—(స్వగతము) వారు లీలమై చేరుకొని వచ్చుట లేదేమి! (ప్రకాశము) ఆయనకు దేహమున నేమో స్థితి బాగుండ లేదు. రాత్రియందు ఎక్కడకు పోకుండుటకు దిగులుగ వారికి వచ్చినట్లుండియు నటులనే యేదో యొకటి యడిగిన—ఇంగ్లాండు నుండి వచ్చినవాని మాటలను పట్టుకొని ప్రియుని కందజేయుట నటించుచుండెను. కాని నేనిచో సింక నెలత వేసి యుండెనేదో!

రంజ:—నా పలు—చాల శ్రమపడితి! నేడు కొండ వైశాఖ్యము బిగించి సూర్యకాంతి నున్నట్టులున్నది చల్లగా నున్నది నాకే కొంత గుండె కొట్టుకొనుచున్నది. ఈమంచు వేసవిని ఈ దేశములో జరిగినా నెన్నడు చూచి యుండలేదు నిన్ను కూడ నటువచ్చితివి!

వసు:—లేదు. పోయివచ్చెద.

అని కాగితము చేతపుచ్చుకొని తిరిగి వెడలుచుండగా వసుమతి మోము ఓసిపోయినదానివలె వెలవెలబోవుచుండెను. రజని మోము పండువలె నిగ్గులు తేరుచు గాంభీర్యముతో ప్రకాశించుచుండెను. ఆమె స్త్రీ చాపలము లనుపొడి రాజదర్పము ప్రవహించుచుండెను. నిర్మలమైన తన హృదయాలంకృతంబగు కేశపాశ మల్లలాడుచు తల వంచుకొని "ప్రియుడా! పిల్లను భ్రమింపజేయుచుంటి!" అని తలపోయుచుండెను.

ఇంతలో రాజసింహునిపత్ని దుర్గాంబ యతివేగముగఁ బ్రవేశించి—

దుర్గా:—అమ్మా రంజనీ! ఇంకను విజయసింహుఁడు రాలేదేమమ్మా! ఎప్పుడు వచ్చునో నీకేమైనఁ దెలిసినదా! యవనులు గూఢమార్గముల దేశమునఁ బ్రవేశించుచుండిరఁట. ఇప్పుడేమి పెండ్లియా—పేరంటమా—ఇంత జాగ్రత్తపడవలసిన సమయమునందే యే క్షత్రియుఁడు వనవిహారములు చేయుచుండునా! విజయసింహుఁ డట్టిత్రోవలఁ బోవువాఁడును గాఁడు. ఏమనుకొనుటకుఁ దెలియకున్నది.

రంజ:—అమ్మగారు! అయ్యో మీరింకను వినలేదా—మన విజయసింహుఁడు పద్మ యను నొకచక్రవర్తి రాచకన్యను వలచి వివాహమాడనున్నాఁడు. అందుకును తెలిసిన దేశాధికారులును మాతో ద్రోహమె యున్నట్లున్నది. వారికి మొన్న రణరంగమున బలముగ గాయము తగిలినదఁట— ఒకయోగి గృహమునందు చికిత్స జరుగుచున్నదఁట—బహుశ, పద్మినియు నచ్చటనుండి ప్రియమగు నుపచారములు చేయుచుండును. కాని వారికింకను నియమవివాహసన్నాహము పూర్తి తెలిసి యుండకపోవచ్చును. మొన్ననే మహారాజుగారు వారికి వార్త నంపిరి. ఈపాటికి వచ్చుచునే యుందురు. ఇంతకును విజయుఁ డదృష్టవంతుఁడు. మొన్న మహారాజుగారు యీసంగతియే పలుమాఱు చెప్పుచు సంతసమున నానందించిరి. రంజని యిటుచెప్పుచుండఁగా దుర్గాంబ మోమించుక చిన్నబోయి యావలిదిక్కు తిరిగినది.

దుర్గా:—నీవు గొప్ప ఔదార్యవతివి!

రంజ:—అమ్మగారూ! నేచిన్నదానను. తమబోలు పెద్దలకడ! నేర్చుకొనవలసినదానను.

దుర్గా:—దేవి! అట్లనఁగూడదు. వయసునందేమున్నది? యవనసామ్రాట్టుకూఁతురు. సామంతదేశమునుండి బందీకృతుఁడై వచ్చిన యొక యార్యునియందు గుణమునే ప్రధానముగ గణించి యన్య

విషయంబుల నరయఁగోరక వానివరించి వివాహమాడితివి. అట్టి విచక్షణాళి, పాలును నీరును రాజహంసవలె విడదీసి పాలనే గ్రోలఁగల నేర్పు స్వభావము, కొంగలకు గాని చిలుకలకు గాని కలుగునా!

రంజ:—అట్టి సంఘటనలు విధినిర్ణీతములని మీరెఱుఁగనమాత్ర మఱుఁగిరా—పాత్రాపాత్రికయంబున నూతన యువతియొనరుగాని.

దుర్గా:—దేవి! నేఁబోయి వచ్చెదను. సల్లాపముల కిది సమయము కాదుగద!

రంజ:—(జని)—అక్కగారు దయమాత్ర ముంచవలెను. దుర్గాంబ మాటాడక జాఁచుచునుండు లోలోఁ గాఁడుచున్నటుల నున్నదే గాని నిజముగా నామెహృదయమునం దట్టి దేనందమున్నటులఁ దోఁచదు. సంకల్పించుకొనిన కార్యము కొనసాగలేదు కదా యని యామె తలపోసికొనుచు ప్రౌఢ గావున నాభావమున్పై కగఁబడ నీయకుండ సాధ్యమగు ప్రయత్నమెల్ల జేయుచు రంజని కరులఁ జక్కఁజేయుచు "ఎంతమాట" యని ప్రత్యుత్తరమిచ్చి వెడలిపోయెను.

రంజ:—ఎంతటినేర్పరి! ప్రగల్భ! ముసలిసక్క......... కాని మానవుల కితరులకష్టములఁ జూచి యానందించవలె నన్న కోరిక యెంతక్రూరమైనది! క్రూరమే కాదు నీచమైనది! కాని యట్టియభిలాష సహజము కావలయును. చిన్న సుందరి! మొన్న శ్యామల! ఏమని! అందఱకు సదయొక వేడుకవలె నున్నది......... ఆహా! దైవమా! నన్నింతచులకన చేసితివి.—వీరలందఱ కిఁజనిని వినోదస్థానముగ్గ పరిహాసనామముగఁ జేసితివా! కటకటా! దైవమును దూఱి యేమిప్రయోజనము!—నన్నే నిందించుకొనవలయును. అన్యాయ గాని వలలో నన్నెవ్వరైనఁ బుణ్యము వలపోసిచ్చిరా? ఇంచుక గాని, కనుమరి గాని నన్నెరెండునాళకలవాని బంధమునఁ జిక్కమని హెచ్చరించిరా; వారును పాపము నిర్దోషులే. విజయా! ద్రోహీ!

మాఅయివల్కువేమి! (గుచ్చా)! వద్దని వేసినహారము కంఠమునకు విఘ్నమైనదా! హా! హా! కాన్పించాము! మన్నింపుము!

రంజ:—కటకటా! నేనిటుల రాణీ నైన్నైతినో కదా! అట్లనుకొననేల! పగదీర్చుకొనుటకు నాస్థితియే మిక్కిలి యనుకూలముగ గలదు......

ప్రభాకరుఁడు మందిరమునఁ బ్రవేశించినను, రంజని నిర్లక్ష్యముగ పరధ్యానముతోఁ జూచుచుండెను. ప్రభాకరుఁడామెను సమీపించి, "ప్రేయసీ! ఆ మధురగానము వినుచుంటివా? గాయకుని సామీప్యము నకై రప్పింపరాదా!

రంజ:—సంగీతమునకు దూరశ్రవణమే మేలుగదా యని.

ప్రభు:—ఏమి యీపాడుచున్నది!...కంఠ మెంతశ్రావ్యముగ నున్నది. గానము మిక్కిలి మధురమై—హృదయాహ్లాదకరమై మనో క్లేశముల నెల్ల నపనయింప సమ్మృతవాహినియై రొప్పారుచుండును గదా! కలకాలము మన మీగానలహరిలోఁ దేలియాడుచు, ప్రేమ నౌకయందాసీనులమై యానందవనముల విహరించుచు......కాని, దేవీ! రాజుల కట్టియదృష్ట మెట్టుగద! మేదరవాఁడు, నిప్పులు చెరుగుచున్న మండువేసవిలో నేటియొడ్డున బెద్దగుట్టపైనిడను, దడక లల్లుచు నూడలఁగానుకొని యెంతసౌఖ్యముగ, నిర్విచారముగఁ బండు కొనుచుండెను! సంసారికిఁ దనసంసార మొకటియే కాని దేశమందలి సంసారముల బాధ్యతనెల్ల దనదిగా భావించి రాజు రాజ్యమేల వలయు—ఎంతభారము!

రంజ:—(స్వగతముగ) నాకును నీరాజ్యశ్రీయును భారముగనే తోఁచుచున్నది (ప్రకాశముగా) ఆర్యపుత్రా! మనమాభార మొకసారి వహింప నంకట్టినఫుడు, తుదివఱకు నిర్వహించియే తీరవలయును.

ప్రభా—అర్ధాంగీ! ఈనడుమ నీ వస్వస్థవై యుంటను— నాన విజయుఁడును జెంతలేకపోవుటయు,—నేను రెండు రెక్కలాడని

పక్షివలె పోలా, నిర్భయముగ నెగిరి పోయినది. ఇక్కడే నిన్నటిదినము మన యాత్రాస్థానము పై గర్జించినది, దానిని గాంచుచున్నాను. ఇదివరలో మన ప్రజల కెగసిన్యాసము నందుండి, యుద్ధ్యాదీపుడే స్వేచ్ఛా వాయువులు వీచుచుండినవి నేడు దొరకునట్టి రమ్యతరోన మొలిపించుచుండెను. ఇంతలో తిరిగి యుద్ధము—రక్తపాతము—జనక్షయము—సర్వనాశనము—క్షామము—కొట్లాటల ఘోరాకృతులు నిల్చి తాండవమాడుచున్నవి."

ఇట్లు చెప్పుచు ప్రభాకరుడు రంజని చేతులను తనచేతులను బట్టుకొని "ఆ దినము మిత్రయుగ మామగారితో—నీకండితో గత్తికలు పట్ట వాడి దినాశ్రమము సంభాషణమున గడిపితిమి. కానుకగా చేసి పంపిన యుత్తరము—సాధించియు పూర్వపు సంతోషము వీడి మన మొదలు ప్రజనప్పులవేయు నపియే కలుదిగానుంటిని. కాని యుద్ధము చేయుటకును దోచకున్నది."

రంజ:—సామంతులను రాజులు వెంట గొనిరమ్మని యాజ్ఞాపించలేదా?

ప్రభా:—వ్రాసితిని. కొందరింతకు ముందే వచ్చియుండిరి. తక్కినవారును వచ్చుచున్నట్లు వార్తలందినవి.

రంజ:—వానికి కూడ వార్తనంపలేదా?

ప్రభా:—విజయునకు నను తలచే వార్త పంపితిని. కాని యుద్ధమే నిశ్చయమా? వేయిమందినైన లేదా! అనవసరముగా లెక్కకు ప్రయోజనకారులు కావలెను యని తెలుపుచుంటిని.

రంజ:—సామంతరాజులయందు రణకౌతూహలము సన్నగిల్లినది కదా?

ప్రభా:—లేదు.

రంజ:—అయినచో యుద్ధమునకు వెనుదీయకుము.

ప్రభా:—తప్పులతో డపోదు—

రంజ:—దండెత్తి వచ్చిన నా గొప్ప తెల్లగుడారా! అట్టివానితో రాయబారములు నలుపంబూనిన నుంచును జంకితి నని తలపరా! అది క్షత్రవర్ణమునకుఁ గళంకమై యుండదా?

ప్రభా:—కలసి యోజింపఁగాఁ నాఁడు విజయసింహుఁ డింకను రాఁడాయె—

రంజ:—నా యిష్టము యుద్ధము. మన మింక సంసిద్ధులమై యుంటిమేని, కాలహరణము కొఱకు కొన్ని రాయబారముల నడుపవచ్చును. నే నొక జాబు—కానలెన్నన్న—వ్రాసి పంపెదను. మీరును దగు రాయబారులఁగూర్చి మన దేశ గౌరవమునకు భంగములేకుండ గొంత వాద ప్రతివాదములు నెఱుపవచ్చును.

ప్రభా:—దండము తుదికి కష్టకరపడు సాధనము. బంధుజనముతోడి విరోధమును శ్రేయోదాయకము గాదు. సామమునను వ్యవహరించి కార్యము సానుకూలము చేసికొనుట నేను శుభప్రదమని నా యంతరాత్మకు తట్టుచున్నది. కావున నవశ్యము తొలుత రాయబారము నడుపవలయును—నీ జాబు వ్రాయుము నవినయముంబుగ—సన్మానంబుగ ఆత్మగౌరవమునకు భంగము లేకుండఁగ కూఁతురు తండ్రికి యటులఁ వ్రాయ నగునో యటుల వ్రాయుము. నేను సచివుల, సామంతుల రావించి కర్తవ్యము నిర్ణయించెదనని చెప్పి వెడలిపోవుచు "అర్ధాంగము దోష శంకితమా? పాపభూయిష్టమా?... భ్రాంతి! వట్టిభ్రాంతి!" యనుకొనుచుండెను.

ప్రభాకరుఁ డరిగిన వెంటనే రంజని యిటు తిరిగి "జాబు నంపెదను. వర్తించిన యగాధములోనికి యగ్నికణము పంపెదను! నా తండ్రి చెవులఁ బ్రభాకరుని సాహసవాక్యములు చొరకుండఁ జేసెదను. రేపు పడనున్న పెనుగును నేఁడే తిరస్కరించెదను. విజయుఁ డీనాపనుగండు కొనఁజాలఁడు. కావున వీరధర్మము మఱచి, యుపకారోన్ముఖుఁడై తిరుగుచుండెనని పరాభవింపఁబడును—నన్నుఁ బరిభవించినవానికి నీ పరాభవము కలుగఁ జేసిన దోషమేమి! అని తలపోయుచుండెను.

రాధాకృష్ణ సంవాదముపాట పూర్తియైనది. చండభాస్కరుఁడు శాంతకిరణుఁడై పశ్చిమదిశను సౌమ్యవదనముతోఁ బొడగట్టుచుండెను. భూతలమున యమున రక్తవర్ణయై ప్రవహించుచున్నది. చల్లనిగాలి మెల్లగా వీవఁదొడఁగినది. లోకమంతయు నొక్కసారిగా నిట్టూర్పు విడిచి, సుఖంబు నొందుచుండెను.

౨౪

హిమవత్పర్వతప్రాంతమున యువకశిబిరంబులో నలకసుందరుఁడును నంతి యోగుఁడును కలసి మంత్రాంగము చేయుచుండిరి.

అలక :— ఈమాఱు నిశ్చయముగ దేశము వశమగునా!

అంతి :— తప్పక కాఁగలదు—ఏమందురా, యువజనాగరికతా విభవ మార్యావర్తము నీమాఱు పూర్ణముగ నాకర్షింపఁ గలిగినది. తదాదర్శమునకు సాదృశ్యముగ నేఁడు దేవగుప్తక యార్యావర్తమున నివసించుచు నార్యసతీమణులతో స్నేహమొనర్చుచు వారి కెల్ల నలక్ష్యముగ నేనాఁడుండెనో యానాఁడె యార్యజాతి పరవశమైనదని నానిశ్చయము—

అలక :— నిజము. ఇంతవఱకు మనము పంపిన ప్రతినిధులలోను బాలకులలో నెవరును వారిప్రేమకు మెప్పునకు ననుకరణమునకుఁ బాత్రులు కాఁజాలకపోయిరి. ఇప్పుడు మా తనూజ యాశాలతఁ దీర్చినది-ఈయుపకారము మనకుఁ బ్రభాకరుఁడు చేసెనందువా! దైవము సమకూర్చెనందువా?

అంతి :— కమలాకాంతుఁడు గంజనిని బడయఁగోరి ప్రభాకరుని జంప యత్నించి, వారల కిరువురకు నతివేగముగ వివాహము సమకూర్చెను.

అలక :— వానినిమాత్రము బ్రదుకనీయరాదు. ఆచండాలునితలఁ బల్లెమునకు గ్రుచ్చి నాముంగలఁ బెట్టవలయు. మనకేమని కబురు

చేసెను ? మా గౌరవాగౌరవముల నెఱింగినవాఁడుండెనా యనగా—వాని లేకుండఁ జేసిననేగాని నా హృదయమునకు శాంతి కలుగదు.

అంతి :—నేటికి వారి విజయసింహుఁ డెందుండెనో తెలియనే లేదఁట—మన మిప్పుడే పోయి ముట్టడించిన నొకవేళ కమలుఁడే నాయకత్వము వహించునేమో! వాని ప్రతిష్ఠ మన మెఱుఁగనిది కాదు. కావున జయము ధ్రువము. జాగుచేసిన విజయసింహునకు వార్త తెలిసి, వచ్చి చేరికొనఁగలఁడు. అప్పుడు జయము కష్టసాధ్యమగునేమో యని తలఁచెదను.

అలక :—నీవు చెప్పినదానియందు సత్యము లేక పోలేదు. కాని నాకు ప్రభాకరునిగూర్చి తలఁచినప్పుడెల్ల నొకవిధమగు గౌరవము కలుగుచుండును. మిత్రత్వంబునఁ గాని శత్రుత్వంబునఁ గాని వాని యౌదార్యము యెదుటివానిని గూడ నౌదార్యము వహింప బలవంత పెట్టును. దొంగవలె నట్టి మహావీరుని దేశములోఁ జొరఁబడుట మాకును గౌరవము కాఁజాలదు. కావున నుచితరీతిని మా రాక నెఱింగించిన పిదప బాహాటముగ దాడి వెడలుట పౌరుషము. అది యుభయులకు సర్వగౌరవము—మఱియొక విశేషము. మా రంజనికి మాతో నిజముగ యుద్ధము సేయుట కిష్టముండ నేరదు. ఆమె మూలమునఁ బ్రియుని హృదయముకూడ మాఱి యెట్లో యొక విధముగ మనతో సంధిచేసికొనుటకే యాతఁ డిచ్చగించవచ్చును. కావున ముందుగ గయ్యమునఁ గాలుదువ్వుచు దొంగపోటుగఁ బోయి పడనేల ?

అంతి :—అటులనే చేయవచ్చును. కాలహరణము శత్రువునకే గాక మనకును గొంత ప్రయోజనమున్నది. గుప్తమార్గముల నింకను గొంతపని చేయవచ్చును. సామంతులగూడ నూపి చూడవచ్చును.

ఇట్లనుచుండఁగనే ద్వారపాలకుఁ డొకఁడు ప్రవేశించి "దేవా! ఆర్యుఁ డొకఁడు రంజనీ దేవిగారికడనుండి వచ్చితినని చెప్పుచున్నాఁడు. ఏమి సెలవు ?"

అలక :—తక్షణమే ప్రవేశపెట్టు.

ద్వారపాలకుఁడు :—చిత్తము అని వెడలిపోయెను.

అలక :— సూక్ష్మతివా !— మాటలోనే సంధిరాయబారము వచ్చుచుండుటకు ముందుగ మన యభిప్రాయ మెట్టిదో కనుగొనఁగోరి రహస్యముగ వీనిని మనకడ కంపి యుండవచ్చును—కాని మనము దాఁచుకొన్నమాటలలో నున్నటుల వారికిని దెలిసినది కాఁబోలు.

అంతి :— తెలిసినటులనే తోఁచుచున్నది. కాని యెటుల తెలిసినదో తోఁచకున్నది.

అంతలో రాయబారి ద్వారపాలకుఁడు దారిచూపుచుండగ రాజసభాంతరమునఁ బ్రవేశించెను. ద్వారపాలకుఁడు రాయబారి కన్నుల గంతలువిప్పి, అలకసుందరసార్వభౌముని జూపించి తాను వెడలిపోయెను. రాయబారి యవనసార్వభౌమునకును, సేనానికిని, యుచితరీతి ప్రణామము లర్పించి, తనకుఁ జూపఁబడిన యాసనమునందుఁ గూర్చుండెను. ఇంతలో సచివసామంతాదులు ప్రవేశించి, సార్వభౌమునకు వంగి నమస్కృతులు సలిపి, తమతమ యర్హాసనముల నలంకరించుచు వచ్చిన రాయబారివంక రెప్పవేయకఁ జూచుచుండిరి.

అలక :—ఈరాయబారి యార్యావర్త సామ్రాజ్ఞి కడనుండి యేమిసందేశముఁ గొనివచ్చెనట! మనమెల్ల సావకాశముగ విని దాని సారాంశము గ్రహింప నగును.

అందఱును దదంగీకారము వినయపూర్వకముగ సూచించిరి.

అంతి :—రాయబారీ! సార్వభౌములు ప్రియతనయవాక్యముల శీఘ్రముగ వినఁగోరుచుండిరి. వారి కట్టి ప్రసన్నత కలుగుట స్పష్టము. కావున నీ సందేశమును బొందికగ నామూలాగ్రముగఁ గాలయాపన చేయక వినిపింపవలయు.

రాయ :—(స్వగతము) కటకటా! ఇట్టిచోట నే స్త్రీవచనములను నుడువ నాజ్ఞాపింపఁబడనుగదా! (ప్రకాశముగ) దేవర

ఈమారీరస్నము, మహారాణి నన్ను రావించి, "రాయబారీ, నీవు మాతండ్రిగారికడ కరిగి,—అనగా నీవు యవన దేశమునకుఁ బోనక్కఱలేక—వారే చల్లచల్లగా, నీవంక యావంక పెట్టి, మన సరిహద్దులలో హిమవత్పర్వత ప్రాంతమున వాయవ్యమునం దేమూలనో, పొంచి యుందురు—కలయఁ జూడుము."

సామం:—అరే! ఏమిరా కావరము!

రాయ:—దేవా! క్షమింపవలయు—నే పాఠమును నప్పగించుచుంటిని. అర్థము నాకుఁ దెలియదు.

ఆంతి:—కానిమ్ము. నీవు సేవకుఁడవు—నిను జెప్పుమనిన మాటలు చెప్పుమనినటులనే చెప్పుము—అప్రయోజకుఁడగు శత్రువు నిందావాక్యములమనని పగదీర్చుకొనుచుండును గాన, వాని కానంతుష్టికైన లేకుండఁ జేయనేల?

రాయ:—మీరుచెప్పినమాటయే యెల్లడల యథార్థము.

అలక:—వాగ్వాదములతో నేమిపని? మాతనయ నీచే నేమని కబురు పంపినది?

రాయ:—మాతండ్రిగారికడ కరిగి నాపేరు చెప్పి నమస్కరింపుము నేను.

అలక:—పిదప.

రాయ:—"నన్నేమని యాశీర్వదించునో కనుగొను" మనెను. అందఱును సార్వభౌముని మోముపైఁ జూడ్కుల నిల్పిరి.

అలక:—"చిరంజీవిని" యని యాశీర్వదించితి నని చెప్పుము.

రాయ:—అటులయినచో నాశక్తి నిండుటకు నార్తావర్తమాన సస్యసమృద్ధి కలుగును గావున బెంగ లేదని చెప్పుమనియె.

వని:—"దీర్ఘసుమంగలీ భవ" యని దీవించిన?

రాయ:—"నాప్రాణనాథుఁడు ప్రాణములతో నుండగ స్వదేశము నాక్రాంతము కానీయఁడు కావున వచ్చినదారిని వేగమె మరలి పొమ్మని నుడువుము." అని యాజ్ఞాపించెను.

అంతి:—ఏమి! యీనడిపు!

వచి:—ఏమి! యీచాతుర్యము!

అలక:—తరువాత? మాకేమియుఁ గమ్మవ్రాసి పంపలేదా? రక్తవర్ణాక్షరములతో జ్వాలాగ్నివలెఁ బ్రజ్వరిల్లుచుండిన లేఖ నొక దానిని గూర్చి వ్రాసియుండిరి. కాని పిదప యించుక యాలోచించి, "పలుకు—ఉత్తరమును వారు చించివేయుదురు.—నీవు నోటిమాటగనే యీసందేశమును గొనిపోయి సరళముగ వినిపించిరమ్ము. నీకు శుభ మగుఁగాక." అని నన్ను హెచ్చరించి పంపి యుండిరి.

అంతి:—ఏదీ! ఆ సందేశమును సరళముగ వినిపింపుము. సార్వభౌములు పేరోలగమున నాలకింపఁగలరు.

రాజు:—"ప్రియజనకా! నీకీచోరవృత్తి నభ్యసింప మన సెట్లొప్పెను? దొంగవలె వచ్చితివి కాని పిల్లివలె సద్దుచేయక నడుగుపై నడుగిడుచు బోయినను జేయుకాదాయె. నీయలుకు డప్పుడే యీరాజ్య వస్త్రము నంతేమేలొత్తిన—బయటపడి కదనరంగమున చచ్చుటకు నొడిచి, యింకను వారిలోనొకని వీరిలోనొకని, రాయబారమని, మాటొక టని, యెటోవంక బెట్టుకొని నాడుచానివలె—కాదు. స్త్రీకి సాహస మాసక్తి— దక్కువగ మూలదూరి నక్కి దాగి కూర్చుండ వచ్చినవాఁడవు గానే వచ్చితివి. కావున అల్లుని యొక మాట నంగీకరించి, వానిరాజ్యము విడిచి మఱి పొమ్మని నా ప్రార్థన— నీరాక నూహించియే నూతనరథము, వీరరథము—ఆర్యావర్తనము నీ పిల్లలకు చవిచూడని నూతనపాకము—సిద్ధము చేయించి యుండిరి. కాలయాపన మేల?—వేగ తిరిగి రమ్ము. తా నెట్టివాఁడైనను నెదుటి వారి గౌరవప్రపత్తులనైన నెఱిఁగి తదనుగుణ్యముగ మసలుకొనఁ బ్రయత్నింపవలయు, కావున నికనైనను వక్రగతుల విడిచి, పౌరుషము గలదేని సర్దారులను సైనికులను మంచులో నిలువబెట్టి వేధింపక వేగము యింటికి మరలుము అని వచింప నీసేవకుని నాజ్ఞాపించెను.

అంతి :—ప్రభూ! యేమియాజ్ఞ! ఎట్టికాగులఱవుమన్నను బోగాదనక విచక్షణలేక తగుదునని వచ్చిన వీని నేమి చేయవలయును.

సర్దా :—వీనినే మొదటిబానిసగా మనమేల గ్రహింపరాదు.

అలక :—పంటయింటి కుండే లేందేందు పోగలదు? యిప్పుడు విడిచిపుచ్చినను? కావున రాయబారీ! తిరిగి మనము ఆర్యావర్తము ననే యచిరకాలమునఁ గలసికొనఁగలము. ఇప్పటికి నీవు స్వేచ్ఛగఁ బోయి మీమహారాజ్ఞితో నలకసుందరిసార్వభౌముని వచనములుగా నిట్లు చెప్పుము. "ప్రియుకనయా! నేటికి నీవు నాఖ్యాతిక నైనందులకు, మనయిరువురి జన్మములు సార్థకమైనవి. పౌరుషమునే గనబఱచెద నీహితము ననుసరించెద. యవనుఁ డార్యులగౌరవప్రపత్తులఁ దెలిసికొనఁ జాలకపోయెనన్నమాట రానీయను. నీప్రియునకు ధైర్యముచెప్పి సిద్ధముగ నుండుమనుము. వేఱుమాటలిక ననవసరము" అని

రాయ :—మహాప్రసాదము.

అంతి :—రాయబారీ! మీ సార్థకనామధేయుఁ డగువిజయ సింహునితో, యవనవీరుఁ డగుయాంటిగోనసు యనువాఁడొకఁడు కల డఁట! వానినెవ్వరైన జూచితిరా? లేసిచో వాఁడు తమతో గత్తి కలువ నుత్సహించుచుండెనని చెప్పుము.

అలక :—నీవిఁక స్వేచ్ఛగ . నిరపాయముగ వచ్చినదారిని బోవచ్చును. రాయబారి కృతజ్ఞతానూచకముగ నమస్కరించెను. సిపాయిలు వచ్చి రాయబారికన్నులకు గంతలుగట్టి వెలుపలికి దీసి కొనిపోయిరి.

అలక :—వీఁడు మిక్కిలి గడుసు. మాట తేలఁడు. అనుభవశాలి వలెఁ దోఁచును.

అంతి :—నిజము. విజయసింహునిగూర్చి ప్రసంగించినపు డూర నుండెననక, లేఁడనక మిన్నకుండెను.

సచి :—అది వాని సత్యవాఙ్నియమమును గాపాడును గాఁబోలు! పిదప కర్తవ్యాంశమునుగూర్చి విశేషము చర్చ యవన

రము లేకుండగనే వెంటనే రణభేరి మ్రోగించి యాత్రావర్తనముకై పడమటకు నిశ్చయింపఁబడెను. తదనుగుణ్యముగ నాజ్ఞలు యవన స్కంధావారము నల్గడల పలురీతులఁ బ్రకటింపఁబడెను.

ఇంతలో ద్వారపాలకుఁడు ప్రవేశించి ప్రభాకరునియొద్దనుండి రాయబారము వచ్చెనని తెలిపెను.

అలక :—"ఆ ప్రభాకరుఁడు న్యాయముగ నాసన్నిధికి వచ్చిన నేమో యాలోచించెదను-గాని వానిరాయబారముల కై కొనుట కీ సమయమున నాకుఁ దీరికలేదు. యుద్ధరంగముననేగాని మేమార్యు నకు దర్శన మీయఁజాలమని చెప్పుము" అని యంతియోకుని కాజ్ఞాపించెను. అంతియోకుఁడు తదనుగుణముగ వార్త నంపుచు, యుద్ధసమయముగావున రాయబారుల నికెవ్వరిని విడువరాదని శాసించెను. ద్వారపాలకుఁడు వెడలి యావార్తను మఱింత తీవ్రముగ నెఱింగింప విఫలమనోరథులగు రాయబారులు తోడనే బందీకృతులైరి.

ముంచెత్తి పైకొనువచ్చు తుపానువలె యవనసైన్యము ప్రచండ వేగమున హిమవత్పర్వతమార్గములనుండి పాంచాలముమీఁదుగ వచ్చుచుండెను.

౨౫

విశ్వాసపాత్రుఁడును రాజభక్తుఁడు నగు సుమంతుఁడు ప్రభువిచ్చిన యుత్తరము నిజయజమానుని కందజేయుటకై యశ్వారూఢుఁడై వన మధ్యమునుండి మిక్కిలి వేగముగఁ బోవుచుండెను. అశ్వసాదారుం డొకఁడు వాని వెన్నంటియే వచ్చుచుండెను. కొంతకాలమువఱకు సుమంతునకు వానిజాడయే తెలియలేదు. కాని యొకసారి వెనుకకు దిరిగి చూచి "అయ్యా! మీ రెవరు?" యని యడిగెను.

యవ :—"మనుష్యుఁడను." అని చెప్పుచు సుమంతుని కుడి వైపునకుఁ దగ్గఱఁ జేరెను. ఇరువురి గుఱ్ఱములను నొండొంటి స్నేహ మంగీకరించినటుల జోడుగఁ గలసి వేగముగఁ బోవుచుండెను.

సుమం:—అదియేనా నీకు సమాధానము!

యువ:—మీకు మిత్రుఁడను.

సుమం:—మీ పేరు?—నన మీరెఱుఁగరు. కలిసి పోరాదా!

గుఱ్ఱములు చిఱుతకోఁకఁ గొట్టుచుండెను. పక్షివలె భూమి సంటి కాలు మీఁదికి లేచిపోవుచుండెను.

యువ:—(తనగుఱ్ఱమునుగూడ నాపి సుమంతుని జూచుచు) అంతవేగముగ స్వారిపోవువానికి స్థలమేదియో జలమేదియో తెలిసిన, మిత్రుఁడెవరో శత్రుఁడెవరో తెలియఁగలదు. కాని వాని కారెండును కూడఁ దెలియవు. ఒక్కమాఱాగి నెమ్మదిగ మాటలాడుకొనుచుఁ గలిసి పోరాదా! ఈయడవిదారులు మిక్కిలి యపాయకరముగ నుండును. అందును శత్రుభయముగల యీదినములలో—

సుమం:—నాకు నావలకౌ మిక్కుడు? సాన్నిధ్యముని శాస్త్రమున నియమింపఁడనై యుంటిని. అపాయములు, మమ్ము, చక్రవర్తిసేవకులను జేరనేరవు.

సుమంతుని యశ్వవేగము మందగించుచున్నది. అది గుర్తింపకయే

సుమం:—కాని మీసంగతి యేమియుఁ దెలుపరైరి. ఇక్కెందు బోవుచుండిరి.

యువ:—మనమిరువుర మొకచోటికే పోవుచుంటిమి.

సుమంతుఁడు కటాలునఁ దనగుఱ్ఱమును నిలిపి యువకుని బరీక్షించి చూచుచు, "అయ్యా! మీరెవ్వరో నాకు బోధపడుటలేదు. నేను మఱచి యుండవచ్చును. క్షమింపుడు. కాని మీరెవ్వరో, యెందుండి యెందుపోవుచున్నారో ముందు సెలవీయవలయును."

యువ:—(నవ్వుచు) లేచిచో—

సుమం:—నావెంట రాఁజనదు.

యువ:—(నవ్వుచు) వచ్చిన—

సుమంతుఁడు రానీయుమని యొకనుండి కత్తిఁ దూసెను.

యవ:—ఆర్యా ! నేను యవనుఁడను—గూఢచారిని—మీరాగుట్టు తెలిసియు మీవెన్నంటి వచ్చుచున్నానని చెప్పినఁగాని మీ యనుమాన పూరితంబగు మనమునకు శాంతికలుగనేరదు. అప్పటికిగాని సిస్సంశ యముగ నాకంఠము ద్రుంపఁజాలరు. నాతోడి యార్యునకు నన్నంతలోఁ జంపవలెనని తోఁచినప్పుడు నేను వానికి వేఱుచెప్పి కాదననేల? మన యార్యధర్మమంతియు నింతకు వచ్చినది. మనుజుఁ డెదుటివానిగూడఁ దనుబోలువానిగనే చూచుకొనుచుండునఁట! కాదననేల? మిత్రమా! నీరాచకార్యమునకు నన్ను వధించుట యవనరమేని వెంటనే యావనిఁ జేసి రాజకార్యమును జక్కబెట్టుము. కాలయాపనమేల? ఎట్లైనను మనప్రభువునకిష్టకాలము దాఁటవలయుననియే గద మనమందఱము శ్రమపడుచున్నది?

సుమంతుఁ డావాక్యములు విని మిక్కిలి చిన్నబుచ్చుకొని యేమి చేయుటకును దోఁచక నోటనుండి తీసినకత్తి చేతియందు వ్రేలాడు చుండ గుఱ్ఱమును ముందునకు నడిపించి పయనము సాగించుచుండెను. యవనగూఢచారియుఁ దొలివిజయమునకు లోలోన మిక్కిలి సంతసించుచు సుమంతునిఁ జేరవచ్చి "నామీఁదకోపమా" యని యడిగెను.

సుమం:—కోపమున కవసర మేమున్నది?

యవ:—నాపేరు, నివాసము, గమ్యస్థానముఁ జెప్పనైతిని. మాయది నేపాళము. విజయసింహుఁడు మాపెదనాన్నగారి మనుమఁడు-కూఁతురుకొడుకు. నేను వానిజాడ నరయుటకే బయలుదేఱితిని. కావలసినవాఁడు, పైకివచ్చి పేరుతెచ్చుకొనిన వానిపేరు చెప్పుకొనుటచే మాబోంట్లకుఁ బ్రదుకుఁ దెరువు కలుగుచుండును. నన్ను హరిశ్చంద్రుఁ డందురు. ఇపుడేమున్నది? అంతయుఁ జెడిపోయినది. మావంశ మంతయు సలనాటి యవనయుద్ధములలోనే నశించి కొంత చెల్లాచెదరై చిక్కాచిక్కలై కొంతపేరు లేకుండ పోయినది. తిరిగి నేఁటికి మావంశములో

వీడ్కొఁడు బయలుదేఱి పేరుప్రతిష్ఠలు నలువుచుండెను. మాటలాడ రేమి? ఇంకను గోపమేనా?

సుమం:—లేదు. కాని మీరు మిత్రులంటిరె. అదెట్లు?

యువ:—స్నేహము సప్తపదాధీనము కాదా? మీతో నెంత దవ్వులనుండి వచ్చుచుంటినో మీ రెఱుఁగరు. నేను హస్తినాపురము వచ్చి, సార్వభౌముని దర్శనము చేసికొని “మహారాజా! ఏమి వానిగతి? వానిజాడఁ దెలియక మిక్కిలి కుందుచుంటి” మని మొఱ్ఱ పెట్టుకొంటిని. అప్పు డామహారాజు కనికరించి “నిజమే! మీకే కాదు. మాకును వానినిగూర్చి వ్యాకులత కలుగుచున్నది! ఒక్కక్షణము క్రిందటనే వానియొద్దకు సుమంతుఁడను వానిని బంపియుంటిని. పొమ్ము. వానిని గలిసికొనిన మీ రిరువురును మావిజయుని సందర్శింపఁగల” రని సెలవిచ్చి పంపెను. అప్పటినుండియు మీవెన్వెంటనే వచ్చుచుంటిని. కాని కార్యాసక్తులైన మీరు నన్ను గుర్తింపకుండిరి.

సుమం:— సఖా! హరిశ్చంద్రా! మానవబుద్ధి యెంతటి భ్రమలం జిక్కునో చూచితివిగద. అజ్ఞానంబున నిన్ను నే వేఱుగాఁ దలఁచితిని—ఆసంగతి యెల్ల నీవు తలఁపున నిలుపరాదని నాప్రార్థన. అప్పుడుకదా, నీవన్న మిత్రశబ్దము సార్థకమగును?

యువ:—విజయసింహుఁ డిపు డెందున్నవాఁడు?

సుమం:—ప్రతాపసింహుని వనదుర్గమందుండును.

యువ:—ఇక్కడికి నెంతదూరము?

సుమం—చాలదూర మున్నది. నాకును సరిగఁ దెలియదు.

యువ— అయిన మన మొక్కింత యాఁగి విశ్రాంతి తీసికొని పోదము.

సుమం:—అయ్యో! నేఁడమవసనిశి, వెన్నెలయైన నుండదు. ఈగ్రుడ్డివెలుగైన నుండఁగనే నాలుగుడాములమీఁద జేరుకొనవలయును.

యువ:— మీరెట్లనే చెప్పుదురు. మీగుఱ్ఱమునకును, నా గుఱ్ఱమునకును, మీకును నాకును గలవ్యత్యాసము జూడరైరి. నాయొడలు స్వారిచే నడలి కీలుకీలునకును నలుపు లెత్తుచున్నది. గుఱ్ఱము పదిబారల కొకమాఱు ముంగాళ్ళపై బోకరించుచున్నది. (గుఱ్ఱమునాపి) ఇక నొక్కయడుగైనను ముందుబడదు. రాత్రి చీకటి యుండునచో వేకువనె లేచి క్షణములో నట యెగిరి ప్రాలుదము. దాహము మిక్కుట మగుచున్నది.

సుమం:— అంతే కాలమాటుల వ్యర్థపుచ్చగలము! రాజకార్య మత్యవసరమైనది. ఒకరాత్రియు వాసికి వాయువేగమున బోవు యుండదేయువలసియున్నది. మనోవేగమునం బోవలసినది పిత్రైన—

యువ:— మీరు మునుదరిగిన నాకీకాలుడువిలోం ద్రోవ తెలియక కటుబడియుండవలెను. ఏమిచేయుదము? మీవెంట నరిగిన మీరు వాసికడం జెప్పునుండి వచ్చుచుంటిసరకదా! నన్నిట్లపడు దిగవిడచి పోదురా?

సుమం:— (స్వగతము) ఇప్పుడేమిచేయుదును? విజయసింహుని కాపులో నోరకు — చక్రవర్తిసంపున నావెంట వచ్చుచుండి — సిని దిగవిడచుటెట్లు? అర్ధరాత్రమున వాడు మాత్రము బయలుదేరునా? (ప్రకాశముగ) లేదు. మన మిరువురము కలసియే పోదము. కార్యావసరముబట్టి తటపటాయించుచుంటిని నా దేహము కొంచ విశ్రాంతి గోరుచున్నది.

ఇరువురును గుఱ్ఱములుడిగి యొకవృక్షతలము జేరి దుస్తులను తీసి కెట్టికొమ్మలకు వ్రేలాడగట్టి యమావాస్యచీకటిలో వనమధ్యమున చెట్టుక్రింద చట్టాలపై కూర్చుని మాటలాడుకొనుచుండిరి. గుఱ్ఱములు గాచేయిష్టపడు సకిలించుచు, కసవు మేయుచుండెను. చీకటి మిక్కుట కద్దురాదుకదా! అనంతకోటి నక్షత్రములు నీలాకాశమున రంగురంగుల సాగరమున బుద్బుదములవలె, నిర్మలముగ ప్రకాశించుచుండెను. పర్ణాచ్ఛాదితం

బసు వృక్షశాలంబున నక్షత్రకాంతి యేమియుఁ బ్రసరించుటలేదు. కాని మిణుగురుపుర్వుల రెక్కలకాంతి స్థలవైశాల్యమును మాత్రము సూచీమాత్రముగఁ బ్రకాశింపఁజేయుచుండెను. చుట్టును గీమరాల నిస్వన సువహ్యాముగను నొక్కొకపుడు భయజనితంబుగను, వినవచ్చుచుండెను. అప్పుడప్పుడు దవ్వులనుండి యేదియో యొక క్రూరవన్య మృగ మాక్రందించుచున్నటులఁ దోచుచున్నది. హరిశ్చంద్రుఁడు గవాక్షములో గొందఱ నేమేమిలాభములఁజూపి యువనపక్షపాతులుగ సమాన్పుచుండిరో, యొకని శుద్ధవస్త్రచ్ఛాదననిరో, మఱియొకని కట్టి దివ్యసౌందర్య ప్రదర్శనము గావించి వర్ణ్మోహితుని గావించిరో, మఱి యొకనికి యువనసామ్రాజ్యము స్థాపింపఁబడిన తరువాత నెట్టి యున్నత పదవి నిత్తుమను వాగ్దానముచేసిరో చెప్పుచుండెను. ఆర్యులు కొందఱులు యువనుని వశమైపోయినందులకుఁ దలఁచి నిందించుచుండెను. కాని యొక్కొక్కమాఱు "మానవుఁ డెంత చెప్పినను మానవుఁడే కాని దివ్యుఁడు కాఁడుగద!" అని వారలపై సానుభూతి కనబరచుచుండెను. సుమంత్రుఁడు "కటకటా యెట్టి దుర్దినములు వచ్చినవి. దేశమాత దురదృష్టము! ప్రభాకర సార్వభౌమా! నీవిప్పుడే సహస్రాక్షువులతో కులుకుచుఁగల్గి నీ సామ్రాజ్యమును జూచుకొనవలయు, లేనిచో దీనికి యార్యావర్తమునకు దాస్యశృంఖలములు గలుగనున్నవి. ధ్రువము! హరిశ్చంద్రా! నీకంఠస్వరమునం దాలోహశృంఖలముల వినాదము వినవచ్చుచున్నది!" అని విచారించుచుండెను. తన్మూలమున యువనచారుఁడు తనబోధనలు నిష్ఫలములని తెలిసికొనుచుండెను.

ఇంతలోఁ బాప మాహరిశ్చంద్రున కదేమి పాపమో కాని, పాము కాటువచ్చి కాలిబొటనవ్రేలిపైఁ గాటువేసినదఁట! ఏమిబాధ! గిజగిజ తన్నుకొనుచుండెను. నోట నురగలు గార్చుచుండెను. సుమంత్రుని కాబాధ మూఢత్వమును గాంచుచుండెను. మిత్రుఁడు బాధచే రోదనము చేయుచుండఁగా తపసు విలువెల్ల వీరగుచుండెను. రోదనకు లేచి తన

పసిడి యంగీవస్త్రము వాని పాదమునకుఁ గట్టిగ చుట్టుచుండెను. హరిశ్చంద్రుని కాలిబాధ తగ్గుటలేదు. వానికి నిలువెల్ల విషమెక్కు-చున్నది. ఇఁక గార్యము లేదని నిశ్చయించి సుమంతుఁడు తనఖడ్గము తీసి "మిత్రమా, ఈపాదము నఱుకుదను నఱకనిమ్ము. ప్రాణములు నిలుచును, పాదము పోయిననేమి? ఒండుపాయము లేదు."

యువ:—కాదు—కాదు—తల నఱుకుము. అది సుఖము. అయ్యో! దాహము—దాహము. లేనిచో నఱుకు తల! నఱుకు! యమయాతన—దాహము.

సుమం:—కాదు నఱకనిమ్ము.

యువ:—హా! హా! ఎక్కినది పైకి గజ్జలు దాటినది. అయ్యో దాహము—దాహము—ప్రాణములు పోవుచున్నది.

సుమం:—"కటకటా! ఈయడవిలో మరణము వ్రాసెనో! అవసానమున దిక్కులేని పక్షివలె రాలిపోకుండ నన్ను వానికిఁ దోడు చూపెఁ గాబోలు దైవము! జలమెందున్నది? ఎటు తెత్తును? ఎందైన నున్న పోయి యీవస్త్రముఁ దడిపి తెచ్చి వీనికంఠమున పిండుదును." అని యనుకొనుచు "ప్రియమిత్రమా! జలము తెచ్చుటకు బోవు చుంటిని. క్షణములో వత్తు నని" చెప్పి చిమ్మచీఁకటిలోన తడవు కొనుచు బోవుచుండెను. ఎండుటాకుల మర్మరధ్వనులు వాఁడేదిక్కుగ బోవుచున్నదియు, నెంతదూరమందున్నది స్పష్టముగాఁ జెప్పుచుండెను. ఎండుటాకుల చప్పుడు వినఁబడుట మానినంతనే హరిశ్చంద్రుని బాధయుఁ దగ్గినది. అతఁడు లేచి నిలువఁబడి సుమంతుని యంగీజేబులోనున్న యుత్తరముఁదీసి, తనయంగీలోని యుత్తరము నాస్థానమునుంచి తన గుఱ్ఱముకాలుఁ బొడిచి, గాయపఱచి, తాను తిరిగి బాధనభినయించు చుండెను. ఇంతలో సుమంతుఁడు వచ్చి, తడిబట్ట హరిశ్చంద్రుని పెద వులపైఁ బిండ నాజలమును గ్రమక్రమముగఁ జప్పరించి, యొకగుటుక వేసి, యాఁగి తిరిగి రెండుమూఁడు గుటుకలు వేసి తెప్పరిల్లినట్లుఁ

దటాలున లేచి కూర్చుండి "సుమంతా! కాదు హనుమంతా! నంజీ విని దెచ్చితివా? ఎక్కడ దొరికినది. యేది, యేది!" యని సుమంతుని చేతనున్న బట్టలాగి పుచ్చుకొని వేయివిధములఁ దయాసం దాద్భుతాదిరసముల నభినయించెను.

సుమం:—మనమదృష్టవంతులము! ఈ చెంతనే ముండ్లడొంకల నడుమనుండి యొకసన్నని యేఱు పాఱుచున్నటుల వినరా, నటుపోయి యానీటిని దెచ్చితిని. ఇందేమి మహిమయున్నదో తెలియరాదు.

యువ:—ఆపుణ్యభూములయందలి యోషధుల మహత్తు!

ఇంతలోఁ దూర్పుదిక్కున నరుణోదయ మగుచుండెను. మిత్రులిరువురు పయనోన్ముఖులగుచుండిరి. "ఈజలమునుగొంత మావిజయునికిం గొనిపోయిన వాఁడు తిరిగి చూచుచుండగ వజ్రకాయుఁడగును." అని చెప్పుచుఁ దనగుఱ్ఱముపై జీనుఁ గళ్ళెము నవరించుచుండెను. సుమంతుఁడు గుఱ్ఱమునెక్కెను. హరిశ్చంద్రుఁడును గుఱ్ఱమునెక్కఁబోయి "యీాడిగలపడుచున్న దేమి!" యని తనగుఱ్ఱమును దిరిగి పరీక్షించి "అయ్యో ముందరివైపు నడుముకాలు గాయమైనది."

సుమం:—హా! దైవమా!

యువ:—సఖా! నీవు విచారింపవలదు. ఏమి చేయుదును. ప్రతాపసింహుని దుర్గము మూఁడుక్రోశములదూరము—అని చెప్పితివిగదా. దిశ, యీప్రాగ్దిశయేనా? ఇఁక నీవాగఁజనదు. నిన్నాగమనుట రాజద్రోహము—దేశద్రోహము. నేనే యీ సూర్యుఁ డస్తమించులోపున నెటులనో మెల్లగవచ్చి చేరుకొందును. నీ వరుగుము అని సుమంతుని నెంతయో హెచ్చరించి పంపెను. సుమంతుఁడును స్నేహితుని విడిచి పోనిష్టము లేకపోయినది. నిదివఱకే చాల కాలహరణమైనదిగదా యని హరిశ్చంద్రునకుఁ ద్రోవ పలుసారులు, చెప్పి తూర్పు దిక్కుగా దవుడుదీసెను.

సూర్యబింబము కూర్చుండెనను, నెఱసిబఁటివలెఁ బ్రకాశించు చుండెను. యువనగూఢచారి నపలీకృతమనోరథుండై గృజ్ఞసూను ఱశ్వినుఁడికగా మరలించి దారిపై నధివసించి యిల్లుగఁ బోవఁబోగెను. శకుంతవంతానములు నిష్కళంకవృత్తదయామూలతోఁ బ్రేమాపూర్ణాకృతి రవములతో వాటి యువనస్సునకు గానము చేయుచుండెను.

౨౬

మేడపై నగదిలోఁ బద్మిని యలంకరించుకొనుచున్నది. పద్మముననకు వై మెఱుఁగులఁ జెట్టుచున్నటులున్నది. తెల్లనిపట్టుచీర కట్టి తెల్లని రవిక దొడఁగి నిలువుటద్దముకడ నిలిచెను. పిదప నిది "తెలుపు వానికి నచ్చదు." యని తోడనె మెఱుపురంగుచీర కట్టి నీలాలరవికఁ దొడఁగి బొడ్డుమల్లెసరము దాల్చి, సన్నజాజి సిగకుఁ జుట్టి, వరహాలు చెవులఁబెట్టి, చెంగలువలు చేతఁబట్టి పూలరాణివలెఁ గనుపించుచుండెను. 'తనయందమెచందమో' యని నిలువుటద్దముఁ జేరి యడుగు ముందు పానము చేయుచు "నిజముగ వనవాసినవలె నుంటిని. అతఁడు నాగరకుఁడు." అని మోమున నించుక దిగులుపాటు పొడసూపును. దిగులుపడనేల? శకుంతలను దుష్యంతుఁడు గారవింపఁడా? అహంభావము లేనికన్యకాభావ మెటుల కలుగును? రత్నఖచితకంకణముల హస్తపద్మములఁ దొడగును. పచ్చలపతకము కంబుకంఠమునఁ దాల్చును. వజ్రముల మెఱయు నొడ్డాణ మానన్నని నడుమున బిగించును. నవరత్నములకూర్పు గలిగినవత్రంబు కుటిలాలకములమధ్య నుదుటిపైఁ దాల్చును. సుగంధద్రవ్యములఁ దొడ, దాంబూలము సేవించు. తద్రక్తిమ నానుదరి కెంపెదవులకును, దాడిమీబీజములఁ బోలు పలువరసకును నప్రయత్నముగాఁ బూయును. నిలువటద్దము నీమాటలు తగియుందునాయని యడుగఁబోవు "నన్ను వరించెనా నిదియె నాపెండ్లిముస్తాబు——లేనిచో వసంత మవసానంబున విరివిగఁ

దాల్చి యుండెను. చూడ్కి మనోజ్ఞముగానుండెను." అని నిశ్చయించు కొనుచుండెను. సాత్త్విక సౌందర్యాలంకృత రాజనందనియగు సుమతి బాల్యమందును—శీల శోభలయందును—సార్వభౌమత్వమునకు తగుచుండెను. కోమలాంగియగు నాయిక హృదయము దోచుకొని చిత్తాకర్షణీయ చూడయుంటినని. పిదప యామినీ విజయుని సమా వానలాభముకై శ్రీకి వారికన్ను నుండి శ్రీపురుషసామ్రాజ్య యాగకోరిక, యాశ, కృష్ణ. సాక్ష్యము యైన రహస్యముగా బ్రతిరించి యాట విజయానందముగా వాంఛన చేసి, తద్వారా హృదయని, దగులుకొలుపుచుండెను. తనకు సుగ్రీవ గనే భావ్యరూప సౌందర్యంబులనూర్చు బ్రకటించుచుండెను. కాని యీ రెండురూపములందు నేదియెక్కువ మనోహరమో యెవరు నిర్ణయింపగలరు! వికసించిన పద్మములతో శుభ్రనీలాకాశమునకింద నచ్చనైన ప్రశాంతమైన సరోవరము మనోహరమా! ఉత్తుంగ తరంగములపై నాడుచున్న చంద్రకాంతులతోను, వాయువశంబున మ్రోగుచున్న కెరటములతోనున్న కొలను రమణీయమా! అది నామనుకు పాఠకమహాశయులే యెఱుంగవలయు * * * *

మేఘస్తనితములో బ్రతాపసింహుడును జంద్రసేనుడును మాటలాడుచుండిరి.

చంద్ర:—ఇప్పుడే విజయునివలన నీ సమాచారము నాకు తెలిసినది.

ప్రతా:—నీవు వానిప్రయాణమును గూర్చి నాకు తెలియజేసినందుకు సంతోషము కలిగించుచున్నది.

చంద్ర:—అట్లైనచో మేలు!

ప్రతా:—మనము ... ...

మాగ సేవకుండు సుమంతుని బ్రవేశపెట్టెను. సుమంతుండు ప్రతాపసింహునకు నమస్కరించెను. ప్రతాపుడు వాని నుచితాసనమున గూర్చుండ నియమించి కుశలప్రశ్నలడుగుచుండెను.

సుమం:—అంతయు సుభిక్షమే—అందఱు క్షేమమే—యవనుఁడు దాడివచ్చుచుండెను. విజయసింహుఁ డెక్కడ? వానిని సదర్శించి రాజసందేశ మందఁజేయవలయు.

అందఱును దిగ్గన లేచిరి.

ప్రతా:—ఏమి యవనుని దాడియా?

చంద్ర:—అన్నగారూ, నన్నును విజయునితో వెడలనిండు.

ప్రతా:—రమ్ము! సుమంతా, విజయసింహునిఁ జూపెదము అని ముందునడువ సుమంతుఁడు వెనుక నరిగెను.

* * * *

విజయసింహుఁ డుద్యానవనములో విహరించుచుండెను. శుభ్రమైనగాలి, నీరు, యన్నము ప్రియమగువారి యాదరణమును నరుని కమృతతుల్యముగదా! విజయసింహుఁడు క్రమక్రమముగ నారోగ్యవంతుఁ డగుచుండెను. క్రొత్తరక్తముఁ బట్టుచున్నది. జబ్బులోఁ జేసికొనిన ప్రతినలు, మనోనిశ్చయములుఁ జబ్బులోనే మాయమాయెను. హృదయమునఁ దిరిగి రంజనీమదనసామ్రాజ్యలక్ష్మివిగ్రహము సుస్థిరముగ నిలిచి ప్రకాశించుచుండెను. నిజముగా నాజగదేకసుందరి నట్టి మోహభావముతో హృదయస్థను గావించుకొని యారాధింపఁ దనకు నిజముగ నర్హత లేకపోయినను, మానవుఁడు నీచమగు భ్రమర సాంప్రదాయమును ననుసరించుట యతిచాపల్యమగును. గాన విజయసింహు డధర్మపథమునందు ధర్మము ననుసరించుచుండెను. ఎన్నఁడా మణిహారమును రంజనీకంఠమున గాంతునా యని యువ్విళులూరుచుండెను. అప్పుడు రంజని మోమెటులనుండునో యని తన భావనాశక్తిచే మనోఫలకమునఁ జిత్రముల లిఖించి చూచుకొని యానందించుచుండెను. తనకు రంజనీపునర్దర్శనము నసంభవముగా నెంచి బ్రదికించినందులకుఁ బద్మినికెంతయో కృతజ్ఞతాబద్ధుఁడైనట్టుల దలంచుకొనుచుండెను.

ఇంతలో సూర్యుడు పశ్చిమదిక్సోపానములమీదుగ గగన సౌధమునుండి దిగుచుండెను. పక్షులన్నియుఁ దమ తమ నివాసములకుఁ జేరుకొనుచుండెను. వృక్షాగ్రములందలి రక్తిమ హృదయమున కనిర్వాచ్యమగు నిర్మలానందము కలిగించుచున్నది. ఆసమయమున భూతలమందలి ప్రతిజీవియు నిజగృహాంగణమున స్వర్గసౌఖ్యమును గాంచుచుండెను.

హనుమంతుఁడు విజయసింహుని సమీపించెను. విజయసింహు డులికిపడునటుల "ఏమి! ఇటు వచ్చితేమి? హనుమంతా! ఎప్పుడు వచ్చితివి! మహారాజు క్షేమమా? సామ్రాజ్యము పదిలమే గద! నీయాగమనకారణం బేమి! సవిస్తరముగ నెఱిగింపుము."

హను:—విజయసింహప్రభూ!— ఏమి విన్నవించువాఁడను! అందఱు కుశలము, సార్వభౌము లీజాబు తమ కందజేయుమని నన్నంపియుండి" రని లేఖ నందిచ్చెను.

విజయ:—సార్వభౌములు జాబు నంపిరా! సామ్రాజ్యమున కేమియు నలజడి కలుగలేదుగద! నాహృదయము మేలనో తత్తరమందుచున్నది. ముందు చెప్పుము.

హను:—యవనులు—

విజయ:—దండెత్తి రానుండిరా! కటకటా! నా కేమియుఁ దెలియదాయె. గాంధారమున సైన్యము లన్నియు సిద్ధముగనే యుండును. హాయిదీ! మాదేశముపై నీకింకను గసితీరలేదా! కాదు. కాదు.—ఆర్యప్రతిభ తిరిగి త్వరలోనే భూతలము నంతను వ్యాపింపవలెనని యీ సంగ్రామముల ననుగ్రహించుచుంటివి అని యుత్తరము విప్పి చదువుకొనెను.

"విజయా! నిప్రవర్తనము నీపదవికిఁ దగియుండనందున నిన్ను మాకొలువునుండి తొలగించవలసిమైంది" "ప్రభాకర" అని వ్రాసియున్నది. విజయుని కాయుక్తవాక్యము వేయిశతఘ్నుల నొక్క

మాటలు తనస్సు [illegible] [illegible] పోవుచుండెను. విజయ సింహుడు [illegible] [illegible] [illegible] [illegible] సుమంతుడు [illegible] [illegible] [illegible] పదిక్షణములు [illegible] [illegible] [illegible] యోగి మెల్లన నెట్లు చెప్పదొడంగెను.

సుమంతుడు:— [illegible] నీవు చాలకాలముపడి చక్రవర్తి కడనుండి యోగిన్యగోపుచ్చి యుట్టులు. మంచిది. నీవిక పోవచ్చును. [illegible] [illegible] [illegible] [illegible] చెప్పుము "[illegible] [illegible] [illegible] [illegible]" అని పోయి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రాజగృహమునకు వచ్చుచుండెను.

అని [illegible] [illegible] పుష్పములను ఫలములను [illegible] [illegible] [illegible], [illegible] సరిగ బోధపడెను [illegible] [illegible]. [illegible] [illegible] నిలువఁబడి విజయసింహునకు [illegible] [illegible] [illegible] వచ్చి ఆకస్మికముగ వినఁబడుచే యున్న [illegible] [illegible] మానసము కట్టి క్రోధపరాయణు [illegible] డాయెను. అనకొనుచు వెంటిపోయెను.

విజయసింహుడు డాలిచ్చు [illegible] నిలువఁబడెను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గానించుచుండెను. ఇట్లుండగనే వృక్షము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చూచుచుండెను.

"ఏమి [illegible] యుండును. [illegible] తొలగించుటకు [illegible] [illegible] [illegible] దగియుండనందున— [illegible] ఏమి! [illegible] [illegible] [illegible] [illegible]! ఎట్టివాడవు? [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]— [illegible] [illegible]— [illegible] [illegible] [illegible] చక్రవర్తి [illegible] [illegible] చెప్పుచుందురా! అట్టివారు [illegible]

యుండెను. కాని ప్రభాకరసార్వభౌముఁడు మధ్యవారిమాటలకుఁ జెవి యొగ్గు నైచ్యమునకుఁ బాల్పడనర్హుఁడే—అదియు నసంభవము. ఒక వేళ నెవరైన శత్రుగూఢచారులేఖ కల్పించియుందురా? అట్లైన నిలేఖను సుముఖుఁడెటఁ గొనితెమ్ము!—ఏమి నాయాశ ప్రభాకరుని ముద్రతో వచ్చినలేఖ యవిశ్వసనీయ మెటగును! నే సేనాధ్యక్షుఁడను గాఁచో జితయాత్రను సేయఁజాలనా? ఆర్యావర్తమున నే సేనాధిపతినై యుండఁ దక్కినవారు దేశసేవ చేయుటకనర్హులై యుండిరా?—ఉన్నతోద్యోగము లేకపోయినమాత్రమున నేమిపోయె—ఒక సామాన్యసైనికునివలె ధాటి కదనరంగమున నాప్రాణము లర్పించి దేశమాతఋణము తీర్చుకొనవచ్చునుగదా! ఎట్లైనను విచారింపఁ బనిలేదు. అయినను వేటనే రాజధాని కరిగి సేన మరయవలయు—ఇపుడు నా ప్రియనారి ముఖకమలంబుఁ గన్నులపండువుగఁ జూచి యామణిహారముతో నాముఖము నలంకరించి"...

చక్కఁగ సింగారించుకొని ముద్దులమూటఁగట్టుచుఁ బద్మిని ప్రవేశించెను. పూఁదోఁట యెల్ల మనోహరముగ నుల్లాసజనకముగఁ బున్నది వెన్నెలలతో నిండియుండెను. చందమామ తీయమామిడిచిగురుల పైనుండి పద్మినీవిజయుల ప్రణయరాగము లెట్లుండునో యని తొంగి చూచుచుండెను.

విజయసింహునకు నాపద్మిని యాగమన మంత యానందదాయకముగ నున్నట్లు లేదు. అయినను—

విజయ :—ఓహో! నేఁడేమి వింతవేషము దాల్చితివి!

పద్మ :—చెప్పకుండగనే వెడలవలయునా?

విజయ :—పద్మినీ! చెప్పకుండగ వెళ్ళుటకుఁ బోయియుంటిని—యవనరాజు మాతృదేశముపైకి తిరిగి దండెత్తి వచ్చుచుండెనట ఇప్పుడే వార్తవచ్చినది. రాజధాని కరుగవలయు. అయినను నీకడ సెలవుదీసికొనక నేనెటులపోఁగలను!—నాప్రాణదాత్రివి. నీకేమి ప్రత్యుప

కాపును చేయఁగలను? అయినను పద్మినీ! నీవు కోరుకొనుము. సంశయము వలదు. కోరుకొనుము. నీహృదయమునకు మిక్కిలి ప్రియ మెద్దియో యద్దానిఁ గోరుకొనుము. నాప్రాణములనైన నర్పించి నీదాని నీకొనఁగూర్చెద. అటుల చూచెద వేమి? విజయుఁ డాడి తప్పెడివాఁడు కాఁడు.

పద్మిని చంద్రశిలాప్రతిమవలె నుండి యుండి యొక్కమారు పెదవివిప్పి మాటాడఁబోయెను. కాని యేమనెనో విజయునకు వినఁబడలేదు. పద్మినికిని వినఁబడి యుండదు. ఆమె మనమునకును స్పష్టముగఁ దెలిసియుండదు. హృదయపద్మమునుండి తిత్తోభమువలెఁ బ్రేమవాక్య మెద్దియో బయలువెడలినదిగాని ముగ్ధజనసహజంబగు సిగ్గు భీతి యనెడి పెనుగాలితోఁ గలసి యస్పష్టమై యనుమేయమై పోయెను. విజయుఁడు మిక్కిలి దగ్గఱగవచ్చి "పద్మినీ! నాయొద్ద నింకను సంకోచించుచుంటివే! ఏమియో నోటిలో ననుకొనుచుంటివి అదేమియో నేవినరాదా! నేఁడే నేవెడలి పోవుచుంటినిగదా!"

అని యింక నేమో బుజ్జగింపుమాటలు చెప్పఁబోవుచుండఁ బద్మిని "నాకుఁ బిచ్చియెత్తినది నిన్ను ప్రేమించుచుంటిని. నన్ను మరణింప నిమ్ము." అను మూఁడువాక్యముల నేకశ్రుతియందే పలికి యొక్క నిట్టూర్పు విడిచి కన్నుల మూసుకొని తలవంచుకొనెను విజయున కావాక్యముల కెటుల సమాధానము చెప్పవలయునో దోఁచదాయె.

విజయ:—ఈదీనునకు వివాహయోగ్యత లేదు. పట్టను.

పద్మి:—నాకును వివాహ మక్కఱలేదు. ఈమహావిప్లవ సంక్షోభకరంబు లగుదినములలో నాజన్మభూమి నుద్ధరించు భారతీయ సర్వసైన్యాధిపతి ననుసరించి రానిమ్ము. మహావీరునకు సపర్య గావించుచు నానాయుద్ధరంగముల, దేశదేశముల సంచరించుచుఁ గృతార్థనైతినని సంతసించెద.

విజయు:—తల్లీ! ఈమందదృష్టవంతుఁడిప్పుడు పదభ్రష్టుఁడై యుండెను. అదియునుగాక నిరుపేద, నిలువనీడయును లేని గొంగును మాటకట్టులోఁ బోవుచున్న లోక మేమనుకొనునో. కాన్పున్నాయు వలన భీతకును గౌరవములేదు. అభీష్టహాసయూలమున మాన్యత్వము నకును గౌరవములేదు. తల్లీ! నీవు ఏ సార్వభౌమునికో పట్టమహిషివి కాదగిన దానవు. ఏరాజాధిరాజో బంగరుపూలతో పూజించుచుండెను. వానితపము నేల వృథాపుచ్చెదవు? అనుగ్రహింపుము.

పద్మి:—నాహృదయేశ్వరుడే నాకు సార్వభౌముడు—రాజాధిరాజు—దేవుఁడు.

పద్మినికి దేహమునఁ గంప ముదయించుచున్నది. మాట డగ్గుత్తిక పడుచున్నది.

విజయు:—(స్వగతము) "హా! దైవమా...ఎట్టివిషమస్థితి తెచ్చిపెట్టితివి!"

పద్మిని హస్తములఁ దనహస్తములఁ బట్టుకొని "నీవు వట్టి బేలవు! ఇది ప్రేమ కాదు. ప్రేమోదయమునకు ముందు తదరుణోదయము"

పద్మి:—"పద్మిని ప్రేమించుటయు నెఱుఁగదు జీవించుటయు నెఱుఁగదు. హా! విజయా! విజయా! విజయా!" అనుచు విజయుని హస్తములందే మూర్ఛపోయెను. విజయుని కనులవెంట నూతన బాష్పధారలు కారుచుండెను. "హా! హా! పద్మినీ! ఆర్య నారీమణీ! ప్రేమస్వరూపిణీ! స్త్రీశబ్దమున కర్థ మిదియు! పురుష వాచకమునకు లక్ష్యమిదియు! తల్లి పద్మినీ! ఈ పాపికి నూతనజ్ఞానోదయముగలుగఁ జేసితివి. ఈలోకమునకు నూతనార్థము చూపుచుంటివి" అని యనుకొనుచుఁ బద్మిని మూర్ఛపోయి యుండుటచే నాఱిచి పోయెను. ఇంతలోఁ బ్రతాపుఁడును చంద్రహాసుఁడును వచ్చి పద్మిని మూర్ఛావస్థను గాంచిరి. చంద్రహాసునకు గన్నుల నీరు గ్రమ్మె

చుండెను. ప్రతాపుఁడు తలవంచి "చంద్రా! నీచెల్లెలిని లోనికి బదిలముగఁ దీసికొని వెళ్లుము. అయ్యో! ఈబాల కెట్టి కష్టము— ఎట్టులైన నింటికి నీవనిత తాతిన్నగా చూపుగని ధైర్యము కాలవలెను. మూర్ఛలెప్పుడో రాజధానినుండి వచ్చియుండిరి" అని చెప్పి చంద్రికయు, వన్నెయును గలసి మూర్ఛనొందియున్న కన్యను లోనికిఁ గొనిపోయి శీతోపచారములు చేయుచుండిరి. విజయసింహునకు ప్రతాపుని వాక్యములు నిందావాక్యములుగఁ దోఁచెను. "నిజము— ఆ నిందకు నేనర్హుఁడను గానా!" అని యనుకొనుచుండెను. ఇంతలో లోనఁ బద్మినియుఁ దెలివిగాంచి కనులువిచ్చి చూచెను. చంద్రికయు వన్నెయు మిక్కిలి సంతసించిరి.

పద్మి:—వారేరి!

ప్రతా:—చక్రవర్తియొద్దనుండి కబురువచ్చినది. బయలుదేరి వెళ్లుచుండెను. వారిడాలు వారికిచ్చివేసెము. చంద్రహాస! నీ వాడాలు తీసికొని వెళ్లి వానికిచ్చివేయుము.

పద్మి:—వలదు—నేన యిచ్చెదను.

అని మేడమీఁదిగది తలుపు తెఱచి విజయుని డాలుపై నున్న తన పట్టుతొడుగునుగూడఁ దీసి క్రిందబెట్టి యాడాలు నెత్తఁబోయి యద్దానిఁ గదల్పఁజాలకపోయెను. మేని యొక్కటచేసెను; తన పట్టు తొడుగు డాలునుండి యూడిపడియున్నప్పుడు హృదయము మిక్కిలి వేగముగఁ గొట్టుకొనుటచేసెను, నప్పుడే మూర్ఛనుండి తేరిన యా కన్యకు యలవట కలిగి యట నమర్చఁబడియున్న పట్టుపరుపుపైఁ బండుకొని

పద్మి:—"అన్నా! నాకుఁ జాలనీరసముగ నున్నది. దీని నీవఁగొనిపోయి వానికిమ్ము! నేఁడేఁజాలకపోతి ననుటయు మన్నింపు మనుము."—

చంద్రహాసుఁడు డాలును గేలును బూని క్రిందకు దిగి వచ్చు చుండెను. విజయసింహుఁడు ప్రత్యుత్తరముగ పిలవ సాగెను. ఇంతలో డాలుఁ గట్టుకొని చంద్రహాసుఁడు కూడ వచ్చెను.

విజయ :—" సోదరా! అవసరమునకుఁ దివ్యముగ వచ్చితివి!— పిలావా!

చంద్ర :—"తిరిగి మన మెన్నఁడు కలసికొందుము!"

విజయ:— భౌతిక దేహములు కలియుటలో నేమున్నది. మనసులు కలియవలె. వాటి కెడఁబాయుటయే యుండనేరదు.

అని బయలువెడలెను. పద్మినితోఁ గడసారి చెప్పలేదు. అయినను బద్మినికి విజయుని ప్రయాణసన్నాహ మెల్లఁ గంటికి గట్టినట్లగపడుచునే యుండెను. విజయుఁడు గుఱ్ఱముపై నెక్కి సింహద్వారము గడచిపోవుచుండఁగఁ బైనుండి పద్మిని రవాఁకసగము తెరచి చూచుచుండెను—తానిచ్చిన పచ్చలపతకమిప్పుడు వానికంఠమున లేదు. పద్మిని తనను జూచుచుండె నని విజయుఁ డెఱుఁగును. అయినను వెనుదిరిగి యొక్క మాఱైనఁ బద్మినివంకఁ జూడలేదు. ఎఱింగియుండియే తనవంకకు వెనుదిరిగి చూచుటలేదని పద్మినియు నెఱుఁగును.

దివ్యదృష్టి, దూరశ్రవణాదుల దూరదృష్టి మొదలగు మానసిక శక్తులకును బ్రేమాదేవి తనభక్తులకును, భక్తురాండ్రకును వాత్సల్యాతిశయంబునఁ బ్రసాదించుచుండును.

పద్మినికిఁ దొలుత కోపము వచ్చినది. వెంటనే యాకోపము దుఃఖముగా మాఱిపోయినది. అంతలోనే క్రమముగ నాదుఃఖము కూడ సహజమగు గాఢానురాగముగఁ బరిణమించి యథార్థస్వరూపము దాల్చెను.

విజయుఁడు సెంతయోదూరముపోలేదు. అంతలోనే యెవ్వరో పిలువఁజొచ్చిరి. విజయుఁడు వెనుదిరిగి చూచి "పద్మినియే కాదుగద!"

అని యనుకొనుచుండెను. ఇంతలో రాజధానినుండి వచ్చుచున్న నూతన పురుషుండు సమీపించెను. వీఁడు సామంతుని మోసగించినవాఁడే.

నూ. పు:—మీకొఱకు నే నాయుపవనంబు వెల్ల వెదకు చుంటిని.

విజయ:—అగును మఱచితిని. ప్రతాపసింహులు చెప్పినారు. ఎవరో వచ్చి యుండి రని ఏమి విశేషము.

నూ. పు:—విజయసింహప్రభూ! సూర్యుని యంధకారముచే బాదలి కనుగప్పఁ జూచుట వెఱ్ఱి కావున నావచ్చినకార్యము యథార్థముగ వచించెదను. ఉదారస్వభావులరగు మీరు పిదప మీయిచ్చ వచ్చినటులఁ జేయవచ్చును. నేను యవనరాయబారిని. యవనసార్వభౌమునుండి మీ కొకసందేశము గొనివచ్చితిని.

విజయ:—ఏ మని?

నూ. పు:—"ప్రభాకరుఁడు మిమ్ము సైన్యాధ్యక్షపదవినుండి తొలగించె నఁట. అది మీకుఁ దెలిసియే యుండవచ్చును. కాని నేఁడు మీసరిహద్దుసైన్యము లన్నియు మీనాయకత్వమునే కోరుచున్నవి. మీ రానాయకత్వము వహించి ప్రభాకరుని, కమలాకాంతుని బట్టి యలకసుందరుని కప్పగించిన—మీ రేలుబడి కీయార్యావర్తమును నా రప్పగింతురు. రంజనీదేవి మీకు పట్టమహిషి కాఁగలదు. అని చెప్పి మీయభిప్రాయ మెటు లున్నదో యని యడిగి తెలిసికొని రమ్మని పంపి యుండిరి.

విజయ:—నేను పట్టభద్రుఁడనా! ఆమె నాకుఁ బట్టమహిషియా — అందులకు ప్రభాకరుని గమలుని యవనుని కప్పగించుటయా? —యవనరాయబారీ! నిన్ను క్షమించితి. నిన్ను ప్రాణములతో విడిచి పెట్టుచుంటిని. నీవు మీ సార్వభౌమునికడకు బోయి "ఆర్యావర్తమునం దందఱును ద్రోహులు కారు" అని చెప్పుము.

నూ. వు:—మీరు యవనుని క్రింద సామంతునివలె నుండ నక్కఱలేదు. కప్పము గట్టనక్కరలేదు. విశేషరక్తపాతము జనక్షయము లేకుండ కాపాడినవారగుదురు.

విజయ:—వీరరక్తము స్రవించుటచేతనే మాయార్యావర్తము సారవంతమై ఫలవంతము కాఁగలదు. అదినీవెఱుఁగక పోవచ్చును. తాత్కాలిక సౌఖ్యము సద్యఃఫలము చూచుకొనెడి పిరికిపందలగు ద్రోహులే యీకర్మభూమియందు పెఱుగు ధర్మవృక్షమునకుఁ జీడపురుగులు. పలుమాట లేల! నీకుఁ బ్రాణములపై నాస కలదేని వెడలి పొమ్ము.

నూ. వు:—మఱియు బహుమానముగ వేనూఱులతుల...

విజయసింహుఁడు కత్తిదూసి 'రాయబారితల తెగవేయబోయి "రాయబారీ! నా కేలనో యిప్పుడునరునకుఁ గీడుచేయవలె నని లేదు. కావున బ్రతికితివి. పొమ్ము నీధైర్యసాహసములకు మెచ్చితి" ననికూడ మీయేలికతోఁ జెప్పుకొనుము.

నూ. వు:—"చిత్తము."

అని వెడలిపోయెను.

విజయసింహుఁడు హస్తినాపురాభిముఖుఁడై వాయువేగమునఁ బోవుచుండెను. ఒక్కసారి రంజని ముద్దుమోము జూచినఁగాని విజయుఁ డెప్పటివిజయసింహుఁడు కాజాలఁడు. వాని మనసు శతవిధములఁ జెదరియుండెను. రంజని మోహనవీక్షణములు కాని తిరిగి యద్దాని నొక్కస్థానమున నాకర్షించి చక్కఁజేయఁజాలవు.

౨౭

వరమునకూర్చుటకై లతనుండి త్రుంపబడినపుష్పము నేలరాలి పడియున్నట్టుల పద్మిని పట్టుపఱుపుపై నలసి సొమ్మసిల్లి పవళించియుండెను.

రాత్రి తెల్లవారువఱకు నామె గవాక్షముకడ నిలిచి విజయసింహుఁడు పోయినదిక్కునే చూచుచుండెను.

"మరణమె మధురమా!
ప్రేమమె మధురమో!
సౌఖ్యము ప్రేమయో!
మరణము సౌఖ్యమో!

దుఃఖమైన నేమి ప్రేమ! దానియందు సుఖము కలదు. మరణము నెనిమిషభాగము! దానియందు సుఖము కలదు.

ఏది సౌఖ్యసుఖము ప్రేమనో
ఏమియు తెలియఁగ తెలియఁగ నేను
ప్రేమికో! నీయందు సుఖము నిజమె యనుకొన
మరణమా! నీవంటిది నాకిష్టము!

ఈ ప్రేమ నాకెంత కష్టము దుస్సహంబు గాన నా మరణమే నాకిచ్చు సుఖము —

"కరుణించి నన్ను ప్రేమమా!
మరణింపనిమ్ము ప్రియుకొఱకన్"
"ప్రాణి నేను వలచితిన్
పోయెను నన్ను వీడి చనెన్,
మరణమా! నిన్ను శరణు వేడెదన్
దరిచేర్చి కావరె"
చందమామ కొండనుండి
జ్యోత్స్నల వెన్నెలల్లుచుండె
[illegible]
[illegible]
పల్లెపడుచు స్త్రీ దొంగ
బిల్లపూలు మొల్లపువ్వు

కంటికి మెరుపుల నాడుచుండె
లోకమెల్ల సుఖవశత
మైమఱచి నిద్రమునుఁగ
ముదముతోడ మదనుఁడిపుడు
దర్పమొప్ప దరహసింపఁ
బద్మిని యను పావురాలు
దిగులుపడుచు గుందుచుండె.
వాని నేను వలచితిగా
వాఁడు నన్ను విడిచెనన్

అని యుగ్మగీతివలె సుస్వరంబునఁ బాడుచుండెను. అడుగున వనసుమపంక్తి తీవలతోఁ గుసుమంబులెల్ల సానుభూతితోడ హిమాంబువుల రాల్చుచు సౌరభనిశ్వాసముల విడచుచుండెను. కాని చంద్రుఁడు నా రాత్రియు చూపోపక తెల్లవారులోపలఁ బద్మిని మోమును వాడఁజేసెను. కన్నులలావణ్యము నెఱుపుఁజేర నధికమయ్యెను. విపుల కుంతలములు చీకాకుపడి నెన్నుదురుపై నెగురఁజొచ్చెను. అధరోష్ఠపు రక్తిమ రక్తిశోషితటుల దోఁచుచుండెను. దేహమున దుర్బలత, మనమున నిరాశ, హృదయమున విరహవేదన, మిక్కుటమగుచుండెను. ఇంతలో సూర్యోదయము కాఁబోవుచున్నది. అరుణోదయమైనది. మేడపై నుండుటచేఁ బద్మినిగది యంతయు నప్పుడే యరుణకాంతితో నిండిపోయెను. పద్మిని తటాలున లేచికూర్చుండి

"ఇది యరుణోదయమా! ప్రేమోదయము కాదా! విజయా! విజయా!" అని పలుకుచు పాటగా పాడఁజొచ్చెను. బలహీన మయ్యున్న నా మె కంఠస్వరము చిగురుపూలతోఁటలోనికి వచ్చిన చంద్రహాసునకు కోకిలకూజితమువలె వినఁబడుచుండెను. చెలియలిచ్చు కోరికను నా మె మనసున కుల్లాసము కలిగింప నయనానందంబులగు నందమైన పూలనెల్లఁ గోయుచుండెను. ఇంతలోఁ బ్రతాపసింహుఁడు

వచ్చి "పద్మినిస్థితి యేమియు బాగున్నది కాదు. మూఁడురాత్రుల నుండి నోటి కన్న మెఱుఁగక కంటికి నిద్ర యెఱుఁగకున్నది. ఆ నామ స్మరణతోడనే యహోరాత్రములు గడపుచున్నది. ఇటులున్న దేహమునకు వ్యాధి జనింపవచ్చును. కావున మన మిటులయిన నామె మనసు త్రిప్పఁ బ్రయత్నింపవలయును" అని చెప్పెను. చంద్రహాసుఁడు మోమున విచారము పొడసూప "ఔను. నిజమె" అనెను. అప్పుడు వానిచేతియందలి చెంగల్వవలెఁ బద్మిని వాలిపోయి యున్నది.

వెంటనే సన్నుఁడును తండ్రియుఁ బద్మిని యున్నగది సమీపించి తలుపు తెఱచిరి. పద్మిని లేచి నిలువఁబడి చేతులు మోడ్చి తూర్పు దిక్కున సగమువరకుదయించిన సూర్యునకు నమస్కరించుచున్నది.

ప్రతా:—అమ్మా! ఏమి చేయుచుంటివి?

చంద్ర:—నాముద్దుల చెల్లె లెవరికో మ్రొక్కుచున్నది.— నీపూజ కివిగో పుష్పములఁ గొనివచ్చితిని.

పద్మి:—ఏవి! ఏవి? (అందిపుచ్చుకొని తివాసిపై గ్రుమ్మరించి కోసెడుపూల నెత్తిపట్టుకొని) ధర్మరాజా! ప్రభూ!

చంద్ర:—ధర్మరాజెవరమ్మా! ఎక్కడ?

పద్మి:—వారదుగో! వచ్చుచుండిరి. అదిగో మహిమవాహనము యముధర్మరాజు! (అని యొకపెద్దకొండను గనబర్చెను)

ప్రతా:—నీవాయముని నారాధింప నేలనే చిట్టితల్లీ! లోకములో నెన్నియో ననుభవింపఁదగిన సౌఖ్యములు కలవు, ముక్కుపచ్చ లారని దానవు. నీ వేమియెఱుఁగుదువు. యముఁడన ప్రాణాంతకుఁడు గాఁడటమ్మా! ఎట్టిరోగియైనను, దరిద్రుఁడైనను, దురదృష్టవంతుఁడైనను, ఎంతవయసు చెల్లియున్నను ప్రాణముల తీపి తనివితీరక నింకను నెటులనో జీవింపఁ గోరుకొనుచుండును. అందులకే సేయు ప్రయత్నములు చేసికొనుచుండును—

పద్మ:—నిజమే కావచ్చును. వారలనెవరో ప్రేమించువారుండి యుండురుగద!

ప్రతా:—నిన్ను ప్రేమించువారలు లేరా తల్లీ! మేమెవ్వరము నిన్ను ప్రేమించుటయే లేదా!—అమ్మా యేమిమాటలివి! తల్లీ నీవు సదా యావిజయుని నామమే స్మరించుచు వానినే తలపుల ధ్యానించుచు నుంటివేని పిచ్చియెత్తును. జబ్బుచేయును. తల్లీ నామాట వినవా!

పద్మ:—పోనిమ్ము తండ్రీ! పిచ్చిది చచ్చిపోవునట నాహృదయేశ్వరుఁడు నాకొఱకు విచారించునా! ఇది పిచ్చి యూహా! నాకంత యదృష్టమా!

చంద్ర:—అదియు నొకయదృష్టవిషయమేనా! వానికరుణకు పాత్రమగుట! వాఁడు!

పద్మ:—అన్న! నీకిదితగునా! నకవకు గెంటునాలుకలా! మహాత్ముల నేల పరిహసించెదవు!

చంద్ర:—మొదట నీవును మోసపోతివి — మహాత్ములు! ఆహా మహాదొడ్డమహాత్ములు!

పద్మ:—నీహేళనము నాకసహ్యముగ నున్నది. అకారణముగఁ బరోక్షమునందు పరుల నిందించుట న్యాయమా! గౌరవమా! ధర్మమా!

ప్రతా:—తల్లీ! అకారణము కాదు. సకారణమే. మహారాణిని వలచిన జారుఁడు విజయుఁడు పాపి ద్రోహి మహాత్ముఁడా! పయోముఖవిషకుంభము!

చంద్ర:—ఇప్పుడేమనుకొన్న నేమున్నది. ఇంటనుండి జారిపోయినాఁడు లేకున్న నాచెలియలి నింత మోసపుచ్చినందులకు వానిని—(ఖడ్గముపైఁ జేయివైచును.)

పద్మ:—[హస్తపద్మములతోఁ గర్ణద్వంద్వము మూసికొని కన్నులవెంట నీరుకార, డగ్గుత్తికతో] అంతకంటె నాబాధతో నన్న

పొడిచినను నాహృదయమున కింతబాధ యుండకుండెను: అన్నా! సోదరా! హా! పాపిష్ఠిలోకమా! ఈపలుగాకిమూకలు దేవునిమహాత్ముల నామము నిష్కళంకముగ నిలువనిచ్చెను! శ్రీరాముఁడు పిరికిపందయై రణరంగమున మూఁడడుగులు వెనుకకు వేసెను! ధర్మరాజు బొంకులాడి యుద్ధము నెగ్గెను! సూర్యభగవానుని ప్రభావము గాంచి చూ పోవని గుడ్లగూబలు లేవా! ఊరక మాటలాడి వన్నెల నొప్పించెదరు!

ప్రతా:—అసత్యము కాదు. చక్రవర్తి వీరహారమునకు చేరిన కమలాకాంతునంతటివాని ముఖమునుండి వెలువడినదీమాట.

పద్మి:—వానిని నే నెఱుఁగుదును. మీరు నెఱిఁగి యుండిరి. దయామయుఁ డగు పరమేశ్వరుఁ డాపాపిని క్షమించునుగాక!

చంద్ర:—ప్రియసోదరీ! నీవును నన్ను క్షమింపుము. కోప మాగినది కాదు కాని నన్ను దిరస్కరించి పోవుచున్న నీవంక నైన చూడక యమృతకలశమును జారవిడిచి యెంగిలికల్లుకుండకొఱకువలె రంజిమీఁద ప్రాణములు పెట్టుకొని పరుగులిడువానిజోలి నీకేల! వానినామముచే స్మరింపుచు— వానిరూపముచే ధ్యానించుచు నిద్రాహారముల వర్జించి కృశించిన నీకుఫలము దక్కెను. ఇహా! వనమా!—మందహాసము నీముఖము నెడబాసి యెన్నిసంవత్సరములో యయినటు లున్నదిగద— వెన్నెలబాసినచంద్రునివలె నున్న నీమోము జూడ మాహృదయము ముకుళించుకొని పోవుచున్నది. నీ తొల్లిటి వికాసము మాకనుల విందొనర్పుభాగ్యము లేదా? వృద్ధుఁడగు మనతండ్రి నైన జూడవా! నీవిటు బెంగఁగొని యుండి పిచ్చిదానివలె వానినే కలవరించుచుండ నాన్నను జూడుము. గుంటపడిన నేత్రములందు విచార మటులపీటవెట్టుకొని కూర్చున్నదో—

అని ప్రియసోదరుఁడు హితము నుపన్యసించుచుండగాఁ బద్మిని తివాచిపై పోగుపడిన పువ్వుల నెల్లతుంచి రేకుల నేలపైఁ జల్లుచు

చుండెను. క్రమక్రమముగ విజయసింహుని రూపము మెప్పుచున్నది. పద్మిని కావలెనని రేఖల నట్లు పేర్చి యుండునా! లేదు! పద్మినియు మిక్కిలి యాశ్చర్యానందములతోఁ 'జూచుచు మూఁకుఁటిచిత్ర మెట్లు వచ్చినదో, * * * * * ఎవరుచేసినదీపని

ప్రతా:—విధి! విధి!

పద్మినీ స్మృతిపటమున వెంటనే నాటి మధ్యాహ్నము కొండ గుహాలయుండిటులనే పలవరించుట—పిదప నందులకు సవిస్తరముగ హేతువు చెప్పుట—తాను జాలిపడుట మొదలగు విషయము లెల్ల మిక్కిలి సన్నిహితములై కనబడుచున్నవి. అందుమూలమున నామె ప్రేమోన్మాదము మిక్కుటము కాఁజొచ్చెను—

తండ్రికిని సోదరునకును నిరాశయు దుఃఖము మిక్కుటమగు చుండెను. పద్మినియెడ జాలియు నంతకంటె మిక్కుటమగుచుండెను.

శీతలజలాలింగితకాని పద్మము సూర్యకాంతిచేతనే డస్సి వాడి పోవునటుల, విజయునిచే నిరాకరింపఁ బడినదగుటఁబద్మిని ప్రియమగు నిర్మలప్రేమతేజంబునకు తాళఁజాలక డస్సి వసివాడఁ దొడంగె. ఆ వికసితహృదయపద్మము ప్రేమసౌరభము నూరక వెదజిమ్ముచుండెను. ఆమె మనమున నప్పుడెన్నెన్నియో వింతకోరిక లుదయింపఁజొచ్చెను. తండ్రి తొడలపై నొకచేయియు, సోదరుని అంజలియందొక చేయియు, వైచికొని పఱుండి పద్మిని తనమనమునఁ బొడమిన కోరికలఁ జెప్పు చుండెను. ప్రతాపుఁడు కాని చంద్రహాసుఁడు కాని యిప్పుడు తొల్లిటి వలె ఔఁ గాదని వాదింపలేక పోవుచుండిరి. జాలి వారిహృదయము లందు నిండి కన్నులవెంట బాష్పరూపమునఁ బొరలి పోవుచున్నది. "ఇప్పుడు నేను చిన్నపిల్లను. తిరిగి యొకమాఱు నాచిన్ని నావపై యమునమీఁద విహారమునకుఁ బోయెదను. మన మూఁగితాత నన్ను దీసికొనివెళ్ళును. ఈమాఱు చాలదూరము ప్రయాణము చేసెదను. ఆపురుషోత్తముని సందర్శించి, వానికడ సెలవుదీసికొనవలెను. అంత

వణుకు నేడేమి తీరినా? అన్నా! ఎవ్వరో దివ్యగానము వినిపించుచుండిరి చూడుము. నాన్నగారూ! నా యాకోరిక చెల్లింపరా? —ఇదియే కద పద్మిని మిమ్ముఁగోరు కడసారి కోరిక!”

ప్రతా:—అవశ్యము తల్లీ—దానికేమి భాగ్యము. నీముద్దు చెల్లించుటకన్న నాకుఁ గావలసినదేమున్నది? నీకుఁ దిరిగి పూర్ణారోగ్యము కలుగనిమ్ము. తప్పక యమునపై నావికావిహారమునకుఁ బోవచ్చును.

ప్రతా:—కాదు. అన్నా! తెమ్ము—నే నేలనో గాలిపైఁ దేలిపోవుచున్నటులఁ దోచుచున్నది. త్వరగఁ దెమ్ము......కలము ......కాగితము చంద్రహాసుఁడు పద్మినికి కలము కాగితము నిచ్చెను. పద్మిని కష్టముమీఁద గొన్ని పంక్తులు వ్రాసి ముగించెను. “ఈయుత్తరము నాచేతియందుంచుకొని తీసికొని పోయెదను నావిజయుని కడకు” అని చెప్పుచు నుత్తరమువైపు చూచుచు పద్మిని నిశ్చైతన్యయై శయ్యపైఁ బడిపోయెను. ఆమె ప్రాణములు ముందుగఁ బోయి పురుషోత్తమునియందు లీనమాయెను.

* * * * *

ప్రతాపుఁడును చంద్రహాసుఁడును దుఃఖాతిశయముచే బిగ్గఱ నేడువఁజాలకపోయిరి. వారికన్నులవెంటఁ గన్నీరుకూడకట్టువడిపోయెను. అటుల పెద్దతడవుండి యుండి,

ప్రతా:—“నాయనా! నీముద్దుచెల్లెలి కడసారికోరిక” అను చెప్పునప్పటికి కట్టతెగినట్టులయి, వెల్లువగ దుఃఖము పొంగిపోయినది. చంద్రహాసుఁడు బోరున బాలునివలె రోదనము గావించెను. అందు మూలమున నిరువురికిని గొంత శాంతి కలిగెను. అప్పుడు వారు పద్మిని కోరినటి నావికోరిక చెల్లించ సముద్యుక్తులై మూఁగసేవకుని రావించి తగుసన్నాహము గావింపఁ దొడంగిరి. వారల కిప్పుడు శబ్దము నిశ్శబ్దముగను, జీవము మృత్యువుగను పొడగట్టెను. కాని

యమున తొల్లిటివలెనే నిర్లక్ష్యముగఁ బ్రవహించుచున్నది. దానిపై మూగవాఁడు నావ నడిపించుచుఁ గడు దవ్వగుచుండెను. ప్రతాప చంద్రహాసులు ఘూర్జరాజనకులు గట్టున నిల్చి, రెప్పవేయక చూచుచుండిరి. నావ యదృశ్యమైనంతనే, "పద్మిని నిజముగ మృతిఁజెందినదిన్నందా" అని వాపోవుచు నిలువలేక క్రింద యమునాతీరమున శిలలపైఁ గూలఁబడి ఆడిపుణ్యాంగకహీనులుగు స్పష్టప్రవాహము నలెఁ బ్రవహించుచున్న యమునవలెఁ గొంతసేఁ యూరడింపఁబడిరి.

౨౭

తన పాలరాతి మేడయందు గవాక్షముకడ రంజని నిలువఁబడి క్రిందుగఁ బ్రవహించుచున్న యమునను రెప్పవాల్పక చూచుచుండెను. ఆమె మృదులాంగుళులు మాలతీపుష్పపత్రముల నూరక తుత్తునియలుగఁ జిదిమి పోయుచుండెను. బాలకవులనంటి పెనుగుచున్న మాలతీలత శక్తికొలఁది సౌందర్యమును సౌరభ్యమును నొడగూర్చుచున్నదే కాని మతేమిదోషము చేసినటులఁ దోఁచదు. అయినను నేఁడీశిక్షకు లోను గావలసి వచ్చుచున్నదిగద! విజయసింహుఁడు మెల్లఁగ మోకరించి చేతులతో మణిహారము నెత్తిపట్టి తన మనోహారిణియగు రంజని కందియ్యఁబోవుచుండెను.

రంజ:—వలదు.

విజయ:— అంగీకరింపవా?— అనుగ్రహింపవా? ఆ శ్రమ — ఆవేదన ఏయాశాబలమున వహించి ప్రాణంబుల నీ దేహంబున నిలుప గలిగితినో, ఆ యాశ—ఆనందము—స్వప్నతుల్యము కావలసినదేనా! ఓకంబుకంఠి! నీవీమణిహారము కంఠమున ధరింప నయ్యది సగర్వముగ నీసమున్నతవక్షంబు నధివసించి ధన్యతఁ గాంచి శోభించుచుండఁ గన్నులపండువుగ హృదయమునకుఁ దనివితీర—మనస్సానందమునఁ జేసి కాదా—నా స్వప్నరాజ్యంబులు సఫలత పొందు—నెన్నఁడు

కనుగొందునో యని చెంతయో యుక్కిఘలులారు సన్నిటుల పరాభ వించుట నా హృదయ మని నగనీకుం జగునా?

రంజ:—విజయసింహా! వలదు. నా చెల్లెల వీవు.

విజయ:—హా! ప్రియా— ప్రేమనొసంగుట నేటికి తలంచి యెఱుంగనే? మోహించి జీవించియున్న నీ ప్రేమయే యెఱుంగను— ఈ హాళభాగ్య మేమినోములు గావించానో యెఱుంగను.

రంజ:—విజయా! నీయందేమియు దోషములేదు.

విజయ:—ఇంకను గ్రోధము వహింతువా? నన్ను క్షమింతువా? క్షమించినచో— ప్రణుతి చేయుము— విజయుడు నీవాడు నీ సొమ్ము. నీ సఖుడు! నీ ప్రేమదాసు. ఈ విజయుం డింకను నీకు విధేయుండౌ టయే నీ యిచ్ఛయేని యీ మణిహారమును స్వీకరింపుము. ధరింపుము.

రంజ:—నే నంగీకరింపవలయును!

ఆప్రశ్న విజయుని మూగవానిగఁ జేసెను.

రంజ:—ఎవ్వతె కోటి కీహారముసు జయించితివో, ఏయము గాంచుటయాం దే సుందరి యిచ్చిన పచ్చలపతకము నుద్ధరించెనో, యెవ్వతె ప్రేమోపచారముల నంగీకరించి తన్మూలమున నీగాయముల బాధ నివర్తింపఁజేసికొంటివో యా కన్యకామణియె యా త్రిలోక సుందరియె, యీ జగన్మోహినియె, రంజనిని డిందుపఱచిన యా నీహృదయేశ్వరియే నీమణిహారమును ధరించుట కర్హురాలు. ఆపెకంఠమే నమున్నతవక్షమె నీమణిహారమునకు మిక్కిలి శోభనిచ్చును. లెమ్మా! పొమ్మా! ఆశోపలిహృదయము నీవిరహమునకు తాళఁజాలదు.

విజయ:—ఇంకను గోనయూపిరి యాడుచున్నది!

రంజ:—ఏమీ? ఏమంటివి? యౌవనసామ్రాజ్యాన కోటీశ్వర ఖాంచుసార్వభౌమాజ్ఞావాహిని— మహారాణి రంజనికి— పనవాసిని, [illegible] కాకి

ముక్కైన ముత్యము కావలయునేమి? ఏదీమణిహారమునాది. నాయిచ్చ వచ్చినటుల గావించెదను (అని విజయునిచేతిలోని హారమును లాగి పుచ్చుకొని గిరగిర త్రిప్పుచు) పద్మినీ! రారమ్మ!— ఇదిగో నన్నుఁ బరాభవించి నిన్ను ప్రేమించెడి నీప్రియుఁడు తెచ్చిన మణిహారము తీసికొనుము. యమునలో మునిగి తీసికొమ్మ.

అని తనదుఃఖము, నసూయఁ గోపముఁ దృప్తిఁజెంద నామణిహారమును యమునపై విసరికొట్టెను. విజయుఁ డాత్రముతో లేచి చూచుచుండెను. ఆమణిహారమును జలములోఁ బడుటకు పూర్వమె యొకనావ గవాక్షముక్రిందికి వచ్చెను— ఈహారము నావయందు కలువపూసెజ్జపైఁ బరుండియున్న యొక బాలామణికంఠమునఁ బడెను.

రంజ:— ఎవ్వరీనావయందు?

విజయు:— పద్మిని.

రంజనీవిజయు లిరువురును ప్రహాన్పడి చూచుచుండిరి. నావ ముందుకు మెల్లగ జరిగిపోవుచున్నది. విజయునకుఁ గన్నెదుట గాఢాంధకారములో స్ఫుటముగా వెలుగు నేకనక్షత్రమువలెఁ బద్మినీవదనబింబము ప్రకాశించుచుండెను. ఆముఖమె రంజనికి నరునిసంకల్పములఁ బారుమాపు చేయువిధి పరిహాసగర్భితమందహాసమువలెఁ బొడగట్టెను.

ఇంతలో ప్రభాకరుఁ డచ్చటకు వచ్చి రంజనీవిజయులను యమునయందలి నావను, యానావయందలి యాబాలికను, బాలిక మెడయందలి రత్నహారమును గాంచెను.

ప్రభా:— విజయా! ఎప్పుడు వచ్చితివి? ఆబాలిక యెవ్వతె?

రంజ:— ఇప్పుడే వచ్చెను. ఆబాలిక మనవిజయుని ప్రేయసియుట! విజయునిబహుమానము అదిగో! మణిహార మామెకంఠమున మెఱయుచున్నది.

ప్రభా:— ఈమె మోమెన్నఁడో చూచినటు లున్నది. ఆగుము— "ప్రతిష్ఠానసింహుని తనయ పద్మినికాదా ఆచిన్నది— ఆదినములలో దేవి! మీరు కారాగారములయందు నెచ్చెలులమై

మెలఁగెను.—ఇంగి యొక్కదినమునకు గంటకు—చైత్రస్నాను కాన రాదే! ఎవరక్కడ!—వెంటనే పోయి ఉదిగుప యమునయందలి బాలికను ఆనావనదుపు వెదకి దోడ్కొనిరండు!" అని యాజ్ఞాపించెను. తోడనే రాజసేవకులరిగి బద్మిని మృతకళేబరమును నావనదుప్ప నమునాగినందలి సేవకులు గొనివచ్చుచుండిరి. విజయుని దేహము కంపించుచున్నది. రంజనికి ప్రాణము పోవునంత వేదన నిక్కట పాలగుచుండెను. ... యుండినట్లులనే ప్రసన్నసహితముగఁ బద్మిని మృతకళేబరమును, మమునగవాసను దోడ్కొని వచ్చి సార్వభౌముని యెదుట బెట్టిరి.

ప్రభా:—కటకటా! ఈబాలిక మృతి చెందినదే! అయినను సూర్యచంద్రులబోలు దీనిదాపులలో నెంతదర్శనీయమై, మనోజ్ఞమై, యొప్పాచున్నది!—ఓయీ మృదునలీ! ఈచిన్నదానిని నెచటనుండి గొని తెచ్చుచుంటివి?

వృద్ధుండు వంగి నమస్కరించి నోరుతెఱచి నాలుకలేమిఁ జూపి సవినయముగ దానవచ్చినదిక్కు కనుబఱచి పద్మినిపై దృష్టి నిలిపి లోలోన దుఃఖించుచుఁ గన్నులనీరు గ్రమ్మ నొత్తుకొనుచుండెను.

ప్రభా:—విజయా! ఏమి చిత్రము! నీకు నాఁడిచ్చెదనన్న తరక మిచ్చిన దీకన్యయేనా! నీవొకయింటివాఁడ వగుచుంటివని నాఁడు పెంపుడుపుత్రుని యెంతయో సంతసించితిని. కాని యింతలో నెంతి దురదృష్టవంతుండ వైతివి. ఈబాలిక మరణించుట కేమి హేతువో! ఇట వచ్చుట కేమిహేతువో!

రంజ:—తీవ్రహావము దరిగి వంపభూషణములను పంచియిచ్చుటకు పూర్వము ప్రాణేశ్వరుని కొనమాఱు కంటఁబడవలయునని—

వినయముతో రంజనీపంక్తి వాడిమాపులను బఱపుచుండెను.—

ప్రభా:—...ఈసుకుమారిహస్తమున నగుణపద్మము ... తెల్లగాఁ గానవచ్చుచున్నదేమి? విజయా! యిటఁ యుచితమా ...—విచారింపకుము—విచారింపకుము, ... !

విజయు:—మహారాజా! నాకు క్షేమములేదు.

సేవకులొకజాబు వానిచేతిసంచినుండి పైకిదీసి సేవకులు ప్రభాకరున కిచ్చిరి.

ప్రభా:—దేవీ! చదువుము.

రంజని యిట్లు చదువఁదొడఁగెను!—

"విజయావతార విజయసింహ వీరాగ్రణీ చరణకమలములకు, దాసి పద్మిని భక్తిపూర్వముగ వేనవేల ప్రణామములు—

అజ్ఞాతంబుగఁ గురురంగమున కరుగుచో మీరెవ్వనివనదుర్గంబున కరుదెంచి యద్దానివాసము గావించిరో యాప్రతాపునికూతును, పద్మిని యనుదానను—తుదకు నాతోడఁ జెప్పకయెవచ్చినను మీకడ నేను నాకడసారి వీడుకోలు గైకొన వచ్చినందులకు—నా సాహసము మన్నింతురని ప్రార్థించుచున్నాను. నేను మిమ్ములఁ బ్రేమించితిని. కాని యాప్రేమ నిరాకరింపఁబడెను, కావున నాప్రేమయే నాకు దయాస్వరూపమగు మృత్యువును శరణ్యముచూపెను. నామహారాజ్ఞి రంజనీదేవికి నమస్కారములు—నాబాల్యసఖుడు ప్రభాకరసార్వభౌముఁడు దిగ్విజయము గాంచి యార్యధర్మమును శాస్త్రోక్తజగద్గురుపీఠమందు సుస్థాపితము జేయుఁగాక! అందరికడ సెలవు. ఈనాదేహమున శుచిసంస్కారములు జరుగఁగలవని నమ్ముచున్నాను. నీవును విజయా! నాయాత్మశాంతికొఱకు దైవము * *

అటుపైని నక్షరములు లేవు. వంకరలు తిరిగి యొకగీత పడియున్నది.

రంజని మోము పాలిపోయెను. నాలుక తడఁబడఁజొచ్చెను. విజయసింహుఁడు గోడనానుకొని నేలపైఁ జతికిలఁబడి కూర్చుండెను. అచ్చటివారందఱకును గన్నులవెంట నశ్రుపూర్ణముగ నీరు గారఁజొచ్చె.

ప్రభా:—చూచితివా రంజనీ! విజయా! ఏమిది? నీ విట్లు చేయువాఁడవని నేనెన్నఁడు ననుకొనలేదు.

విజయ:—ఆకన్యాలలామ నన్నుఁ ద్రికరణశుద్ధిగఁ బ్రేమించిన మాట వాస్తవము కాని యది స్వేచ్ఛాయుక్తం బగునది యుత్కృష్ట నిష్టముల నాధారముచేసికొని యుండనేరదుకద—ఆ పితృశ్రీ కోరిన చొప్పున నేనటులచేసితిని. అయిన నిట్టిస్థితి సంభవించునని యెఱుంగ నైతి.

రంజ:—ఎట్లయినను నీవామెను మరణమునుండి కాపాడవలసినది. రంజనీవిజయుల నాలుగునేత్రములు కలిసికొనెను. తోడనే రంజని చూపులు నేలకు వ్రాలిపోయెను.

ప్రభా:—అయినచో నీమణిహార మాబాలిక కంఠమం దేల యున్నది.

రంజనీవిజయులు నిరుత్తరులైరి.

ప్రభా:—ఏమి! ఎవ్వరును మాటాడరు?

అంతట మూఁగవాఁడు రంజనిని జూపుచు నామె గవాక్షమునుండి పద్మినిపై విసరికొట్టనని సంజ్ఞలతోఁ బ్రభాకరున కెఱింగించెను. ప్రభాకరుఁ డొకక్షణమాత్రము కన్నులు మూసికొని,

ప్రభా:—రంజనీ! నీవు భారతసామ్రాజ్యపట్టమహిషివి! నా ధర్మపత్నివి. విజయా! నీవు నాకాబాల్యస్నేహితుఁడవు ఆర్యోత్కృష్ట ధర్మసంరక్షణదీక్షాబద్ధకంకణహస్తుండవై చంద్రహాసము ధరించినిలిచెడి సర్వసైన్యాధిపతివి.

రంజ:—ఆర్యసార్వభౌమా! కాను నేనట్టిదానను గాఁజాలను.

విజయ:—మహారాజా! తగను. అందులకు నే తగను. పదవీచ్యుతుఁడను.

ప్రభా:—హా! తాత! వసిష్ఠ! నీవాక్యముల యర్థమిప్పుడు భయంకరముగఁ బ్రత్యక్ష మగుచున్నది—హా! ప్రభాకరా! నీజీవిత మెటుల వ్యర్థమగుచున్నది. ఓపావన మగువిధీ! నీ వంధురాలవని క్రూరురాలవని నిందించువా రజ్ఞులుసుమా! నీవు ధర్మమూర్తివి.

మానవుని కర్మలకు నిష్పక్షపాతముగ ఫలము నిచ్చుచుందువు. మంచిది—రంజనీ! విజయా! మిమ్ముల నేను నిందింపను, మానవుని మానవుఁడు నిందించుట కనర్హుఁడు. మానవావస్థయందు కించిజ్జ్ఞ యపరిపూర్ణత సహజముగఁ జేరియున్నవి సృష్టియందలి యీవ్యాప్తులకు దయామయుఁడగు పరమేశ్వరుఁడే పశ్చాత్తాపము కలిగించి విశుద్ధులం జేసికొని రక్షించుకొనును—కానివా! రంజనీ! విజయా! మీతోడ నే నెట్టిసంబంధము నుంచుకొనజాలను. పొండు యథేచ్ఛం బొండు. భరతమాత దురదృష్టము. పొండు నేనొంటరిగ నీసైన్యముల నెల్లవెంట గొనిపోయి యవనుల నెదుర్కొందును. ఈ స్త్రీతిలకమునకు చందన దారువులతో దహనసంస్కారములు జరుగుగాక. ఈ నారీమణిరూపము సువర్ణమునందు లిఖించి అచ్చోటనే స్థాపింతురుగాక! ఈదివ్యమణిహార మాస్వర్ణపద్మినీకంఠసీమయందు ఖచితమై యాచంద్రార్కము వెలయుగాక—ఇది ప్రభాకరసార్వభౌముని శాసనము.

సేవ:—దేవరవారి శాసనములు విధిసర్జితములువోలె నవిలంఘనీయములు.

చారులు ప్రవేశించి పాంచాలకాశ్మీరపతులు యవనపక్షము చేరిరనియు, గమలాకాంతుఁ డేలనో మతిచెడి తిరుగుచుండ వాసిని ద్వైతవనంబున యవనులు బందిగఁగొనిపోయి రనియు నెఱింగించిరి. ప్రభాకరున కావార్త లేమియు విపరీతముగఁ దోఁచవాయె—నూతన విచార మొద్దియుఁ గలుగదాయె.

ప్రభా:—మంచిది. ఇఁక నేమియు విశేషములు లేవా! పొండు. అని చారులను బందివేసెను. రంజని వీడిన కేశపాశములు నేలనంట వంగి తనతలను వంచి ప్రభాకరుని పాదపద్మములపై మోపి మ్రొక్కి నమస్కరించి నోట మాటరాక నంతఃపురము వీడి యెటకో వెడలిపోయెను.

విజ:—పాపినగుట నేపిరికివాడనైతిని. కావున నేనాత్మహత్య గావించుకొనఁజాలనైతిని. అయిన నీవిజయుఁడు బొందిలో ప్రాణ

మున్నంతకాలము యథాశక్తి తనదేశమాతఋణము తీర్చుకొనుటకే ప్రయత్నించుచుందును.

అని పద్మిని మృతకళేబరమునకు నమస్కరించి వెడలిపోయెను.

ప్రభాకరుఁడు పెద్దనిట్టూర్పు విడిచి "మహావిప్లవ మాసన్నమగుచున్నది. ధర్మాధర్మములు రెండును పాండవకౌరవాక్షౌహిణులవలె ప్రళయమునందు లయము కానున్నది. ఏల విచారము!—ఏల యానందము!— కాని హా—హా! ఈపద్మి—ని—ప్ర—భా—క—రు—లకే పరిణయమయిన * * * "ధర్మసామ్రాజ్య మీయార్యావర్తమున సుస్థిరంబై వెలసియుండదే" అను అశరీరవాక్య మొండు వినబడినది. ప్రభాకరుఁ డులికిపడి నింగి దిక్కు చూచుచు "ఔసిది వసిష్ఠవాక్యము—నిశ్చయముగ బాలికల సాంకర్యదోషకర్మపరిపాక మిదియ". అని వాక్యమును గ్రహించెను. కాని యిప్పుడేమిలాభము? లోకపరిణామమున కాధారసూత్రమగు కాలమునందు జారిపోయిన యొక్క క్షణము దిరిగి చేఁజిక్కదుకద!"

అయినను నిష్కారణకర్ముఁడగు ప్రభాకరుఁడు రాత్రి మందిరమును వీడి కవచఖడ్గములఁ దాల్చి సైన్యములకు స్వయముగ నాయకత్వము వహించి పశ్చిమాభిముఖుఁడై శత్రువుల బాటఁదోలఁ జనుచుండెను.

౨౯

సార్వభౌముని శాసన మనుసరించి పద్మినికి మహారాణివలె నంత్యసంస్కారములు జరిగెను. ఆయువతీరత్నముయొక్క స్వర్ణవిగ్రహము కూడ శ్మశానవాటికయందు ప్రతిష్ఠింపబడెను.

సాయంసమయమైనది. భూమ్యాకాశంబులు రక్తవర్ణము దాల్చినవి. కమలాకాంతుని భార్య వసుమతి యాసమయమున నొంటరిగ రుద్రభూమియందు విహరించుచు పద్మినిస్వర్ణవిగ్రహము కడకు వచ్చి.

"నాకములోకాంతుఁ నెందు దాచితివి చెప్పవే" అని కాలితో గట్టిగఁ దన్నెను. పద్మిని మాటాడలేదు. కాని వసుమతి కాలువగిలి రక్తము చిమ్మజొచ్చెను. వసుమతి యది నరకు సేయఁగనో పిచ్చిదానివలె నేమేమో ప్రేలుచుండెను. నిజముగ వసుమతికి గూడ బిచ్చిమెత్తి నటులనే తోఁచుచున్నది. ఇంతలో రంజని అచ్చటికి వచ్చి "చెలీ! వసుమతీ! ఏమీ కాలు రక్తము కారుచున్నది!" అని ప్రశ్నించెను. శ్మశానవాటికయందు మహారాణిని గాంచినంతనే వసుమతి విభ్రాంతపడి నిల్చి "ఏమిది? నాఁడు నిన్ను బరిహసింపఁదలఁచినందులకు ఫలము నేఁడు నాకే ప్రత్యక్షమైనది. కాని మహారాణీ నేఁడింటులకు రాఁగతం బేమి!" అని యడిగెను.

రంజ:—మహారాణి యెవరు!

వసు:—రంజనీదేవి.

రంజ:—కాదు.

వసు:—మఱెవ్వరు!

రంజ:—పద్మినీ కాంత.

వసు:—అదేల!

రంజ:—రంజని ప్రభాకరునకి తగదు. పద్మినీ ప్రభాకరులకు తగియుండెడిది.

వసు:—అయ్యో! అట్లనెద వేమి?

రంజ:—సత్యమునే వచించుచుంటిని. రంజని యిఁక నసత్యము లాడదు. కపటము బూనదు.

వసు:—నాకేమియు బోధపడుట లేదు.

రంజ:—సార్వభౌముఁడు నన్ను బరిత్యజించెను.

రంజనీవసుమతు లిరువురును బిట్టువాపోయిరి. వసుమతి "ఏల పరిత్యజించె" నని యడుగఁగలేదు. రంజని చెప్పలేదు. కారణ మింతవఱ కను నిక్కు కాప్పినంతలోనే (యిరువురి)—చెప్పకొను రంజని "వసుమతీ!

ఇంచుమించుగ మన మిరువుర మొక్కటేరుగనే యుంటిమి—ఇంక మనకు గతియేమి?''

వసు:—ఏమున్నది దేవి! అదే గతియే!

రంజ:—నాకొక్క యుపాయము తోచుచున్నది. ఎట్టి నిర్భాగ్యురాలనైన నాకిలి గాధ తప్పదుగద! ఎటులయిన నాకు నాతండ్రి యగు యువనాశ్వునికడకు బోవలెనని యున్నది. కాని యొంటరిగం బోవుటకు సాహసము చాలకున్నది. సిగ్గగుచున్నది. నీవుకూడ వచ్చిన యెడల మన మిరువురము కలసిపోదము—ఇచ్చట నింక మన కేమున్నది?

వసు:—సాధ్వి యటుబోయెనో తెలిసికొన సక్కజాలీదా!

రంజ:—విసులాధాయుని వారు బంధించిరంట, ద్వైతవనంబునం జిక్కెనంట. వాని విముక్తుని జేయు నుపాయము నే నరసెద. రమ్ము! చెలీ! కలసిపోదము.

వసుమతి వల్లెయని యంగీకరించెను. ఇరువురును యడవి దారులంబట్టి యువనస్కంధావారము జేరబోవుచుండిరి. మార్గమధ్యమునం జీకటిపడినది. రంజనీ వసుమతు లిరువురు మర్రివృక్షముక్రింద నెండుటాకులపై గూరుండిరి. వసుమతికి క్షణములో గాఢనిద్ర బట్టెను. కాని రంజనికి నాడు కన్ను మూతపడదాయె. అటులనే వటశాఖాంతరములనుండి గగనము తిలకించుచు గతము తలపోసికొనుచు రంజని పడియుండెను. కట్టెదుట—మర్రియాకుల నడుమనుండి యొక నక్షత్రము మినుకుమినుకు మనుచుం గనబడుచుండెను. రంజని రెప్పవేయక దానినే తిలకించుచుండెను. ఇంతలో నానక్షత్రము క్రమక్రమముగ వృద్ధిగాంచి పెద్దదగు భూతలమునకు దిగుచున్నటులం దోచె. ఇంకను మిక్కిలి సమీపించె. మిక్కిలి చేరువకు దిగుచున్నటుల దోచె. సమీపించినకొలంది కాంతిపుంజము [illegible] ఇంకను సమీపించెను. భూమికి నొక

జానెడువఱకు వచ్చినటు లుండెను. రంజని యదరిపడి లేచి యెడమ చేతిపై నానికూర్చొని—భూమిని తాకకుండగ నతిసామీప్యముగ వచ్చిన యా తేజోమయస్త్రీరూపమును గాంచి భయమంది దిగ్భ్రమ గాంచి డగ్గుత్తికతో—

రంజ:—ఎవరు?

ప్రియం:—మీకొఱకు ప్రాణములు విడచిన నేను—

రంజ:—హా! ప్రియంవదా! ప్రియంవదా! ప్రియంవదా! క్షమింపుము. ఇంతవఱకు నీమాటయే మఱచిపోతిని. ఉన్మత్తపరవశయై యుందున్నది. ఆమాంద్యత, అధికారమదాంధత!

ప్రియం:—కోరున దేమనగా—

రంజ:—ఇప్పుడు నేనేమికోరికలం దీర్పంగలను. సఖీ—నన్ను గూడ నీవెంటం గొనిపొమ్ము. తప్పక వచ్చెదను.

ప్రియం:—నీవు చేసినద్రోహము చాలును. అలకసుందరునితోం గలియవలదు — భరతఖండమునకు సామ్రాజ్ఞివిగాం గోరకుము. పశ్చాత్తప్తురాలవు గమ్ము — ఉపవాసాదివ్రతంబులం బూనుము — అరిషడ్వర్గమును జయింపుము — ఆశల కింకను లోనగాకుము — అలక సుందరునిం జేరబోకుము — ఆప్తవచనముల నాలకింపుము.

అని వాక్యపరంపరలు తంత్రిస్వనంబుగ సస్పష్టముగ వినబడ జొచ్చెను. క్రమక్రమముగ నింద్రధనుస్సువలె యా తేజోరాశి యంతర్ధాన మందెను. "ఆలకింపుము" అనువాక్యము ముగియునరికి అట నంతయు నంధకారమే. రంజని నల్గడల తేరిపారి జూచెను. ఎప్పటి స్థానమున మునుపటివలెనే చుక్కమాత్రము మినుకుమినుకుమని మెఱయుచుండెను. కీచురాలనిస్వనము యథాప్రకారము వినంబడు చుండెను. వసుమతి యింకను ప్రక్కను నిద్రించుచునే యుండెను.

రంజ:—ఆహా! ఏమిచిత్రమిది? ఇంద్రజాలమా? కాదు— ఇంద్రియవిభ్రమమా? అదియుగాదు—నామనోగతంబగు రహస్యము. ఈమెకెట్లు తెలిసెను? ఎటుల గ్రహించెను? వసుమతితోనైనం జెప్పలేదే

లేక యింకను యున్నావా? ఏమైన నేమి! — ఇప్పు డటు పోవుదునా? యిటుఁ బోవుదునా? ఎటు పోవుదును? నేను దుష్కృత్యసంతురాలనని నాగరకచరిత్రయే చెప్పుచున్నది. ముందుమాత్రము నా యాశలు ఫలించి విజయుండు మహారాజగుటయు నే మహారాణి నగుటయు సంభవింప. నెప్పుడే? అదేమి పాపమో, పుణ్యమో కాని విజయునియెడఁ బ్రేమ నాహృదయమునుండి పోవుటలేదు.

గాండ్రుగాండ్రుమని బొబ్బరించుచు భయంకరమగు వ్యాఘ్రము ముందురింజ వసుమంతు లున్నచోటికి అతివేగముగ నుడాము లమీద వచ్చుచుండెను — ఆచిమ్మచీకటియందు పెద్దచింతనిప్పులవలె దాని రెండుకన్నులుమాత్రమె దృగ్గోచరమగుట వసుమతికి భీతిఁ గొలుపుచుండెను.

రంజనియను సన్న్యాసిని వేషించుచుండిన సనుష్య సతీశ్వరితముగఁ బహిష్కరింపఁబడెను—యింకను పయనము సాగుట యీశ్వరున కిష్టము లేదు కావుననే ఈ బెబ్బులి మనమీదికి పంపఁబడియున్నదని రంజని నిశ్చయించుకొని—వెనుకకుఁ బాఱిపోవుటయు నసంభవమే. మరణమే ధృవమని నిశ్చయించుకొని "యీశ్వరా! మేము నీచేతిలోని కీలుబొమ్మలము — అంతయు నీదే భారము—నీ యిచ్చవచ్చినటులఁ జేసి వినోదించుము" అని యూరక కొయ్యబొమ్మవలె నిలువఁబడియుండెను వసుమతి లేచి యేమియుఁ దెలియక బిగ్గరగ వాపోవుచుండెను. పులియు నాలుగుగజముల దూరములో నున్నది. అంతలో నెచ్చటనుండియో నారసము వచ్చి దాని కుడిప్రక్కలోనుండి దూసి ముఖమునుండి నగముపైకి దూసుకొని వచ్చెను—తోడనే పులియుఁ దన సహజశౌర్యము ప్రకటింపక వెనుకకుఁ దిరిగి తన శత్రువుపైని దుముకుటకై లంఘింప నుంకించుచుండ మఱియొక బాణము వచ్చి దాని ముందరి పాదముల నంటిపెట్టెను. అంతట దాని దేహమునుండి కారిన రక్తప్రవాహమునుండి పులి ప్రాణములు విడిచెను.

ఇంతలో నచ్చటికి విల్లంబులు బూని కవచఖడ్గములఁ దాల్చిన విజయసింహుఁడు వచ్చి రంజనీవసుమతులఁ గాంచి,

విజయ:—మీ రెవ్వరో! మిక్కిలి యదృష్టవంతులు—మిమ్ముల్ని నేఁజూడనే లేదు. వ్యాఘ్రముగదా యని శస్త్రమును బట్టి గుఱిపెట్టి కొట్టితిని.

వసు:—విజయసింహప్రభూ! నేను కమలాకాంతునిభార్యను, దురదృష్టవంతురాలగు వసుమతిని ఆమె మనమహారాణి రంజని. మీ మూలమున మేము తిరిగి తల్లిగర్భమునుండి బ్రతికి బయటఁబడితిమి.

రంజ:—విజయా! విజయా! విజయా!

విజయ:—మీ రెందుబోవుచుండిరి?

రంజ:—నీవు?

విజయ:—రణరంగమునకు.

రంజ:—ఏల?

విజయ:—విధ్యుక్తకర్మనిర్వాహణార్థము— దేశమాతృ ఋణవిముక్త్యర్థము—సార్వభౌమ విజయసంపాదనార్థము—

రంజ:—విజయము ధ్రువమా?

విజయ:—పద్మినీదేవి పాదకమలములఁ పూజించి వచ్చుచుంటిని. విజయమునందు నాకు విశ్వాసము కలిగినది.

రంజ:—విజయమందిన నీకేమిలాభము?

విజయ:—ప్రభాకరుని సామ్రాజ్యము నిలుచును. ఆర్యధర్మము సంరక్షితమగును. రంజనీ—ఏమిమాటలివి?

రంజ:—మనకేమిలాభము? నాతండ్రి యవనసార్వభౌముఁ డివ్వఁ డెచ్చట విడిసియుండెనో!

విజయ:—ఇప్పు డచ్చటికి పోవలెనని యున్నదా?

రంజ:—నీవుకూడ రావచ్చును. వారు మనల సత్కరింతురు. కార్యావసరమున్నవారు తప్పక సత్కరింతురు. నీకేభరతసామ్రాజ్యము

వట్టుము ... కరు. మనసు గోల్పోయిన యున్నతస్థానమునుం దిరిగి యెట్లు [illegible] సంపాదించవచ్చును.

వి జ:—నన్ను పట్టుకొని చేతులు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యున్నాము. [illegible] యిప్పుడే యూరాయుగారును [illegible] [illegible]. ఇప్పుడే చాలును. రంజనీ మనకింకం జాలును—ఉన్నతపదవులు చాలును. వైవాహికసుఖములు చాలును—జీవితములు క్షణభంగుర ములు—మృత్యువు వెన్నంటి వచ్చుచున్నది. అది గుర్తించుకొనుము. ఇప్పుడీ వ్యాఘ్రమువలని గండమే ఆసత్యము నీకుం గొంత యనుభవము లోనికి తెచ్చియుండును. నీవు చెప్పినటుల పల్లెనుండి మన మొక యడుగు ముందు వేయగనె యేనల్లత్రాచయిన నీచీకటిలో మనల నొక్కరిని కాటువైచిన నైనగాదా? అప్పుడీనీయోజనలు, ఆశలు, ఆకాశహర్మ్యము లేమగునో—ఐహికభోగము లెందరుగునో యించుక యారసి వానిం దెలిసికొమ్ము. చాలును. మనకీసంబంధ మింకం జాలును. నీతిరుగుపాయము చూచుకొనుము. అజ్ఞానమునం బడి పోకుము.

రంజని కోర్కెమారుగ మనసు విరిగిపోయెను. వైరాగ్యము కలుగుచున్నది.

రంజ:—పాప మీవసుమతి భర్తను విడిపించుదు నని మాట యిచ్చితినే!

విజయ:—అయ్యో! కమలాకాంతుండా! కాలసుచేసినాండట. వారుబంధింపయులకసుందరుల్రమోల నుంచిరి. అంతట వాండు పాము లచేం కఱపించి చంపించినాండు. పిచ్చివాండని యైనం కనికరింపండాయె.

ఆవార్త వినినంతనే వసుమతి భూమిపైబడి దొరలుచుం బొక్కి పొక్కి యేడ్వసాగెను. ఎట్టకేలకు వసుమతి నూరడించి రంజనీవసు మతులకు త్రివేణీప్రాంతమునకు దారిచూపి విజయుండు పాంచాలమం దేర్పడియున్న రణరంగమునకరిగెను.

30

పాంచాలమున యవనులకును నార్యులకును ఘోరయుద్ధము జరుగుచుండెను. యవనుల యుద్ధకౌశలమును, నార్యుల ధైర్యసాహసములును యవనుల విజిగీషయు, నార్యుల స్వేచ్ఛాసక్తియు, యవనుల ప్రభుభక్తియు, నార్యుల దేశభక్తియు నొండొంటిఁ బ్రతిఘటించి బహువిధముల విజృంభించుచుండెను. కాని మొత్తముమీఁద జయము యవనుని వైపునకే మ్రొగ్గుచున్నటు లున్నది. అయినను బ్రభాకరుఁడుత్తమాశ్వముపై నెక్కి చంద్రహాసాలంకృతమగు హస్తమునెత్తి, తనసైన్యపంక్తులనడుమ నెల్లెడల మెఱపువలె మెఱయుచు, నిరాశాంధకార మించుక పొడసూపునంతనె తిరిగి వెంటనే యట నూతనోత్సాహకాంతుల వెదఁజిమ్ముచుండెను.

సాయంతన మైనది. ప్రభాకరుఁడు శిబిరమునం దొంటరిగఁ గూర్చుండి యిటులఁ దలపోయుచుండెను. యవను లజేయులై తోఁచుచుండిరి. అక్కటా! వారి పాఱఁదోలు నుపాయము గానరాకున్నది. నాసైన్యముతో నిరుత్సాహము పొడసూప మొదలిడెనుగా నేఁడు! హా దైవమా! నీకింక నార్యావర్తముపై దయగలుగ లేదా?

ఇంతలో విజయసింహుఁడు గూఢచారివేషంబున శిబిరముఁ బ్రవేశించి సార్వభౌముని పాదములకడ సాష్టాంగపడి లేచి నిలువఁబడెను. విజయుఁడు ప్రభాకరునికడ గూఢచారిగాఁ గుదిరెను. యుద్ధమునందొక సైనికుఁడుగ సంగర మొనర్చెను. ప్రభాకరుఁడు విజయునిఁ జాలవఱ కాసవాలువట్టెను. కాని గాంభీర్యమును వహించి యావిషయమై విజయుని నేమియు నడుగలేదు.

విజయ:—జయము మహారాజా! జయము.

ప్రభా:—నీవు మాకీయుద్ధమున మొదటినుండియు తోడ్పడుచుంటివి. కాని నేఁడు.....

విజయ :—అట్టిమాట ప్రభువువారినోటినుండి రాఁదగినది కాదు. మనబలములు నిరుత్సాహ మంకురింపఁదొడగినమాట యనుమానము. కాని శత్రుబలములు నిరాశయందు మునిగిపోయి యున్నవి—నేటికి వారిబలములలో మూఁడవవంతు సర్పదష్టమై నశించినది. నేఁడు వారి యేలికనే నల్లత్రాచు కాటువైచినదఁట.

ప్రభా :—అక్కటా! యేమి దురదృష్టము!

విజయ :—మనమహాదృష్టము! ఈశ్వరుఁడు ధర్మపక్షముననే యుండును.

ఇంతలో కొందఱు సేనానాయకులు వచ్చి "యవనులు తెల్లజెండా నెత్తిరి. ఏమిసెలవు! ఏమికర్తవ్యము!" అని యడిగిరి.

ప్రభా :—వారు తెల్లజెండా నెత్తిరా! వెంటనే మనసైన్యములనుగూడ "నాగు" డని యాజ్ఞాపింపుఁడు.

ఒక సేనాని :—దేవా! ఇట్టి మంచితరుణమును మనమేల జారవిడువవలయును.

ప్రభా :—వారి ప్రభువు సర్పదష్టుఁడై పడియుండెనఁట!

సేనాని :—మఱియు మంచిదికద! ఇప్పుడే యొక్కుమ్మడి వారిపైఁబడి [illegible] నాశనము చేయవచ్చును. మనసైన్యము లలసిపోవుచున్నవని తెలిసి భగవంతుఁడే మనకిట్టి శుభావకాశము కలిగించియుండును. 'ధర్మమేవ జయతి' యనుసూక్తి యేలయనృతమగును?

ప్రభా :—ఆర్యులు ధర్మాశయబద్ధులగుదురో కాదో యిప్పుడు గదా సత్యము తెలియవలయునని యీరీతి కల్పించెను. ఇప్పుడు యవనులపై విజృంభించుట నీచము. పిరికితనము—పౌరుషహీనము అధర్మము—ఆర్యులకుఁ దగనిపని. ఇంతకుపూర్వమే పాముకాటునకు విఱుగుడు వారికిత్తుమని వార్తనంపి యుంటిమి. కాని మనయొద్దనుండి అట్టిసహాయము కోరి యంగీకరించుట వారికి గౌరవము కాదని వారు నిరాకరించి యుండిరి.

సిద్ధుడు:— దేవా! అటులకాదు. మనమేమియునైన సలుపుదు మీమోహమున వారు భయపడిరి. ఎట్టివారి కట్టియూహాలే తోఁచు చుండును.

ప్రభా:— కాని వారి కీసర్పవిషమునకుఁ దగుచికిత్స తెలియదు. ఆ కారణమున నిందుజీవు లెన్నియో గతించుచున్నవి. ఇఁక నాలసింపఁజనదు— నేనే యిప్పుడు స్వయముగాఁ బోయి అలకసుందరుని మృత్యువుబారినుండి కాపాడెదను.

అంగరక్షకులు వెళ్లిపోయిరి. ఏమిచేసెదరు! నాఁడు కురుక్షేత్రమున ధర్మరాజు గురువందన మాచరింప కౌరవశిబిరమునకుఁ పాదచారియై పోవుచుండ నెవ్వ రాపగలిగిరి!

యుద్ధము తాత్కాలికముగ విరామమందినది. * * *

యవనస్కంధావారమున నొక పటకుటీరమున నలక సుందరుఁడు పాన్పుపైఁ బడియుండెను. అతనికడ నొక యోగిపుంగవుఁడు పద్మాసనము వైచికొని ధ్యాననిశ్చలుఁడై కూర్చుని యుండెను. అతని హస్త మలకసుందరుని వామపాదముపై స్థాపితమైనటు లున్నది. ఆ కాలి బొటనవ్రేలిపైననే పాము కఱచినది! ఆప్రక్కనే నాయకులై యంగరక్షకులును కొందఱు యుద్ధమంత్రులును, యవనరాజ వైద్యులును రెప్పవేయక యోగిపుంగవుని ధీరమూర్తివంతమును విలకించు చుండిరి. సూదిరాలినను వినబడునంతటి నిశ్శబ్దము! అలకసుందరుని యవయవములందు చైతన్యము దృశ్యాదృశ్యముగఁ బొడగట్టుచుండెను. ముఖమున జీవకళ మబ్బుమాటునుండి కానవచ్చు లేవెన్నెలవలె నించుకించుక దోఁచుచుండెను. యోగిమోమున పూర్ణనిర్మలానందము సూర్యోదయమువలె స్పష్టముగఁ బ్రకటితమగుచుండెను.

అంతలోఁ నాతఁ డలకసుందరుని కుడిచేతి నెత్తిపట్టి నాడిపరీక్ష జేయఁ దొడఁగెను. అందఱును నిలువఁ నేత్రములతోఁ జూచుచుండిరి.

ప్రభా:—"బ్రదికెను! భయములేదు." అని చెప్పెను. అప్పు డచ్చటివారిమనస్సెంత యానందించెనో వారికే యెఱుక! మృత్యుంజయుఁడని భావించి భక్తిగౌరవములతో యోగిని వీక్షణపూలికలతోఁ బూజించుచుండిరి. యోగి స్వచ్ఛమగు జలము నించుక తెమ్మని కోరెను. తళతళ మెఱయుచున్న చిన్నగాజుగిన్నెతో నిర్మలోదకము క్షణములోఁ గొనిరాఁబడెను. ఆజలమును బరిశీలించి చూచి యోగి తనయొద్దనున్న యొకయెట్టనివేఱుముక్క నాసికయందు పడవైచెను. పదికనురెప్పపాటుల కాలములో నీరంతయు కూడ నెఱ్ఱ బడిపోయెను. ఆసీసాలో వేపచిగురు ముంచి యలకసుందరుని మెడను కాలిబొటనవ్రేలిపై నద్దెను—అటులనే వాని పెదవులఁగూడ నీటితోఁ దడిపెను.—అప్పు డచ్చటివారంద ఱొక్కమాఱేలనో యులిక్కిపడిరి. కాని యేమియు మాటాడలేదు—అలకసుందరుఁడు పెదవులు విప్పి చప్పరింపఁదొడగెను. యోగి మఱికొందుమారులు జలబిందువులతో వానినాలుక తడపెను—అలకసుందరుఁడు కనువిచ్చి చూచెను.

ప్రభా:—యవనసార్వభౌమా! యెట్లున్నది?

అని పలుకరించెను. అలకసుందరుని కాపిలుపు వినఁబడినట్లు స్పష్టమయ్యెను. కాని తిరిగి చెప్పిన జవాబు స్పష్టముగ వినఁబడలేదు.

ప్రభా:—ఈయౌషధమును గుటక వేయుము.

అనిచెప్పి పదిలముగ నాజలపాత్రను నోటికందిచ్చెను. మొదట యించుక శ్రమమైనను, రెండవగుటుక సులువుగఁ బడినది.

ప్రభా:—(అచ్చటనున్న మంత్రివంకఁ దిరిగి) చికిత్స పూర్తి అయినది. నేను వెడలిపోయెదను.

మంత్రి:—అటుల సెలవీయవలదు. యవనులు కృతఘ్నులు కాఁజాలరు.

ప్రభా:—చాలు. ఈమన్ననయె చాలు. పరుల కుపకారము చేసిన నాచేయుగలుగుటయందే తత్ప్రతిఫలము కలదు. అన్యమువలదు

[illegible]

అల:—మహానుభావా! అవివేకముఁ దగదు. పోవలదు మీ బోధలు నేను మెల్లగ దీర్చుకొనవలెను. అయినను యెదో......

ప్రభా:—అహా! సార్వభౌమ! నీవు బ్రతికితివి. నా కదియే కావలసినది. నేనన్యము కోరను.

అల:—మీరు మహాత్ములు! మీ యార్యజాతిని నేను సంశయించి పాపము సంపాదించితిని. ఒకప్పుడు మీ యేలిక ప్రభాకరుండు మాకు సందేశ మంపియుండెను. "స్వాధీనమునకు వెలుగుదు కావలయునేని మేము సంతోషపూర్వకముగ మీకా యోషధి నిచ్చెదము" అని. కాని యప్పుడు మే మార్యుల విశాలౌదార్యహృదయము తెలిసికొన నమ్మజాలకపోతిమి. ఆపాపమునకుఁ దగిన ప్రాయశ్చిత్తమైనది.

ప్రభా:—జరిగినదాని కేమి! ఇప్పుడు మీరు కోరుదురేని యోగమూలశస్త్రప్రక్రియ చే నెఱింగింపఁగలను.

అలకసుందరుఁడు మంత్రులవంకను, రాజవైద్యులవంకను జూచెను. యవనవైద్యులు యోగికి నమస్కరించి "మహాత్మా! తమశక్తి యనుగ్రహము కలుగుటచే మేము ధన్యులము—అహా! ఆర్యావర్తమునందే కద మొదట జ్ఞానసూర్యుఁడుకూడ నుదయించుచుండుట!"

అంతట యోగి తనయొద్ద నున్న యోషధి వారల కిచ్చి దాని పేరెఱింగించి, యుపయోగించువిధాన మెల్ల నుపదేశించెను.

అలక:—మీరు మావెంట మా దేశమునకు విచ్చేసి మమ్మనుగ్రహింపరా?

ప్రభా:—వచ్చిన రావచ్చును. కాని యార్యులు స్వప్రయోజనాపేక్షితులై యన్యదేశములకుఁ బోవువారు కారు. నేను సెలవుఁ దీసికొనియెద.

అలక:—పునర్దర్శనము—

ప్రభా:—"భగవద్విలాసము" అని చెప్పుచు వెడలిపోయెను.

[illegible] సామ్రాజ్య

రించినవారి మేళ్ళనుపొందినవారలై భక్తితో నమస్కరించిరి. ఆయోగి యవనశిబిరములు దాటె, అన్యశిబిరాభిముఖుడై చనుచుండెను—— దారిలోన, ఏమూలనుండియో, అన్యసేనానులు వచ్చి వానికి నమస్కరించి సగౌరవముగ దమస్కంధావారమునకు గొనిపోవుచుండిరి. ఆ యోగి ప్రభాకరుడని వేఱుగ వ్రాయనక్కఱలేదుగద!

అయినను నావిషయము యవనులకు స్పష్టముగ దెలియదాయె. ప్రభాకరుడా? లేక ప్రభాకరునికడ నుండు ఘనసైన్యుడా యని సంశయింపసాగిరి. ఎట్లయినను యవనగౌరవమునకు నేడు కొంత వన్నె తరిగెను, లాఘవము కలిగెననుభావము యవనశిబిరమునం దంతటను వ్యాపించెను.

* * * * * *

తిరిగి యుద్ధము ప్రారంభమాయెను. ప్రభాకరుని సైన్యములకు విశ్రాంతి చాలదు. విజయసింహుడు గొప్పయోధుడై పోరుచుండెనే కాని సర్వసైన్యాధిపత్యము వహింపలేడు. విజయుడు తన్ను ప్రభాకరుని కలియంగించుకొనలేదు. ప్రభాకరుడును యథార్థనిశ్చయము చేయదలచుకొనలేదు. దైవయోగమున ప్రభాకరుని సైన్యము లోడిపోయెను. చాలవఱకు యుద్ధభూమిని మడసినను, మిగిలినవారు నల్దిక్కులకు చెల్లాచెదరై పాఱిపోయిరి. అయినను ప్రభాకరు డొంటరిను యుద్ధము విరమింపడాయెను. కాని యేమి లాభము? తుదకు యవనులు ప్రభాకరునిపట్టుకొని ఖైదుచేసిరి. యవనస్కంధావారము తెల్ల విజయోత్సవములతో మాఱుమ్రోగుచుండెను.

నేడు విద్రోహి యగుప్రభాకరుని యవనసార్వభౌముడు విచారించి శిక్షించునట!

తెల్లవారునప్పటికే పటమండపము నిల్ల నానాదేశగతులగు రాజప్రముఖులతో, దండనాయకులతో, సామన్తులగు యవనయోధు

లతో నిండియుండెను. శృంఖలాబద్ధహస్తుండగు ప్రభాకరుఁడలకనంద రుని మ్రోల నిలువబెట్టఁబడెను. అంతట

అంతి :—మహారాజా! యీప్రభాకరుఁడు పాతనేరగాఁడు. ఇదివఱకొకసారి దేవరవారిచే శిక్షింపఁబడి ఖైదు ననుభవించెను.

అలక :—ఔను. చక్కఁగా జ్ఞప్తిచేసితివి ప్రభాకర! అప్పుడు మాయవ్యాజకరుణాకటాక్షము చేతనేకద చెఱనుండి విముక్తుఁడవైతివి! ప్రభాకరుఁడు జవాబుచెప్పక నిర్లక్ష్యముగ నిలువఁబడియుండెను.

అంతి :—సత్యము. కాని కృతఘ్నుఁడగుటచే నామేలుమఱచి ప్రభువుగారిమీఁదనే కుట్రలు పన్ని విద్రోహము గావించినాఁడు. ఈమాఱెంతమాత్రము దయకు పాత్రుఁడుకాఁడు.

అలక :—ప్రభాకర! నీవు రాజద్రోహివై యవనసామ్రాజ్యమునకుఁ జెందిన యార్యావర్తమునందు తిరుగబాటు లేవదీసితివని నీపై నేరమారోపింపఁబడినది. నీవేమిచెప్పుకుందువు?

ప్రభా :—నేనార్యుఁడను. మీరు యవనులు. యవనరాజగు నలెక్సుందరుఁడు నాప్రభువని నేనిదివఱకెప్పుఁడును నంగీకరించియుండ లేను. ఇప్పుడును నంగీకరింపను. కావున మీరు వచించెడి "రాజద్రోహి" శబ్దము నాకెట్లన్వయించునో తెలియకున్నది. నేను ప్రతి మానవునకు ధర్మమగు స్వదేశోద్ధరణమునకై నాశక్తికొలఁది పాటు పడితిని దానిని మీరెట్లు భావించినను నే నరకుచేయువాఁడను గాను.

సభ యంతయు కోపముతోడను, ఆశ్చర్యముతోడను పులకాంకితమై పోయెను.

అలక :—బీరములు చాలును. మొన్న మొన్ననే యాశకమంగా క్రాంతుని గతి యేమయ్యెనో యెఱుఁగుదు కాబోలు.

అల:—ప్రభాకర! ఇతనినిమ్ము. [illegible] రాజద్రోహము గావించినందులకే శిక్షింపఁబడెను. అతనిచేతులను సిపాయిలు [illegible]. [illegible], [illegible], తలవెంట్రుకలు కొంచెము కొంచెముగ పెకిలించు బడెను. పిదప గ్రుడ్లు పెకిలించఁబడెను. పిమ్మట కాలిగ్రేళ్లు నఱుక బడెను. తరువాత రెండుచేతులతోను రెండు నల్లత్రాచులు చుట్టుకొని కంఠమునంటును, కడుపుమీఁదను గాటులు వైచి చంపివేసెను.

ప్రభాకరుఁడంతట నొకమందహాసము గావించి "దేవుడు దయా సముద్రుఁడు మిమ్ముల క్షమించుగాక!" యని యనెను.

అలక:—నీయమోఘం బగు యాశీర్వచనముచే మే మెల్లరము ధన్యులమైతిమి. రంజనిని నీవేల లేవఁదీసికొని వచ్చితివి?

ప్రభా:—విధివిలసితము—

అలక:—ఇప్పు డేచటనున్నది? మిమ్ముల నిరువుర కలపియే శిక్షింపవలయును.

ప్రభా:—రంజనినిగాని మఱెవ్వరినిగాని మీరు శిక్షింపనక్కఱ లేదు. ఎవ్వరెవ్వరిపై మీర లేయేనేరముల మోపఁదలచిరో ఆయానేర ములకెల్ల నేను బాధ్యుఁడనని ప్రకటించుచుంటిని. కావున మీరిచ్చ వచ్చిన శిక్షకెల్ల నేన గుఱియగుటకు సంసిద్ధుడను.

అలక:—బలత్కారముగా సంఘటింపచేసికొనిన బాంధవ్యము తలంచిరో — నీవు కృతఘ్నుఁడ వన్నమాట మఱచి నీమెడ దయ వహించిరో నిన్ను నీమాటు క్షమించి విడుతురని [illegible] కాంక్షింతువేని. వెఱ్ఱియాశల బెట్టుకొనకుము. నీమాటల కర్థము తెలిసి మాటాడుము. ఇది. యవనసార్వభౌముఁడు న్యాయము తీర్చుటకు కొలువుతీరి యున్న దర్బారుయని గ్రహింపుము.

ప్రభా:—యవనుఁడు బంధించినంతమాత్రముననే నే భీతా వహుఁడనై దిగ్భ్రమ చెంది యుండలేను. వృథా కాలయాపనచేయఁ బనిలేదు.

అలక:—అంతిమోహనా! వీని నివ్వటికి బంధించి యుంచి రంగని మెచ్చటనున్నగో వెతికించి ఇనుపపురను కేస్సి యపూర్వం బగుశిక్ష విధింపవలయు.

ప్రభా:—మంచిది. నా జీవితనాటకమందు చెఱసాలయే మొదటి యంకము. తుదియంకముకూడఁ జెఱసాలయే యగుట కడుంగడు రమణీయముగద?

అని భటులవెంటఁ జెరసాలకు నడచుచున్నపుడు ప్రభాకరుని మోము మిక్కిలి ప్రశాంతమై గంభీరమై యార్యప్రతిభ యుండే మూర్తీభవించెనోయన నుత్తేజితమై యొప్పుచుండెను. ప్రభాకరుఁడు వెడలిపోయెను. కాని వానిరూపము, కంఠస్వరము యాయపూర్వ దివ్యమందహాసము, యచ్చటివారి మనోఫలకములపై గాఢంబుగ ముద్రింపఁబడి యనిర్వాచనీయం బగుభయవికారమును గలగించుచుండెను. ఇప్పుడెవరు జయముగాంచిరి? ప్రభాకరుఁడా! అలకసుందరుఁడా! అని యందఱు శోకవిధ మగుసంశయమునకు లోనయిరి.

చీఁకటి పడినది. జాములు గడచుచున్నవి. విజయోత్సవములతో నాటపాటలతో, విందులతో మద్యపానగోష్ఠులతో యవనశిబిరములు మునిగి తేలుచుండెను.

మూఁడవజాము గడచినది. శిబిరమెల్ల నిద్రాదేవి కౌఁగిటిలోఁ జొక్కి సుఖించుచుండెను.

“ప్రభాకరు నెటులనైన వధింపఁగలుగుదునా!” యని విజయసింహుఁడు తత్పరిసరములయందె దాఁగి తిరుగుచు నెన్నియో విధములఁ బర్యాలోచనల గావింపుచుండెను. తుదికెద్దియు నుపాయము తోఁపక “ఒక్కసారి యాశిబిరముపైఁబడి కత్తికందినంతవఱకు కసిదీర దెగవేసి వారిచేతులఁబడి సుఖముగఁ బ్రాణముల విడుతునా!—” అని తలంచును. తిరిగి “అది కార్యకారి కాదు. అందువలన నేమియు ప్రయోజనము లేదు. నే నిటుల కేవలము క్రోధవివశుఁడనై పిచ్చివాని

వలెఁ బ్రవర్తింపఁదగదు." అని యనుకొనెను. "జీవములోని కసిగి ప్రయత్నించి పింగళనాడులఁ గొంత బలమును కూర్చుకొని వత్తునా!— "అయ్యో! అది యెంతయో కాలము బట్టునే!— ఈలోపునే సార్వభౌముని నా కేమిచేతురో!" అని వితర్కించుచుండెను. "అయినచో నా పాపపరిహారమగునటుల — నామనసు దహించి వైచుచుండిన పశ్చాత్తాపము ప్రకటితమై కొంత యుపశమించునటుల నేనా ప్రభాకరసార్వభౌముని యవనచెఱనుండి విడిపింపఁజాలకుంటిగదా!" అని నిస్పృహ చెందుచుండెను. ఇంతలోఁ జంద్రహాసుఁడు మూఁడువందల యాటవికులతో నటకు వాయువేగమునఁ బరుగిడుచు వచ్చెను. "కాని యుద్ధము పరిసమాప్తి యాయెను. ప్రభాకరుఁడు బందీకృతుఁడాయెను." అని వినినప్పుడు చంద్రహాసుని హృదయ మెటులుండెనో యెవ్వరు వర్ణించి చెప్పఁగలుగుదురు! అది కేవలానుభవము వలననే తెలియఁదగినది. విజయసింహుఁడుఁ జంద్రహాసుని యా యాశాభంగజనితమగు దుఃఖమునుండి తేర్చి

విజయ:—అయిననేమి! నాఁడు హనుమంతుడు సంజీవితో వచ్చినటుల నీ యాటవికులతో సరియగు సమయమునకే వచ్చితివి. ఈమూఁడువందలబలములు చాలును—, నిశాదేవియు, నిద్రాదేవియు మన పక్షమున యవనస్కంధావారము నిదివఱకే ప్రవేశించి యాక్రమించి యున్నవి. ఈవిలుకాండ్రను నీ చేరువనే కూతవేటు దూరములో నూచల నెక్కి పెట్టి బారులు తీరి నిలువుమనుము మనమిరువురము ద్రోణకృపాచార్యులు పాండవశిబిరమునఁ బ్రవేశించినటుల నేఁడీయవనశిబిరముల జొత్తము. మన చక్రవర్తిని విడిపించుకొనివత్తము.

చంద్రహాసుఁ డందుల కత్యంతోత్సాహముతో నంగీకరించెను. విజయసింహుఁడు నిర్ణయించిన వ్యూహముచొప్పున యాటవికులందఱు నిలిచియుండిరి. విజయచంద్రహాసులు యవనస్కంధావారము సమీపించిరి. సేన యంతయు నమ్మోహనాస్త్రబద్ధమై యున్నటుల నిశ్శ

ద్ధము — నిశ్చేష్టితస్వము — విజయచంద్రహాసు లిరువురును మొకటి ద్వారము దాటి లోనప్రవేశించిరి. ప్రభాకరు డెచ్చట నుండిరో యని వెతుక నారంభించిరి. ఎంద రెందరివో మహావీరుల నాయకుల పట కుటీరములు కానంబడుచున్నవే కాని ప్రభాకరు నుండిన తావు కాన రాదయ్యె. ఎట్టకేలకు శిబిరమధ్యంబున నంతియోగ్య గుడారంబునకు సమీపంబున నొక్క చిన్నపటకుటీరములో నిరాయుధుండుగాఁ జేయ బడిన ప్రభాకరుండు కనబడెను. పద్మాసనాసీనుండై యాత్మధ్యాన ఖుండై యేదియో తీవ్రముగ నాలోచించుచుండెనో లేక పరమేశ్వర ధ్యానతత్పరుండై యుండెనో యనఁ బొడకట్టుచుండెను. చుట్టును బంగ్రాడెందుగురు యవనవీరులు విచ్చుకత్తుల నేలమోపి యానుకొని నిలుచుండియే నరగన్ను వెట్టి కునుకుచుండిరి. శుద్ధస్వరూపంబగు నాత్మ కర్మవశంబున దేహమునందు బంధింపఁబడి యున్నటులఁ దోచు చున్నది. విజయుఁడును — చంద్రహాసుఁడును లోనఁ బ్రవేశించిరి. ఇరువురకును కంటిరెప్పలవెంట నప్రయత్నముగఁ గన్నీరు కారు చుండెను. ఆయిరువురిలో నెవరును ముందుగ సాహసించి పలుకరింపఁ జాలరైపోయిరి. కరములు స్తంభించెను. ఎట్టకేలకు విజయుండే ధైర్యము వహించి గొంతు సవరించుకొని

విజయ :—దేవ !

ప్రభాకరుఁడు విజయచంద్రహాసుల నిరువుర సదయవీక్షణంబుల బహూకరించెను. చంద్రహాసుఁడు మూఁగవానివలె ప్రభాకరుని పాద ములకు సాష్టాంగనమస్కారముచేసి నిలువబడెను.

విజయ :—దేవ! విచ్చేయుఁడు. మార్గము నిరాటంకముగ నున్నది. దేశము మీరాకకై పరితపించుచున్నది.

ప్రభా :—(మందహాసము గావించి) నేను రాజబాలుఁడ—ప్రభా కరుఁడు దొంగవలెఁ జెఱనుండి పాఱిపోవుట కిష్టపడఁడు.

చంద్ర :—మహారాజా! అట్లుకాదు. సార్వభౌముని యాజ్ఞ నైనచో వీరధర్మోచితంబుగ నావెంట వచ్చినమూడువందల యాటవికుల విచ్చుకత్తులవంటివారు — బొబ్బరించు బెబ్బులినైన ముష్టి ఘాతంబున మృత్యువాతఁ బడఁద్రోయువారు—

ప్రభా :—నాయనా! చంద్రహాస! వలదు.

చంద్ర :—ప్రభూ! నాఁడిట్టియవనచెఱసాలయందే నాసోదరిని మృత్యుముఖమునుండి తప్పించి కాపాడిరి. ఆఋణము దీర్చుకొనుటకే యీశ్వరుఁడు నాకీసమయమున నిట్టియాటవికసేన సమకూర్చి యిచ్చె నని నమ్ముచున్నాను.

ప్రభా :—అటులనే యిప్పుడు గతము స్మరింపఁ దగినదికాదు. విజయ! చంద్రహాస!—మీరాజభక్తికి నేనెంతయు మెచ్చుకొనుచుంటిని. ఈప్రభువిశ్వాసము మిక్కిలి కొనియాడఁదగినది కాని నాయొక్కనికొఱకు ఆమూడువందల యాటవికులు నిష్కారణముగఁ బ్రాణముల నేల గోల్పోవలయును! వారు శూరులు, వీరులు, బలాఢ్యులు, నాయందు భక్తివిశ్వాసము కలవారు. మఱియుఁ బసిబాలురవలె సత్యసంధులు, నిష్కపటులు నిర్మలజీవితులు—కాని రణశిక్షితులై, అసంఖ్యాకులై వివిధమారణ యంత్రోపకరణసహాయులై యున్న యీయవనుల కెదురునిల్చి పోరసలుపుమనుట క్రౌర్యము. ఇప్పుడు తప్పి వచ్చిన మఱియొకప్పుడైన తప్పక తగునకాలము వచ్చితీరును. అప్పుడు విజయము ధ్రువము కావున నిస్పృహఁ జెందకుఁడు. పొండు. స్వతంత్రవర్తనము కలిగి యుండుఁడు. ఐకమత్యము పెంపొందించుకొను చుండుఁడు. ఈశ్వరుఁ డచిరకాలమున మిమ్ముల నాశీర్వదించును.

విజయసింహుఁడును, చంద్రహాసుఁడును, ప్రభాకరుని ప్రత్యుత్తరము వినినంతనే వాని గాంభీర్యము నుగ్గడించి ప్రశంసింపవలయునో లేక తమకోరిక యీడేఱనందులకును ప్రభాకరుఁడు కష్టములపాలుగా నున్నందులకును దుఃఖింపవలయునో తెలియకుండిరి.

విజయ, చంద్ర :—ప్రభాకర మహారాజా! దేవర యిటుల సెలవిచ్చుచుండ మాకేమియుఁ దోఁచుటలేదు. ఈసేవకుల కేమియాజ్ఞ!

ప్రభా :—మీ ధైర్యసాహసోపేత, ప్రభుభక్తివిశ్వాసములకు నేనెంతయు సంతసించితిని—కాని నేను మీవెంట రాఁజాలను. మీరును శాంతముగ నిచ్చోటుఁ బాసి చనుఁడు. అదిగో వేగుచుక్క బొడచుచున్నది. అని స్పష్టముగ జెప్పెను.

విఫలమనోరథులై—ప్రభాకరునకు సంపూర్ణభక్తితో నమస్కరించి—కడసారిదర్శనము కాఁబోలు నని తనివితీరక యాసుందర విగ్రహమును నక్షత్రకాంతియందు మాటిమాటికి వెనుదిరిగి చూచుచు విజయచంద్రహాసులు యవనశిబిరము దాఁటివచ్చిరి—కాని విజయచంద్రుల కిరువురకును యవనులపైఁ గ్రోధము ప్రభాకరునెడ భక్తి మిక్కుటమై పట్టరానందున చంద్రహాసుఁ డొక్క యాలవైచెను విజయసింహుఁడు "మేలుచంద్రహాస! మేలు—సార్వభౌముఁ డేమనఁ జెప్పనిమ్ము—మన మీయవనపిశాచ నటకవలయము చేసిచో నిప్రాణముల ధరించుట దుర్భరమగుచున్నది, మన మాయమలక సుందరునో నంతియోగునో చెఱగొంటిమా ధన్యులము. కృతకృత్యులము."—

చంద్ర :—నాఁడు వారి నెలవుల నెఱింగియే యుంటిమికదా!

ఇంతలో నాటవికులు గంతువచ్చి ప్రాకడి. అంతియోగుని గుడారము తగులఁబడుచున్నది. ఎవరెచట నున్నది ఎవరికిని దెలియకుండెను. యవనులు యవనులనే నఱుకుచుండిరి. అంతియోగుఁడు బంధింపఁబడి ప్రవాసింపఁబడి ఏసమార్గమునఁ గొనిపోఁబడుచుండెను. తెల్లవారినది. రాత్రియే దొంగపోటుగ శత్రువులు మీఁదఁబడుటచే యవనసైన్యము వందలపాలై నష్టమొందిరి. ఆటుపిమ్మట లోక యిరువదినుండి మాత్రము ప్రాణములతో నుండిరి. విజయసింహుఁడు చొప్పున చంద్రహాసుఁడును విజయుఁడును నాయకునిఁ గూడి కొలువుకాంద్రము నిచ్చవచ్చిన యవన

భటులు దుస్తులఁ దాల్చి యవనవేషమున నిరపాయముగ యవనభూమి దాటి ప్రతాపుని వనదుర్గము చేరి. పద్మిని మరణించిన నాటనుండియుఁ ప్రతాపుఁడు మంచముపట్టియుండెను. విజయమునంది, సజీవుఁడై, చంద్రహాసుఁడింటికి వచ్చినంతనే వానిని జూచుటకు మాత్రమే యాఁగి యున్నవో యన్నటుల ప్రాణము లాతని దేహమును విడి బాసి చనెను. చంద్రహాసుఁడు మిక్కిలి దుఃఖించెను. యథోచితముగా నంత్యక్రియలఁ బరిసమాప్తిఁ గావించెను. పిదప విజయసింహుఁడు చంద్రహాసునకు "పద్మిని ప్రణయగాథ" విషయమై తన నిజస్థితి తెలుపుకొనుచు నెన్నియోవిధముల క్షమార్పణ వేడుకొనెను—

౩౧

ఇట పాంచాలమున యుద్ధభూమియందు శిబిరములో ఖైదుచేయఁబడిన ప్రభాకరుఁడు "ఆర్యుల కిదియొక్క కళంకమై నిలుచునుగదా!— రాత్రివేళ నిద్రయందు మునిగియున్న శత్రువులపై దొంగపాటునఁబడి యుద్ధధర్మములు మంటఁగలిపిరిగద నేటి క్షత్రియులు!" అని మిక్కిలి విచారించుచుండెను. ఇంతలో యవనదళనాయకులు వచ్చి "అంతియోకుని నెవరు గొంపోయిరి. ఎవరీరాత్రి దొంగపోటుగ వచ్చినది. నిజము చెప్పుము" అని మిక్కిలి వేధింపఁజొచ్చిరి. మఱొకమాఱు వచ్చి "రంజని నెచట దాచితివి?" అని వేధించిరి. కొట్టినను, తిట్టినను నేమిచేసినను ప్రభాకరుఁడు మాఱుపల్కక హిమాలయము వలె నచలుఁడై ధీరుఁడై నిలిచియుండెను. అలకసుందరుఁ డంతియోకుఁడు శత్రువశమైనందులకు విచారించి సిసిరోయనువాని నాసైన్యాధ్యక్షపదవియందు నియోగించి— దేశము నంతను నాక్రమించుకొనుచుండెను — సిసిరో ప్రభాకరుని యొద్దకు వచ్చి "ప్రభాకరా! అంతియోకుని మా యార్యులెటుల పట్టుకొనిరో యెఱుగుదువుకదా! అట్టిది నీకు నస్మృతమని యటులనే చెప్పుము. కాదేని

అంతియోకుఁ డెచట దాఁచబడెనో చెప్పుము. నీ వెఱుఁగవయే యీపని జరిగినదా! ఏల వ్యర్థముగ నీబాధల ననుభవించెదవు?" అని యడిగెను. అంతట ప్రభాకరుఁడు "ఈకష్టసుఖములెల్ల దేహమునకేగాని దేహికి నాత్మకు లేవు — నాదేహమెప్పుడైన నశించునదే — నేనెన్నటికి నశించువాడనుగాను — నాకీబాధలెవ్వియు ముట్టఁజాలవు — ఆమాట యటుండనిమ్ము — ఆర్యులు చోరవృత్తి నవలంబించుట నాకు మిగుల లజ్జాకరముగ నున్నది. కాని వానినెవ్వరు గొంపోయిరో — యెచ్చట దాఁచియుంచిరో నేఁజెప్పఁజాలను. మీరు కావలెనని కోరునెడల 'నామాటయందు గౌరవముకల వారెవ్వరైన నాయవనవీరుని బంధించి యుంచినచో వానిని వెంటనే మీకు నప్పగింపవలసిన' దని యొక హెచ్చరిక వ్రాసి సంతకముచేసి యిచ్చెదను." అని చెప్పెను. అంతట సిసిరో యలకసుందరునితో యోజించి, తమకు గౌరవభంగమైనను యవనులు ముఖ్యముగ కార్యవాదులుగాన, నటులనే వ్రాసి యిమ్మని ప్రభాకరుని గోరెను. ప్రభాకరుఁడు నిండుమనస్సుతో లేఖిని గైకొని యిటుల వ్రాసెను.

ఆర్యులారా! మీలో నెవ్వరేని యవనసైన్యాధ్యక్షుఁ డగు నంతియోకుని బంధించి చెఱఁబెట్టి యుంటిరేని నట్టివారు వెంటనే, చోరవృత్తి నార్యులకు తగనిదిగావునను, యుద్ధధర్మముల మీరుట మనజాతికి కళంకముగావునను, నాయంతియోకుని యవనసార్వభౌముఁ డగు నలకసుందరున కప్పగించి తమయొక్కయు తమజాతియొక్కయు గౌరవమునుగాపాడి నిలువబెట్టుకొనెదరుగాకయని మిక్కిలి కోరుచుంటి.

పాంచాలము, యవనశిబిరమందలి చెఱసాల రుధిరో
గారినామసంవత్సర వైశాఖబహుళ అమావాస్య } "ప్రభాకర"

సిసిరో యాయుత్తరమునందుకొని మిక్కిలి యాశ్చర్యముతోఁ ప్రభాకరుని నాపాదమస్తకము వఱకుఁ జూచి వెడలిపోయెను. ఆయుత్తరమునకు ప్రతుల దీయించి భరతఖండమందు నల్గడల ప్రకటితము

గావించెను. కాని ఇంతవఱకు సంతియోగుని నెవ్వరు తెచ్చి యొప్పగింపలేదు. రంజనకాఁడయుఁ దొరయు గాదు. యవనస్త్రీపురుషులు మాత్రము నిరాఘాటముగ పడిదలవలె దేశము నాల్గుమూలల వ్యాపించుచుండెను. శ్మశానవాటికయందు స్థాపింపబడిన పద్మిని స్వర్ణ విగ్రహము యిప్పుడొక గొప్ప దేవతవలెఁ గొలువఁబడు చుండెను. చుట్టును నొక ప్రాకారము గట్టిరి. అందొక యాలయము నిర్మింపఁబడినది. ఆయాలయమునకు బోయి మ్రొక్కి పద్మినీదేవి సాక్షిగ శపథమూని యార్యులు యవనుని రాజ్యము స్థాపింపనీయ మనుచుండిరి. ప్రాణములనైనఁ గోల్పోయెద మనుచుండిరి. ప్రభాకరుఁడు యవనులచే వేధింపఁబడుచున్న వృత్తాంత మెటులో వారలకుఁ దెలియవచ్చుచుండెను. అందుచే వారా యవనులు ప్రకటించుచుండిన యుత్తరము కల్పిత మసత్యమని నమ్ముచుండిరి. కాని విజయచంద్రహాసులు మాత్రము మొదటినుండియు సంతియోగుని నుచితగౌరవములతోడనే చూచుచుండిరి. ప్రభాకరుఁడు వ్రాసినయుత్తరము విజయుని చేతికిఁ గూడ నందినది. భీమునకు ధర్మరాజుమీఁదవలెనే విజయునకుఁ ప్రభాకరుని మీఁద మిక్కిలి కోపము కలిగినది. కాని భీముఁడు ధర్మరాజునాజ్ఞ శిరసావహింపక తీరదుకదా! ఇంతలోనే యలకసుందరుఁడు భరతఖండమునకు సార్వభౌముఁడని ప్రకటించుచుఁ బట్టాభిషిక్తుఁడాయెను. కాని యామహోత్సవము చూచుటకు నార్యుఁడొక్కఁడును పోఁడాయె.

అలక:—సిసిరో! ఏమిది. ఆర్యులింకను దమపురాతనపద్ధతులఁ మానినటులఁ గాన్పింపదు—మనరాజధానిని వీడి దేశపరిత్యాగము గూడఁ బూర్వమువలెనే సేతురు కాఁబోలు.

సిసి:—అటులనే తోఁచుచున్నది. ఆప్రభాకరునెడల వారలకింకను భక్తిశ్రద్ధలు నశింపవాయె. వాఁడును రంజని యున్నతావును గాని మన యంతియోకు నుంచిన నెలవుగాని చెప్పఁజాలడఁట. ఆయుత్తరము కల్పితమని యెవరును నమ్ముటలేదు.

అలక :—మంచిది. మూఁడు దినములలోఁ బ్రభాకరుఁడు రంజని యున్నచోటును, అంతియోకు నుంచిన నెలవును, వానిని గొంపోయిన విద్రోహుల నామనివాసములను దెలిగింపనిచో వాఁడు మరణశిక్షకుఁ బాల్పడవలసి యుండును.

ఈవార్త నీటిపైఁ దైలబిందువువలె దేశమునందెల్ల ప్రాకిపోవుచుండెను. మొదటిదినము గతించినది. రెండవదినముగూడ జరిగిపోవుచున్నది. ముగిసినది మూఁడవదినము, గడువునకు తుదిదినము ప్రవేశించినది. జాములు గడుచుచున్నవి. కాలచక్రము మిక్కిలి నిర్లక్ష్యముగ ముందుకు సాఁగిపోవుచున్నది. కాని ప్రభాకరుఁడేమియు దిగులు పడఁడాయె. గడువు దాటినది. ప్రభాకరునకు నెఱ్ఱని దుస్తులను దొడిగిరి. ఎఱ్ఱనిటోపిని బెట్టిరి ఎఱ్ఱని పూలదండను మెడను వేసిరి. వధ్యస్థానమునకుఁ గొంపోవుచుండిరి. యమకింకరులవలె యవనభటులు చుట్టును విచ్చుకత్తులతో నడచుచుండిరి. అలకసుందరుఁడు, సిసిరో, తక్కినమంత్రులు, నాయకులు సామంతులు నందఱు నాస్థలము పరివేష్టించి సుఖాసీనులై యుండిరి. ప్రభాకరుఁడు వధ్యశిలపై కెక్కెను.

సిసి :—ప్రభాకర! రంజని యెచ్చటనున్నది!

ప్రభా :—(మాటలాడఁడు).

సిసి :—అంతియోకుఁడెచ్చటనుండెను!

ప్రభా :—(మాటలాడఁడు.)

సిసి :—ఆరాత్రి యెవరు వానిని గొంపోయిరి!

ప్రభా :—(మాటలాడలేదు.)

అలక :—ప్రభాకర! నిన్నిప్పుడు వధింప బోవుచుండిరి. కావున నీప్రాణముదక్క మఱి యెద్దియైన నొకకోరిక నీవు కోరినచో యది నెఱవేర్పఁబడును.

ప్రభా:— యవనసార్వభౌమా! అలకసుందరచక్రవర్తీ! మీ భుజబలమునకు దైవము తోడగుటచే నార్యావర్తము మీకు వశమైనది. యవనగౌరవమునకు గాని నార్యధర్మమునకు గాని యెట్టి హానియుఁ గలుగకుండునట్లుగ నీ సామ్రాజ్యము పరిపాలింపుము. నాకు వేఱుకోరిక లేదు.

ఆ వాక్యముచ్చరించి వారిహృదయము తెల్లఁగరగించెను. అలకసుందరుఁడు కూడఁ దనహృదయమందు "నిజముగ రాజవు కమ్మనియే వీనిని ప్రకృతి సృష్టించినది" యని తలఁచెను. ఇంతలో సభలో కలకలముదయించెను." రంజని 'యిదిగో! నేనే వచ్చుచుంటిని. తండ్రీ! కావుము—నానాథుని రక్షింపుము. నన్ను శిక్షింపుము." అని యుచ్చైస్స్వరమున నఱచుచు రంజని ప్రవేశించెను. అందఱు నిర్ఘాంతపడి చూచుచుండిరి. శిలాప్రతిమవలె నిలిచియున్న ప్రభాకరుఁడు తలవంచుకొనెను రూపుదాల్చిన శోకమువలె వీడిన కేశపాశముతో, కన్నీటఁదడిసి పాలిండ్లపై నంటుకొనియున్న వల్కలములతో దుఃఖావేగమునఁ గంపించుచున్న మైతీఁగతోఁ గట్టెదుట నిలచియున్న కన్నకూఁతును రంజనిని జూచినంతనే యలకసుందరునకుఁ దొల్లిటివాత్సల్యమును దదనుగుణముగ విచారమును గలిగి వాని విశాలనయనంబు లశ్రుపూరితము లగుచుండెను.

రంజ:— హా! తండ్రీ నేను దిక్కులేని పాపినైతిని. నీముఖము చూడ ధైర్యము చాలకున్నది. ప్రభాకరుఁడు దేవుఁడు. ఆమహాత్ముని ధర్మపత్నినై యుండియు — వారి యున్నతాదర్శముల కనుగుణ్యముగ నా జీవితమును నడుపుకొనఁజాలక తుచ్ఛములగు నింద్రియ సుఖముల కొఱకు నాసతీత్వగౌరవమును, ధర్మమును గోల్పోయితిని. కావున పరిత్యజింపఁబడితిని. తపోవనంబుల వల్కలంబులఁ దాల్చి తాపసి వృత్తిఁ బూనియుంటిని. ప్రభాకరుఁడు నేనెందుంటినో యెఱుగఁడు. ఈ నీచురాలు కానరామి యామహాత్ముఁడు ప్రాణములు విడువ

వలసి వచ్చుచుండెనని నాకు వినఁబడినవెంటనే వచనము చేసికొనుటకై తెచ్చుచుండిన కందమూలమ్ముల నచ్చటనే పాఱవైచి రెండుదినముల నుండి పరుగుపరుగున నిద్రాహారములమాటఁ దలపక యొడలెఱుఁగని వేగమున నిటవచ్చి పడితిని.

అని చెప్పుచు నలకసుందరునిమ్రోల మోకరించి "తండ్రీ! నానాథుని గావుము. నన్ను శిక్షింపుము. నలఁగుచున్న నిరువురి శిక్షయు నేనే యనుభవించెద. ప్రభాకరుఁడు మహాత్ముఁడు. దేవుఁడు" అనెను.

రంజని యిటుల చెప్పుచు తండ్రిని వేఁడుకొనుచుండ జూచువారలకును విను వారలకును మనసు నీరగుచుండెను. హృదయము కరుణారసముతో నిండుచుండెను.

అలక :—కానిమ్ము. నిన్నేమందును! నీవు మిక్కిలి దురదృష్టవంతురాలవు రంజనీ! ప్రభాకరుని క్షమింపనే వచ్చును. కాని యవన రాజకుమారిని యార్యుఁడొకఁడు రహస్యముగఁ గొనిపోయి వివాహమాడుట మనజాతి సహింపకున్నది.

రంజని :— ఈవఱకుయుద్ధమువలన యవనునికంటె నార్యుఁడే యెంతయు గౌరవము కోల్పోయెను. మన్నించిన నొక్కప్రశ్న యడిగెదను. యవనులు యార్యులు, యనినపులులు, మేకలవలె సహజవైర జంతువులా? తండ్రీ!"

ఈప్రశ్నము జాతివైషమ్యానలదగ్ధంబు లగుచున్న హృదయసీమలపైఁ బ్రేమామృతవర్షము కురిసెను. అలకసుందరున కేమని సమాధానము చెప్పుటకును దోఁచకుండెను. ఇంతలో నతిరయంబున విజయసింహుఁడును, చంద్రహాసుఁడును, సంతితోయాకని వెంటఁబెట్టుకొని యచ్చటకు వచ్చిరి.

ప్రభా :—ఇఁక నామనసున కేవిచారమును లేదు. సుఖముగఁ బ్రాణములు విడుతును.

విజయ:—మా సార్వభౌముని యాజ్ఞానుసారముగ నిదిగో యవన సైన్యాధ్యక్షుఁడు నంతియోకుఁడు యవనసార్వభౌమున కిచ్చివేయఁ బడుచుండెను. అంతియోకవీరాగ్రణీ! నీవు మా బందినుండి విముక్తుఁడ వైతివి. అలకసుందరచక్రవర్తీ! వీరిరుగో మీ సైన్యాధ్యక్షుఁడు మహాత్మా! ప్రభాకర! తమయాజ్ఞ మేమించుక మీఱితిమి. సాధారణ మానవుల మగుటచే మా కారాత్రి కోప మాఁగినది కాదు.

చంద్ర:—దేవా! ప్రభాకర! ఈ దృశ్యమును జూడఁజాలను. దేవకుఁడు సుందరిగి తమరాకకొఱకై స్వర్గవాటమున పరీక్షించు చుండును. ఆశీర్వదించి యనుజ్ఞ యిండు.

అని కన్నులు మూసికొని యొరనుండి కత్తిదూసెను.

ప్రభా:—కుమారా! చంద్రహాస! వలదు. ఆత్మహత్య నీచము పాపము కానిచో నీవలెనే యీప్రభాకరుఁ డీలోకమును విడిచి యుండెడివాఁడు.

అలక:—అంతియోకుఁడా! కుశలమా! సప్తసముద్రములఁ దాటివచ్చి తుదకు పంటకాలువలో మునిఁగిపోయినట్లున్నది.

అంతి:—సార్వభౌమ! ఏమని చెప్పుదును! ఎంతని వర్ణింతును! కలనైన నేనన్నఁడటులఁ దలపనైతి. శత్రువు నగునన్ను తమతో సమానునిగ సోదరునివలె భావించి గౌరవించిరి. ఆర్యుల నాగరకుల నుకొంటిమి. అది పొరబాటు. వారు నాగరికులన్నంత మాత్రమున చాలదు. నరునకు నీశ్వరునకు నడుమ నొకజాతి యుండెనేని నార్యులే యాజాతివారని చెప్పుటయం దతిశయోక్తి లేదు. స్వార్థత్యాగము, పరమతసహిష్ణుత, సత్యసంధత, ధర్మతత్పరత, ఆర్యునకు సహజలక్షణములని నాకు తోఁచుచున్నది. అట్టి యాజాతితో వైరమూనుటచే మనము ఘనతఁ గాంచితిమి.

అందఱు చిత్రరూపులవలె నుండి వినుచుండిరి. అలకసుందరుఁడు కన్నులను మూసికొని యొక్కత్రుటికాలమాత్ర ముండి దగ్గఱ కేఁగి ప్రభాకరుని

డాయంజని దగ్గఱకుఁ దీసికొనెను. అచ్చటి వారందఱు "ఏమది" అని మిక్కిలి యాశ్చర్యముతో జూచుచుండిరి. లోకమంతయు బాలస్వేచ్ఛపై లేచి చూచుచున్నటులుండె. సూర్యుఁడటులనే యాగి చూచుచున్నటుల నుండెను. దేవతలు మేఘమాలికల నత్తరించుకొని పుష్పహారముల నెత్తి పట్టుకొని యుండిరో యన నంతరిక్షము మనోహర చిత్రవర్ణశోభితమై యుండెను.

అలక:—ప్రభాకర! నీవ యీ ఆర్యావర్తమునకుఁ దగిన సార్వభౌముఁడవు. కావున నీసామ్రాజ్యము నీవ యథోచితముగఁ బరిపాలించుకొనుము. నీయౌదార్యము ప్రత్యక్షముగ నెఱిఁగియున్న మేము మమ్ముల మన్నింపుమని యడుగుటకూడఁ దగదు. ఇటుపై యవనార్యావర్తములు రెండునుగూడ సంతసముతో నన్యోన్యమైత్రిం దవిలి యభివృద్ధిఁ గాంచుగాక! దశదిశల హర్షధ్వనులు పిక్కటిల్లె.

ప్రభా:—యవనసార్వభౌమ! మీస్నేహము తప్పక స్వీకరింపఁ దగినది. కాని నాకింకను రాజ్యము సేయవలెనను కోరిక లేదు. రాజనీతి విశారదుఁడవు. సకలసద్గుణసంపన్నుఁడవు. నీవె ధర్మమార్గమున భరతఖండమును గూడఁ బరిపాలింపుము.

అలక:—అటులకాదు. ఆంతియోకుఁడా మన సైన్యముల నెల్ల మూఁడుదినములలో నీయార్యావర్తమును విడిచి స్వదేశమునకు మరలునటుల నాజ్ఞాపింపుము.

"ఆంతియోకుఁడు చిత్త" మని యటులనే యుత్తరువుల జారీ చేయుచుండెను.

ప్రభా:—అయినచోఁ జంద్రహాస! నీవె యీభరతసామ్రాజ్యమునకుఁ బట్టాభిషిక్తుఁడ వగుటకుఁ దగియుందువు. కావున రాజ్యభారమును మనమిత్రులగు యులకసుందర సార్వభౌముని భుజస్కంధముల నున్నదాసని వంచుకొని వహించి వారికిఁ గొంతవిశ్రాంతి కలుగంజేయుము.

చంద్ర :— సేవకుఁడు సదా విధేయుఁడు.

అలక :— ప్రతాపసింహాత్మజుఁడు విజయవతీగర్భజుఁడు. నాకు పుత్త్రుఁడు కాఁడా యీ చంద్రహాసుఁడు. నిజముగ సింహకిశోరము. (అని చంద్రహాసుని మేను దువ్వెను. కిరీటము శిరమున నుంచెను.)

అంతి :— పాప మా మహావీరుఁడు మొన్న మొన్ననే మరణించెను. మరణశయ్యపైనుండి "ఏమి! నేనన్నిజాల. ప్రభాకరుఁడే పరాజితుఁడయ్యెనేని దేవుఁడే లేఁడనవలయును" అని చెప్పినఁట.

ప్రభా :— కటకటా! ప్రతాపుఁడు మరణించెనా! భీష్మాచార్యునింబోలు మహాత్ముఁడు!

వసిష్ఠుఁడును నగస్త్యుఁడును కాషాయాంబరముల దాల్చి యోగదండముల చేతఁబూని ప్రవేశించిరి — విజయచంద్రహాస ప్రభాకర రంజనిలు వారలకు సాష్టాంగప్రణామము లాచరించిరి. అలకసుందరుఁడును లేచి నమస్కరించెను. అంతిరోహితుఁడు మొదలగువారు కూడ నొకప్రక్కగా లేచి నమ్రతఁ జూపిరి. ఋషులు నందఱను యథోచితంబుగ నాశీర్వదించిరి.

వసి :— యువసార్వభౌమ! నీవు ధన్యుఁడవు. ఏమనందువా భౌతికసామ్రాజ్యమును వదలుకొనుటచే మాయార్యజాతి హృదయసామ్రాజ్యమును వశముచేసికొంటివి.

అగ :— శ్రేయస్సాధకశక్తి స్థూలదృష్టి కగోచరము. తుదకు నీవు కనుగొన్న నిసర్గరహస్యమును లోకమండలి సామ్రాజ్యకాంక్షాపరులెల్ల నెఱింగినచో వేఱె స్వర్గమేల? స్వర్గమే యీభూలోకమున నవతరింపదే?

వసి :— ఈ ఆర్యమును సంస్కృతి లోకములో సనాతనమును ప్రశంసఁ జేయవలసి నన్నుడస్సినదు వారు కలసియున్నను, గడచినకాలము సంరక్షించుకొనుచుండు దానికి నందుఁగాని సౌఖ్యములఁ బొందించు

గాను యవనరముల బుద్ధియు శక్తియు మేళవించినట్లును బరస్పరసహాయమునందుచు నాచంద్రార్కము వర్ధిల్లుగాక—

అందఱును మహాప్రసాదమని యాయాశీర్వాదము గ్రహించిరి.

ఉపసంహారము

తరువాత గొప్ప యుత్సవములు జరిగెను. అందు యవనులును నార్యులును గూడ మనస్ఫూర్తిగ సంతోషపూర్వకముగఁ బాల్గొనిరి. విందులతోఁ గానుకలతో యవనుల నార్యావర్తమునుండి పెండ్లివారిని వలె సాగనంపిరి. చంద్రహాసుఁడు సింహాసనమెక్కి రాజ్యము సేయ మొదలుపెట్టెను. మణిహారము పద్మిని మెడయందు స్థిరముగ నిలిచెను. ప్రభాకరుఁడు తాపసవేషము దాల్చి వనములకుఁ బోయెను. రంజనియు వారికిని శిష్యురాలై సేవఁజేయుచు దత్త్వము గ్రహించుచుండెను. విజయసింహుఁడుకూడఁ బ్రభాకరునితోఁ బాటు తపోవనములకుఁ బోగోరెను గాని ప్రభాకరుఁడు "వలదు చంద్రహాసుఁ డింకను బాలుఁడు. వానికి నీవు సహాయుఁడవై మంత్రివై అన్నివిధములఁ గాపాడుచుండుము. వాఁడు స్వతంత్రముగ రాచకార్యములఁ జక్కబెట్టుకొనఁ గలుగునంతవఱకు నీవు మునివృత్తి స్వీకరింపకుము" అని చెప్పుటచే విజయుఁ డటులనే యాఁగి యుండెను.

తాపసియైన వసుమతి తపోవనంబునఁ దన గృహాశ్రమప్రాంగణమునఁ గూర్చుని రాత్రివేళ రంజనియుఁ దానును గూర్చిన ప్రభాకరునిమీఁద పాట పాడుచుండెను—

కావుననే సామ్రాజ్యలక్ష్మి యింతవఱ కెవ్వరిని వరించియుండలేదు. అందుచేతనే సముద్రమందలి తరంగములవలె భావతరంగములు లేచుచు పడుచున్నవి.—అన్యాయముగ లక్ష్మిని చంచల యని దూరుచుంటిమి. మనకర్హత లేదుగదా యని యూహింపకుంటిమి. నాఁడు చేసినబాస నేఁడుకూడ గలదు. లక్ష్మి తానాడినమాట తప్పం

TPLA115B113

నదికాదు. కాని యర్హత కలిగిన నెవ్వరాయిరువదినాలుగు మణుల హారమును గంఠమున స్థిరముగ దాల్చుకొని ధన్యులు కాఁగలరో కదా! నేటివఱకు దేశచరిత్రలన్నియు నీమహాలక్ష్మి స్వయంవరమహోత్సవమునే వేనోళ్ళ వర్ణించుచున్నవి.

సమాప్తము

శ్రీ వేమన గ్రంథాలయము
తెలప్రోలు. (కృష్ణ జిల్లా)

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA115B113
పుస్తకం పేరు	మణిహారము
తారీఖు	26/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	237
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	munisha
పేజీలు విడదీసినది	Sumitha
స్కాన్ చేసినది	PRATHYUSHA
పరీక్ష చేసినది	
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good